ఫ్యాషన్ ప్రపంచంలో సాటిలేని చీరలు, కరిష్మా శారీస్.

34 565



ప్రముఖ క్లాత్ షాపులలో లభించును.

SHANKAR ADS

న్యూఢిల్లీ లేఖ

డా. జయ్ దుబాషి



భారతీయులంటే ఎంత చులకన!?

నెపోలియన్ తల్లిని ఆమె కుమారుడు ఫ్రాన్స్ చక్రవర్తిగా పట్టాభిషేకం జరుపుకోవడం గురించి ఏమనుకుంటున్నారని అడగగా ఆమె "చాలా మంచి విషయమే. అది కొనసాగేట్టయితే!" అని జవాబు ఇచ్చిందట. స్వయంగా చక్రవర్తి కూడా వాటర్‌లూలో బ్రిటిష్ వారి మీద పోరాడడానికి ప్రయాణం అయేటప్పుడు ఓవర్ కోటు అంచుల్లో వజ్రాలు నింపుకునే జాగ్రత్త తీసుకున్నాడట. ఏం జరగనుందో ఎవరికి తెలుసు.....

ఇటువంటి నిరాశావాదం భారత అనుభవంలో కూడా ఉంది. శతాబ్దాల తరబడి జరిగిన యుద్ధాల, విప్లవాల, అన్ని రకాల సంక్షోభాల ఫలితం అది. ఎలా ఉన్నావని ఏ భారతీయుణ్ణయినా అడగండి, ఆఁ ఏదో మామూలే అంటాడు. ఈ మధ్యనే నేను ఒక వ్యాపారస్తుణ్ణి కలిశాను. ఆయన పెద్ద ఎత్తునే సంపాదించాడు. ఎంతగా సంపాదించాడంటే నిజానికి ఆయన కార్ఖానా, లేదా ఆయన పరిశ్రమల సముదాయం మొత్తం విలువ 500 కోట్ల రూపాయలు. వ్యక్తిగతంగా ఆయన 100 కోట్ల రూపాయల విలువ చేస్తాడనుకుంటాను. వాస్తవానికి ఆయన లాహోర్ నుంచి వచ్చిన కాందిశీకుడు. దేశ విభజన తర్వాత జేబులో కొన్ని వేల రూపాయలతో మాత్రమే ఆయన ఢిల్లీ చేరాడు.


ఎట్లా ఉన్నారని నేను ఆయనను అడిగాను.

"ఇబ్బందేమీ లేదు" అని ఆయన అన్నాడు. కాని ఆయన కంపెనీల్లో కెల్లా పెద్దది ఆ సంవత్సరం 12 కోట్ల రూపాయలు లాభం సంపాదించిందని, తాను యూరోప్ నుంచి అప్పుడే తిరిగి వచ్చానని చెప్పలేదు. అక్కడ ఆయన ఒకటి రెండు సహకార ఒప్పందాల మీద సంతకం చేసి వచ్చాడు. వాటి ఫలితంగా ఆయన పారిశ్రామిక సముదాయం దేశంలో కెల్లా పెద్దవైన 20 సముదాయాలలో ఒకటవుతుంది.

మన పట్ల మనకు ఇంత అపనమ్మకం ఎందుకు ఉంది? దాదాపు యూరోపియన్ లాగా కనిపించే ఈ నిరాశా వాద స్వభావంతో గాఢమైన ఆత్మన్యూనత కలిసి ఉంటుంది. మీ వృత్తిలో మీరు అత్యుత్తమ వ్యక్తి కావచ్చు. కాని లండన్‌లోనో, హార్వర్డ్‌లోనో ఉన్న ఏదో ఒక అనామక సంస్థలో మీరు సభ్యులయ్యే దాకా మీరు అత్యుత్తమ స్థానంలో ఉన్నారని ఎవరూ గుర్తించరు. యూరోప్‌లోను, అమెరికాలోను వేలాది కుహనా సంస్థలు, సంఘాలు ఉన్నాయి. మీరు చేయవలసిందల్లా కొన్ని డాలర్లో పౌండ్లో చెల్లించి సభ్యులు కావడం, లేదా ఒకటి రెండు శిక్షణా తరగతులకు హాజరు కావడం. హోమ్‌శాఖ సహాయ మంత్రి చిదంబరం అట్లాగే చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం అట్లా చేసినప్పటి నుంచి ఆయన తనను తాను హార్వర్డ్ మనిషిగా చెప్పుకుంటున్నారు. భారత ప్రభుత్వానికి చెందిన ఒక మంత్రి అంతగా తనకు ఒక విదేశీ విశ్వ విద్యాలయంతో ఉన్న కుహనా సంబంధాన్ని ఎందుకు ప్రచారం చేసుకోవాలి? మంత్రిగా ఉండడం తగిన అర్హత కాదని ఆయన భావిస్తున్నట్టున్నారు.

దీన్నంతా ప్రారంభించిన వ్యక్తి నెహ్రూ. ఆయనకు ఉన్నటు వంటి ఆత్మ న్యూనతా భావం, కోస్లర్ భాషలో చెప్పాలంటే, ఒక చర్బి లాంటిది. ప్రపంచ బ్యాంకు నుంచో, అటువంటి మరో సంస్థ నుంచో వచ్చిన ఏ చీటీనయినా ఆయన ఎంతగా ప్రదర్శించే వారంటే అది సరాసరిగా స్వర్గం నుంచి వచ్చినట్టే ఉండేది. ఏ శ్వేత జాతీయుడైనా ఆయనను మోసగించ గలిగే వాడు. ఆ మాటకు వస్తే విదేశాల నుంచి వచ్చే ఏ మనిషయినా, విదేశీ డిగ్రీతో, విదేశీ భార్యతో వచ్చిన ధర్మతేజ లాంటి ఏ మనిషయినా పరిస్థితి అదే. నెహ్రూ ప్రభుత్వం ధర్మతేజకు 20 కోట్ల రూపాయలు ఇచ్చింది. ఆయన ప్రభుత్వాన్ని ఇంకా అంతకంటే ఎక్కువే మోసం చేశాడనుకోండి. ధర్మతేజ దేశం దాటి బైటికి పోకపోయి ఉన్నట్టయితే, తిరుపతి అమ్మాయినో, దిండిగల్ అమ్మాయినో పెళ్ళి చేసుకుని ఉన్నట్టయితే ఆయన తీన్‌మూర్తి భవన్ మొదటి సింహద్వారాన్ని కూడా దాటగలిగి ఉండేవాడు కాడు. నెహ్రూ కాలం నుంచి ఇప్పటికి పరిస్థితులు పెద్దగా ఏమీ మారలేదు. ధర్మతేజకు బదులు మనకు పిత్రోడా ఉన్నాడు. ఆయన సాంకేతిక పథకాలున్నాయి. పాశ్చాత్య దేశాల నుంచి వచ్చిన ఈ సరికొత్త రక్షకుని మీద ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టిందో నాకు తెలియదు. కాని నా మటుకు నేను, పరిస్థితులు ఊహించినట్టుగా మారకపోతే పెద్దగా ఆశ్చర్యపడను.

మన పారిశ్రామికవేత్తల విషయం చూడండి. టాటాలకు పారిశ్రామికవేత్తలుగా పేరు వచ్చిందంటే జంషెడ్‌జీ టాటా వంటి ఒక మహా వ్యక్తి ఉండడం కారణం. ఆయన పూర్తిగా వేరే రకమయిన మనిషి.




ప్రపంచంలోని ఈ బాగంలో మొట్ట మొదటిదయి నటువంటి ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పడానికి ఆయన ప్రయత్నించినప్పుడు భారతదేశంలో అటువంటి కర్మాగారం పెట్టడం బ్రిటిష్ ప్రభుత్వానికి అయిష్టంగా వున్నప్పటికీ ఆయన తన కృషిలో ముందుకే సాగాడు బొంబాయి సమీపంలో పెద్ద జలవిద్యుత్ కేంద్రాలను ఆయన తనంతట తానే నెలకొల్పాడు ఇప్పుడు టాటాలు ఏమి చేస్తున్నారు? ఈ మద్యనే వాళ్ళు ఓ అరడజను కంపెనీలను నెలకొల్పారు దానిలో ప్రతి ఒక్కటీ మరో విదేశీ కంపెనీ సహకారంతో ఏర్పాటయినదే యూరోప్‌లోని, అమెరికాలోని ఎన్నో పారిశ్రామిక గృహాలకన్నా వయసులో పెద్దదయిన ఈ గొప్ప పారిశ్రామిక గృహానికి మరొకరి ఆదరణ అవసరమయినట్టు ఈ ఒప్పందాలు చేసుకున్నారు ఈ మద్యనే టాటాలు పంజాబ్‌లో సోడాలు అమ్మడానికి పెప్సికోతో ఒప్పందం మీద సంతకాలు చేశారు ఎగుమతుల గురించి, ఇతర విషయాల గురించి ఈ ఒప్పందంలో చాలా లొసుగులున్నాయి ఈ దేశంలో మనం గత 200 ఏళ్ళుగా సోడాలు తయారు చేస్తూనే ఉన్నాం టాటాల వంటి పారిశ్రామిక గృహం పంజాబ్‌లో సోడాలు తయారు చేయడానికి ఒక అమెరికన్ కంపెనీ సహాయం తీసుకోవాలా? ఈ ఒప్పందం గురించి ప్రతిపాదన వచ్చినప్పుడు మొదట రెండు సంవత్సరాల కింద నేను ఈ ప్రశ్న లేవనెత్తాను కాని టాటాలు గాని, మరెవరుగాని తగిన సమాధానంతో ముందుకు రాలేదు

ఈ దేశంలో మనం చేసే ప్రతీ పనీ దాదాపు ఎవరో ఒకరి సహకారంతో జరుగుతున్నదే మనంతట మనం చేసేవి అరుదు మనకు స్వంతంగా సమర్థులైన డాక్టర్లు, నర్సులు లేనట్టు, చివరికి ఆస్పత్రులను కూడా విదేశీ డాక్టర్ల సహకారంతో తెరవడం ప్రారంభించాం ఎన్నో ఏళ్ళుగా మనం మన దేశంలో అణుకేంద్రాలను పాక్షికంగా విదేశీ సాంకేతిక విధానం మీద ఆదారపడి ఏర్పరుస్తున్నాం ఇప్పుడు మధ్య దారిలో మనం మన మార్గాన్ని మార్చుకోదలచి రష్యన్ కేంద్రాలను ఎంచుకుంటున్నాం కాని మనకిప్పుడు ఉన్న సాంకేతిక విదానం, వారి సాంకేతిక విధానం పూర్తిగా భిన్నమైనవి మనం ఈ మార్పు ఎందుకు చేస్తున్నామో ప్రభుత్వం వివరించలేదు రష్యన్‌లు మనను అందుకు పురికొల్పినందువల్లనే మనం ఆ మార్పు చేసుకుంటున్నామని చాలామంది అనుకొంటున్నారు ఏది ఏమయినా రష్యన్‌లదీ తెల్ల తోలే కదా ఇటాలియన్లంత తెల్లది కాకపోయి నప్పటికీ సాదా భారతీయులం మనం ఎంత వాళ్ళను ప్రశ్నించటానికి?

భారతీయులుగా ఉన్నందుకు సిగ్గుపడే, భారతీయ వస్తువుల పట్ల సిగ్గుపడే బారతీయులు ఎందుకూ కొరగారు రాజీవ్ గాంధీ విదేశాలలో తన శ్వేత జాతి స్నేహితులతో సెలవులు గడిపేటప్పుడు ఒక్క బారతీయుణ్ణి కూడా తన వెంట ఉంచుకోరు బచ్చన్‌లు ఉంటారనుకోండి కాని వాళ్ళు దాదాపు స్విట్జర్లాండ్ పౌరులే అంటే శ్వేత జాతీయులే నెహ్రూ రాసిన పుస్తకాలను ఇంగ్లండ్‌లోని బ్రిటిష్ ప్రచురణకర్త ప్రచురించాడు చివరికి స్వాతంత్ర్యానంతరం కూడా వాటిని అక్స్‌ఫర్డ్ అనే విదేశీ ప్రచురణకర్తే ప్రచురిస్తున్నారు ఇందిరా గాంధీ బారతదేశంలో ఒక్క పరీక్ష కూడా పాస్ కాలేక పోయారు "ఉన్నత" విద్య కోసం అమెను ఇంగ్లండ్ పంపించవలసి వచ్చింది అమె కొడుకు విషయం కూడా అంతే ఐతే ఆయన అది పూర్తి చేయలేదు ఆయన పిల్లలను ఇప్పుడు చదివిస్తున్నారు అనే మాట సరైనదే అయితే, మాస్కోలో చదివిస్తున్నారు, మన పాఠశాలలు వారికి మంచివి కానట్టు ఇందిరాగాంధీ విదేశీ బహుమతులు, సర్టిఫికెట్లు సంపాదించడానికి చాలా ప్రయత్నం చేశారు అందులో విఫలమై విదేశీయుల కోసం తానే ఒక బహుమతి ప్రారంబించి తిరిగి వచ్చే కీర్తితోనైనా సంతోషిద్దామని ఆశించారు బారత సంబంధం కంటే విదేశీ సంబంధం మెరుగైనది భారత చీటీ కంటే విదేశీ చీటీ సంతృప్తికరమయినది చివరికి బారతదేశంలో పేదరికం గురించి అధ్యయనాలు కూడా విదేశీ వనంతో, ప్రపంచబ్యాంకు దనంతో జరుగుతాయి మన స్వంత పేద ప్రజలను మన స్వంత డబ్బులతో మనం అధ్యయనం చేయలేనట్టు నెహ్రూలు మనను ఇక్కడికి దిగజార్చారు' □




DELUXE V.S.O.P.
LOUIS XI
LOUIS XI
DMA
LOUIS XI
The taste of 15th century France

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938-1972)
8 4 88, 15 4 88
శ్రీ విభవ నామ సం చైత్ర బ షష్ఠి బ చతుర్దశి
సంపుటము 80 : సంచికలు 33, 34
ముఖ్య సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు 3 00
పోస్ట్‌లో 6 నెలల చందా	రు 87 10
పోస్ట్‌లో 12 నెలల చందా	రు 174 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి జయప్రద
(ఫొటో - జగమోహన్)

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు

సీరియల్స్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక నటి కుష్బూ ముఖచిత్రం అత్యంత ఆకర్షణీయంగా ఉంది శ్రీ మల్లాది వెంకటకృష్ణమూర్తి గారి "వినాయకరావు పెళ్ళి" సీరియల్ చాలా ఇంటరెస్టింగ్‌గా సాగుతోంది నిత్య నూతన సీరియల్ "వేయి పడగలు" అనూహ్యమైన మలుపులతో కొనసాగుతూంది హరికిషన్‌గారి "ఆడపిల్లలు-అనుభవాలు" సీరియల్ సింప్లీ సూపర్బ్

ఎస్ మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ

* * *

నటి ఖుష్బూ ముఖచిత్రంతో ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆకర్షణీయంగా వుంది

సీరియల్స్ 'ఈ తరం యువతి', ఆడపిల్లలు అనుభవాలు, వినాయకరావుపెళ్ళి' ఆసక్తి దాయకంగా నడుస్తున్నాయి

కీర్తి కిష్టయ్య, రామవరం

* * *

ఈ వారం ఆంధ్ర పత్రికలోని మల్లాది సీరియల్ రియల్‌గా సుపర్బ్ హాస్యం లాస్యం చేసే "వినాయకరావు పెళ్ళి" వినోదభరితంగా ఉంది

ఆర్ వి రాఘవరావు, అద్దంకి

* * *

ఖుష్బు, ముఖచిత్రం చాల బాగుంది సీరియల్స్, వినాయకరావుపెళ్ళి చాల కామెడిగా, ఇంటరెస్ట్‌గా వుంది దారావాహికంగా వస్తున్న వేయిపడగలు చాల పదిలంగా తీస్తున్నాము ఈ సీరియల్‌ని

ఎల్ వి సుబ్బయ్య, పద్మావతి, గూడూరు

* * *

మల్లాదిగారి వినాయకరావు పెళ్ళి సీరియల్ నవ్వు తెప్పిస్తోంది చల్లాగారి 'పవిత్ర పాపి' ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తుంటాను

-నార్ల లలితా పద్మిని, చిన్నాపట్టు

కథలు

ఈవారం ఖుష్బూ ముఖచిత్రం ఖుషీ గావుంది

ఉద్యోగం చేసి సంపాదించే పెళ్ళి కాని కూతురు బంగారు గుడ్లు పెట్టే బాతు వంటిది ఆ బాతును మరో అయ్య చేతిలో పెట్టి కోరి కష్టాలు తెచ్చుకునే పిచ్చి తండ్రి ఈ కలి కాలంలో ఎక్కడో కాని కనిపించడు ఆ పిచ్చి తల్లి పెళ్ళి పెటాకులూ లేకుండా అలా కొవ్వొత్తిలా కరిగి పోవాల్సిందే' ఈ చరిత్రను దీపం పేరిట కమ్మని కథగా మలచిన దేవతిగారికి అభినందనలు

-వక్కలంక రామారావు, అనపర్తి

* * *

అందాల యువతార ఖుష్బూ ముఖచిత్రం పసందుగా వుంది దీపం, దేవుడు మీకు మేలు చేయాలి, కర్త- కర్మ, మూడు కథలు జీవితాలకి దగ్గరగా వున్నాయి అద్భుతంగా రాశారు

-చోడవరపు నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు, హైదరాబాదు

* * *

29-1-88, 5-2-88 ఖుష్బూ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉదయించే సూర్యునిలా ఉంది దేవుడు మీకు మేలు చేయాలి, ఆడ పుట్టువు, కథలు ఎంతో బాగుండి నేటి మన సమాజంలో సంఘటనలకి దగ్గరగా ఉన్నాయి


-పెయ్యేటి చాముండేశ్వరి, శ్రీకాకుళం

ధర్మపథం

నటి ఖుష్బూ ముఖ చిత్రముతో ఆంధ్ర సచిత్ర వారపత్రిక మమ్మల్ని ఎంతగానో ఆకర్షించింది

'నిజమైన భక్తికి ఆర్భాటం అక్కర్లేదు భక్తిలేని పూజ పత్రి చేటు యీ సందేశాన్ని ధర్మపథం శీర్షికలో శ్రీ బులుసు వెంకట రమణయ్యగారు చక్కగా వివరించారు

-బిట్రా రమణిమోహన్, కడప



వ్యాసాలు

29-1-88వ తేదీ సంచికలో క్రీడారంగం దుస్థితిని గురించి రాశారు ఈనాడు పాఠశాలలో ఆటల పరిస్థి ఘోరంగా ఉంది ఎక్కడా ఆటస్థలాలు లేవు ఉన్నవి ఉపయోగించటం లేదు ఈనాటి యువత శారీరకంగా బలహీనంగా ఉంటున్నారు పదిహేను ఏండ్ల వయసులోనే కళ్ళద్దాలు వాడుతున్నారు ఉసూరుమంటూ ఉంటారు మాదక ద్రవ్యాలు, సినిమాలు, అప్రయోజనకరమైన వ్యాపకాలు ఎక్కువ అయినాయి పోటీలకు కొన్ని టీములు తయారు చేసుకుంటారు వాటితోనే కాలక్షేపం చేస్తూ ఉంటారు ఒకానొకప్పుడు ఆటలు నిర్బంధంగా ప్రతి పాఠశాలలో ఆడించే వారు ఇప్పుడది ఒక ఎక్స్‌ట్రా కరికులర్ యాక్టివిటీ కింద మారిపోయింది ఈలాంటి యువత దేశానికి నిరుపయోగం -కె రామారావ్, హైదరాబాద్

సీరియల్స్

నటి 'రాధ' ముఖ చిత్రం ఆకర్షణీయంగా వుంది

ప్రముఖ రచయిత శ్రీ మల్లాదిగారి 'వినాయకరావు పెళ్లి' సీరియల్ చదువుతున్నంతసేపు ఓ కామెడీ సినిమా చూస్తున్న అనుభూతి కల్గుతుంది ఆదిలక్ష్మి తన రేడియో ప్రోగ్రాం రికార్డింగ్, వినాయకరావు, శాస్త్రిల పాత్రలు- రమణమూర్తి ప్రథమ కూతురు వివాహంలో టి వి లు అరేంజ్ చేయడం సరదాగా ఉంది

–పోలోజు వెంకటాచారి, హెచ్ సి యల్ టౌన్‌షిప్

★ ★ ★

ఆడపిల్లలు- అనుబవాలు ఈతరం యువతి, వినాయకరావు పెళ్ళి, డి యస్ పి విజయ్, వేయిపడగలు సీరియల్స్ రియల్లీ సూపర్బ్ ఇటువంటి సీరియల్స్ మరలా ప్రచురిస్తారని ఆశిస్తున్నాను ఎం బాస్కరరావు, చీరాల

★ ★ ★

మీరు ప్రచురిస్తున్న 'వినాయకరావు పెళ్ళి' సీరియల్ చాలా నవ్వు తెప్పిస్తుంది కామెడీ సీరియల్స్ చదువుతే మనసుకి హాయిగా వుంటుంది ఇందుకు మా కుటుంబ సభ్యులమంతా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం –వి లత, పోచంపాడు

★ ★ ★

'వినాయకరావు పెళ్ళి" సీరియల్ చదువుతున్నప్పుడు తిరిగి పత్రిక ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూడవలసి వస్తున్నది రచయితకు నా దన్యవాదములు –పూజారి సంజీవరాయుడు, అనంతపూర్ కాటన్ మిల్సు

★ ★ ★

మల్లాది సీరియల్ 'వినాయకరావు పెళ్ళి' చాలా ఆహ్లాదకరముగా ఉన్నది హరికిషన్‌గారి 'ఆడపిల్లలు - అనుభవాలు' సీరియల్ వాస్తవానికి ప్రతిబింబంగా ఉన్నది ఇంత మంచి సీరియల్స్ అందిస్తున్న ఆంధ్ర సచిత్ర వార పత్రికకు కృతజ్ఞతలు –యమ్ సూర్యనారాయణరాజు, కె శ్రీనివాసు, రామచంద్రాపురం

★ ★ ★

మల్లాది వెంకట క్రిష్ణమూర్తిగారి కలం నుండి వెలువడుతున్న వినాయకరావు పెళ్ళి సిరియల్ మమ్ములను ఆకట్టుకున్నది రచయితకు నా దన్యవాదములు

–పి సరోజనీరాయుడు, యర్రగుంటపల్లి

★ ★ ★

పద్మమన్నాటి కుటుంబరావుగారి సీరియల్ 'ఈ తరం యువతి'లోని యతి, ప్రాసలు చదువుతూ కడుపుబ్బ నవ్వుకుంటున్నాం వారికి నా అభినందనలు చాలా బాగుంటున్నాయి వీరి డైలాగులు –రాజవనిత, గుంటూరు

★ ★ ★

కవిసామ్రాట్ విశ్వనాధవారి వేయి పడగలు కోసం మా యింటిల్లిపాది 'ఆంధ్ర సచిత్ర వార పత్రిక' ఎప్పుడొస్తుందా అని వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటాము

మంత్రి శ్రీ పి వి నరసింహారావుగారు దీన్ని 'సహస్ర ఫణ్' నామంతో తర్జుమా చేసి, టి వి సీరియల్‌గా తీసుకు రాబోతున్నారని విని, హిందీ ప్రేమ్ తెలుగు వాళ్ళంతా హర్షిస్తున్నారు ఆంధ్రదేశంలో ఎందరో మహానుభావులున్నారు శ్రీ విశ్వనాధ్‌వంటి దర్శకులూ, శ్రీ యామినీ క్రిష్ణమూర్తిలాంటి నృత్యాంగనలూ, శ్రీ బాల మురళీలాంటి గాయకులూ, శ్రీ విజయరాఘవరావులాంటి సంగీత దర్శకులూ, శ్రీ నారాయణరెడ్డిలాంటి కవులూ ఈ సీరియల్‌లో కలిసి సృజనాత్మకంగా దీన్ని తీర్చి దిద్దాలని మేమంతా ఆశిస్తున్నాము

–గోవిందరాజుల వుపాధ్యాయ, బొంబాయి

కథలు

రాద ముఖ చిత్రంగా వెలువడిన సంచికలోని అన్ని కదలలో ఇంకెన్నటికీ వీడను కద బాగుంది ఇష్టమైనవి జరుగనప్పుడు, జరుగుతున్నది ఇష్టపడటంలోనే ఆనందముంటుందన్న ఓ ఆంగ్లోక్తిని జ్ఞప్తికి తెస్తూ సాగిందీ కథ కదను నడిపిన తీరు కూడ ప్రశంసార్హం –ఆర్ వి రామవరావు, అద్దంకి

★ ★ ★

నటి రాగ ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రిక బాగుంది 'నిందితుడు' కథ ఎంతో బాగుంది రచయిత్రి దేవరకొండ వేంకటలక్ష్మి గారికి నా అబివందనలు

–పి సుకన్య, వల్లబరావుపాలెం


న్యూఢిల్లీ లేఖ

12, 19-3-88వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలోని డా జయ్‌దుబాషిగారి న్యూఢిల్లీ లేఖ చదివాను మార్క్సిస్టు పార్టీ నాయకులు ఇటీవల మాస్కో వెళ్లి వచ్చిన సందర్భంగా వాళ్ళు జరిపిన చర్చను డా జయ్ దుబాషిగారు అవహేళన చేయడం ఆయన స్థాయికి తగినట్టు లేదు సోవియట్ నాయకునికి నంబూద్రిపాద్‌కి మధ్య జరిగిన సంబాషణను వ్యంగ్యంగా వ్రాయడం హుందాతనం అనిపించుకోదు –బి సుదర్శన్, భీమవరం

సైన్స్ క్విజ్


అందాల తార 'రాద' ముఖ చిత్రం చూడ ముచ్చటగా ఉంది ఆంధ్ర సచిత్ర వార పత్రిక- రవి కళాశాల సంయుక్తంగా నిర్వహించిన సైన్స్ క్విజ్ యువతరానికి మంచి స్ఫూర్తి నిచ్చింది చాలామంది విద్యార్థి-విద్యార్థినీలను గొప్పగా ఆకట్టుకున్న విజ్ఞాన దాయకమైన క్విజ్ ఇది ఈ సైన్స్ క్విజ్ విద్యార్థులలోని విజ్ఞానాన్ని వెలికి తీయగల సరికొత్త ఆయుధం నిజంగా ఒక బృహత్తర కార్యాన్ని నిర్వహించిన ఆంధ్ర సచిత్ర వార పత్రికకు- రవి కళాశాల వారికి హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేసుకుంటున్నాము

–న్యాయపతి రమేష్‌బాబు, హైదరాబాద్ □



సీరియల్

వినాయకరావు పెళ్ళి



మల్లాది వెంకటకృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

"మద్యలో ఆపేశావేమ్మా పాట? చాలా బాగా పాడుతున్నావ్ ఏదీ, పాడు" చెప్పింది చాముండేశ్వరి

ఆదిలక్ష్మి మంగళహారతి పాట పాడుతుంటే ముత్తయిదువులంతా కలసి కాబోయే దంపతులిద్దరికీ హారతిచ్చారు

వినాయకరావు చూపులన్నీ తన మీదే వుండటం, ఆ చూపుల్లో ఎంతో ఏంగ్జయిటి, టెన్షన్ వుండటం గుర్తించింది ఆదిలక్ష్మి గుండెల్లో కార్చిచ్చు కాల్తుంటే ఎలా చూస్తారో అలాంటి చూపులు కాలే ఇసుకతుఫాన్‌లో చిక్కుకుని నిస్సహాయంగా చూసేలాంటి మనిషి చూపులు అవి ఆకలి చచ్చిపోయిన వ్యక్తి, నిద్ర మరచిపోయిన వ్యక్తి చూసేలాంటి చూపులు ఆ చూపులని అర్థం చేసుకుంది ఒక్క ఆదిలక్ష్మే

చాముండేశ్వరి మరో విదంగా అర్థం చేసుకుంది

"ఏమిట్రా ఆ పిచ్చి చూపులు? నిన్నేరా ఏమయింది?" వినాయకరావుని కుదిపితే కాని అతను ఈ లోకంలోకి రాలేదు

"ఏమైందిరా?" అడిగాడు షణ్ముగరావు కూడా

వినాయకరావు గొంతపెగల్లేదు సమాధానం చెప్దామంటే

"ఏమిటి బాబు? అమ్మాయి మీ అమ్మలా దడుసుకునేలా పాడలేదుగా ఏమైంది?" అడిగాడు డాంబికేశ్వరరావు కూడా

ఎవరికీ సమాధానం చెప్పలేదు వినాయకరావు పెళ్ళి చూపుల్లో కూర్చున్నట్టుగా ఆదిలక్ష్మి తల వంచుకుని కూర్చుని వేలితో చాప చివర వున్న పుల్లలని పీకసాగింది

"అయ్యా సమయం సమీపించింది నిశ్చితార్థం చేద్దాం ఆ బియ్యం పళ్ళెం మీద పెళ్ళి కూతురు కుడి చేతిని, ఆ చెయ్యిపైన పెళ్ళి కొడుకు కుడి చేతిని వుంచండి అయ్యా, ఓ బంగారు వుంగరం, తేనె కావాలి" చెప్పాడు పురోహితుడు

శాస్త్రికి స్నేహితుడి బాధ అర్థమయింది కుమారి శృతిగా పరిచయం అయిన ఆదిలక్ష్మితో అతను మొట్టమొదటిగా ప్రేమలో పడ్డాడని ఇట్టే గ్రహించాడు వినాయకరావు ఆ సంగతి ఆదిలక్ష్మి కూడా వినాయకరావు పరిస్థితి ద్వారా గ్రహించిందన్న సంగతి కూడా పసి గట్టాడు

అతనికి వినాయకరావు మీద జాలేసింది జస్ట్ అప్పుడే ఓ గదిలో ఓ అమ్మాయితో ప్రేమలో పడ్డాడు మరి కొన్ని క్షణాల్లో ఆ గదిలో తనే చాలా కాలం కలలు గంటున్న అమ్మాయి ముందే ఇంకో అమ్మాయితో నిశ్చితార్థం జరగబోతోంది

"వాటే పిటీ!"

తను ఎలా తన ఫ్రెండ్‌కి సహాయం చేయగలనా అని ఆలోచించాడు ఏదీ తట్టలేదు

పురోహితుడికి బంగారు వుంగరం, తేనె ఇచ్చారు అతను తేనెలో ఆ వుంగరాన్ని ముంచి బియ్యం మీద ఏదో రాయబోతున్నాడు

కాలింగ్ బెల్ మోగింది

తలుపు తీసింది ఇంటి వాళ్ళమ్మాయి

జరిగిన కథ – 7 : వినాయకరావుకు శృతి పరిచయం కొద్దిలో తప్పిపోతుంది ఆదిలక్ష్మి పెళ్ళి సంబంధాన్ని తప్పించుకుంటుంది వినాయకరావు పెళ్ళి గురించి మాట్లాడడానికి మామయ్య వస్తాడు ఆ పెళ్ళి తప్పించుకోవడానికి మార్గాలు వెతికి విఫలమవుతాడు వినాయకరావు పెళ్ళి చూపుల దగ్గర పాట పాడిన ఆదిలక్ష్మే శృతి అని వినాయకరావు తెలుసుకుంటాడు ఇద్దరూ ఒకరి కొకరు పరోక్ష పరిచయాన్ని తెలుసుకుంటారు


1వ వారం
2వ వారం
3వ వారం
4వ వారం
5వ వారం
చూడండి!
కేవలం 6 వారాల్లో త్వరగా
మీ చాయ మెరుగవుతుంది
6వ వారం
క్లియర్•టోన్
ద్వారా చాయ మెరుగయ్యే పథకం
మీ ముఖంపైన చాయ మరింత మెరుగ్గా మిలమిల మెరిసేలా, ప్రకృతి మీకిచ్చిన వరంలా.
క్లియర్•టోన్ చాయను మెరుగు పరిచే క్రీమ్. చేస్తుందిది నిజం.
క్లియర్•టోన్‌ని రోజుకి రెండుసార్లు మృదువుగా రాయండి. దానిలోని మృదుత్వాన్ని మీ చర్మంలో లోపలికి యింకుతూన్న అనుభవాన్ని పొందండి. అద్భుతమైన ఆ సుగంధం. క్లియర్•టోన్
—మిగిలేదిక కేవలం 4 విధాల చర్య యొక్క మొదలు.
అద్వితీయమైన తీరులో చర్మపు చాయని మెరుగు పరిచే పదార్థం (మరే క్రీములోనూ లేదు యిది), మీ చర్మం లోపలనుంచి ప్రకృతి సహజమైన ఆ మెరుగు మెరుపును పునరుజ్జీవితం చేస్తుంది.
సూర్యకిరణాలను వడగట్టగల ప్రత్యేకమైన పొర మీకు రోజంతా రక్షనిస్తుంది. సూర్యకిరణాల నుంచి నల్లబడకుండా.
సమృద్ధవంతమైన మాయిశ్చరైజర్ మీ చర్మాన్ని అలా కోమలంగా యవ్వనంలోని నేవళంగా వుండే ఆ లక్షణాన్ని తీసుకొస్తుంది.
వారాలు తిరిగే సరికల్లా చర్మంపైన మచ్చలలా మాసిపోతాయి. అలా చూస్తూచూస్తూ ఆరు వారాలు తిరిగేసరికల్లా క్లియర్•టోన్ తెచ్చే ఆ తేడాని మీరే చూస్తారిక-దేశములల్లోని వేలకి వేల స్త్రీలూ యిప్పటికే వాడి అనుభవంలోకి తెచ్చుకున్న ఆ అనుభవాన్ని.
Clear·tone
the perfect fairness cream
క్లియర్•టోన్ తెచ్చే మెరుగైన చాయను మీరూ చేజిక్కించుకోవాలిక కదూ?
లండన్ • ప్యారిస్ • న్యూయార్క్

ఎదురుగా యూనిఫాంలో వున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్, పక్కనే కలర్ టి వి ని పట్టుకుని నించున్న ఇద్దరు కానిస్టబుల్స్ కనపడ్డారు

"ఏమిటి? మా టి వి దొరికిందా?" అడిగింది ఆ ఇంటావిడ ఆనందంగా

"మీదేనండి దయనోరా ఇవాళ మధ్యాహ్నమే దీన్ని అమ్ముతుంటే దొంగని పట్టుకున్నాం" చెప్పాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్

ఆవిడ ఆనందంగా లేచింది కాన్‌స్టబుల్ దాన్ని లోపలకి తెచ్చి బోసిగా వున్న టి వి స్టాండ్ మీద వుంచాడు


"నిజానికి కోర్టు ద్వారా ఇది మీకు రావాలంటే చాలా కాలం పడుతుంది ఇంకా ఇతర వస్తువులు ఆ దొంగ దగ్గర పట్టుకున్నాం కాబట్టి వాటితో కేసు పెడతాం మీ దొంగతనం ఫైల్‌ని మూసేస్తాం" చెప్పాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ .

"ఇవాళ ఎంత సుదినం? అసలిది మళ్ళీ దొరుకుతుందనే అనుకోలేదు" చెప్పింది ముదినేపల్లావిడ ఆనందంగా

"మీ అదృష్టం" చెప్పింది చాముండేశ్వరి

"ఎలాగూ వచ్చారు నాయనలారా మా బిడ్డ మీద ఇన్ని అక్షింతలు వేసి దీవించి పొండి" చెప్పింది షణ్ముగరావు భార్య

శాస్త్రి వంగి వినాయకరావు చెవిలో ఏదో చెప్పాడు వెంటనే వినాయకరావు లేచి పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ కాన్‌స్టబుల్స్ దగ్గరకి వెళ్ళి ఇద్దర్నీ లాగి పట్ ఫట్‌మని కొట్టాడు



"ఏమిటిది?" అడిగాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గద్దింపుగా

వినాయకరావు వాళ్ళిద్దర్నీ మరోసారి పట్ పట్‌మని రెండో చెంప మీద కొట్టాడు

ఒరేయ్ డ్యూటీలో వున్న పోలీసుల్ని కొట్టడం నేరంరా అరెస్ట్ చేస్తారు' చెప్పాడు శాస్త్రి

వినాయకరావు మారు మాట్లాడకుండా ఆ సర్కిల్‌ని కూడా రెండు చెంపల మీదా కొట్టాడు, అంతా నిశ్చేష్టులై చూస్తుండగా ఒక్క శాస్త్రి మాత్రం తొణక్కుండా జరిగేది చూస్తున్నాడు

ఆ కుర్రాడు చెప్పింది విన్నారుగా అరెస్ట్ హిమ్" అరిచాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్

వెనక్కి తిరిగి బూట్లు టక టకలాడించుకుంటూ వెళ్ళిపోయారు అంతా తేరుకునేసరికి అక్కడ పోలీసులు లేరు, వినాయకరావు లేడు

"ఏమిటంత పని చేసాడు?" షణ్ముగరావు ఆశ్చర్యంగా చెప్పాడు

"పాత పగలేమయినా వున్నాయా నాయనా?" అడిగింది చాముండేశ్వరి శాస్త్రిని

"అలాంటి వేం నాకు తెలిసి లేవండి" చెప్పాడు శాస్త్రి ఆశ్చర్యం నటిస్తూ

"నా సంభావన ఇప్పిస్తే నే వెళ్ళొస్తాను" చెప్పాడు పురోహితుడు

"ఇవాళ వీడికేమైంది?" ఆశ్చర్యపోయాడు డాంబికేశ్వరరావు

"ముందర పోలీస్ స్టేషనికి వెళ్ళి వాణ్ణి లాకప్‌లో చితగ్గొట్టి చంపేసే లోగా రక్షించి తీసుకురండి" చాముండేశ్వరి రుద్ధ కంఠంతో చెప్పింది

"నా సంభావన" గుర్తు చేశారు పురోహితుడు

"పదండి పోలీస్ స్టేషన్‌కి వెళితే అసలెందుకిలా చేసాడో తెలుస్తుంది" చెప్పాడు షణ్ముగరావు లేస్తూ

"నా సంబావన "

"మా ఏడుపు మేం ఏడుస్తుంటే మధ్యలో నీ గోలేమిటి? పని జరక్కుండా సంబావన్ల ఎవరిస్తారు" అరిచింది షణ్ముగరావు బార్య

"నాకిదే ముహూర్తానికి ఇంకో కార్యం వుంటే దాన్ని కాదని వచ్చాను అక్కడికి వెళ్ళినా బావుండేది"

"ఇపుడెవరొద్దన్నారు వెళ్ళు" అరిచింది చాముండేశ్వరి

మగాళ్ళు అంతా బయటకి నడిచారు ఆదిలక్ష్మి లేచి బయటికి వచ్చి ఇంటి దారి పట్టింది ఆమెకి వినాయకరావు వై ఐ రావు ఒకరే అవటం ఓ విచిత్రమయితే, వినాయకరావు పోలీసుల్ని కొట్టడం రెండో విచిత్రంగా తోచింది

* * * * *

"నన్నే కొడతావురా లం. "

పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బెల్టు తీశాడు

"ఒక్క సారి నా చేతులు వదలండి" తనని కదలకుండా రెండు చేతులు విరిచి పట్టుకున్న కాన్‌స్టబుల్స్‌ని కోరాడు

వాళ్ళు వదల్లేదు

"సరే నోటితోనే నమస్కారం చేస్తున్నాను సర్ మిమ్మల్ని కొట్టాలని కాదు మీ మీద నాకేం కోపం లేదు నా జీవితంలోని ఓ శాశ్వత ఖైదు నించి తప్పించడానికే మిమ్మల్నిలా కొట్టాను మన్నించండి మీ ఇష్టం వచ్చినంత సేపు కొట్టుకోండి ఫర్వాలేదు నేనేం అనుకోను" చెప్పాడు వినాయకరావు

"ఏమిటి నువ్వనేది?" అడిగాడు సర్కిల్ ఇనస్పెక్టర్

"మీరా ఇంటి కొచ్చి చూశారుగా నాకిష్టం లేకపోయినా బలవంతంగా అ సుబ్బులుకిచ్చి పెళ్ళి చేయడానికి వాళ్ళింట్లో నిశ్చితార్థం చేస్తున్నారు అక్కడ నించి ఎలా బయట పడాలో నాకే బోధ పడలేదు మీరు ఇంకొంచెం ఆలస్యంగా వచ్చి వుంటే ఆ కాస్త అయిపోయేది మిమ్మల్ని కొడితే అరెస్ట్ చేసి తీసుకు వస్తారని నా ఫ్రెండ్ శాస్త్రి సలహా ఇచ్చింతరువాత వెనకా ముందూ ఆలోచించక ముందు మిమ్మల్ని కొట్టి బయట పడ్డాను"

వినాయకరావు సిన్సియర్‌గా చెప్పాడా లేదా అని కాసేపు ఆలోచించాడు సర్కిల్ తర్వాత అడిగాడు

"ఇది నిజమేనా?"

"మా అమ్మ మీద వట్టు ఇందాక నా పక్కన వంగ పండు పట్టు చీరలో వున్నది మా అమ్మేనంది"

సర్కిల్ ఇన్స్పెక్టర్ చేతిలో ని బెల్ట్ ని మళ్ళీ నడుముకు కట్టుకుంటూ పక పక నవ్వాడు

"వదలండి" చెప్పాడు కాన్‌స్టబుల్స్‌కి

వాళ్ళు వదిలాక చెప్పాడు

"ఇద్దరికీ టీ తీసుకు రండి రావోయ్"

ఇద్దరూ సి ఐ గదిలోకి వెళ్లారు

"కూర్చో"

తన కుర్చీకి ఎదురుగా వున్న కుర్చీని చూపించాడు సర్కిల్ ఇన్స్పెక్టర్

"అంటే మీరు నన్ను కొట్టడం లేదా?" అడిగాడు వినాయకరావు ఆశ్చర్యంగా

"లేదు "

"కొద్దిగా కూడా?"

"లేదు "

"నేనే మీ అందర్నీ కొట్టినా?"

"ఊహు కూర్చో ముందు "

మీరు చాలా మంచి పోలీస్ ఆఫీసర్ అండి" చెప్పాడు వినాయకరావు

"అసలు సంగతేవిటి చెప్పు" అడిగాడు సర్కిల్ ఇన్స్పెక్టర్

ఉన్నది ఉన్నట్టుగా చెప్పాడు వినాయకరావు పూర్తిగా విన్నాక పక పక నవ్వి చెప్పాడు సి ఐ

"భలే వాళ్లోయ్, నీవు నీ ఫ్రండ్ కొడితే-ఈ ఐడియా ఇచ్చినందుకు శాస్త్రిని కొట్టాలి నా వూహ నిజమయితే అతనిక్కడికి రాడు ఎనీవే విష్‌యు గుడ్‌లక్"

చెయ్యి చాపి కరచాలనం చేసాడు సి ఐ

ఆదుర్దాగా లో పలికి వచ్చారు షణ్ముగరావు, డాంబికేశ్వరరావు

"ఏరా అప్రాచ్యపు వెదవ దొంగని పట్టుకున్న ఇలాంటి పెద్దమనిషిగారిని కొట్టడానికి నీకు చేతులెలా వచ్చాయిరా?" కోప్పడ్డారు డాంబికేశ్వరరావు

"సార్, తప్పయిపోయింది ఇదే వాడు చేసిన మొదటి నేరం ఏదో ఎల్ ఐ సి లో గౌరవంగా పని చేసుకుంటున్నాడు దయ చేసి వదిలి పెట్టండి" షణ్ముగరావు సి ఐ ని బ్రతిమాలాడు


"నో, వీల్లేదు, మేం ఓసారి అరెస్ట్ చేసాక కోర్టులో ప్రవేశ పెట్టి, శిక్ష పడ్డాక



నాటి పెళ్ళిముచ్చట్లు

తొందరపాటు

ఆ రోజు నా పెళ్ళి రోజు పెళ్ళికి యిక రెండు గంటలు వ్యవధి వుందనగా నా ప్రాణమిత్రుడు బరంపురం (ఒరిస్సా) నుంచి వచ్చాడు వచ్చి రావటంతోటే పెళ్ళికూతురు ఎవరు చూపమని అల్లరి చేసాడు ఎలాగోలా పెళ్ళికూతుర్ని చూపాను బెస్ట్ సెలక్షన్ అని మెచ్చుకొంటూనే నే చెప్పినట్లు చెయ్యగలవా? అని బెట్ కట్టాడు వాడిదగ్గర ఓడిపోవడం యిష్టంలేక 'ఒకే ఏం చెయ్యమంటావ్' అని దీమాగా అడిగాను 'తన మిత్రురాళ్ళ మధ్య వుండగా నీ కాబోయే శ్రీమతి చేత యీ చాక్లెట్ తినిపించాలి సరేనా అన్నాడు నేను 'ష్యూర్' అని వాడి దగ్గర్నుండి చాక్లెట్ తీసుకొని పెళ్ళి కూతురున్న గదివైపు నడిచాను గది గుమ్మం ముందుండి లోపలికి చూసాను ఆకుపచ్చ రంగు పట్టుచీరలో వున్న అమ్మాయినే పెళ్ళికూతురుగా నిర్ధారించుకొని వేగంగా వెళ్ళి వెనుక పాటుగా నిలుచుని నా చేతిలో రేపర్ తీసేసిన చాక్లెట్‌ను మాట్లాడుతున్న అమ్మాయి నోట్లో పెట్టేసాను నా చర్యతో ఉలిక్కిపడ్డ ఆ అమ్మాయి విసురుగా వెనక్కు తిరిగి నా చెయ్యి పట్టుకుని వేగంగా ఒక్కటిచ్చుకొనేది



నా ముఖం చూచి ఒక్కసారిగా వెనక్కు తగ్గి 'ఏంటి బావా' అని సిగ్గుపడుతూ తుళ్ళి పడి నవ్వుతున్న మిత్రురాళ్ళతో కలసి మరో గదికి తుర్రుమంది షాక్ కొట్టినట్లు నిలుచుండి పోయిన నన్ను 'ఏంటోయ్ మీ ఆవిడనుకొని మరదల్ని అల్లరి పెట్టావ్ చీర ఒక్కటే కావటంతో పొరపడ్డావ్ బ్రదర్ నీకు తొందరేకాని పరిశీలనా శక్తి తక్కువ అందుకే నిన్ను అల్లరిపెట్టించడానికి మేం ఆడిన నాటకమే సుమా'' అని భుజం తట్టి నవ్వేసరికి విషయం అర్థమై కొద్దిగా సిగ్గుపడి, తేరుకొని నేనూ వారితో శృతి కలిపాను నాటి పెళ్ళి ముచ్చట తలుచుకొంటే ఈ రోజూ నాకు నవ్వాగదు

-వై చంద్రశేఖరరెడ్డి,
చిత్తూరు

* * *

అందమైన అనుభూతి

మొదటిసారిగా మా శ్రీవారు నన్ను 1984వ సంవత్సరం నవంబర్ నెలలో పెళ్ళి చూపులు చూశారు ఆ రోజే నన్ను ఇంటర్వ్యూ కూడా చేశారు కొన్ని కారణాలవల్ల అప్పుడు ముహూర్తాలు పెట్టుకోలేదు అందువల్ల మా వాళ్ళు నాకు వేరే సంబంధాలు చూడసాగారు కానీ నేను మాత్రం వారిని తప్ప మరొకర్ని చేసుకోనని పట్టుబట్టాను ఎలాగైతే నేమి నా పట్టుదల నెగ్గి మా వివాహం 1985వ సంవత్సరం డిసెంబరు నెలలో జరిగింది ఆ రోజు మా వదినా వాళ్ళు "మొత్తం మీద విజేత వయ్యావే" అంటూ మెచ్చుకున్నారు



వినాయకరావు పెళ్ళి

కాని వదిలిపెట్టం'' చెప్పాడు సి ఐ కోపం నటిస్తూ

'ఈ ఒక్కసారి మన్నించి క్షమించండి సర్''

''వీల్లేదు''

డాంబికేశ్వరరావు జేబులోంచి వంద రూపాయల కాగితం తీసి సి ఐ కిచ్చి చెప్పాడు

''మనలో మన మాట ఇదుంచండి సర్

''ఏమిటి? నాకే లంచం ఇస్తున్నారా' మిమ్మల్ని అరెస్టు చేయాల్సి వుంటుంది '

'అబ్బే లంచం అంటే లంచం కాదండి ఇది '

' మరేంటి వంచ'

''ఉడతా భక్తి'

ఏం? నేను ఉడతలు పట్టే వాడిలా కనపడుతున్నానా?'' గద్దించాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్

అమ్మమ్మ ఎంత మాట నేనలా అనలేదండి ''

ఇతన్ని రేపు కోర్టుకి హాజరు పరచాలి ఇక మీరంతా వెళ్ళొచ్చు ''

అది కాదండి ''

ఇంకో క్షణం ఇక్కడ ఎవరున్నా సరే వాళ్ళనీ అరెస్టు చేస్తాను వెళ్ళండి '

''రాత్రి భోజనం మీరే పెడతారా లేక మేం తీసుకు రావచ్చా? అడిగాడు షణ్ముగరావు

మేం పెడతాం కాని వెళ్ళండి

చేసేది లేక వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు


''ఒకే మిస్టర్ వినాయకరావు మీరు వెళ్ళొచ్చు'' చెప్పాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్

అతను సి ఐ తో కరచాలనం చేసి వెళ్ళిపోయాడు

* * * * *

రిక్షాలో ఇంటికి వెళ్తున్న ఆదిలక్ష్మికి ఎంతో విస్మయంగా వుంది తన గోత్రాన్ని అభినందిస్తూ ఉత్తరం రాసింది తమింట్లో అద్దెకున్న వినాయకరావేనా! అతనిలో ఇంత తాదాత్మ్యత, ఇంతటి సున్నితమయిన భావాలు వున్నాయా?

ఎప్పుడూ తమతో పోట్లాడే వినాయకరావునే ఇంత కాలం చూసింది



సరిగ్గా పెళ్ళి రోజే మేము 'విజేత' సినిమాకు వెళ్ళాము ఆ నాటి నా అనుభూతి అందమైనది పెళ్ళి ముచ్చట వచ్చినపుడల్లా ఈ సంఘటన గుర్తొచ్చి మా మధ్య చర్చనీయాంశమై చక్కని కాలక్షేపం కలిగిస్తుంది


-బొగ్గరపు ఇందిరాకృష్ణ,
పామూరు (ప్రకాశం)

* * *

అవాంతరాలు!

మా పెళ్ళయి 30 సం లు అయినప్పటికీ అప్పటి పెళ్ళి విశేషాలు తలచుకుంటూంటే నవ్వొస్తుంది ఆ కాలంలో పిల్లలకు చిన్నప్పుడే పెళ్ళి చేసేవారు మా పెళ్ళికి మొదట లగ్నం పెట్టారు పెళ్ళి ఇంక కొన్ని రోజులుందనగానే మా వదిన చనిపోయింది శుభసూచకం కాదంటూనే త్వరలోనే మరో లగ్నం పెట్టారు పెళ్ళి రోజు రానే వచ్చింది చుట్టుపక్కాలు రానే వచ్చారు అంతా హడావుడి సరే పెళ్ళి కొడుకుని అప్పటి ఆచారం ప్రకారం గుఱ్ఱం మీద ఎక్కించేసరికి అది పరుగులు తీసి ఎక్కడో ఊరవతల వెళ్ళి ఆగింది మొత్తానికి పెళ్ళి అయిందని అందరూ సంతోషపడుతున్నారు మమ్మల్ని ఊరేగించడానికి పల్లకి తెచ్చారు దానిలో కూచోబెట్టి తిప్పుదామని ఎత్తేసరికి దండె విరిగింది ఇదంతా లగ్న మార్పిడి వల్లనని అనుకున్నారు ఇన్ని అవాంతరాలు ఏర్పడినప్పటికీ మా సంసారం ఇప్పటికీ సజావుగానే సాగుతున్నది

-రమణి, నల్లగొండ



తలంబ్రాల స్టిల్!

"నాటి పెళ్ళి ముచ్చట్లు" అని చదవగానే మా పెళ్ళినాటి ఓ సంఘటన గుర్తొచ్చింది

నేను శ్రీవారు పెళ్ళి పీటల మీద కూర్చుని వున్నాము మావారు నాకు మాంగల్యం కట్టిన అనంతరం మాముందు తలంబ్రాల తట్టలు ప్రత్యక్షమయ్యాయి యింక శ్రీవారు వుషారుగా తన దోసిళ్ళలో తలంబ్రాలు తీసుకుని



ఆపకుండా నాతలమీద పోస్తున్నారు నాకు ఒక్కసారి కూడా చాన్స్ యివ్వలేదు నా ఫ్రెండ్స్ నన్ను ప్రోత్సహించి నాదోసిళ్ళలోని తలంబ్రాలను అతని తలమీద పోయించడానికి నా చేతులను అతని తల దగ్గరకు తీసుకొచ్చారు అదే టైంలో శ్రీవారు కూడా తన దోసిళ్ళతో నాతలవైపుగా చేతులురానిచ్చారు యిద్దరం చేతులు ఒకేసారి ఎత్తడం వల్ల యిద్దరి దోసిళ్ళు పైనే ఆగిపోయాయి తను చేతులు దించితే నేను పొయ్యాలని నేను నేను దించితే తను పొయ్యాలని శ్రీవారు యిద్దరం ఓ రెండు నిముషాలు అలా ఉండి పొయ్యాము నేనె తగ్గి శ్రీవారికి అవకాశం యిద్దామంటే నా ఫ్రెండ్స్ ఒప్పుకోవడం లేదు శ్రీవారు తనే ముందు పొయ్యాలనే పట్టుదలతో అలాగే వున్నారు ఫోటోగ్రాఫర్‌కు యిదో మంచి సీన్‌గా కనిపించి టక్కున కెమెరా క్లిక్ మనిపించాడు ఓ రెండు నిమిషాలు పెళ్ళిపందిరి నవ్వులతో నిండిపోయింది

కె ప్రమీల, కుఱిచేడు (ప్రకాశం) □

వినాయకరావు వ్యక్తిత్వం అతని ఉత్తరాల్లో చూసింది

అతనికి నిశ్చితార్థం అని తనకి కాని, తమ కాంపౌండ్‌లో అద్దెకున్న వాళ్ళలో ఎవరికీ తెలీదు ఎందుకని పిలవలేదో? తనని అర్జెంట్‌గా కలవాలని ఎందుకు లెటర్ రాసినట్టు? అన్నిటికీ మించి ఆ పోలీసుల మీద ఎందుకలా చెయ్యి చేసుకున్నట్టు? అతనిలో అంతటి దుడుకుతనం తనెన్నడూ చూడలేదు

తను పాట పాడేప్పుడు గొంతు మారడం నిజమేనన్నమాట లేకపోతే తన మాట విన్నాడు కాబట్టి ఆ పాట పాడింది కూడా తనేనని గ్రహించి వుండేవాడు అది ఇందాక తను అతని ఎదురుగా పాడితే కాని కనుక్కోలేకపోయాడు

రిక్షా ఇంటికి చేరడంతో ఆలోచనలని ఆప డబ్బు చెల్లించి ఇంటికి చేరుకుంది వినాయకరావు పోర్షన్ వైపు చూసింది తాళం కప్ప వేలాడుతూనే వుంది

పోలీసులు అతన్నేం చేస్తున్నారో అనుకుంది జాలిగా

అరగంట తర్వాత పెద్దగా తన పాట వినబడటంతో బయటకి వచ్చింది ఆదిలక్ష్మి ఇప్పుడు వినాయకరావు ఇంటి తలుపులు తీసి వున్నాయి ఆ గదిలోంచి తన పాట వినిపిస్తోంది అప్రయత్నంగా అటు వైపు అడుగులు వేసింది బయట ఆగి లోపలకి తొంగి చూసింది

వినాయకరావు, శాస్త్రి ఇద్దరూ వున్నారు

తలుపు మీద చిన్నగా తట్టింది ఆదిలక్ష్మి, వినాయకరావు ఆమెని చూసి లేచి పిలిచాడు ఆత్రంగా


'రండి"

ఆదిలక్ష్మి లోపలకి వచ్చింది వచ్చి ఏం మాట్లాడాలో తెలీక అలాగ నిలబడింది

శాస్త్రి టేప్ రికార్డర్ సౌండ్ తగ్గించాడు బయటనించి రమణమూర్తి అరుపు 'కాస్త మెల్లిగా వినలేరు పాట ఎంత బావున్నా' అని

శాస్త్రి బయటకి నడిచాడు ఆదిలక్ష్మి నెమ్మదిగా తల ఎత్తి వినాయకరావు వంక చూసింది అతను ఆమె వంకే ఆరాధనగా చూస్తున్నాడు చిన్నగా నవ్వాడు వినాయకరావు ఆదిలక్ష్మి కూడా నవ్వింది నెమ్మదిగా మొదలయిన ఇద్దరి నవ్వు క్రమంగా అధికం అయింది

"మీరు పోలీసుల నెందుకు కొట్టారు?" అడిగింది ఆదిలక్ష్మి



'మీరే కుమారి శృతి అని తెలియడంతో ''

''దానికీ, దీనికీ ఏమిటి సంబంధం?''

''నా వుత్తరాలని బట్టి మీకు ఈపాటికి అర్థం అయి వుండాలి నాకు మీ పాటన్నా, పాట ద్వారా మీరన్నా ఎంత ఇష్టమో సుబ్బుల్ని నాకు కట్టపెట్టాలని మా వాళ్ళ కోరిక నాకది ఇష్టం లేదు దారుణంగా బలవంతంగా నన్నిక్కడికి తీసుకు వచ్చారు మీరే శృతి అని తెలియగానే ఇక ఆ నిశ్చితార్థం జరక్కూడదనుకున్నాను దాంతో పోలీసుల్ని కొడితే నన్ను పట్టుకెళ్తారని, ఆ రబసనించి తప్పించుకోవచ్చని అలా చేసాను నా పథకం పారింది ''

''ఇలా అడ్డదారెందుకు? మీకిష్టం లేదని చెప్పొచ్చుగా?''

''చెప్తే అలాగా? ఏడిసావ్‌లే కాని కూర్చో అని మా నాన్నగారంటే, బియ్యం లోంచి చేతిని కదపకు' అంటాడు మా మామయ్య వాళ్ళు పూర్వ కాలం మనుషులు వాళ్ళ కళ్ళకి నేనింకా చిన్న పిల్లాడినే, వాళ్ళ మాట వినేవాణ్ణే కాకపోతే అదికారం చేలాయించి పెద్దరికంతో ఏమయినా చేయించవచ్చనే ధీమా, ఓ పట్టాన ఏదీ అర్థం చేసుకోడానికి ప్రయత్నించే మనుషులు కారు ''

''పాపం సుబ్బలక్ష్మి, ఫీలవదూ?''

''పీటల మీద కూర్చోబోయే ముందు, జస్ట్ అర గంట మునుపే చెప్పాను నాకు ఈ వివాహం ఇష్టం లేదని అదీ పెద్ద వాళ్ళలాగే కొట్టిపారేసింది''

ఇద్దరి మధ్యా కాసేపు నిశ్శబ్దం

''మీరెలా వచ్చారక్కడికి?'' అడిగాడు వినాయకరావు

''మా ఇంట్లో బందువుల నిశ్చితార్థం జరుగుతోంది, మంగళ హారతి పాట పాడాలి రమ్మని తీసుకొచ్చింది నా ఫ్రెండ్ మా కాలేజ్‌లో ఎవరింట్లో ఇలాంటి ఫంక్షన్ అయినా నన్ను తీసుకెళ్తుంటారు ''

''హౌ లక్ అయామ్! ఆ అమ్మాయి మీ ఫ్రెండవటంతో? లేకపోతే ఈ దాగుడు మూతలు మన మధ్య చాలా కాలం జరిగేవి పుట్టిన రోజున బిర్లా టెంపుల్‌కి రాలేదే మీరు?''

''వర్షం రావడంతో అమ్మ బయటకి కదలనివ్వలేదు ''

''మీరు కుమారి శృతి పేరెందుకు పెట్టుకున్నట్టు?''

''కుమారి శృతి కాదు శృతి పేరుతో పాడుకుంటూనే పెళ్ళి కాలేదు కాబట్టి రేడియోలో కుమారి శృతి అని చెప్తారు పేరు ''

''ఐసీ ''

''మా నాన్నగారికి నేను రేడియోలో పాడటం ఎంత మాత్రం ఇష్టం లేదు ఆయనకి తెలీకుండా రహస్యంగా వుండాలని పేరు మార్చి పాడుతున్నాను శృతి అన్న పేరు మా అమ్మే పెట్టింది ''

''ఆవిడ ఆశీర్వాదం ఉందన్న మాట మరి నా ఉత్తరాల గురించి కూడా ఆవిడకిచెప్పారా?''

''లేదు ''

''మీరు ఫోన్ చేసినప్పుడు సీట్‌లో లేను ఉంటే బహుశా ఫోన్‌లో మీ కంఠం గుర్తుపట్టి వుండేవాడినేమో అయినా అసలు మీ తిట్లు తప్ప మీ కంఠాన్ని సరిగ్గా వినే అవకాశం మీరు నాకెప్పుడూ ఇవ్వలేదు '' నవ్వాడు

ఆదిలక్ష్మి కూడా నవ్వింది

''ఏదో సరదాకి పోట్లాడే వాడిని ఇవేం మనసులో పెట్టుకోకండి ఉత్తరాల్లో వై వి రావ్‌లానే నన్ను గుర్తుంచుకోండి పోరాటం లేకపోతే జీవితం సౌకర్యంగా వుండదని మా శాస్త్రిగాడు నాచేత అలా పోట్లాడించేవాడు ఐడియాలన్నీ వాడివే ''

''రేపు మీరు మళ్ళీ కోపం చేస్తారు?'' అడిగింది ఆదిలక్ష్మి కాసేపాగి

''శాస్త్రిగాడే ఏదో వుపాయం చెప్తాడు దాన్నక్కడికి ట్రాన్స్‌ఫర్ చేసేస్తాను

చిన్నగా నవ్వింది ఆదిలక్ష్మి

''మీ పాటంటే నాకెంత ఇష్టమో? ఏదీ? ఒక్కసారి ముఖా ముఖి ఓ పాట పాడండి వింటాను 'గోరింకకు గార మెక్కువ' పాడండి''

''అమ్మాయ్ ఆది'' అన్న తల్లి కేక వినిచెప్పింది ఆదిలక్ష్మి లేస్తూ

''అమ్మ పిలుస్తోంది ''

గబ గబ బయటికి వెళ్తున్న ఆదిలక్ష్మితో చెప్పాడు వినాయకరావు

''రేపు సాయంత్రం అయిదున్నరకి బిర్లా టెంపుల్‌కి రండి మీకు వీలుంటే వీలు లేకపోతే చేసుకోండేం''

ఆదిలక్ష్మి సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయింది వినాయకరావు టేప్ రికార్డర్ వాల్యూంని కొద్దిగాపెంచాడు

మర్నాడు ఉదయం వినాయకరావు ముదినేపల్లి వారింటికి వెళ్ళాడు అతణ్ణి చూసి కళ్ళ నీళ్ళతో అడిగింది చాముండేశ్వరి వళ్ళంతా తడుముతూ

''వాళ్ళేం చేయలేదు కదురా?''

''ఏం చేస్తారు? ఏం చేయలేదు''

''నిన్ను విడిచి పెట్టారా?'' అడిగారు డాంబికేశ్వరరావు

''ఎందుకు విడిచిపెట్టరు?''

''ప్రశ్నలు మాని సమాదానాలు చెప్పవోయ్ నిన్న ఎందుకలా వాళ్ళని కొట్టావ్?'' అడిగాడు షణ్ముగరావు

''ఆ సర్కిల్‌ని కొట్టాలా చావ చితక తన్నాలా?'' అరిచాడు వినాయకరావు కోపంగా

''ఏం చేసాడు నాయనా?'' అడిగింది షణ్ముగరావు బార్య

''రెండు రేపులు, మూడు లాకప్‌లు చాలవూ?''

''నీకెలా తెలుసు?''

''పేపర్లో చదివాను అతని ఫోటో కూడా వేశారు అతన్ని చూడగానే పిచ్చి కోపం వచ్చేసింది అదంతా గుర్తొచ్చి''


''నీ మీద కేసు పెడతానన్నాడే?''

''పెడితే జడ్జికి అతని నేరాల గురించి చెప్తానన్నాను లాకప్‌లో చచ్చింది నా ఫ్రండే వాణ్ణి ప్రాణాలతో నా కళ్ల ముందే పట్టుకెళ్ళారు ఆ సంగతి సాక్ష్యం చెప్పి ఆ కేసు తిరగతోడుతానన్నాను దెబ్బకి భయపడి వదిలేశాడు''


''తప్పురా నాన్న పోలీసులతో శతృత్వం పులులతో స్నేహంలాంటిదిరా'' చెప్పింది చాముండేశ్వరి కళ్ళు వత్తుకుంటూ

''అయితే మాత్రం చూస్తూ వూరుకుంటామా?''

''చాల్లేవోయ్ మాకు చెపొచ్చావ్ ఇంకెప్పుడూ ఇలాంటి పిచ్చి పనులు చేసి పెద్ద వాళ్ళని కంగారు పెట్టక, నీ మీద క్రిమినల్ కేసు పెడితే నీ ఉద్యోగమే ఊడేది తెలుసా?'' చెప్పాడు షణ్ముగరావు



"ఏమండీ. ఆ భరించలేని నొప్పి ఏమైంది?"





మేలుపరచబడిన అమృతాంజన్ వాడడంతో,

కోమలమైన అమృతాంజన్‌ను చాలా సులభంగా రాసుకోవచ్చు.

మృదువైన అమృతాంజన్‌తో చాలా సులభంగా 'మర్దనా' చేయవచ్చు.

తలనొప్పులను, వొళ్ళు నొప్పులను, కీళ్ళ నొప్పులను, కండరాల నొప్పులను మరియు బెణుకులను మేలుపరచబడిన అమృతాంజన్ మునపటికంటే అతి త్వరితంగా వుపశమింపజేయగలదు !

మేలుపరచబడిన
అమృతాంజన్

Amrutanjan Limited

మీ మోముపై చిరునగవులను శీఘ్రంగా- తిరిగి వికసింపజేయగలదు!

డాక్టర్ సలహాలు

డా. కె. వెంకటేశ్వరరావు



కె డి. యన్. – యలమంచిలి

నా వయస్సు 18 సం నేను ఎత్తు పెరుగుట లేదు చాల బలహీనంగా ఉంటాను నాకను రెప్ప వెంట్రుకలు రాలి పోవుచున్నవి ఏఏ విటమిన్‌లు, పోషక పదార్ధాలు వాడిన నేను ఎత్తు పెరగ గలను, నాకనురెప్ప వెంట్రుకలు రాలవు.

ఎత్తు పెరగటానికి ప్రత్యేకమైన మందులు లేవని ఇదివరలోనే ఎన్నో సార్లు తెలియజేశాను. బలహీనతకి మాంసకృత్తులు (ప్రోటీన్లు) అధికంగా గల ఆహార పదార్ధాలు – పప్పుదినుసులు, గ్రుడ్లు, మాంసము మొ. వి తీసుకోవటం మంచిది.

టి. ఆర్. – కరీంనగర్

నా పండ్లు క్రిందికి జారుతున్నాయి జారకుండా ఉండాలంటే ఏమి చెయ్యాలి? పండ్ల మీద మరకలు ఉంటాయి, మరకలు పోవాలంటే ఏమి చెయ్యాలి?

మీరు దంతవైద్యులను కలుసుకుని వారి సలహా పాటించండి వారు అవసరం అయితే క్లీనింగ్ చేస్తారు.

వి. పి. కె. – సీతారాంపూర్

నా వయస్సు 15 సం నా కంటి ప్రక్కన గూడు కట్టిన విధముగా ఉంది రంధ్రం పడిఉన్నది ఒక్కొక్క సమయంలో ఇందులో నుండి నీరు వస్తుంది ఈ రంధ్రాన్ని ఏమైనా చేయవచ్చా? కంటికి ఏమైనా ప్రమాదమా?

బహుశా "డాక్రోసిస్టైటిస్" అయి ఉండవచ్చుని నా ఊహ. ఏది ఏమైనా నేత్ర వైద్యులు నేరుగా పరీక్షించి రోగ నిర్ధారణ చెయ్య వలసి ఉంటుంది. తప్పకుండా శస్త్ర చికిత్స ద్వారా నయం చేసే వీలు ఉంది

ఎ. ఆర్ – అనంతపురం

నాకు 18 సం నాకు ఒక సంవత్సరంగా రొమ్మునందు గడ్డగా ఉన్నది. ఇది క్యాన్సర్ అని నా అనుమానం ఇది క్యాన్సర్ అయితే వంశపారం పర్యంగా వస్తుందా? మా పిన్నమ్మ ఈ విధమైన క్యాన్సర్‌తో మరణించారు

కేన్సర్ అయినదీ కానిదీ బయాప్సీ ద్వారా తెలుస్తుంది. సర్జన్లకి చూపించండి . కాన్సర్ వంశపారం పర్యం కాదు అందువల్ల మీ పిన్నికి ఉన్న రోగం మీకు వచ్చిందనుకోవటానికి ఆస్కారం లేదు

టి యే. – బరంపురం

నా వయస్సు 23 సం తలకి ఇరువైపుల నుండి జుత్తు రాలి పోవుచున్నది ఉన్న జుత్తు రాలి పోకుండా, రాలిపోయిన చోట జుట్టు వచ్చేలా చూడాలంటే, ఏ మందులు వాడాలి?

తలనూనెలు – లేపనాల ద్వారా పరిస్థితిలో పెద్ద పెట్టు మార్పు ఉంటుందనుకోను మీరు ప్లాస్టిక్ సర్జరీ నిపుణులను సంప్రదించి చూడండి

వి. డి. కె – మంగళగిరి

మా అబ్బాయికి 10 సం వయస్సు 5సం క్రితం నించి ఒక బీర్జము వాపుగా ఉంటున్నది. ఒక సమయంలో చిన్నదిగాను, ఒకో సమయంలో బాగా వాచినట్టుగాను ఉంటుంది బాగా వాచి నప్పుడు నెప్పిగా ఉంటుంది ఇప్పటి దాకా ఏ మందులు వాడలేదు ఇప్పుడు ఏ మందులు వాడవలయును?

ఇది ఒక విధమైన హెర్నియా. శస్త్ర చికిత్స వల్ల దీనిని సులభంగా నయం చెయ్య వచ్చును. □

వినాయకరావు పెళ్ళి

"నాకు రేపట్నుంచి కేంప్ పడింది నాన్నగారు" తండ్రితో చెప్పాడు పంచాంగంలో తిథి, వార నక్షత్రాలు చూసుకుని వచ్చిన వినాయకరావు"

"ఎన్ని రోజులు?"

"పనిని బట్టి ఒక రోజే కావచ్చు లేదా పద్నాలుగు రోజులే ఉండొచ్చు"

"ఏం పని?"

"మరణించిన వారి తాలూకు మనుష్యులని లెక్కలు చూసి డబ్బివ్వటం"

"ఎంతమందేమిటి?"

"పొద్దుటికి నూట ముప్పయారుమంది"

"అంతమందే?" చెప్పింది చాముండేశ్వరి ఆశ్చర్యంగా

"అవును నిన్న వరంగల్లు దగ్గర దొమ్మి జరిగిందట గాయపడ్డ వారిని హాస్పిటల్లో చేర్పించారు గంట గంటకి చచ్చే వాళ్ళ సంఖ్య పెరుగుతోందిట వరంగల్‌లోని స్టాఫ్ చాలక హైదరాబాద్ నుంచి నన్ను వెళ్ళమన్నారు. అందుకే మనిషన్నాక తప్పకుండా ఎల్ ఐ సి చేయాలి ఎప్పుడు, ఎక్కడ, ఎలా, ఎందుకు, ఎవరి చేతిలో పోతామో మనకే తెలియదు ఆ తర్వాత మనమీద ఆధారపడ్డ వాళ్ళ గతేంకాను?"

షణ్ముగరావు అసంతృప్తిగా మొహం పెట్టి చెప్పాడు

"శుభకార్యానికి వచ్చాం ఆ చావు గొడవులు ఎందుకు కాని ఈవేళ రాత్రి మరో దివ్యమయిన ముహూర్తం వుంది నిన్ను చూడగానే ఆ కార్యం పూర్తి చేద్దాం అనుకున్నాను"

"ఇక్కడ్నించి రైల్వేస్టేషన్‌కి వెళ్ళిపోతున్నాను రాత్రిక హైదరాబాద్‌లో ఉండను" చెప్పాడు వినాయకరావు

"నీ 'అవునండి' వంత పాటగాడేది?" అడిగాడు షణ్ముగరావు

"వాడికి కాంప్ పడలేదు ఆఫీసుకి వెళ్ళాడు"

"ఏమిటోనండి నాకిదంతా అగమ్యగోచరంగా వుంది శుభకార్యం ఇలా చెడిపోవటం నాకు తెలిసి లోకంలో ఇదే మొదటిసారి" చెప్పింది షణ్ముగరావు భార్య బాధగా

"నువ్వూరికే బాధపడకు" చాముండేశ్వరి ఆవిడ్ని ఓదార్చింది

"నీవు వరంగల్ నించి రాగానే నాకు వుత్తరం రాయి" చెప్పాడు డాంబికేశ్వరరావు

"అలాగే నాన్నగారు"

"ఇంక మాకిక్కడేం పని? మేము బయల్దేరుతాం" చెప్పాడు షణ్ముగరావు

"భోజనం చేసి వెళ్ళండి" చెప్పింది ముదినేపల్లి ఆవిడ

"అలాగే రాత్రి బస్సు టిక్కెట్లు తెస్తాను" చెప్పాడు డాంబికేశ్వరరావు

బ్రతుకుజీవుడా అనుకుంటూ బయటపడ్డాడు వినాయకరావు అతను వెళ్ళిన అరగంటకి చెప్పాడు షణ్ముగరావు

"అరెరె! ఎంత మంచి ఆలోచన?! వినాయకం వుండగా తట్టలేదు"

"ఏమిటి?" అడిగాడు డాంబికేశ్వరరావు ఆసక్తిగా

"వరంగల్ అట్టే దూరంలో లేదు మనమూ వాడి వెంట వెళ్ళి ఈ కార్యక్రమం అక్కడే రాత్రికి చేస్తే ఓ పని అయిపోయినట్లుండేది"

నాకా మాట నోటి దాకా వచ్చింది నాన్నగారు చెప్తే మీరు తిడతారని చెప్పలేదు" చెప్పింది సుబ్బలక్ష్మి

ఆ రాత్రి షణ్ముగరావు అండ్ పార్టీ, డాంబికేశ్వరరావు దంపతులు తమ తమ వూళ్ళకి బయలుదేరారు

(ఇంకా వుంది)

మీ కెయో-కార్పిన్ కేశాలతో ఈ స్టయిల్‌లో ఆకర్షణీయంగా కనిపించండి.

మి కేశాలతో ఈ స్టయిల్ ఎలా వేసుకోవాలో గమనించండి.



శిరోజాలను మధ్యలో రెండు భాగాలుగా విడదీయండి. రంగు రిబ్బన్లతో రెండిటిని రెండు పోనిటేల్‌గా చేయండి.

ప్రతి పోనిటేల్‌ని రెండు రెండు భాగాలుగా చేయండి —ఒక భాగం రెండవ దానికన్న వత్తుగా వుండాలి.

తలకి రెండువైపులా గల పోనిటేల్‌లోని వత్తుగల భాగాలను గుండ్రంగా ముడిచుట్టండి. తరువాత పిన్నులు పెట్టండి.

పోనిటేల్‌లోని పల్చటి భాగాలను రిబ్బనుతో చుట్టండి. ఇప్పుడు వీటితో ముడికి అన్ని వైపులా చుట్టండి. పిన్నులతో కదలకుండా వుండునట్లు అమర్చండి. అదేవిధంగా రెండవ వైపు కూడా చేయండి.





జిడ్డులేని సున్నితమైన పరిమళ కెయో-కార్పిన్ హెయిర్ ఆయిల్‌ను ప్రతిరోజు ఉపయోగించి మీ శిరోజ సంపూర్ణ రక్షణ నివ్వండి.

ఇది మీ కేశాలను ఆరోగ్యవం వత్తుగా ఆకర్షణీయంగా వుంచుతుం

అప్పుడు మళ్ళీ మీరు కావాలన హెయిర్ స్టయిల్ వేసుకొనే ప్రయత్ చేయవచ్చు — అన్ని విధాలా మీ మనోహరంగా కనిపిస్తారు !

కెయో-కార్పిన్

మైల్డ్‌లీ పెర్‌ఫ్యూమ్‌డ్
జిడ్డులేని హెయిర్ ఆయిల్.

ఆరోగ్యవంతమైన కేశాల
అందమైన కేశాలు.
కెయో-కార్పిన్ కేశాలు

Dey's® డే'స్ మెడికల్
నిర్భయంగా వాడుటకు

వెలుగు నీడలు

ప్రియ

స్కూలు గంట గణగణా మ్రోగింది

పిల్లలందరూ తమని అప్పచెప్పటానికి వచ్చిన తల్లి తండ్రులకు టాటా చెప్పి క్లాస్ రూమ్స్‌లోకి వెళుతున్నారు

అయిదేళ్ల చిన్నారి అయిన రేష్మను క్లాస్‌లో విడిచి నిట్టూరుస్తూ వెనక్కి తిరిగింది మానస

అప్పుడే ఎర్రమారుతీ ఒకటి వచ్చి ఆగింది అందులోంచి తెల్లటి డ్రెస్‌లో వున్న పాప క్రిందకు దిగింది తల్లికి టా టా చెప్తూ తునీగలా క్లాస్‌లోకి వెళ్లిపోయింది మానస ముందు నుంచి సుమారు తన పాప వయస్సే వున్న పాప వైపు మురిపెంగ చూస్తూ నిలుచున్నది

ఆ పాప తల్లి కూడ పాపను చూస్తూ నవ్వుకుంటూ కారును రివర్స్ చేసింది

దూసుకుపోతున్న కారులోంచి చూసింది ఆ వ్యక్తి మానస వైపు ఆమె కూడ కారులోని వ్యక్తిని చూడటం జరిగింది ఆమెని 'జ్యోతి'గా గుర్తు పట్టింది

ఆమెని ఆస్థితిలో చూచి ఆశ్చర్యపోతూ ఒక సారి తన బాల్యం గుర్తు చేసుకో బోయింది కానీ ఆలోచనలు వెనక్కి నెట్టి మెల్లిగా ఇంటి వైపు నడక సాగించింది

ఇంటికి చేరుకున్నాగాని మానస జ్యోతి గురించి ఆలోచించటం మర్చి పోలేదు నెమ్మదిగా మానస మనస్సు బాల్యం వైపు నడిచింది

★ ★ ★ ★ ★

అప్పుడు తను 6వ క్లాస్‌లో వున్నది ఆ స్కూలులో నాయకురాలిలా వెలిగి పోతూండేది ఎప్పుడూ తనచుట్టూ పది మంది ఫ్రెండ్స్ తిరుగుతూ వుండేవారు చూయింగ్‌గమ్ నములుతూ అందరిపై అధారిటి చలాయిస్తు ఉండేది క్లాస్‌లో ఎం జరిగినాగాని తన నిమిత్తం లేకుండా జరిగేది కాదు

అటు ఇంటికి వెళ్లినా కానీ ఇంట్లో నౌకర్లపై, తల్లిపై కూడా అథారిటీ చేస్తూనే వుండేది ఒక్కటే సంతానం అవటం వలనే తల్లి దండ్రులు ఇద్దరూ కూడ గారాం చేసేశారు గారం తోటి మొండిగా తయారయ్యింది గాని చదువులో ఎప్పుడు ఫస్టే ఉండేది ఆట పాటలలో కూడ తన ప్రతిభ కనబరుస్తు చురుకుగా వుండేది

తన మొండి తనం వలన కోపం వచ్చినా గాని, చదువుల్లో గాని, ఇతర యాక్టివిటీస్‌లో గాని తన టాలెంట్ చూసి ఎదురుగా ఎవరు ఏమీ అనే వారుకాదు అదే అలుసుగా చేసుకొని తన మొండి తనం, అతిశయం ఎక్కువ అయిపోయేవి

ఒకరోజు వాళ్ల క్లాసులోకి ఓ కొత్త అమ్మాయి ప్రవేశించింది బిక్క మొహంతో దిక్కులు చూస్తూ, ఎక్కడ కూర్చోవాలో తెలీక చూస్తు నిలుచుంది ఖాళీగా వున్న మానస పక్క ప్లేస్‌లో కూర్చో బోయింది అంతా కొత్తగా వుండటం చేత అడుగులు కొంత తడబడటం చేత ముందుకు తూలబోయింది కానీ ఆసరా వున్న గోడను పట్టుకొని ఎర్రబడ్డ మొహంతో తల దించుకుని కూర్చుంది ఆ పిల్ల అవస్థ చూసి, క్లాస్‌లో వున్న పిల్లలందరూ ఒక్కసారి ఫక్కుమన్నారు

ఇంతలో క్లాస్‌లోకి టీచర్ ప్రవేశించడంతో అందరూ కాసేపు సైలెంట్ అయ్యారు

సీరియస్‌గా టీచర్ పారం చెబుతున్నారు కానీ తనకు మాత్రం ఏమీ ఎక్కటం లేదు తన దృష్టి అంతా కొత్త పిల్ల మీద ఉన్నది ఆ పిల్ల పేరు, ఊరు అన్ని వివరాలు అడిగి తెలుసుకోవాలని ఉన్నది కానీ ఆ పిల్ల మటుకు టీచర్ చెప్పే పారం శ్రద్ధగా వింటోంది పరధ్యానంగా వున్న తనను చూచి వాట్ ఆర్‌యూ డూయింగ్ , లిజిట్‌టుమి అని హెచ్చరించింది అయినా కానీ తన చెవులు పారం మీద లగ్నం కాలేదు

అసలే ఆ టీచర్ కూడ ఆ స్కూల్‌కి కొత్త అవటంతో తన సంగతి తెలీదు మిగతా పిల్లలందరూ శ్రద్ధగా వినటం చూసి, తను ఒక్కర్తి నిర్లక్ష్యం చేయడంతో వెంటనే ఒక ప్రశ్న వేసింది ఆ పారం శ్రద్ధగా వినక పోవటంతో ఆన్సర్ చెప్పలేక పోయింది వెంటనే తన ప్రక్కనే వున్న ఆ పిల్లను లేపి అడిగింది ఆ పిల్ల చక్కటి ఉచ్చారణతో ఆన్సర్ చెప్పి కూర్చో బోయింది ఆమె వెరీగుడ్ అని నీపేరు అని అడిగింది ఆ పిల్ల 'జ్యోతి' అని చెప్పగానే 'సిడౌన్' అంది ఆ పిల్ల కూర్చోబోతూ వుండగా టీచర్ చూపు కూడ ఆ పిల్ల కాలు మీద పడింది జాలిగా ఒకసారి అటుచూసి, మరల తన వైపు తిరిగి క్లాస్‌లో శ్రద్ధగా వినకపోతే ఇంక స్కూలుకు రావటం ఎందుకు అని తనను మందలించింది

అలా తనను తిట్టటం గాక, ప్రక్కవాళ్ళని ప్రశంసిస్తు తనను తక్కువగా చూడడం బరించలేక పోయింది ఆవిదంగా మొదటి రోజు నుంచే జ్యోతి పై ద్వేషం కలగ సాగింది ఎప్పుడూ అందరి చేత శెబాష్ అనిపించుకుంటూ, అందరి ప్రశంసలు పొందే తను అవమానం పాలు అవటం చేత ఆ కొంచెం సేపటిలో నే ఆ పిల్లపై ఒక విధమైన కసి పెరిగింది దానికి తోడు ఆ పిల్ల యొక్క అవిటితనం కూడ తోడు అవటం చేత తను ఎగతాళి చేయటానికి, ఏడిపించటానికి అడ్డులేకుండా పోయింది

కానీ స్వతహాగా సర్దుకు పోయే స్వబావం వున్న జ్యోతి ఒక పక్క బాదగా వున్నాగానీ తను అంటే ఒక రకమైన అభిమానం ఉండేది

అలాగే తోటిపిల్లల వెక్కిరింపులతోను తన అపహాస్యంతో, రోజులు గడుస్తున్నాయి చదువు లోను, ఇతర వాటిల్లోను తనకంటే జ్యోతిదె పై చెయ్యి అయ్యేది తను ఎంత ఏడిపించినా, ఏ మాత్రం బంగపడక జ్యోతి మాత్రం అలాగే ఎదుర్కొంటూ వుండేది

తనకంటే ఫస్టు వచ్చిందన్న ఉక్రోషంతో ఏం చెయ్యాలో తెలీక, అసలే అతిగా అతిశయము ఉండటంతో మాటి మాటికి ఆమె అవిటితనాన్ని ఎత్తి చూపుతుండేది

ఒకసారి తన 'బర్త్‌డే' అని ఫ్రండ్స్ అందరిని ఇంటికి ఆహ్వానించింది అందరితో పాటే జ్యోతి కూడ వచ్చింది

కావాలని తన డ్రస్‌ను, ఆమె వేష బాషలను . వెక్కిరించింది

ఈ కుంటి కలాసం ఇలాంటి పార్టీలకు రాక పోతే ఏమయ్యింది అని ఎగతాళి చేసింది పాపం ఆ అవమానం భరించలేక, ఏడుస్తూ కుంటుతూ, వేగంగా వెళ్లి పోయింది

పాపం ఆ తర్వాత జ్యోతిలో చాలా మార్పు వచ్చేసింది ఇది వరకులా పిల్లలందరూ ఏం అన్నా పట్టించుకోకుండా చిరునవ్వు నవ్వి ఊరుకోవడం లేదు అసలు వీళ్ల నెవ్వరిని పట్టించుకోవటం లేదు సీరియస్‌గా చూసి తన పనిలో మునిగిపోయేది

అలా రోజులన్నీ గడిచి పోయాయి ఒక రోజు తను ప్లేగ్రౌండ్‌లో ఆడుకుంటున్నప్పుడు తన మెడలోని చైన్ గోల్డ్‌ది జారి పోయింది వర్షం వచ్చే సూచనలు వుండటం చేత అది గమనించకుండా ఇంటికి వెళ్లి పోయింది తను అది వెనకాల నెమ్మదిగా నడిచి వస్తున్న జ్యోతికి కనబడింది అది తీసుకుని చాలా దూరం ఉన్న మా ఇంటికి వచ్చింది ఆ పిల్ల యొక్క నిజాయితీ చూసి మమ్మి చాలా ఆశ్చర్య పోయింది పాపం! నడవలేక పోయినా గానీ చినుకులు పడుతున్నా గూడా ఇంతదూరం నడిచి వచ్చినందుకు మమ్మి చాలా నొచ్చుకుంది డ్రైవర్‌ని పిలిచి వాళ్ల ఇంటి దగ్గర డ్రాప్ చేసి రమ్మంది కానీ జ్యోతి

వద్దని చెప్పి నడుచుకుంటూ వెళ్ళి పోయింది

కానీ ఇంతలోకి పెద్ద వాన వచ్చేసింది అంత వానలో తడిచి వెళ్ళటం వలన జ్వరం పచ్చేసింది జ్యోతికి వారం రోజులు స్కూలుకి రాలేక పోయింది ఆ తరువాత తను పలకరించబోయినా ముభావంగా ఉండిపోయింది జ్యోతి తను 'సారీ' చెబుదామన్నా పట్టించుకోలేదు ఏం తనకే అంత టిక్కు ఎందుకని ఊర్కుండి పోయింది తను కూడాను

చివరకు టెంత్ క్లాస్‌లోకి వచ్చేసింది తాను అందరూ చదువుమీద శ్రద్ధ పెంచారు రోజులు వేగంగా గడిచిపోయి పరీక్షలు కూడా వచ్చేసినవి అంతా అయినాక సరదాగా పిక్చర్‌కి వెళదామన్నా గానీ జ్యోతి తను రాను అంది వాళ్ళ నాన్నగారికి ఇంకో వూరు ట్రాన్స్‌ఫర్ అయింది ఇంట్లో పని ఉంది అని చెప్పి ఇంటికి వెళ్ళి పోయింది

సెలవలు గడిచి రిజల్ట్స్ వచ్చేలోగా జీవితంలో చాలా మార్పులు వచ్చేశాయి బిజినెస్‌లో ఏదో లాస్ రావడంతో డాడీకి సడన్‌గా 'హార్ట్ ఎటాక్' వచ్చింది మమ్మిని తనని వంటరిగా వదిలేసి శాశ్వతంగా కన్ను మూసేసారు డాడీ పోవడంతో ఆస్తి అంతా అప్పుల వాళ్ళకి పోయింది సరిగా పట్టించుకొనే వాళ్ళు లేకపోవటంతో కొంత పోయింది మమ్మి అవన్నీ గమనించే స్థితిలో లేదు కొంత దుఃఖం మరిచి మమ్మీ కొంచెం గమనించే టప్పటికి ఏదో కొంత మాత్రం తప్ప ఏమీ మిగల లేదు తమకు

పరిస్థితులు కూడ కొంచెం తారుమారు అయ్యేసరికి తనకు కూడ కొంచెం చదువుమీద ఇంటరెస్ట్ తగ్గింది ఇది వరకటి అహం, అతిశయం కొంచెం నెమ్మదించాయి ఎలాగో మనసు కుదుట పరుచుకొని తనని ఇంటర్‌లో చేర్పించింది మమ్మి తను ఎలాగో చదువు కొన సాగిస్తుంది కానీ మమ్మి ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది తను కూడ కన్ను మూసే లోపే తనని ఒకరికి అప్పజెప్పితే తన బాధ్యత నెరవేరుతుందని అనుకోసాగింది ఆస్థి, అంతస్తు అంతా వున్నప్పుడే బంధువులు కానీ, మిత్రులు కానీ మనచుట్టూ చేరతారు అవి లేనపుడే తెలుస్తుంది ఎవరి ఆంతర్యం ఏమిటో మమ్మి వయసు ఎంత అయిపోయిందని? అప్పుడే ఆమె వైరాగ్యం లోకి దిగి పోయింది ఎలాగో అలా తంటాలుపడి ఎవరో దూరపు బంధువుల అబ్బాయి సంబంధం ఒకటి సెటిల్ చేసింది తనకు అపుడు తను ఇంటర్ పూర్తి చేసింది డిగ్రీలో చేరతానని ఎంత పట్టు పట్టినా కానీ ఆమె ఒప్పుకోలేదు నేను కూడా దాటి పోతే ఇంకనీకు దిక్కెవరు? అని బలవంతంగా పెళ్ళికి ఒప్పించింది

ఎలాగో పెళ్ళి అయిందని పించారు అలా ఆమె అన్నట్లు గానే పెళ్ళి అయిన ఆరు నెలలకు అమ్మ కూడా కాలం చేసింది అకాల వార్ధక్యం, అనేక దిగుళ్ళతో ఆమెను మృత్యువు వరించింది

ఇంక తన అత్త వారు తనవైపు ఎవరు లేరు అన్న ఉద్దేశ్యంతోనూ, కట్న కానుకలు అవి ఇవీ చాలలేదు అని సాదించ సాగారు భర్త ఏదో కొంచెం బాగానే చూసేవాడు ఒక సంవత్సరం గడిచేటప్పటికి తనకి ఇంకా పిల్లలు పుట్టక పోయే సరికి అత్తగారి ఆరడి ఎక్కువయ్యింది అప్పుడే ఎంత వయసు వచ్చిందని? నిండా ఇరవై సంవత్సరాలు కూడా పూర్తి అవలేదు తనకి కానీ ఆ విషయం ఆవిడకి అర్థం అయ్యేట్లు చెప్పేవారు ఎవరు?

ఇంకో అయిదు సంవత్సరాలు గడిచేయి అపుడు తనకి ప ప కలిగింది పాప పుట్టిన సందర్భంగా ఏడాది లోపున తిరుపతి ప్రయాణం అయ్యారు భర్తతో సహా

ఆ ప్రయాణం కూడా తన దురదృష్టానికే అయ్యింది వచ్చేటప్పుడు జరిగిన యాక్సిడెంట్‌లో భర్త కూడా దూరమయి పోయాడు పాప, తను ఎలాగో అలా బతికి బయట పడ్డారు కానీ పాపకు మటుకు కాలు దూరమయ్యింది రెండేళ్ళకే తన చిన్నారి పాప కాలు పోగొట్టుకుంది దుఃఖం దిగమింగుకుని ఎలాగో తన ఊరు చేరుకుంది తమ కొడుకు నీ దురదృష్టం వలనే పోయాడంటూ తనని వేరు చేశారు అత్తవారు

పాపను పెట్టుకొని ఈ ఊళ్ళో ఏదో తనకు వచ్చిన విద్యలతో ఇలా బతుకు సాగించుతున్నది

ఒక్కోసారి అనిపిస్తూ వుండేది తనకు, పాపం కాలు లేని జ్యోతిని పది మంది ముందు హేళన చేయటం అవమానించటం వల్లనే తన పాపకు కూడా ఇలా జరిగిందేమో అని

గతం అంతా గుర్తుకు వచ్చిన మానస మనస్సు అంతా దుఃఖంతో నిండిపోయింది ఈ లోకానికి వచ్చిన మానస అపు డు టైము చూసుకొంది టైము అప్పుడే 4గం లు దాటి పోతున్నది అరె! పాపను తీసుకొచ్చే టైము అయిపోతున్నది అని గబ, గబా బయల్దేరసాగింది ఇంతలో బయట కారు ఆగిన చప్పుడు వినబడినది ఎవరా? అని బయటకు వచ్చిన మానసకు పాప చేయి పట్టుకొని మెల్లిగా





మీదైన ఓ తియ్యని ప్రపంచం
సంతూర్ అందులో ఓ మధురానందం!
సంతూర్ అందిస్తోంది మనసుని మూటగానే 'తియ్యని రుచి. దేశమంతటా జనప్రియం అయిన అద్భుత పాన్ మసాలా.
కావాలంటే పౌచ్‌లో. లేదా డబ్బాలోంచి తీసుకోండి. ఇక ఇంటిల్లిపాదీ దీన్నే మళ్లీ మళ్లీ కావాలంటారు.
సంతూర్
మీఠా పాన్ మసాలా
Santoor
Meetha Pan Masala
/an/SMPM/1/88/TL

వెలుగు నీడలు

క్రిందకు దింపుతున్న 'జ్యోతి కనబడింది జ్యోతిని ఆస్థితిలో చూడగానె చాలా సంతోషం వేసింది ఏమిటో ఇదివరకు మనస్తత్వం వేరు ఇప్పుడు జరిగిపోయిన పరిస్థితులను బట్టి తను చాలా మారి పోయింది కానీ తను మామూలుగా బయటికి మాట్లాడితే జ్యోతి ఏమనుకుంటుందో అని బయ మేర్పడింది

సంశయాన్ని పక్కకు నెట్టి లోపలికి ఆహ్వానించింది జ్యోతిని

లోపలికి వచ్చిన జ్యోతి, మానసను, ఆమె యొక్క పరిస్థితులను మెల్లిగా మనస్సులో అంచనా వేయసాగింది అంత ఉన్నత స్థానంలో వుండటం వలన కించిత్ గర్వం కూడ లేదు జ్యోతి మామూలుగా మాట్లాడసాగింది చిన్నప్పటి సంగతుల్ని అడిగి, తన విషయాలను చెప్ప సాగింది

అలా ఒక గంట గడిచాక ఇంటికి బయల్దేరింది

పాప పరిస్థితి గమనించాక, ఆమెకు రోజూ స్కూలుకు అప్పచెప్పటం, మళ్ళీ తీసుకు రావడం కష్టం అయిపోతుంది అని గ్రహించి వాళ్ళ పాపతో పాటు రోజూ మానస వాళ్ళ పాపను కూడ స్కూలు దగ్గర దింపమని, తీసుకెళ్ళమని డ్రైవర్‌కి చెప్పింది జ్యోతి

మానస పరిస్థితి గమనించింది జ్యోతి ఒక రోజు ఆమెను బుజ్జగించి తను విడిపోయిన దగ్గర్నించి ఏం జరిగిందో అడిగి తెలుసుకుంది ఆమె చెప్పిందంతా విని జ్యోతి గుండె బరువెక్కింది అంత సరదాగా హుందాగా తిరిగే మానస జీవితం ఇలా అయిపోయింది? అని బాద పడింది ఆమెకు ఎలా అయినా ఒక మంచి దారి చూపాలి అని అనుకోసాగింది రేపే తనకు తెలిసిన ఏదైనా ప్రైవేట్ కంపెనీలో చిన్న ఉద్యోగం ఇప్పించాలనుకొన్నది

పాప కూడా తను బాల్యంలో పడ్డ అవమానాలు, బాదలు పడకూడదు అనుకొని పాప జీవితానికి ఒక గమ్యం ఎర్పరచాలని అనుకొన్నది

మానస తనను చిన్నతనంలో చేసిన అవహేళనలు, అవమానాలు గుర్తు వచ్చి ఒకోసారి ఆమెకు సరైన గుణపాఠం జరిగింది అనిపించేది. కానీ అంతలోనే వివేకం వెన్ను తట్టగా ఆ తల్లీ, కూతుళ్ళకి తనకు చేతనయినంత సాయం చేయాలని నిర్ణయించు కొంది

మరొక రోజు తీరిక చేసుకొని మానస ఇంటికి బయల్దేరింది జ్యోతి కొంతసేపు క్షేమ సమాచారాలు అయినాక మెల్లిగా తను టెంత్ క్లాస్ తరువాత జరిగిన విషయాలు మెల్లిగా చెప్ప సాగింది

టెంత్ క్లాస్ వరకు గర్ల్స్ స్కూలులో చదివిన తను ఆ తర్వాత కాలేజీలో చేరటానికి చాలా బయపడింది తల్లీ, తండ్రి చదువు పాడు చేసుకోవద్దు అని ఎంతో బ్రతిమాల సాగారు కానీ తను స్కూలులో అప్పటి వరకు పొందిన అవమానాలు గుర్తుకు వచ్చి చదువు కోడానికి బయటకు వెళ్ళడానికి అంగికరించలేక పోయింది జ్యోతి

మంచి మార్కులతో పాస్ అయిన పిల్ల భవిష్యత్తు చదువు లేక పోతే ఏమవుతుందోనని జ్యోతి వాళ్ళ నాన్నగారు దిగులుపడసాగారు

ఇంతలో ఎవరో తెలిసిన వాళ్ళు ఇలా వికలాంగులు అయిన వారికి కృత్రిమ అవయవాలు ఏర్పరుస్తారు అని తెలియ చేశారు కానీ అది చాలా దూరంలో వున్న వూరు 'జైపూర్' అని అక్కడ కృత్రిమ అవయవాలు ఏర్పరచుకొని, ఆత్మ స్థయిర్యంతో జీవితం గడిపే వాళ్ళు వున్నారు అని చెప్పారు అక్కడకు వెళ్ళాలన్న, ఆ వైద్యం చేయించాలన్న డబ్బు అవసరం అవుతుంది అ॰ ॰యు॰ ॰ బాద పడసాగాడు కానీ కూతురు బవిష్యత్తుకోసం తనకు పెద్దలు మిగిల్చిన ఆస్తి అయిన అరెకరం పొలం అమ్మి తనను జైపూర్ తీసుకెళ్ళారు

కృత్రిమపాదం ఏర్పడిన తరువాత జ్యోతికి జీవితం మీద ఆసక్తి కలిగింది చదువుకోవాలని ఉబలాటం కూడా కలిగింది నాన్న గారు కష్టపడి అంత చేసినందుకు తను బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని నిర్ణయించు కొన్నది

అదే ఆత్మ స్థైర్యంతో కాలేజీలో చేరి చదువు కొనసాగించింది మంచి మార్కులతో డిగ్రీ పాసయ్యింది

తరువాత కాంపిటీషన్ ఎగ్జామ్స్‌లో పాసై, ఫస్ట్ టైమే ప్రొబేషనరీ ఆఫీసరుగా సెలక్ట్ అయ్యింది భర్త కూడా ఒక పెద్ద ఇంజనీరు అని తన విషయాలన్నీ చెప్పింది జ్యోతి


నేను చిన్నప్పుడు పొందిన అవమానాలకు నీ కూతురు కూడా నాలాగా కుంచించుకు పోకుండా, నేను పాప జీవితానికి మంచి దారి చూపదలచు కొన్నాను అని చెప్పి పాపను కూడ జైపూర్ తీసుకుని వెళతానని చెప్పింది

తను చేసిన పనులు ఏమి మనసులో పెట్టుకోకుండా, మంచి మనసుతో పాప బవిష్యత్తు బంగారు బాట చేస్తానని అని చెప్పిన జ్యోతి మానస కళ్ళకు దేవతలా కనబడసాగింది

*　　*　　*　　*　　*

మామూలుగా నడుస్తున్న కూతుర్ని చూసి మానస మనస్సు తృప్తితో నిండిపోయింది పాపను అప్పజెప్పి వెనక్కి తిరిగి వెళుతున్న జ్యోతికి కన్నీళ్ళతో రెండు చేతులెత్తి నమస్కరించింది ☐

గడుసులోకం —బాబు



బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

పాఠకుల ప్రశ్నలకి బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ వైద్య ప్రముఖుని సమాధానాలు

రాజమ్మ, మదనపల్లి

ప్ర కాళ్ళు చేతులు, నరాలు పీకుట, లో బి పి

జ బైద్యనాథ్ సర్పగంధాఘనబటి మాత్రలు ఉదయం, సాయంత్రం 2 మాత్రల చొప్పున వాడండి బైద్యనాథ్ అర్జునారిష్ట భోజనం తరువాత రోజుకు రెండు సార్లు 2 చెంచాలు మందు సమ భాగము నీరు కలిపి వాడండి ఉప్పు తగ్గించాలి తేలికయైన ఆహారం, విశ్రాంతి అవసరము

డి. జగదీశ్, యస్. బి. ఐ. కాలనీ, కర్నూలు

ప్ర సంవత్సరము నుండి మోషనులో చీము పడుతుంది, రోజు 4 సార్లు మోషన్ అవుతుంది

జ బైద్యనాథ్ అమీబికా ఉదయం, సాయంత్రం 2 మాత్రల చొప్పున 40 రోజులు వాడండి రెండు రోజుల కొకసారి బైద్యనాథ్ అవిపత్తికర చూర్ణం రాత్రి పడుకో పోయేటప్పుడు రెండు చెమ్చాలు గోరు వెచ్చని నీటితో సేవించండి కారము, పులుపు తగ్గించాలి మీరు చేస్తూ ఉన్న పత్యం సరిఅయినదే

డి. ఎ. నాయుడు, జట్నీ, ఖురదారోడ్

ప్ర నాకు మల మూత్ర విసర్జన చికాకు పెడుతున్నది బుర్ర దిమ్ముగా ఉంటుంది

జ బైద్యనాథ్ చంద్రప్రభాబటి ఉదయం, సాయంత్రం 2 మాత్రల చొప్పున మంచినీటితో సేవించండి. భోజనం తరువాత రోజుకు రెండుసార్లు బైద్యనాథ్ ద్రాక్షారిష్ట 3 చెంచాలు మందు, సమ భాగము నీరు కలిపి సేవించండి. మలవిసర్జన సరిగా అవుటకు బైద్యనాథ్ విరేచని టాబిలెట్స్ 2 రాత్రి నిదురించే ముందు చల్లని నీటితో సేవించండి.

యస్. సాంబశివరావు, చీరాల

ప్ర: మధుమేహమునకు పూర్తి నివారణ మందు ఉన్నదా?

జ మధుమేహము ఎంత కాలము నుండి వున్నది ఎంత ఉన్నది, దాన్ని బట్టి ఆలోచించాలి బైద్యనాథ్ మధుమేహారియోగ్ మాత్రలు బైద్యనాథ్ బసంత కుసుమాకర రస వలన మంచి గుణము కలదు ఆహార విహారములు గూడ సరి చూసుకోవాలి

డి. హుస్సేన్‌బీ, బొంబాయి

ప్ర కాళ్ళు, పిక్కలు గుంజాతూ ఉంటుంది దగ్గినా, అరచినా మూత్రము పడుతూ ఉంటుంది

జ బైద్యనాథ్ బసంత కుసుమాకర రస 1 మాత్ర, బైద్యనాథ్ విటా- ఎక్స్ 1 టాబ్‌లెట్ ఉదయం, సాయంత్రం పాలతో సేవించండి బైద్యనాథ్ ద్రాక్షారిష్ట భోజనం తరువాత రోజుకు రెండుసార్లు తీసుకోవాలి

పి. శేముకుమార్, గుంటూరు

ప్ర ముందు పైపళ్ళు ఎత్తుగా వికారంగా ఉంటుంది ఏమి చేయాలి

జ: దంత వైద్యుని సంప్రదించండి

యస్. సి. వరప్రసాద్, (వయస్సు 37), రామ్‌నగర్, ఒంగోలు

ప్ర: భావోద్రేకము, చెడు అలవాట్ల వలన నిస్త్రాణ

జ: బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్ 1 ఛెంచా, బైద్యనాథ్ విటా- ఎక్స్ 1 మాత్ర చొప్పున ఉదయం, సాయంత్రం పాలతో సేవించండి

సుశీల (25 సం లు), ఔరంగాబాద్

రామారావు 35 సం.లు), గురజాల

ప్ర ఎప్పుడు బలహీనంగా ఉంటాను, చురుకుగా, ఉల్లాసంగా ఉండటానికి ఔషధము కావాలి

నరముల బలహీనత, ఏమి చేయలేక పోతున్నాను

జ బైద్యనాథ్ విటా- ఎక్స్ 2 టాబ్‌లెట్స్, బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్ 1 చెంచా ఉదయం, సాయంత్రం పాలతో సేవించండి భోజనం తరువాత రోజు రెండు సార్లు బైద్యనాథ్ అశ్వగంధారిష్ట వాడండి

ఎ. అప్పారావు, రాజోలు

ప్ర: కొవ్వు తగ్గటానికి మందు

జ: బైద్యనాథ్ మహాయోగరాజ గుగ్గులు బైద్యనాథ్ మహారాస్నాది కాథాతో ఉదయం సాయంత్రం రోజుకు రెండుసార్లు సేవిస్తూ కొంచెం వ్యాయామం చేయండి

జి. శారద, తెనాలి

ప్ర: మూడు సంవత్సరములుగా నడుము నొప్పితో బాధపడుతున్నాను.

జ బైద్యనాథ్ స్వర్ణ మహాయోగరాజ గుగ్గులు, బైద్యనాథ్ వాతరీనా ఉదయం, సాయంత్రం కొన్ని రోజులు వాడి చూడండి

బి. శైలజ, సికింద్రాబాద్

ప్ర: మొటిమలకు సురక్తా ప్రాంగ్, నెరిసిన జుట్టుకు మహాభృంగరాజ్ తేల్ ఎన్ని సీసాలు వాడాలి?

జ: కనీసము 2 నెలలు వాడాలి. శరీరతత్వం మారిన తర్వాత ఔషధం ఆపి చూడండి. మహాభృంగరాజ్ తేల్ తల నూనెగా ఎల్లప్పుడు వాడవచ్చు.

ఆర్. రామారావు, హైదరాబాద్

ప్ర: కడుపులో గేస

జ: బైద్యనాథ్ గైసాంతకబటి 1 మాత్ర, బైద్యనాథ్ లఘు సూత శేఖర రస 2 మాత్రలు చొప్పున ఉదయం సాయంత్రం ప్రతి రోజు రెండుసార్లు సేవించండి తేలిక అయిన ఆహారం తీసుకోవటం మంచిది

ఎస్. పిచ్చయ్య, విజయవాడ

ప్ర: మొహముపై మొటిమలు పోవటానికి శరీర వేడిమి తగ్గుటకు

జ: బైద్యనాథ్ సురక్తా ప్రాంగు ఉదయం సాయంత్రం రోజు రెండుసార్లు మరియు బైద్యనాథ్ ద్రాక్షాసవ స్పెషల్ భోజనం తరువాత రెండుసార్లు సేవిస్తూ మిర్చి మసాలాలు తగ్గించండి ☐

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక


ప్రశ్న :..

....

....

పంపినవారి పేరు :

పూర్తి చిరునామా :



(గత సంచిక తరువాయి)

"అతను వెళ్ళిపోయాడు బేబీ! విజిటింగ్ కార్డ్ యిచ్చాడుగా' అంటూ జేబులోంచి రాజా జానీ యిచ్చిన కార్డ్ బయటికి తీసాడు ఆ కార్డ్ మీద నల్లగా వున్న అక్షరాలు అతనిచ్చినప్పుడు లేని అక్షరాలు స్పష్టంగా కన్పించాయ్

అన్నమాట ప్రకారం ఈ ఏరియాకు వచ్చాను– నీతో మాట్లాడాను కూడా కోతలు మానేసి స్టేషన్లో నిద్రపో– రాకా

ఏదో యాసిడ్‌తో రాసి వుంటాడు! అది బర్న్ అయి అక్షరాలు బయట పడ్డాయ్!

అంతే!

ఒరేయ్! రాజాజానీ! అంటూ పిచ్చిపట్టినట్టుగా రోడ్డు మీదకి పరుగెత్తాడు కుక్కుటం

గులాబీని బుగ్గకి అనించుకుని పారవశ్యంతో అలాగే నిలబడి పోయిన

జరిగిన కథ – 1 : రాకా గురించి అత్యున్నత పోలీసు అధికారులు చర్చిస్తుంటారు రాకా ప్రభుత్వానికి, పోలీసులకు సింహస్వప్నంగా మారి, ప్రకటించి మరీ నేరాలు చేస్తుంటాడు రాకాను జస్టిస్ సీతాదేవి కూతురు దేదీప్య అభిమానిస్తుంది 'హోటల్ బ్లూనైల్‌లో రాకా దేదీప్యకు విచిత్రంగా పరిచయ మవుతాడు

దేదీప్య మనసు కలల్లో విహరించసాగింది

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

బంజారాహిల్స్–

రోడ్ నంబర్ మూడులో వున్న సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి దీనదయాళ్ యింటిముందు లారీలు, టూరిస్ట్ బస్సులు, కార్లు, స్కూటర్లు, సైకిళ్ళు బారులు తీసి వున్నాయి జనంతో, వెహికల్స్‌తో మూడవ నంబర్ రోడ్డు రద్దీగా వుంది అప్పుడే యింట్లోంచి బయటికొచ్చిన దీనబంధు దీనదయాళ్ కాస్త వంగి, వినయంగా అందరికీ నమస్కరించాడు చుట్టూ వున్న వాళ్ళలో కొందరు ఆయనకి చేతులెత్తి నమస్కరిస్తే – మరికొందరు సాష్టాంగ ప్రణామం చేసారు

బాబుగారూ! యియ్యాల తవరికి సంబరం జరుగుద్దని తెలిసి పందిళ్ళపుర్రం నుంచి వొచ్చాం!' అన్నాడు ఒక గ్రామ సర్పంచ్ 'సాంఘిక సంక్షేమమంత్రిగానే కాకుండా సాంఘిక సేవాకార్య కర్తగా మీదు– చేస్తున్న ప్రజాసేవ అమోఘం మీలాంటి వాళ్ళు దేశానికి ఏ ఒక్కరో వుంటారు మిమ్మల్ని కన్న తెలుగుతల్లి జన్మ దన్యమైంది!' అన్నాడు మరో వ్యక్తి

ప్రభుత్వం యిచ్చిన యింటిని కూడా వాడుకోకుండా దీనదయాళ్ తన సొంత యింట్లో వుంటున్నాడు ఆరోజు ఆయన యిల్లు వచ్చిపోయే ప్రజలతో – అదికారులతో – రాజకీయ నాయకులతో సందడిగా వుంది కారణం ఆరోజే దీనదయాళ్‌కి క్షేత్రయ్య కళా మందిరంలో ఘనంగా పౌర సన్మానం జరుగుతోంది

అనేక సాంఘిక సేవా సంస్థలు ఆయన్ని సత్కరించి 'దీన జనోద్ధారక' బిరుదును కట్టబెట్ట బోతున్నాయ్! రాష్ట్రం నలుమూలల నుంచి పలువురు ప్రముఖులు అప్పటికే నగరానికి చేరుకున్నారు

ఆయన చలువలో అనాధ సేవా సదనాలు – మహిళా సేవా సంఘాలు, అనాధ శరణాలయాలు నెలకొల్పి పైకొచ్చి లక్షలకు లక్షలు సంపాదించిన వాళ్ళందరూ ఓ దండైనా వేసి ఆయన రుణం తీర్చుకునే ప్రయత్నంలో ఉన్నారు

ఉదయం పది గంటల వరకూ ఆయన్ని అభిమానులు ఉక్కిరి బిక్కిరి చేసారు ఆయన అందరితో మాట్లాడి లోనికి వెళ్ళబోయేంతలో బయటి నుంచి ఏదో కలకలం వినబడింది

ఏమిటది? అడిగాడు దీనదయాళ్ ఆ గొడవ విని

ఎవరో – సంఘం వాళ్ళట సార్! వాళ్ళ సమస్యపై ఏదో మెమోరాండం సమర్పించడానికి వచ్చారట – ఇవాళ హడావుడిగా వుందని పంపేస్తున్నాం' అన్నాడు దీనదయాళ్ కార్యదర్శి

దీనదయాళ్ ముఖం ఎర్రబడింది కోపంతో –

'ఏమిటి నువ్వంటున్నది? నేను ప్రజా సేవకుడిని– నా ప్రజల సమస్యలు నాకు ముఖ్యం నా ప్రజల్ని నా దగ్గరకు రానివ్వండి! వారి విజ్ఞప్తులను నేను స్వీకరిస్తాను అడ్డు చెప్పకండి!' అన్నాడు దీనదయాళ్ తన అభిమానుల ముందు ఆవేశంగా

ఆహా! ఏం ప్రజాసేవ! ఎంత అభిమానం ఈయనకి ప్రజలందే! అనుకున్నారు చుట్టూ వున్నవాళ్ళు

ఆయన కార్యదర్శి బయటనున్న జనాన్ని లోపలికి పంపాడు చిరునవ్వుతో వాళ్ళ దగ్గర విజ్ఞాపన పత్రాన్ని స్వీకరించాడు దీనదయాళ్

అంతలో జనంలోంచి ఎవరో

'దీనబంధు'కు జై! అని అరిచారు అందరూ అతనో శృతికలిపారు ఆ తర్వాత యిద్దరు ముగ్గురు అమ్మాయిలు వచ్చి తమ హాస్టళ్ళ సమస్యలపై ఫిర్యాదులు యిచ్చారు వాళ్ళు వెళ్ళాక తన అభిమానుల ముందు ఆ మెమోరాండం లను పరిశీలించి తీసుకోవలసిన చర్యలగురించి సెక్రటరీని

హెర్ట్రీ హోం ప్రొడక్ట్స్ ప్రై. లిమిటెడ్, సికింద్రాబాద్ సమర్పిస్తున్న స్పెషల్ సీరియల్

పురమాయిస్తున్నాడు దీనదయాళ్ యింతలో చేతిలోని కాయితాల మధ్య లోంచి ఓ గులాబీ రంగు కవర్ జారి పడింది

అది ఎవరు పంపారో వెంటనే అర్థమై పోయింది దీనదయాళ్‌కి ముచ్చెమటలు పోసాయి!!

'యిప్పుడే వస్తాను' అని తన అభిమానులతో చెప్పి తన గదిలోకి వెళ్ళి వణుకుతున్న చేతులతో కవర్ విప్పాడు దాన్లో ఓ నీలిరంగు కాగితం మీద రెండె రెండు వాక్యాలున్నాయి

ఒరేయ్! దీనదయాళ్! నీ పాపం పండింది! ఈరోజే నీకు ముహూర్తం పెట్టాను సిద్ధంగావుండు!!

ఇట్లు
నీ పాలిటి యముడు
రాకా

* * * * * * * * *

"దేశంలో ప్రతి ఒక్కరూ స్వంతలాభం కొంత మానుకుని పొరుగు వారికి సాయపడాలన్నారు గురజాడ ఆ మాటలు అక్షరాలా పాటించడం వల్లనే నేను యింతటి వాడినయ్యాను అన్నాడు దీనబంధు అతని చుట్టూ వున్న వాళ్ళలో ఆడవాళ్ళే ఎక్కువగా వున్నారు

"మీరొకసారి మా సేవా సదనానికి ఈ పూట దయచేయాలి! అంది సాంఘి సదనం డైరెక్టర్ పారిజాతం వినయంగా



అబ్బ. యిప్పుడు నాకు తీరికెక్కడిది పారిజాతం?

"అమ్మమ్మ! అలా అనకండి దీనబంధూ' మీ దర్శనం కోసం అనాథలంతా తహతహ లాడిపోతున్నారు' అంది పారిజాతం వయ్యారంగా నవ్వుతూ ఆ నవ్వు దీనదయాళ్ నరాల్ని జివ్వుమని పించింది

"అలాగే! ఈ జీవితం ఈ దేహం దీన జనుల కోసమే'' అంటూ నవ్వేసాడు

మధ్యాహ్నం పన్నెండు గంటలకి అభిమానుల్ని వదిలించుకుని దీనబంధు పారిజాత సేవాసదనానికి వెళ్ళాడు


అమ్మాయిలంతా గుమికూడారు

'బాగా చదువుకుంటున్నారా అమ్మాయిలూ? మీకిక్కడ సౌకర్యంగా వుందా?' అనడిగాడు

అందరూ మౌనంగా తలలూపారు.

'యికమీరు కాస్సేపు రెస్ట్ తీసుకోండి. పాలు పళ్ళు పంపిస్తాను'" అంది పారిజాతం

"అలాగే నంటూ సేవా సదనానికి వెనకగా వున్న గెస్ట్ హౌస్ వేపు నడిచాడు



దీనదయాళ్ అది అధునాతనమైన ఎయిర్ కండిషన్డ్ గెస్ట్ హౌస్!

ఐదు నిముషాలు గడిచేసరికి కాలింగ్ బెల్ మోగింది

యస్ కమిన్ అన్నాడు దీనబంధు టేబుల్ మీదున్న పుస్తకాన్ని అందుకుని చదువుతున్నట్లు నటిస్తూ

ఓ పదహారేళ్ళ అమ్మాయి పాలూ, పళ్ళూ వున్న ట్రే తీసుకుని వచ్చింది సిగ్గుపడుతూ ఆమె ముఖంలో పసితనపు చాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి

ఊ నీ పేరేంటమ్మాయ్' అనడిగాడు దీనబందు ఆమెని నఖశిఖ పర్యంతం పరిశీలిస్తూ

నీ నీరజండి!

ఏం చదువు తున్నావ్?'

'ఇంటర్ ఫస్టియరండీ' మేడం మీకివి యిమ్మన్నారు' అంటూ తాను తెచ్చిన ట్రేని టేబుల్ మీద వుంచింది

దీనబంధు మెల్లగా లేచి వెళ్ళి తలుపు బోల్ట్ పెట్టి వచ్చాడు. అతను తలుపు ఎందుకు మూస్తున్నాడో అర్థంకాని ఆ అమ్మాయి బిత్తర పోతూ-

యికనన్ను వెళ్ళ మంటారా?" అనడిగింది ఒక అడుగు వెనక్కి వేసి

"వెళ్ళొచ్చులే! అలాకూర్చో

రేపు పరీక్ష వుందండీ' చదువుకోవాలి' అంది నీరజ

"అబ్బ... ఎంత శ్రద్ధగల పిల్లవి? నీలాంటి వాళ్ళంటే నాకు భలేయిష్టం!" అంటూ ఆమె భుజం మీద చెయ్యి వేసాడు

ఆమె చిగురుటాకులా వణికి పోయింది

"అరె... ఎందుకలా భయపడతావ్ రా నా పక్కన కూర్చో!" అంటూ ఆమె భుజం పట్టి నడిపిస్తూ మంచం దగ్గరకి తీసుకెళ్ళాడు

"వద్దండీ' నాకు భయమేస్తోంది వెళ్ళిపోతాను'' అంది అతన్ని వదిలించుకునే ప్రయత్నం చేస్తూ

'భయమా? ఎందుకే పిచ్చి మొద్దూ' నేనున్నానుగా' అని ఆమె ఊహించని విధంగా చెయ్యి పట్టుకు లాగాడు అప్రయత్నంగా అతని ఒళ్ళో పడింది ఆ అమ్మాయి

"అబ్బ డన్‌లప్ బెడ్‌లా వున్నావే అని ఆ పిల్ల గింజుకుంటున్న కొద్దీ పైట లాగేసాడు గుండెలకి చేతులు అడ్డం పెట్టుకుని కెవ్వున అరిచింది ఆ అమ్మాయి ఎ సి రూం కావడంతో ఆ కేక ఆ గదిలోంచి బయటికి వెళ్ళలేదు

ఎందుకే పిచ్చిపిల్లా అరవడం? యిప్పుడేం మునిగి పోతోందని? అంటూ మళ్ళీ ఆ అమ్మాయిని మీదకి లాక్కున్నాడు

బాబుగారూ మీకు దండం పెడతాను' నన్ను వదిలెయ్యండి' అందా అమ్మాయి కన్నీళ్ళతో

దండమెందుకే ముద్దులు పెడితే సంతోషిస్తాను' అంటూ ఆమె ముఖంలో ముఖం పెట్టాడు అరవడం దండగనుకున్న ఆ అమ్మాయి తీవ్రంగా అతన్ని ప్రతిఘటించ నారంభించింది అంతే' అప్పటివరకూ అరువు తెచ్చుకున్న సౌమ్యత స్థానంలో కోపం బుసలు కొడుతూ వచ్చింది 'దీనబంధు'లో

వేగంగా గాలిలోకి లేచిన అతని చెయ్యి ఆ అమ్మాయి చెంపని బలంగా తాకింది ఆ దెబ్బకు తూలి మంచంమీద వెల్లికిలా పడింది

దీనదయాళ్ కళ్ళు చింత నిప్పుల్లా మారిపోయాయ్

'ఏమే' పిచ్చి వేషాలేస్తున్నావ్? నేనెవరో నీకింకా తెలియనట్లుంది కదిలావంటే పొడిచి పారేస్తా!'' అంటూ ఆ అమ్మాయి తెచ్చిన 'ట్రే'లోని కత్తిని తీసి చటుక్కున ఆమె గుండెల మీద నిలువుగా గీసాడు కెవ్వుమంది ఆ అమ్మాయి ఆ కత్తి రాపిడికి జాకెట్ చిరగడంతో పాటు ఆమె సున్నితమైన చర్మం మీద ఎర్రగా కత్తిగాటు పడింది ఆమె భయ విహ్వల అయింది అరిస్తే ఎక్కడ కోసేస్తాడోనన్న భయంతో, గుండెల్లోంచి రాబోతున్న భయం తాలూకు కేకని బలవంతంగా గొంతులో నే నొక్కి పట్టింది

అడవి మృగంలా అతనామెని ఆక్రమించి అడ్డదిడ్డంగా ఆ పిల్ల బట్టలు లాగేసాడు అందిన చోటల్లా కొరికేస్తూ అందంగా వున్న చోటల్లా నలిపేస్తూ రాక్షసంగా ఆమె శరీరాన్ని పువ్వుని నలిపినట్లు నలిపేస్తున్నాడు

ఆమెలో ప్రతిఘటన శక్తి పోయింది పులినోటికి చిక్కిన లేడి కూనలా ఆమె విలవిల లాడింది గిజగిజ కొట్టుకుంది

ఆమె వయసు కేవలం పదహారేననీ, ఆమె కది మొదటి అనుభవమనే దయాదాక్షిణ్యాలు లేకుండా– మొరటుగా ఆమెని అనుభవించాడు

మత్తుగా పక్కకి వాలాడు ఐదు నిముషాలు అలసట తీర్చుకుని పక్కకి చూసాడు నీరజలో చలనం లేదు 'లే!" అన్నాడు ఆమె కదల్లేదు కళ్ళు తెరిచి సీలింగ్ కేసి అలాగే చూస్తోంది బెడ్ రక్తసిక్తమయింది

దీనదయాళ్ లేచి కూర్చుని ఆమెకేసి చూసాడు ఆ పిల్ల ముఖం. చూపు. అసహజంగా ఉన్నట్లనిపించింది శ్వాస ఆడుతున్న సూచనలు కనిపించలేదు

కంగారుగా మంచం దిగి బట్టలు వేసుకుని బయటి కొచ్చాడు

పారిజాతం వంకరగా నవ్వుతూ వచ్చి,

'భోజనం బావుందా బాబుగారూ? అంది

నీ బొంద! దాని కేదో అయినట్లుంది చూడు!" అంటూ జేబులోంచి డబ్బు

తీసి పారిజాతానికిచ్చి

ఒక వేళ దాని కేదైనా జరిగినా నన్ను డిస్టర్బ్ చెయ్యకు' అని వడివడిగా కారు వేపుకి నడిచాడు

మరో అరగంటలో యింటికి చేరగానే అతని పి ఎ రత్నగిరి ఒక కవరందించాడు దాని బరువును బట్టే-

ఏం? యింత తక్కువా? అన్నాడు

పిల్లలు కూరగాయలు లేందే భోజనం చెయ్యమని గొడవ చేస్తున్నారటసార్! ఈ సారికి ఈ డబ్బుతో సరిపెట్టుకోమ్మంది ఆ వార్డెను' అన్నాడు

ఎంత ధైర్యం? అప్పుడే దానికి కొమ్ములొచ్చాయా? వెంటనే దాని హాస్టల్ మీద దాడి జరిపించు' అది హాస్టల్లో వుండకూడదు హాస్పటల్లో వుండాలి' అన్నాడు దీనదయాళ్ కటువుగా

చిత్తం' అన్నాడు రత్నగిరి

మరోగంటలో ఆ వార్డెన్ మూడుచోట్ల ఎముకలు విరగ్గా హాస్పటల్ పాలయిందన్న వార్త విన్నాక గానీ దీనదయాళ్ కోపం చల్లారలేదు

* * * * * * * * * *

మధ్యాహ్నం మూడవుతోంది

తన గదిలో అసహనంగా కదిలాడు దీనదయాళ్ అంతకుముందే డి జి పి దగ్గర్నుంచి ఫోన్ వచ్చింది ఎవడో అనామకుడు తనని బయపెట్టడమా? నో తను బయపడ కూడదు బయపడితే తన యిమేజ్ దెబ్బతింటుంది

పోలీసుల వలయం తనచుట్టూ వుంటుంది తన రక్షణకేం బయంలేదు కాని కాని తనను బెదిరించినవాడు తనకు వార్నింగ్ యిచ్చినవాడు ఈ భూమ్మీద ఉండకూడదు

ఏం చెయ్యాలి? ఏం చెయ్యాలి?

తళుక్కున అతని, బుర్రలో ఏదో మెరిసింది ఆ ఆలోచన రాగానే పి ఎని పిలువబోయాడు

అంతలో -

చెవులు చిల్లులు పడేలా టెలిఫోన్ మోగింది

అనాలోచితంగా ఫోన్ ఎత్తాడు దీనదయాళ్

"హలో..... హలో. ... . హలో

"వినబడుతోందిరా వెధవా' పందిలా అరవకు'" కటువుగా ఉంది అవతలి కంఠం.

ఆ కంఠ స్వరం ఏవరిదో చటుక్కున గుర్తుపట్టాడు

అదే.. . అదే. తనను బెదిరిస్తున్న రాకా గొంతు"

ఈసారి దీనదయాళ్ బెదరలేదు యిలాంటి ఉల్ఫాగాళ్ళందరికీ భయపడితే తనేం నెగ్గుకు రాగలడు?

"ఏమిటి?" అనడిగాడు గంభీరంగా

వీలునామా రాశావా? హేళనగా అడిగిందా గొంతు

'షటప్' నన్ను బెదిరించే ముందు నీ తద్దినానికి ఏర్పాట్లు చేసుకో' అన్నాడు దీన్‌దయాళ్ గొంతు బిగబట్టి

అవతల్నుంచి పెద్దగా విన్పించింది నవ్వు తెరలు తెరలుగా పాము బుసకొట్టినట్లు నవ్వు వినబడుతోంది కొన్ని క్షణాలు అలాగే ఆ నవ్వుని విని టెలిఫోన్‌ని విసురుగా క్రెడిల్ మీద పడేశాడు

రత్నగిరీ' అరిచాడు

ఆ అరుపుకు ఉలిక్కిపడ్డ రత్నగిరి హడావుడిగా పరుగెత్తుకొచ్చాడు

అర్జంట్‌గా నువ్ శంభూ దాదా దగ్గర కెళ్ళాలి' చెప్పాడు దీనదయాళ్

శంభూ దాదానా? బయంగా అడిగాడు రత్నగిరి

అవును అర్జంట్' ఈ విషయం ఎవరికీ చెప్పకు'

'అలాగే సర్' వెళ్ళి ఏం చెప్పాలి? అడిగాడు రత్నగిరి'

విజ్ఞానం – వినోదం

–బాబ్‌బ్రౌన్



సమస్య

గుండె కొట్టుకోవటం వినటం

అవసరం

ఒక కాగితపు కప్పు, కత్తి

ఈ విధంగా చేయండి

కప్పుకి అడుగు భాగం కత్తిరించేయండి. కప్పు అడుగు రంధ్రాన్ని చెవి దగ్గర పెట్టుకొని పై రంధ్రాన్ని ఏ వ్యక్తి గుండె పైన అయినా పెట్టి ఆమె లేదా అతని గుండె కొట్టుకునే శబ్దాన్ని ఆలకించండి.

ఏం జరిగింది?

కొన్ని శబ్ద తరంగాలను కప్పు కేంద్రీకరింపచేసి అవి చెవి దగ్గరకు వచ్చేటప్పటికి బిగ్గరగా ధ్వనించేట్లు చేస్తుంది. వాస్తవానికి గుండె కొట్టుకొనడం వినడానికి కప్పుకానీ, ఇతర ఏ పరికరం కానీ అవసరం లేదు. గది నిశ్శబ్దంగా ఉంటే చెవి గుండె దగ్గరగా పెట్టి గుండె కొట్టుకొనడాన్ని వినవచ్చు.

పవిత్ర పాపి

"చెబుతాను!" అని చెప్పడం మొదలు పెట్టాడు దీనదయాళ్.

* * * * * * * * * *

క్షేత్రయ్య కళామందిరం–

సాయంత్రం ఐదు గంటలు–

దీనదయాళ్ సన్మాన సభకి ఘనంగా ఏర్పాట్లు జరిగాయి. మూడు ద్వారాల దగ్గరా మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేసారు.

ఎవరైనా ఏ చిన్న యినుపముక్కతో నయినా ఆ గేటు సమీపించినా మెటల్ డిటెక్టర్లు పసిగట్టేస్తాయి! అలాగే క్షేత్రయ్య కళామందిరం చుట్టూ బారికేడ్స్ రక్షణ వలయంలా నిర్మించారు.

సేవాసదనాల అమ్మాయిలు, మహిళామండలుల స్త్రీలతో ఆవరణంతా రంగురంగుల సీతాకోక చిలుకలతో నిండినట్లుగావుంది.

సరిగ్గా ఆరుగంటలకి అక్కడి కొచ్చిన ముఖ్యమంత్రి అరగంట పాటు ఉపన్యసించాడు. ఆరున్నరకి సన్మాన కార్యక్రమం ప్రారంభమైంది.

వివిధ సంస్థల నుంచి వచ్చిన ప్రతినిధులంతా దీనదయాళ్‌కి దండలు వేయడం కోసం క్యూలో నిలబడ్డారు. వాళ్ళ పేర్లు రాసుకుని ఆ లిస్టుని పోలీసులకిచ్చారు కార్యకర్తలు. పోలీసులు ఒక్కొక్కర్నే క్షుణ్ణంగా చెక్ చేసి పంపుతున్నారు. స్టేజీ మెట్లదగ్గర ఎ. సి. పి. రాజారావు నిల్చుని స్వయంగా అందర్నీ పరీక్షిస్తున్నాడు. బందోబస్తు పగడ్బందీగా వుంది.

సభా ప్రాంగణానికి చాలా దూరంగా ఓ జీప్‌లో కూర్చుని ఈ ఏర్పాట్లన్నిటినీ పరిశీలిస్తోన్న శంభుదాదా గాల్లో చిటిక వేసాడు.

ఆ చిటిక వినగానే ఆ జీపు వెనక జీప్‌లో వివిధ గెటప్‌లలో వున్న కొందరు వ్యక్తులు బిలబిల మంటూ దిగారు. అందరి చేతుల్లో దండలు వున్నాయి. వాళ్ళంతా గబగబా క్యూదగ్గరకి వెళ్ళారు. పోలీసులు వాళ్ళని ప్రశ్నార్థకంగా చూడ్డంతో రత్నగిరి వెళ్ళి వాళ్ళ కేదో చెప్పాడు. ఎసి. పి. రాజారావు కళ్ళు స్టేజ్ మీదున్న దీనదయాళ్ కళ్ళతో కలుసుకున్నాయి. సమాధానంగా తలపంకించిన దీనదయాళ్ పెదవుల మీద సన్నటి చిరునవ్వు వెలిసింది. అది దీనదయాళ్ చేసిన ఏర్పాటే! ప్రతి కార్యకర్త వెనకాముందు శంభుదాదా మనుషులు నిలబడతారు. ఎవరైనా పిచ్చి వేషాలు వేస్తే వెంటనే పెడరెక్కలు విరిచి పట్టుకుని చితక గొట్టేస్తారు. పోలీసుల కళ్ళు కప్పి ఎవరైనా మారణాయుధాలతో అక్కడికి ప్రవేశించినా, శంభుదాదా మనుషుల్ని మాత్రం వాళ్ళు తప్పించు కోలేరు.

ఒకొక్క కార్యకర్త దండవేసి వినయంగానమస్కరించి స్టేజి దిగుతున్నారు. వాళ్ళతో పాటే శంభుదాదా మనుషులు కూడా దీనదయాళ్‌కి దండలు వేసి స్టేజి దిగుతున్నారు. యిరవై నిముషాల్లో దాదాపు దండల కార్యక్రమం పూర్తయి పోయింది. ఆఖరిగా ఓ వృద్ధుడు కొద్దిగా వణుకుతూ జాతీయ పతాకాన్ని గుర్తుతెచ్చే విధంగా కనకాంబరం, మల్లి, మరువం లను కలిపి దండ కట్టించి తెచ్చి క్యూలో నిలబడ్డాడు. గాంధీ టోపీ, ఇద్దరు బట్టలతో, స్వాతంత్ర్య సమర యోధుడిలా వున్నాడతను. అతను ఎక్కలేక ఎక్కలేక స్టేజి మెట్లెక్కి దీన్‌దయాళ్‌ని సమీపించాడు. మెడనిండగానే దండలు తీసి పక్కన పెడుతున్నాడు దీన్‌దయాళ్– ఆఖరిగా ఆ వృద్ధుడు తెచ్చిన త్రివర్ణ పతాకాన్ని గుర్తు తెచ్చే ఆ దండని ఆసక్తిగా వేయించుకుని ఆ వృద్ధుడిని కౌగలించుకున్నాడు దీన్‌దయాళ్.

ప్రెస్ ఫొటో గ్రాఫర్ల కెమెరాలు క్లిక్.... క్లిక్ మనడంతో ఆ దండని మెళ్ళోంచి తియ్యాలనిపించలేదు దీన్‌దయాళ్‌కి. మర్నాడు పేపర్లలో రాబోయే కలర్ ఫొటోల్ని ఊహించుకుని – ఒక జెండాలా వున్న ఆ దండని వేసుకున్న తనని నిజమైన దేశభక్తుడిగా అమాయక ప్రజలు ఊహించుకుంటారన్న ఆనందంతో ఫొటోల కోసం అలాగే స్టేజిమీద నిలబడి అనేక పోజులిచ్చాడు దీనదయాళ్. ఆదండవేసిన వృద్ధుడు జనంలో కలిసి పోయాడు.

వందన సమర్పణతో కార్యక్రమం పూర్తయింది.

పోలీసులు చుట్టూ రక్షణ కవచంలా ఏర్పడగా – శంభుదాదా మనుషులు వలయాకారంలో చుట్టూ నడుస్తుండగా ఠీవిగా కారు వేపు నడిచాడు దీనదయాళ్.

అతనికి మనసంతా హాయిగా ప్రశాంతంగా వుంది. నడుస్తూనే మెళ్ళోని మూడురంగుల దండని చేత్తో పట్టుకుని దాని గుబాళింపుని తనివితీరా ఆఘ్రాణించాడు. మత్తుగా హాయిగా ఫీలయాడు ఓ క్షణం.

వినయంగా, కారు డోరు తీసిపట్టుకున్న డ్రైవర్ని కొన్ని క్షణాలు అనుమానంగా చూసాడు దీనదయాళ్.

"శంకర్! నువ్ వెనక కూర్చోరా! ఈ రోజు నేను డ్రైవ్ చేస్తాను!" అన్నాడు దీనదయాళ్.

"సార్! మీరు డ్రైవ్ చెయ్యడమా?" ఆశ్చర్యంగా అడిగారు చుట్టూవున్న వాళ్ళు. అంతలో రత్నగిరి కల్పించుకుని

"సార్ విషయం మీకు తెలియదేమో! ఈయన గొప్ప డ్రైవర్! 1971లో చార్మినార్ కారు రేసుల్లో మొదటి బహుమతి కొట్టేసిన ఘనత మనసార్‌దే!" అన్నాడు.

అందరూ ఆశ్చర్యంతో చూస్తుండగా – చిద్విలాసంగా నవ్వి కారెక్కాడు దీనదయాళ్. ఆ కార్లో ఆయనవెంట రత్నగిరి, సబ్‌యిన్స్‌పెక్టర్ సుందర్రావ్, మరో గన్‌మాన్ ఎక్కారు. కారు కదిలింది. దాని వెనక ఓ పోలీస్ కారు, దాని వెనక శంభుదాదా జీపులు కదిలాయి.

చాలా రోజుల తర్వాత డ్రైవ్ చేస్తున్న దీనదయాళ్‌కి చాలా ఉత్సాహంగా వుంది. పొద్దున ఏర్పడ్డ భయం నీడలు పూర్తిగా తొలగిపోయాయి దీన్‌దయాళ్‌లో. పక్కన గన్‌మాన్ వెనకసీట్లో పోలీసు యిన్స్‌పెక్టర్ – కారు వెనక శంభుదాదా వున్నారు. కారు తనే స్వయంగా డ్రైవ్ చేస్తున్నాడు గనుక యాక్సిడెంట్ అయే ప్రసక్తి లేదు! యిల్లు చేరితే చాలు! ప్రమాదం నుంచి బయట పడినట్లే!

ఈ రోజు తనని చంపడం ఫెయిలయితే మరో రోజు రాకా తనని చంపకపోవచ్చు.... అనుకుంటూ యాక్సిలేటర్‌ని బలంగా నొక్కిన దీనదయాళ్‌కి తెలీదు– మృత్యువు తనకి ఏ రూపంలో రాబోతోందో. (ఇంకా ఉంది)

క్రీ. శ. 116 లో మరణించిన బాలుని శవం!


సుమారు పంద్మొమిది పందల ఏళ్ళ నాడు మరణించిన వో బాలుని శవాన్ని మమ్మి చేసి అలనాడుంచారట ఈ మమ్మిని గత 150 సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోక పోడంతో అదలానే నగ్నంగా వుండి పోయిందట అయితే అలనాడు ఆ నాటి వారు వాడిన రసాయన పద్ధతుల కారణంగా ఇన్నేళ్ళు గడిచినా ఆ మమ్మి బాలుని జుట్టు కూడా అలానే వుందట అంతేగాక ఆతని పురుషావయవం చెక్కు చెదరకుండా అలానే వుందట ఈ బాలుడు క్రీస్తు శకం 116 లో మరణించినట్టుగా వున్నదట చరిత్ర

అనుమానంతో ఇద్దరిని ఉరి!

బాణామతి అనే వో రకం మంత్రతంత్రం వేసి తమ వూరిలోని కొందరిని బాలప్ప, హనుమంతు అనే వో యిద్దరు చంపుతున్నారన్న అనుమానంతో సోమేశ్వర బండ అనే గ్రామంలో కొందరు మొన్న 17 వ తేదీన పట్టపగలు వారిద్దరినీ చితకబాది, చివరికి ఉరి తీసి చంపేశారట 50 ఏళ్ళ బాలప్ప, 40 ఏళ్ళ హనుమంతూ తమకు బాణామతి కానీ, ఏ మంత్ర తంత్రమూ కాని రావు మొర్రో అన్నా వినిపించుకోకుండా అతిక్రూరంగా వారిని చావగొట్టి, చివరికి ఉరి తీసేశారట బాలప్పకు ఏడుగురు పిల్లలట హనుమంతుకు అయిదుగురు పిల్లలట


బాధలు భరించలేక పడతి ఆత్మహత్య!

పళ్ళిపాలయం అనే వూరుకు చెందిన 27 ఏళ్ళ షణ్ముగం అనే చేనేత కార్మికుడు ఏడు నెలల క్రితం 20 ఏళ్ళ సుశీల అనే అమ్మాయిని పెళ్ళి చేసుకుని, పెళ్ళినాడు ఇచ్చిన కట్నం చాలక యింకా పట్రా కొండువా అని భార్యను తీరిక చేసుకుని మరీ చావ బాదేవాడట ఈ బాదలు బరించలేక ఆమె మీద కిరసనాయిలు పోసుకుని, నిప్పంటించుకు చనిపోయిందట



చందా వసూలుకు చప్పట్లు!

మద్రాసు వేపూరు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుకు చెందిన జయరామన్ అనే ఆయన తాంబరంకు చెందిన హిందూ మిషన్ ఆసుపత్రి పెంపొందించడానికి చందా వసూలుకో కొత్త మార్గం కనిపెట్టారు 12 వ తేదిన వుదయం వో సభ ఏర్పాటు చేసి అందులో ఆసుపత్రికి నిది విరాళాలివ్వండి అని ప్రజలను కోరి, ఆనక ఆయన విరామం లేకుండా అరవై గంటలు చప్పట్లు కొడ్తారట నిది వసూలు ఈ అరవై గంటలలోనూ జరుగుతుందట సుమారు పది లక్షలు వసూలవుతుందని యీ సభ నిర్వహిస్తున్న రోటరీ సంఘం అన్నది ఈ జయరామన్ 1986 లో నిర్విరామంగా 56 గంటలు చప్పట్లు కొట్టి ప్రపంచ వింతల పుస్తకం గిన్నెస్ బుక్ లోకి ఎక్కారట– ఏనకేన ఉపాయేన ప్రసిద్ధ పురుషో భవేత్ అన్నారు కదా! □





జరామరణాలు లేని సూపర్‌మాన్‌కు యాభై ఏళ్లు!

ప్రతి మనిషికీ జీవితంలో ఏవో అసంతృప్తులుంటాయి. సంతృప్తికరంగా జీవించేందుకు కావలసిన పనులు చేయలేని అశక్తత ఉంటుంది. ఈ అశక్తత ఏ రంగంలోనైనా కావచ్చుగాని దాన్ని పోగొట్టుకునేందుకే మనుషులు ప్రయత్నిస్తుంటారు. తాము ఆ అశక్తతను అధిగమించి కావలసినవన్నీ సాధించామని కలలుగంటారు. కనీసం ఆ అశక్తతను అధిగమించే శక్తి ఏదో ఒకటి ఉన్నదని విశ్వసిస్తారు. ఆ విశ్వాసం మనిషికి సంతృప్తిని, జీవిత సంఘర్షణలో ప్రశాంతతను ఇస్తుంది. అతీత శక్తుల గురించి మానవుల ఆలోచనలన్నీ ఈ మూలం నుంచి పుట్టుకొచ్చినవే.


మానవ జీవితంలో ఈ పునాది ఉన్నది గనుకనే సర్వశక్తి సమన్వితుడయిన 'సూపర్ మాన్' ఆలోచన మొలకెత్తి, విస్తృత ప్రచారాన్ని పొందింది. అమెరికాలో లక్షలాది మంది పిల్లలకూ, పెద్దలకూ మాత్రమే గాక ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందికి అభిమాన పాత్రుడయిన కార్టూన్ హీరో సూపర్ మాన్‌కు ఈ సంవత్సరం యాభై సంవత్సరాలు నిండుతున్నాయి. యాభై సంవత్సరాలుగా విశేష ఆదరాభిమానాలను చూరగొన్న సూపర్‌మాన్ కేవలం కార్టూన్ గీతలలోని నాయకుడు మాత్రమే కాదు. ఆటంకాలను అధిగమించాలనే కోరిక, అధిగమించగలమనే విశ్వాసమూ మానవ సహజమయిన స్వభావమనే విషయానికి సూపర్ మాన్ విజయం ఒక సూచిక.

అతిక్లిష్టమైన అవరోధాలను జయించి, పరాజయం ఎరుగని వీరుడిగా ప్రచారమయిన సూపర్ మాన్‌ను సృష్టించిన జిరోమ్ సీగల్ మాత్రం అతి చిన్న అవరోధాలను దాటడానికే ఆ పాత్రను సృష్టించారు.

క్లీవ్‌లాండ్ రాష్ట్రంలోని గ్లెన్‌విల్లీ ఉన్నత పాఠశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడు సీగల్ జీవితాన్ని ఆ అవరోధాలు చుట్టు ముట్టాయి. అప్పటికి

"సూపర్‌మాన్" సృష్టికర్తలు సీగెల్ (రచయిత), షూస్టర్ (చిత్రకారుడు)





"సూపర్‌మాన్" పాత్రలో క్రిస్టాఫర్ రీవ్

పేదరికంలో మగ్గిపోతున్న కుటుంబానికి సహాయ పడేందుకు సీగెల్ పంపిణీ ఉద్యోగంలో వారానికి 4 డాలర్లు సంపాదించేవాడు దాంట్లో కొంత కుటుంబానికివ్వగా మరికొంచెం మిగుల్చుకుని అప్పటికి అద్భుత శక్తుల బొమ్మల పుస్తకాలయిన టార్జాన్ బక్ రోగర్స్ ఫ్లాష్ గోర్డన్‌లు కొనుక్కొనేవాడు ఎప్పటికైనా పత్రికా విలేఖరిగా పని చేయాలనుకునేవాడు తరగతిలోనూ బయటా ఎందరో ఆకర్షణీయమైన అమ్మాయిలు తనను గుర్తించకపోవడం చూసి వారి దగ్గర తన ప్రాముఖ్యాన్ని చాటుకునేందుకు ఏదయినా చేయాలనుకునేవాడు

ఈ అన్ని కోర్కెలూ కలగలిసి సీగెల్ సైన్స్ ఫిక్షన్ కథలు అల్లి వాటిని బందచ్చు వేయించి తోటి విద్యార్థులకు అమ్మడం మొదలెట్టాడు 1934లో ఒక ఎండాకాలం రాత్రిపూట సీగెల్‌కు సూపర్‌మాన్‌ను నాయకుడిగా చేసి బొమ్మల కథలు రచించాలని ఊహ కలిగింది క్రిప్టన్ అనే గ్రహం పేలిపోయి, దానిలో నుంచి ఒక శాస్త్రవేత్త చిన్నారి కొడుకు తప్పించుకోవడం స్మాల్ విల్లిలోని మిడ్ వెస్టర్న్ పట్టణం సమీపంలో ఒక దంపతులు ఆ శిశువు వ్యోమ నౌకను గుర్తించి శిశువును పెంచుకోవడం క్రమక్రమంగా ఆ శిశువుకు ఉన్న అద్భుత శక్తులు వెలికి రావడం ఇలా కథ అంతా అల్లుకుంది ఆ శిశువు పెరిగి ఒక వైపు క్లార్క్ కెంట్ పేరుతో నెమ్మదస్తుడయిన వార్తాపత్రికా విలేకరి గానూ మరోవైపు ఉక్కుమనిషిగా ఉండే సూపర్ మాన్‌గానూ ఏకకాలంలో సంచరిస్తుంటాడు సూపర్‌మాన్‌కు ఉన్న అద్భుత శక్తులను మానవాళికి సహకరించేందుకే ఉపయోగించాలని పెంచిన తల్లిదండ్రులు ప్రబోధిస్తారు

ఈ ఊహ తట్టగానే సీగెల్ సహ విద్యార్థి స్నేహితుడు అయిన జో షుస్టర్ ఇంటికి పరుగెత్తాడు షుస్టర్ కూడ చేతిలో చిల్లిగవ్వలేని వాడే సీగెల్ రాస్తూ ఉంటే, షుస్టర్ బొమ్మలు వేస్తూ ఒక రోజంతా కూచుని పన్నెండు వార్తాపత్రిక పొడవు బొమ్మల కథ తయారు చేశారు వెంటనే వాళ్ళకు ప్రోత్సాహమేమీ లభించలేదు తిరగగా తిరగగా డిటెక్టివ్ కామిక్స్ అనే అప్పటి ప్రముఖ ప్రచురణ సంస్థ, నాలుగు సంవత్సరాల తర్వాత యాక్షన్ కామిక్స్ పేరు మీద ఈ కథను ప్రచురించడం మొదలు పెట్టింది



1938లో రంగ ప్రవేశం చేసిన "సూపర్ మాన్"

కాని యాభై సంవత్సరాల తర్వాత ఇప్పుడు చూస్తే సూపర్‌మాన్ దానికదిగా ఒక వ్యవస్థ సూపర్ మాన్ కామిక్స్, యాక్షన్ కామిక్స్ క్రమబద్ధంగా వెలువడుతున్నాయి కనీసం 250 వార్తా పత్రికలలో ఈ బొమ్మల కథ అచ్చవుతోంది పదమూడు సంవత్సరాలుగా ఈ కథ రేడియోలో ప్రసారమవుతోంది ఈ కథ ఆధారంగా మూడు నవలలు వెలువడ్డాయి దీని ఆధారంగా 17 కార్టూన్ చిత్రాలను ఒక్కొక్కటి 15 భాగాలు గల రెండు సీరియల్ చిత్రాలను నిర్మించారు 104 భాగాల టి వి సీరియల్‌ను నిర్మించారు సూపర్ మాన్ ఆధారంగా సంగీత రూపకాన్ని, ఐదు కథా చిత్రాలను నిర్మించారు ఇక అనేక వస్తువులకు సూపర్ మాన్ పేర్లు, అనేక భాషల్లో సూపర్ మాన్ ఆధారంగా రచనలు మొదలయినవి అసంఖ్యాకం

ఇంత విశ్వవిఖ్యాతి పొందిన సూపర్ మాన్ యాభైయవ జన్మదినాన్ని అమెరికాలో ఘనంగా జరుపుతున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పుస్తకాల ప్రచురణా ఉత్సవాలు జరుగుతున్నాయి సూపర్‌మాన్ వయసు గురించి, ఆరోగ్యం గురించి లూయి లేన్ కూ సూపర్ మాన్‌కు మధ్యగల ప్రేమానురాగాల గురించి చర్చోప చర్చలు జరుగుతున్నాయి

ఇంత సందోహంలో ఏమి పట్టనట్టు ఉన్నవాళ్ళు సూపర్ మాన్ సృష్టికర్తలే 50 సంవత్సరాల క్రితం మొదటిసారి వాళ్ళ పుస్తకాన్ని డిటెక్టివ్ కామిక్స్ వాళ్ళు అచ్చువేసినప్పుడు ఆ సంస్థ వాళ్ళు సీగెల్ షుస్టర్ లకు రచనకు బొమ్మలకు కలిపి పేజికి 10 డాలర్లు పారితోషకం ఇచ్చారు ప్రతుల సంఖ్య 2,50,000కు పెరిగాక పారితోషకం విషయంలో సీగెల్ షుస్టర్‌లు న్యాయస్థానానికి వెళ్ళి ఓడిపోయారు చివరి 70 లలో వార్నర్ కమ్యూనికేషన్స్ సంస్థ పాత సంస్థల యాజమాన్యాన్ని చేపట్టి వీళ్ళిద్దరికి జీవితాంతం సంవత్సరానికి 20,000 డాలర్లు చెల్లించడానికి అంగీకరించింది

ఈ చరిత్రా, నేపథ్యమూ తెలిసినా తెలియక పోయినా సూపర్ మాన్ గురించి తెలిసిన కోట్లాది మందికి సూపర్ మాన్ జన్మదినం ఒక పండగ 1938లో మొదటి సారి అచ్చయ్యే నాటికి 25 ఏళ్ళవాడిలా కనబడిన సూపర్ మాన్‌కు నిజానికి 75 ఏళ్ళు అచ్చులో సూపర్ మాన్ వయసు 50 ఏళ్ళు సాహసంలో, శక్తిలో, అవరోధాలను అధిగమించే నైపుణ్యంలో అపరాజితుడిగా, అజరామరుడిగా సూపర్ మాన్ నిత్య యువకుడు —(ఐ పి)

సీరియల్

ఆడపిల్లలు - అనుభవాలు

హరికిషన్

(గతసంచిక తరువాయి)

జగదాంబ ముకుందరావుగారింట్లో వంటకు చేరి రెండు మాసాలయింది మానసిక వ్యధను దూరం చేసుకుని ఆ తల్లీ, కూతురూ ఉంటున్నారు శ్రీవిద్య విమల స్నేహితురాళ్ళు ఇంటర్మిడియెట్ చదువుతున్నారు

విమలకు ఫిజికల్ స్టేచర్ కాస్త తక్కువ ఎత్తు అయిదూ నాలుగు అంగుళాలు ఉన్నా కాస్త సన్నగా, బక్క పల్చగా ఉంటుంది అలంకరణలో డ్రెసింగ్‌లో ఎంత శ్రద్ధ చూపించినా ఎత్తుల్లో వంపు సొంపుల్లో అందం, అట్రాక్షన్ లేకపోవటంతో తనలో తాను కాస్త దిగులు పడుతుంది ఎన్ని టానిక్కులు తాగినా, ఎన్ని మందులు తిన్నా అందం, ఆకర్షణా కాస్తయినా ఇంప్రూవ్ కాకపోవటంతో మానసిక వేదన ఏదో అసంతృప్తి

ఆరోజు గుడ్‌ఫ్రైడే శలవు రోజు శ్రీవిద్య తలంటి పోసుకుని గదిలో బట్టలు కట్టుకుంటున్నది వీళ్ళకు ఇచ్చిన ఆ బంగ్లా పెంకు స్టోర్ రూం అనబడే ఆ ఇంట్లో రెండే గదులు ఒక చిన్న వంటగది ఒక లివింగ్ రూం జగదాంబ ప్లీడరుగారింట్లో వంట చేస్తున్నది తలుపులు దగ్గరగా వేసి తడిసిన పాత చీరె విప్పి లంగా కట్టుకుంటున్నది శ్రీవిద్య మెల్లిగా తలుపు తీసుకుని గదిలోకి వచ్చి తలుపు గడియపెట్టింది విమల సిగ్గు పడి ఆపాత చీరెని దభాల్న చుట్టుకున్నది శ్రీవిద్య

ఆడపిల్ల బట్టలు కట్టుకుంటుంటే అట్లా తలుపు తీసుకొని రావచ్చా కాస్త కోపంతో అన్నది

'ఎస్ ఎ థింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఎ జాయ్ ఫరెవర్, అన్నాడొక ఆంగ్ల కవి అందమె ఆనందం, ఆనందమే జీవిత మకరందం అన్నాడొక సినీ కవి నీ అందాలు ఆత్రంగా చూద్దామని వచ్చేశాను ఇద్దరం ఆడపిల్లలమేగా, రెండు పదిహేళ్ళు ముప్ఫై నాలుగు ఇద్దరి వయస్సులూ కలిపితే ఒక చక్కని ప్రౌఢ వయస్సవుతుంది పూర్వం రాజులు ప్రౌఢలంటేనే ఎక్కువ మక్కువ పడేవారుట అన్నది విమల

నవ్వుతూ చూసింది శ్రీవిద్య

కవిత్వం ఎప్పుడూ కమనీయంగానే ఉండాలి గాని సెక్సీయంగా ఉంటే, హేయంగా, నీచంగా, మొరటు శృంగారంగా ఉంటుంది, మన వయస్సు పద్ధెనిమిది, పదిహేడు దాటింది

వింత సోయగంతో విప్పారిన నేత్రాలతో చూసింది విమల శ్రీవిద్య కట్టుకున్న పాత చీరెను లాగి ఆ వళ్ళంతా వెయ్యి కళ్ళతో చూసింది తనే గుటకలు మింగింది - మళ్ళీ చీరెను చుట్టుకున్నది శ్రీవిద్య

> జరిగిన కథ – 10 జగదీష్ స్వయంగా పార్టీని స్థాపించడానికి నిర్ణయించుకుంటాడు సావిత్రి చేస్తానన్న సహాయాన్ని నిరాకరిస్తాడు సర్టిఫికెట్లు తాకట్టు పెట్టుకుని డబ్బు ఇమ్మని సత్యభామ తండ్రిని అడుగుతాడు జగదీష్ పార్టీ విజయవంతంగా ప్రారంభమవుతుంది జగదాంబ శ్రీ విద్య జగదీష్ సహాయం అవసరం లేదంటారు జగదీష్ సావిత్రికి సాయం చేయడానికి వెళ్తాడు జగదీష్ పార్టీ తరఫున గ్రామీణ సేవాకార్యక్రమాలు ప్రారంభిస్తాడు జగదీష్‌ను అవమానించబోయిన అభిలాష్ శర్వాణి చేతిలో అవమానానికి గురవుతాడు

డియర్ మై శ్రీవిద్యా, పూత రేకులాంటి చినదానా, నీ నోటి వెంట, నీ బంగారు మాటల్లో, ప్రప్రథమంగా, టెక్నీకలర్‌లో సెక్స్ అనే మాటను, విన్నాను వెరీ నైస్ చూడూ మిన్నారాతి స్నాలయిన మనోవ్యధ చిలిపిగా చూసి శ్రీవిద్యను చుట్టుకున్న ఆ పాత చీరెను మళ్ళీ లాగి పారేసి బిగియార కౌగలించుకుని ఆ చెక్కిళ్ళమీద తన అదరాల్ని అద్దింది విమల ఉక్కిరి బిక్కిరైన పరువాలు, ఆ పరువాల సుతిమెత్తని తాకిడికి, ఉప్పొంగి ఉల్లాస భరితంగా, మురిపెంగా గిలిగింతల ఊహల్ని స్పందింపచేస్తుంటే, నిగనిగలాడే సోయగాల్ని మరోసారి చూసుకుని, ఎంత ఆడపిల్లయినా అంత ఆత్రంగా చూస్తు ఉంటే, నానా సిగ్గు భావాలతో, ఆ మెత్తటి నునుపుల్ని రెండు బాహువులూ చాచి, కప్పుకుని ఆనందంతో కళ్ళు అశ్రునయనాలతో చిప్పిల్లగా, అరమోడ్పు కన్నులతో అలవోకగా చూసి, ఓ పాత బ్రేసరీని ఆ ఎత్తులమీద పొంకంగా అమర్చుకున్నది శ్రీవిద్య

శ్రీవిద్యా, ప్చ్ నేనే కనక మగ వెధవనై ఉంటే, నిన్ను పెళ్లాడి, ఆనందాబ్ధిలో ముంచి తేలుస్తూ, నీ పరువాల్ని ఓ లక్ష రూపాయలకు ఇన్సూర్ చేయించేవాన్ని అజంతా శిల్ప సుందరివి అమ్మవారి విగ్రహానివి నీ అవయవ సౌందర్యాన్ని, బ్రహ్మదేవుడు భలే పసందుగా తీర్చి దిద్ది తనకే కళ్ళు చెదిరి పనిష్మెంట్‌గా పావర్టీలో పడేశాడు చూడూ నా దొక్క కోరిక, రిక్వెస్ట్, వేడికోలు ,సరదా, మనోవాంఛ' అన్నది విమల ఉండీ లేనట్టుగా ఉన్న తన సోయగాల్ని చూసుకుంటూ తలవంచుకుని

'అంబర చుంబిత భవ్య, దివ్య హర్మ్యాలలో నివసించే ఓ బంగారు చిలకా, నీ కోరిక చెప్పవే గారాల మొలకా' అన్నది శ్రీవిద్య బటన్స్ అప్ టు నెక్‌లాంటి చోళీని వేసుకుంటూ

మా ఇంట్లో మీకు వసతి కల్పించాను చురుగ్గాచూస్తూ అన్నది విమల

ఎస్ అన్నది శ్రీవిద్య కృతజ్ఞతా బావంతో చూస్తూ

'పుస్తకాలూ, పరీక్ష ఫీజులూ, నాతోపాటే చీరెలు, బట్టలూ, టాయిలెట్ సామాన్లు అన్నీ నేనే కొనిస్తున్నాను

తను కట్టుకున్న చీరను చూసుకున్నది పౌడరు డబ్బాను చూసింది పాండ్స్ క్రీమ్‌నీ, ఫెయిర్ అండ్ లౌలీని, హెయిరాయిల్ సీసానీ చూసింది శ్రీవిద్య ఆర్థికపరమైన బాధ తాలూకు వ్యధ మనస్సును కదిలించింది'

అవును విమలా, ఈ శరీరం మినహా, ఈ అలంకరణ సామగ్రి అంతా నీ చలవే చిన్నబుచ్చుకుని అన్నది

ఎందుకో తెలుసా, నా దగ్గరున్న బ్లాక్ మనీని వైట్ చెయ్యలేక కాదు, చీకట్లో ఉన్న నా మనస్సులో వెలుగుని ప్రసరింపచేస్తావని మరోసారి శ్రీవిద్యని గుండెలకు మెత్తగా హత్తుకుని ముద్దు పెట్టుకొన్నది

క్షమించు నేను కోరేది రోజూ ఒక్కసారి నీ బిగి కౌగిలి పురుష స్పర్శ కోసం నేను తహతహలాడటంలేదు పెళ్ళయ్యాక ఆ అవకాశాన్ని నీ భర్తకే ఇస్తాను కాని శ్రీవిద్య నాకు వక్షోజాలు లేవు చూడు అని జాకెట్టునూ బ్రానూ విప్పి చూపించింది అవి ఎండిన గుండెలు మళ్ళీ వాటిని సరిగ్గా వేసుకుని పైట కొంగుతో కళ్ళు తుడుచుకున్నది

శ్రీవిద్యా, వయసొచ్చి యౌవన సౌరభాన్ని సంతరించుకొన్న ఆడపిల్ల గుండెలు మగవాని గుండెల్లా ఉనయ్యంటే ఆ పిల్లకు అంతకు మించిన

దురదృష్టం లేదు ఆ మానసిక ఆవేదన ఆ పిల్లకే తెలుస్తుంది ఆ ఎండిన గుండెల్లో ఆశల అగ్ని జ్వాల ఎప్పుడూ మండుతూనే ఉంటుంది నేను హూమో సెక్సువల్‌ని కాదు కాని నీ వక్షోజాల సౌభాగ్యాన్ని చూచా నీ మెత్తని గుండెల్ని నేను రోజూ నా గుండెలకు హత్తుకోవాలి నా మానసిక వ్యధకు నీ కౌగిలి ఒక చక్కని టానిక్, అనుగ్రహించు శ్రీవిద్యా అని వెళ్ళింది విమల

ఆ షాక్ నుంచీ పది నిమిషాలు వరకూ తేరుకోలేకపోయింది శ్రీవిద్య మరో గంటకు తల్లి వచ్చింది తల్లికి చెప్పాలావద్దా అని మదనపడింది కాని చెప్పలేదు కొన్నాళ్ళు చూద్దాం అనుకున్నది తనకు సిగ్గు, అభిమానం, బాధ అనిపించినా బైటపడటం మంచిది కాదనే నిర్ణయానికి వచ్చింది - కాని ఈ రకమైన విమల కోరికను తను తీరుస్తూ ఉంటే పర్యవసానం ఎట్లా పరిణమిస్తుందో?

అమ్మా, ఒక చిన్నమాట, లాయర్ గారింట్లో వంట చేసినందుకు నీకు నెలకు వంద రూపాయలు జీతం ఇస్తున్నారు ప్లస్ ఈ చిన్న ఇల్లు ఏదో విడిగానే మనింట్లోనే వండుకుంటున్నాం అనే సంతృప్తే కాని అన్నంలోకి ఆ దరువులన్నీ అక్కడినుంచే తెస్తున్నావుకద పైగా నా బాధ్యత అంతా విమలే తీసుకుంటున్నది

ఏమిటే నీ సోది, అంత దాన ధర్మాలు చెయ్యటం తప్పంటావా అన్నది జగదాంబ

నాన్నగారు పోయినప్పట్నుంచీ నీ మనస్సు ఆశ్రయింపుకే అలవాటయిపోయిందమ్మా నా మాట పూర్తిగా విను బీదరికంలో పుట్టి ఆ వాతావరణానికే అలవాటుపడ్డ నాలో కాస్త వివేచనా జ్ఞానం, విచక్షణా భావాలు ఎక్కువయినయ్యమ్మా ప్రతి వస్తువు తనకు తెలీకుండానే తన రేటుని తనే పెంచుకుపోతున్న ఈ రోజుల్లో, యౌవనభావాలు కూడా ఆరోగ్యంగా ఎదిగి అనుభవం కోసం ఎదురు చూస్తూ ఉంటయ్యి అన్నది శ్రీవిద్య

జగదాంబ గుండెల్లో రైళ్ళు డీ కొన్నయ్యి ఆవిడ మనస్సు అనుమానపు అగాతంలో కూరుకుపోయినట్లయింది

కాలు జారావుటే ఆదుర్దాగా అడిగిందావిడ

, అమ్మా, నేనేకాదమ్మా నువ్వూ కాలు జారుతావు చాలాసార్లు జారే ఉంటావు ఆవిడ విభ్రాంతితో చూసింది అప్రయత్నంగా ఆవేశంతో కళ్ళు చమర్చాయి

ఏమిటే నీ పాడు కూతలు, నేను కాలు జారానా, కన్న తల్లిని అనవలసిన మాట ఇదేనా

అవునమ్మా, బాత్‌రూంలో పాకుడు పడితే కాలు జారుతుంది పంపు కుండీలో పాకుడు పట్టినా అంతే నున్నటి గచ్చుమీద నీళ్ళు నిలిచినా కాలు జారుతుందమ్మా నవ్వు ముఖంతో చూసి తల్లి చేతులు పుచ్చుకున్నది

అమ్మా నూటికి ఏ ఒకరిద్దరో మోసపోతుంటారని అందరాడపిల్లల్నీ అదే దృష్టితో చూస్తే స్త్రీకి శతృవు ఆడదే అనే నానుడి నిజమే అవుతుంది నీ కూతురు అంతటి భ్రష్టురాలు అనే భావం నీకే కలగటం నీ మానసిక దౌర్బల్యం, దౌర్భాగ్యం సరే, అదేమీ కాదు గాని, యౌవన భావాలు, ఆరోగ్యంగా ఎదిగి అనుభవం కోసం ఎదురుచూస్తూ ఉంటయ్యి, అన్నాను నే చెప్పదల్చుకున్నది భోజనం అయాక చెప్తాను అన్నది జగదాంబకు ఆదుర్దాతగ్గినా అనుమానం పోలేదు

జగదాంబ, శ్రీవిద్య భోజనం చేశారు మధ్యాహ్నం పన్నెండు గంటలు దాటింది చిరి చాపమీద మాసిన దిళ్ళు వేసుకుని తల్లీ, కూతురూ పడుకున్నారు ఆవిడకు భోజనం కాగానే కాస్త కునుకు తియ్యటం అలవాటు ఈవేళ ఆవిడకు కంటిమీద కునుకు రాలేదు

నువ్వేదో చెపుతానన్నావుకదుటే, చెప్పు


ఆడపిల్లని రేప్ చేసి పట్టుబడిన ప్రతి నేరస్థుడికీ శిక్ష పడుతున్నదికదా, అయినా ఇంకా ఆ ఘాతుక చర్యలు జరుగుతూనే ఉన్నయ్యి, కారణం? అన్నది శ్రీవిద్య

ఆడపిల్ల కర్మ, మగవాడి మదం

కరెక్ట్, వరకట్నపు చావుల కేసుల్లో, ఆ అభాగ్యురాలి భర్త, అత్త కూడా అరెస్టు అవుతున్నట్లు మనం వార్తలు చదువుతూనే ఉన్నాం కాని కట్నాలూ, వాటి రేట్లూ ఇంకా, ఇంకా బంగారం ధరలా పెరుగుతూనే ఉన్నయ్యి ఎందుకని?

ఎన్ని ఉపన్యాసాలూ, సినిమాలూ, కథలూ, యదార్థ సంఘటనలూ చూసినా మగ పిల్లవాడి తల్లి దండ్రుల మనస్తత్వం మారకపోవటంచేత అన్నదావిడ విసుగ్గా

అంటే ఆశ మనిషిని పీడిస్తూ ఉంటుందనేగా అర్థం



ఆడపిల్లలు - అనుభవాలు

"అవును"

"ఇంట్లో చక్కని భార్య ఉంటుంది, కావలసిన సుఖం భర్తకు ఇస్తూనే ఉంటుంది. కాని ఆ భర్త పర స్త్రీల పొందు అనుభవిస్తాడు కారణం?

వాడి దౌర్భాగ్యం కాని అందరు మగవాళ్లూ అట్లాంటివారు కాదు అయినా ఈ డొంక తిరుగుడు ప్రశ్నలు వేస్తున్నా వెందుకే పడుకొన్నదల్లా లేచి కూర్చున్నదావిడ


"అమ్మా, ఆకలి ఆరాటం, అనుభవంకోసం పోరాడటం మనిషికి జన్మతః వచ్చినవే గాని, మనిషి ఎప్పుడూ జడత్వంగా, ముడి పదార్థంగా ఉండడు ఎన్ని రకాలుగా ఎంతమంది ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా, అవన్నీ వినటానికీ, ఆలోచించటానికీ పనికివచ్చే కాలక్షేపపు రస గుళికలే గాని, మనిషి మనస్తత్వాన్నీ, ఆశనూ ఆశయాలనూ మార్చే విధి విధానాలు కావు ఈ దేశంలో వ్యభిచారం, తాగుడూ, లంచగొండితనం, వరకట్న విధానం రూపు మాపటం ఎవ్వరివల్లా కాదమ్మా ఇంకా జనాభాతో పాటు, అవీ పెరుగుతూనే ఉన్నయ్యి

తల్లి లేచి కూర్చుంటే తను పడుకున్నది

నువ్వేదో ఎన్నికల వాగుడు వాడుతున్నావే, ఎలక్షన్లల్లో పోటీ చేస్తావా నెత్తిన మొట్టిందావిడ

"ఎన్నికల్లో పోటీ చేసేవాళ్ళు లంచగొండితనాన్ని రూపుమాపి స్వచ్ఛమైన పరిపాలనని అందిస్తాం వరకట్న సమస్యను తీరుస్తాం, బీదరికాన్ని రూపుమాపి నవ సమాజాన్ని స్థాపిస్తాం అని ఊక దంపుడు ఉపన్యాసాలు దంచుతారు ఏదీ జరగదు నే చెప్పేది అపార్థం చేసుకోకుండా అర్థం చేసుకుని విను నేను పావర్టీలో పుట్టినా, నా అభిలాష, కోరికా, ఆశయాలు పావర్టీలో పుట్టలేదు సరదాగా, సౌఖ్యంగా నన్ను అర్థం చేసుకుని పరస్పర అవగాహనతో నన్ను ఆదరించే భర్తతో కాపురం చెయ్యాలనేదే నా అభిప్రాయం ఇదేమీ అసహజమైన కోరికకాదు నేనేదో వరకట్నాన్ని ప్రోత్సహిస్తున్నాననీ, వేలు పోసి భర్తని కొనుక్కోవాలని గొంతెమ్మ కోరికతో ఉన్నాననీ నువ్వు అపోహ పడొద్దు అందరికీ కావాల్సింది ఆర్భాటంకాని, ఆదర్శాలు అందరికీ వంట బట్టవు ఈ రోజుల్లో వెయ్యి రూపాయిలు నెల జీతం లేకుండా భార్యా భర్త బ్రతకలేరు నెసెసిటీ కన్న లగ్జరీకే ఈ రోజుల్లో ఆధిక్యత ఎక్కువ వెయ్యి రూపాయల జీతం తెచ్చే బుద్ధిమంతుడు ఏ కన్యకయినా భర్తగా రావాలంటే అతని కట్నం రేటు కనీసం ఇరవై, పాతిక వేలన్నా ఉంటుంది ఇది నగ్న సత్యం అంతకట్నం ఇచ్చి నాకు పెళ్ళి చెయ్యగల సమర్థత, డబ్బూ, నీ దగ్గర ఉన్నయ్యా, అయిదు వేలిస్తే నాలుగొందలు తెచ్చుకునే షాపు గుమాస్తా వస్తాడు అటువంటి కొద్దిపాటి సంబంధం నా కక్కర్లేదు అన్నది శ్రీవిద్య

ఆవిడ నాలుక తడారి పోయింది, విభ్రాంతితో చూసింది



రచయిత జవాబులు



ప్రఖ్యాత రచయిత శ్రీ హరికిషన్ తమ సీరియల్ నవల "ఆడపిల్లలు – అనుభవాలు"పై పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు యిస్తారు. ఈ అవకాశాన్ని వినియోగించుకో దలచినవారు తమ ప్రశ్నలని "రచయిత జవాబులు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ– 520003 అనే చిరునామాకి పంపవచ్చును. వాటిలో రచయిత ఎంపిక చేసిన ప్రశ్నలని, వాటికి ఆయన యిచ్చే సమాధానాలని వారం వారం ఈ సీరియల్ పేజీలలో ప్రచురిస్తాము. ప్రతివారం రచయిత ఉత్తమంగా ఎంపిక చేసిన ప్రశ్నని పంపిన వారికి ఆయన రాసిన నవలలలో ఒక దానిని బహుమతిగా అంద జేయటం జరుగుతుంది పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాము.

–సం

"అయితే లక్ష రూపాయలూ ఇచ్చి ఒక ఐ ఎ. ఎస్ ఆఫీసర్ని తీసుకొస్తే మీ అమ్మ ఇంకాచాలా మంచిదికదూ, మన పరిస్థితి తెలిసి కూడా నువ్విట్లా మాట్లాడుతున్నావంటే నువ్వు చాలా ఎదిగిపోయావన్నమాట' కోపంతో అన్న దావిడ చిరునవ్వుతో చూసింది శ్రీవిద్య

"అమ్మా, ఈ టాపిక్ ఇంతటితో ఆపేస్తాను, ఎందుకంటే ఇవ్వాళ గుడ్‌ఫ్రైడే" అన్నది.

ఆ సాయంత్రం శ్రీవిద్య, విమల షాపింగ్‌కి బయలు దేరారు శారీ సెంటర్‌కి వెళ్ళి అక్కడ ఎన్నో చీరలు చూసేరు ఏ చీర విమలకు నచ్చనేలేదు. ఐదు వందలు నుంచీ, వెయ్యి రూపాయల వరకూ అనేక డిజైన్లు, వెరైటీలు చూపించారు చివరకు అయిష్టంగానే ఒక్క చీర తీసుకున్నది విమల నువ్వేమీ తీసుకోవా శ్రీవిద్యతో అన్నది. తలవంచుకున్నది శ్రీవిద్య

"అది నా భర్త బాధ్యత పర్సు వారి దగ్గరే ఉంటుంది నన్ను భరించువారు నా భర్త నెమ్మదిగా చెవ్వు దగ్గర అన్నది.

'ఐసీ. ఎవరా అదృష్టవంతుడు"

"మాట్లాడకుండా ఉంటే చూపిస్తాను నడు, మరో షాపుకి వెళదాం మా' వాళ్ళుదార్లోనే చూపిస్తాను."

ఆ చీరెను ప్యాక్ చేయించి, బిల్ ఇచ్చి ఇద్దరూ రోడ్డు మీదికి వచ్చారు

'ఎవరా హీరో కాలేజీ లెక్చరర్, బ్యాంక్ ఆఫీసర్, ప్రభుత్వోద్యోగి, డాక్టర్, యాక్టర్, ఇంజనీర్ ఎట్సెట్రా లో ఎవరు నీ విభుడు' పక్కగా నడుస్తూ అన్నది విమల

'వై. ఒ యు ' చిరునవ్వు.

"నేనా" ఆశ్చర్యంగా చూసింది

న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

హైకోర్టును కించపరచి వ్రాసినందుకు శిక్ష

కేరళ లా నోట్సు మేనేజింగ్ ఎడిటర్ శ్రీరామ్‌కుమార్ 1984 సంవత్సరం నవంబర్ 2వ తేదీన ఒక వ్యాసం రాశారు "కేసు పోస్టింగులో ప్రాదాన్యత" అని వ్యాసం రాసి ప్రచురించారు దీనిపై కేరళ అద్వకేట్-జనరల్ కంటెంప్ట్ ఆఫ్ కోర్టుల చట్టం (1971) ప్రకారం రామ్‌కుమార్‌పై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు రామ్‌కుమార్ ప్రచురించిన వ్యాసంలోని విషయాలు అసత్యాలతో కూడుకున్నవని, హైకోర్టు మీద, ప్రత్యేకంగా జడ్జీల యొక్క పక్షపాత దోరణిపై అసత్యాలు రాశారని, ప్రజలలో జడ్జీలను కించపర్చి హైకోర్టు యొక్క మంచి పేరును చెడగొట్టడానికి వ్యాసం రాశారని పిటిషన్‌లో పేర్కొన్నారు అందుచేత వ్యాసం రాసి ప్రచురించిన రామ్‌కుమార్‌ను లా ప్రకారం శిక్షించవలెనని అద్వకేట్ జనరల్ పిటిషన్‌లో కోరారు రామ్‌కుమార్ తన కౌంటర్ ఎడవిట్‌లో తన విమర్శలో జడ్జీలను కించపర్చిన విదంగా రాయలేదని, తన విమర్శలో ఇప్పుడున్న పద్ధతిని అభివృద్ధి చెయ్యడానికి మాత్రమే రాసినట్లు, అయితే కొందరు ఈ విమర్శను తప్పుగా అర్థం చేసుకొనవచ్చునని వాదించారు కనుక పిటిషన్‌ను కొట్టి వెయ్యవలసిందని హైకోర్టును కోరారు కేరళ హైకోర్టు వారు 1765 సంవత్సరం నుంచి 1985 సంవత్సరం వరకు 31 కేసులు పరిశీలించి సవివరంగా తీర్పును చెప్పారు రామ్‌కుమార్ నేరం చేసినట్లు తీర్పు చెప్పారు రామ్‌కుమార్ ప్రచురించిన వ్యాసం చదివిన వారు హైకోర్టు నిష్పక్షపాతంగా వ్యవహరించలేదన్న అభిప్రాయం ప్రజలలో కలిగి న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పోతుందని హైకోర్టు వారు తమ తీర్పులో పేర్కొన్నారు ఈ వ్యాసం కోర్టు యొక్క అధికారాన్ని దిగజార్చుతున్నది ప్రజల దృష్టిలో కోర్టు యొక్క ప్రఖ్యాతిని, అదికారాన్ని కించపరుస్తున్నది అంతే కాకుండా కోర్టు యొక్క నిర్వహణలోను, న్యాయ వ్యవస్థలోను ఈ వ్యాసం జోక్యం కల్పించుకొని న్యాయ వ్యవస్థపై మచ్చ తెచ్చినదిగా వున్నది రామ్‌కుమార్ రాసి ప్రచురించిన ఈ వ్యాసం వల్ల న్యాయ వ్యవస్థకు గొప్ప హాని జరిగింది బుద్ధిపూర్వకంగా ఈ వ్యాసాన్ని రాశారు విమర్శ సదుద్దేశంతో చేసినది కాదు కనుక రామ్‌కుమార్ శెక్షన్లు 2 (సి) 12 ప్రకారం నేరం చేసినట్లు కేరళ హైకోర్టు డివిజన్ బెంచివారు 1985లో తీర్పు చెప్తూ వెయ్యి రూపాయలు జరిమానా విదించారు □

'అవును, ఈ రోజునుంచీ ఇక మాట్లాడకు ఇది రోడ్డు

మరో అర గంటలో షాపింగ్ పూర్తి చేసి బస్‌స్టాప్‌లో నిల్చున్నారు

గుడీవినింగ్ శ్రీవిద్యా పక్కకు తిరిగి చూసేరు అబిలాష్

కులాసానా, వీరు ఎవరన్నట్లు చూసేరు

విమల లాయర్ ముకుందరావుగా రమ్మాయి వీరు అబిలాష్ మా అన్నయ్య స్నేహితుడు అన్నది శ్రీవిద్య

'వెరీ గ్లాడ్ టు మీట్ యు శ్రీవిద్య, మీ అన్నయ్య జగదీష్, అమేజావాణీ లేదూ, శర్వాణి, ఆవిడని గాంధర్వ వివాహం చేసుకొన్నాడు మీకు తెలీదా

పక్క వాళ్ళంతా వీళ్ళ వైపు చూస్తున్నారు

"గాంధర్వం కాదు మేం కూడా పెళ్ళికి వెళ్లాం మీ నాన్నగారూ, అమ్మగారూ మీ స్నేహితుడు వాసు ఆయన భార్య రుక్మిణి అంతా వచ్చారు. మీరే రాలేదు. ఆదివారం ఉదయం లగ్నమైనా మీకు తీరిక లేకపోయింది పైగా తప్పు అన్నయ్యదయినట్లు గాంధర్వం అంటున్నారు. వాట్ మైథలాజికల్ జోక్" అన్నది శ్రీవిద్య

అభిలాష్ మొడు పగిలినట్లు ఫీలయినాడు. అందరూ తమలో తాము నవ్వుకుంటున్నారు ఈ సంభాషణ విని.

'సారీ, అట్లాగా. నాకు రావటానికి వీల్లేక పోయింది" మెల్లిగా నిష్క్రమించాడు

"మందు పట్టించి, ఎక్కడో పడిపోయుంటాడు ఆ తాగుడు మైకంలో అంతా గాంధర్వంలా కనిపించి ఉంటుంది అన్నది విమలతో శ్రీవిద్య ఈ మాటలూ విన్నారు కొంతమంది

బస్సు వచ్చింది ఇద్దరూ ఇంటికి వెళ్ళారు ఆరోజు రాత్రి విమల చదువుకుంటుంటే ఆ గదిలోకి వెళ్ళింది శ్రీవిద్య పుస్తకం ముఖంమీద మంచంమీద పడుకొన్నది విమల నెమ్మదిగా వెళ్ళి పుస్తకం తీసింది అది క్లాసు పుస్తకం కాదు మరో పుస్తకం చెంపలమీద కన్నీటి దారికలు కాస్త కునుకు అప్పుడే తొమ్మిది గంటలకే నిద్ర పోతున్నావా" భుజం తట్టింది లేచి కూర్చున్నది శ్రీవిద్యను చూసి ఆ పుస్తకం చదువుతున్నందుకు అబిమానపడింది

ఈ పుస్తకాలు చదివితే అనవసరంగా అర్థం లేని ఉద్రేకాలకు అలవాటు పడటమే గాని ప్రయోజనం లేదు నువ్వు ఇనీపీరియారిటీ కాంప్లెక్స్ ఫీలవుతున్నావని నాకు తెలుసు ఆడపిల్ల అందాన్ని కొంతవరకు పెంచేది వక్షోజాలేనని ప్రతీ వారికీ తెలుసు కాని ఈ అందాన్ని పెంపొందించుకోవాలంటే రెండే మార్గాలు అన్నది శ్రీవిద్య

ఏమిటన్నట్లుగా చూసింది

"ఇంటర్ కాగానే పెళ్ళి చేసుకో, లేకపోతే ప్లాస్టిక్ సర్జరీ ఉత్తమం అన్నది శ్రీవిద్య.

పరుపుమీద కూర్చున్నది శ్రీవిద్య వళ్ళో తల వాల్చి ఆ కళ్ళల్లోకి సూటిగా చూసింది విమల.

"చూడు, నా కళ్ళల్లోని. మనస్సులోని ఉద్వేగాన్ని అర్థం చేసుకున్నదానివి నువ్వొక్కదానివే శ్రీవిద్యా నేను పెళ్ళి చేసుకున్నా ఆ మొదటి రాత్రే ఈ పలకను చూసి, ఆ భర్త పాషాణ హృదయుడై పారిపోతాడు ఆ నరకాన్ని భరించలేను కాటన్, బబుల్స్ కాస్త మనశ్శాంతి కలిగిస్తుందే గాని, శారీరక శాంతిని ప్రసాదించదు" అని శ్రీవిద్యను కౌగలించుకుని నలిపేసింది విమల చెంపలు వాయించి ఇవతలకు వచ్చింది శ్రీవిద్య

(ఇంకా ఉంది)

ప్రశ్నావళి — కె. రామలక్ష్మి

ఇ ఎస్ ఆర్ విశాఖపట్నం

★ ప్రశ్నావళితో ముందు మీ ఫోటో వేసేవారు ఇప్పుడు కలం ఒక్కటే వేస్తున్నారు మీరు వద్దన్నారా? పత్రికవారే విరమించుకొన్నారా?

● ఒక సత్యం గుర్తించండి – అది నా ఫోటో ఎలా కాదో ఇప్పుడు వేస్తున్నది నా కలం అసలుకాదు రెండూ ఆర్ట్ వర్క్ మీ రెండుకసలు విషయాలు వదిలి యిలా చిల్లర విషయాలపై మీమాంసి స్తారు?!

రఫ కాశీబుగ్గ

★ విధి ఒక విషవలయం కాదంటారా?

● విధి అని ఒకటి వుండదు జీవితం – సాగిపోయే ప్రవాహమేగాని చెరువుకాదు అంచేత విధికి కూడా – స్థిరత్వం లేదు మన మన ప్రవర్తనే మనం చేసూ్త సాగుతున్న విధి కాదనగలరా? విషవలయాలు అనాలోచితనంగా మనం సృష్టించుకునేవే తెలివైనవాళ్ళు – ఎక్కడో ఒకచోట కళ్ళు తెరచి. నిదానించి – దాన్ని ఛేదించుకుంటారు లేనివాళ్ళు జీవితాన్ని తిట్టుకుంటూ – ముందుకుసాగే ప్రయత్నం చేయక – విధి అంటూ తిట్టు కుంటూంటారంతే

★ మన తెలుగు సాహిత్యం ఎటుపోతోంది?

● పత్రికలు అమ్మకాల పెంపువైపు!

★ మీకు నచ్చిన నవల పేరొకటి చెప్తారా?


● నేను ప్రస్తుతం నవలలు చదవడంలేదు సాహిత్యం చరిత్ర కవిత్వం విమర్శ మొదలైనవి చూసూ్త – కాస్త విజ్ఞానం పెంపొందించు కోవాలని ప్రయత్నిస్తున్నాను!

బి. ఎ ఎల్ హైదరాబాద్

★ మగవాడు చేసినట్లు మనం చేస్తే మెచ్చుకో రెందుకు?

● అది వారి తత్వం మా పెదమామయ్య ఉవాచిస్తూంటాడు –

నీ ఆలస్యం – లేటు
నే చేస్తే – శ్రద్ధ!
నువ్వు చేయకపోతే – బద్ధకం
నేను చేయకపోవడం – పని తొందర!
నువ్వు అడక్కుండా చేస్తే – అతితెలివి
నేను చేయడం – ఇనిషియేటివ్!
నువ్వు – సంతోషపెడ్తే – కాకా
నేను సంతోషపెట్టడం – సహకారం!
నీ మంచిపని – నేను గుర్తించను
నీ తప్పులుమటుకు ఎంచకవుండలేను! ఎలా వుంది?



బి. ఎల్ రాజమండ్రి

★ తప్పు చేయడం మానవ సహజం తెలుసుకొని తిరిగి చేయకుండా వుండడం నిజమైన మనిషి లక్షణం అన్నారు ప్రస్తుత సమాజంలో చేసిన తప్పునే మళ్ళీమళ్ళీ చేయడం మనిషి లక్షణం అన్నట్లు ప్రవర్తిస్తున్నారు

● చెడులో లాభం కన్పిస్తున్న రోజులివి అందుకే అలా చేయడం – చేసిన తప్పులే – తిరిగి తిరిగి!

జి వి సికింద్రాబాదు

★ మీరు కొన్నింటికి మరీ ఒక్కముక్క సమాధానంగాయిస్తారు అన్యాయమండీ కె రా గారూ

● మాటుగా వుండాలంటే క్లుప్తత అవసరం – వినలేదా? మాటలైనా – సూర్యకిరణాలైనా సరే – వట్టంగా చేర్చినకొద్దీ – తీవ్రంగా మండుతాయని!

★ మీరు గయ్యాళి గంప అని విన్నాను విన్నది నిజమేనా?

● అక్షరాలా!

పి ఎన్ ఆర్ అనకాపల్లి

★ మీ అనుభవంలో సగం వయసు్సలేకపోయినా అడుగుతున్నాను ఈ శీర్షిక ద్వారా ఏం సాధించారు? ఏం ఆశించారు?

● మీ ప్రశ్న చూస్తేనే తెలుస్తోంది – వయస్సూ – అనుభవం లేదని – తమకి! ప్రతి శీర్షికా – ఏదో సాధించితీరాలా? అలా అయితే యిప్పుడు పత్రికలనేకంలో వస్తున్న వేలం వెర్రి శీర్షికలు ఏం సాధిస్తున్నాయని మీ ఉద్దేశ్యం? మనిషి తత్వం – తనకు తోచిన పంథాలో ఆలోచించడం ఆ ధోరణికి కొత్త కోణం సూచించకల్గడం – యిలాంటి శీర్షికల ఉద్దేశం అని నేను భావిస్తాను అంతేగాని – నా బజన మాటావిన్ని పెంచుకొందుకో నా వునికి నిరూపించుకుందుకో నేను ఈ ప్రశ్నావళి ప్రారంభించలేదు – స్త్రీ పురుషులు – యువతీ యువకులు – వారివారి నేపథ్యం ప్రాతిపదికగా తమ ఉద్దేశ్యాలను రూపొందించుకుంటూ వుంటారు అవి చాలా యిరుకుగా, సంకుచితంగా కూడా వుండవచ్చు (తండ్రి గౌరవించకపోతే – ఆ తల్లిని పిల్లలూ గౌరవంగా చూడకపోవచ్చు స్త్రీని వస్తువుగా చూసే కుటుంబాలలో పెరిగే పిల్లలు సహితం – స్త్రీని చిన్నచూపు చూసేవాళ్ళుగా తయారయ్యే అవకాశం ఎక్కువ) అటువంటివారి మెదడుకి కాస్త షాక్ ట్రీట్‌మెంట్, కాస్త హేళన కాస్త ఎత్తిపొడుపు కాస్త పొగడ్త స్టిము లేషన్‌గా పనిచేస్తుందని – అదే వారి దృక్పథానికి – కొత్తకోణం కొత్త చూపు, కొత్త విస్తరణ – యిస్తుందని – నేను నమ్ముతాను అందుకే ఈ ప్రశ్నావళి ఇది నీతి బోధకి కాదు

కె ఎన్. గూడూరు

★ ఎందరో స్వతంత్ర సమరయోధులు, మేధావులు వున్నారు కాని ఎవరైనా ఒకే 'వివాహ' చట్టంగా తేగలరా?

● వివాహం – వ్యక్తిగతమేకాదు మతపరమైనది కూడా కావడంవల్ల – చాలా చిక్కులు అడ్డదార్లు వున్నాయి నైతికమైన దృక్పథం కలవారెప్పుడూ – ఒక వివాహం చాలు బాబోయ్ అనుకునేవారే అధికస్య అధికం ఫలం అనుకునేవారికి – పెళ్ళికి కారణాలు వేరైవుండాలి ☐

సుమలత సమాధానాలు

ధన్యవాదాలు

ఉత్తమ నటిగా ఈ ఏడు నంది అవార్డుని అందుకున్నందుకు అభినందిస్తూ ఎందరో సహృదయులు ఉత్తరాలు రాశారు. వారందరికీ కృతజ్ఞతాంజలులు ఈ స్థాయిని, ఈ అభిమానాన్ని నిలుపుకునేందుకు సదా కృషి చేయాలనే నా ఆశయం – సుమలత.

కుర్తి శకుంతల, మెహబూబ్‌నగర్

ప్ర ప్రేమించిన వ్యక్తి 'ప్రియుడు' పెళ్ళిచేసుకున్న వ్యక్తి 'భర్త' మరి ప్రేమించి పెళ్ళిచేసుకున్న వ్యక్తిని ఏమని పిలవాలి?

జ ప్రియమైన భర్త అంతేకదూ!

పెద్ది వీరునాయుడు, సోమేశ్వరం

ప్ర ఇదివరకు ఏ చిత్రమైనా ఇన్నో వారం అంటూ పత్రికలలో ప్రకటనలు ఇస్తుండేవారు ఇప్పుడు రోజుల్లో ప్రకటనలు వేస్తున్నారెందుకండీ?

జ రోజులు అలా వున్నాయి మరి

వి ఎం. శ్రీనివాసులు, తిరుపతి

ప్ర మీరు ఊర్వశి అవార్డు అందుకునే వరకు విశ్రమించరాదని వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నా మీరేమంటారు?

జ. విశ్రమించరాదు అనే మీ మాటకు విలువిస్తా గాని, ఊర్వశి అవార్డు అందుకోవడం మాత్రమే నా ధ్యేయం కాదు

ఎస్. నారాయణరావు, జనగామ

ప్ర నటిగా మీ కింత కాలంగా అనుభవం ఉంది కదా? ఏదైనా చిత్రానికి ఎందుకు దర్శకత్వం వహించకూడదండీ సుమలత గారూ?

జ: దర్శకత్వం వహించడానికి నా కింత కాలంగా ఉన్న అనుభవమే చాలని నేననుకోవడం లేదు.

జి. శ్యామల, మంగళగిరి

ప్ర నటిగా మీరింత వరకు సాధించినది ఏమిటి?

జ: నటనతో ఇతరుల మెప్పు పొందడం, ఆత్మ తృప్తి అనేవి నటికి ముఖ్యాంశాలు అయితే, వాటిని కొంత వరకు పొందా ననుకుంటాను

కొప్పాడ శివరాజు, పెదవాల్తేరు

ప్ర పెళ్ళికి ముందు ప్రేమకు, పెళ్ళయాక ప్రేమకు గల అర్థ మేమిటండోయ్?

జ పెళ్ళికి ముందు ప్రేమ అర్థమవదు, పెళ్ళయ్యాక దానికి అర్థ ముండదు.

ఆటపాక నాగేశ్వరి, హొసూరు



ప్ర జీవితంలో సిరి శాశ్వతమా, పేదరికం శాశ్వతమా?

జ: అసలు జీవితమే శాశ్వతమా అని?

వై. రంగనాథాచార్యులు, అద్దంకి

ప్ర మా పరీక్షలు దగ్గర పడుతున్నాయి నిద్ర పోవడానికి ముందు చదవడం మంచిదా? లేక నిద్ర పోయి లేచాక చదవడం మంచిదా?

జ: ఎలాగైనా ఫరవాలేదు గాని, చదువుతూ మాత్రం నిద్ర పోకండి.

డి. వసంతలక్ష్మి, బెంగళూరు

ప్ర నంది అవార్డు పొందినందులకు కంగ్రాట్యులేషన్స్ కీప్ ఇట్ అప్!

జ. ష్యూర్ . . థాంక్యూ.

ఎన్. యశోదాదేవి, విజయనగరం

ప్ర ప్రతి చిత్రంలోనూ హీరో వద్ద విలన్ ఓడిపోవడ మెందులకు?

జ ప్రేక్షకులకు భయపడి. □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు

ప్రశ్న...

....

....

పంపినవారి పేరు...

పూర్తి చిరునామా...



నిరుద్యోగులకు
ఉదయం
ఉద్యోగావకాశం


* మీరు ఉద్యోగులా?
అయితే, దయచేసి ఇది చదవకండి!
* మీరు పార్ట్ టైమ్ జాబ్
చేయాలను కుంటున్నారా?
అయితే, ఓసారి చదవండి!!
* మీరు నిరుద్యోగులా?
అయితే, ఒకటికి రెండుసార్లు
చదవండి!!!

మీకు ఉద్యోగం చేయాలని ఉంటుంది—
డబ్బు సంపాదించాలనీ ఉంటుంది—
మీ కాళ్లమీద మీరు నిలబడాలని, మీ కుటుంబాన్ని మీరు పోషించుకోవాలని
ఎంతగానో, ఎంతెంతగానో కోరుకుంటున్నారు కదూ!
ఎంత శ్రమపడినా—
మీరు ఎంత చదువుకున్నా—
రాబడి 'నిల్లు'గా 'ఖర్చు' చేరేమిమ్మల్ని దృష్టిలో పెట్టుకొని ఓ పథకం ప్రవేశపెడ్తున్నాం.
ఇది మీకు ఉద్యోగం!
మాకు వ్యాపారం!
మీకు మీ శ్రమను బట్టి మీకు మీ కృషిని బట్టి
రాబడి మీ చేతికందుతుంది, జేబు నిండుతుంది
మీ పనితనాన్ని బట్టి రెట్టింపవుతుంది
ఇందుకు మీరు చేయవలసింది వెరి వెరీ సింపుల్
సమాజంలో ఏకటి కోణాలపై 'హృదయిస్తున్న'
ఉదయం పేరు వినని వారు
ఉదయం చదవని వారు—
లేరు, ఉండరు, ఉండబోరు
అలా చదివే పాఠకులను, చదవకుండా ఉండే పాఠకులను,


సంవత్సర చందాదారులుగా చేర్పించండి!

దీనివల్ల మీకు ప్రయోజనం?

* కేవలం 10 మందిని సంవత్సర చందాదారులుగా చేర్పించండి
మరుక్షణం రూ 200/– అందజేస్తాం
* అదే 18 మంది సంవత్సర చందాదారుల్ని చేర్పిస్తే
రూ 400/– అందుకుంటారు
* అలాగే 25 మందికి రూ 600/– పారితోషికం
* 50 మందికి రెండున్నర రెట్లు అధికంగా అంటే
రూ 1,500/–అందజేస్తాం
ఇక—
* 125 మంది చందాదారుల్ని చేర్పిస్తే
మీరు ఊహించని బహుమతి
యానా మోపెడ్



* 300 మంది చందాదారుల్ని జత చేస్తే
యానా మోపెడ్+ఉదయం సేల్స్ ప్రమోటర్ ఉద్యోగం
(విద్యార్హత ఎస్ ఎస్ సి లేదా మెట్రిక్యులేషన్)



ఇక్కడ రికమెండేషన్లకి, రిఫరెన్సులకి స్థానం లేదు మీ ఫలితం పూర్తిగా మీ స్వశక్తిపై ఆధారపడి ఉంది

E & BLUE



It's rich: the blend of
choice Virginia tobaccos.
It's true: the taste,
the smoke, the satisfaction.
It's blue: unmistakably so.
It's Berkeley Filter:
rich, true and blue.

BERKELEY
FILTER

Rich tobacco, true taste.

LINTAS (CAL)/BFT/2740/1



"చినబాబు"లో నాగార్జున

నాగార్జున "చినబాబు"గా సురేష్ ప్రొడక్షన్స్ చిత్రం

ఎ. మోహన్‌గాంధి దర్శకత్వంలో డి. రామానాయుడు నిర్మించిన పై చిత్రంలో నాగార్జున, మురళీమోహన్, రావుగోపాలరావు, మోహన్‌బాబు, శివకృష్ణ, నూతన్‌ప్రసాద్, వేలు, బ్రహ్మానందం, రాజేష్, చలపతిరావు, అమల, శ్రీదుర్గ, రాజ్యలక్ష్మి, శ్యామల నటవర్గం. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. చక్రవర్తి సంగీతం. పి. ఎస్. ప్రకాష్ ఛాయ, జి. వి. సుబ్బారావు శిల్పం, రఘు నృత్యాలు, షిండే సంయుక్త దర్శకత్వం, పి. వి. శాస్త్రి – విజయకుమార్ ప్రొడక్షన్, భాస్కర్ – సత్యనారాయణ సహకార దర్శకత్వం నిర్వహించారు.

"మిస్టర్ హీరో"

"జానీకి బాతీ – హిందీ చిత్రం మాతృక. పోలీస్ ఆఫీసర్‌గా, ఆటో రిక్షా డ్రయివర్‌గా రాజశేఖర్ ద్విపాత్రాభినయం అదనపు ఆకర్షణ," అన్నారు సత్యారెడ్డి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎం. లక్ష్మణస్వామి జలజ ఆర్ట్ ప్రొడక్షన్స్ బానర్‌లో నిర్మిస్తున్న పై చిత్రం షూటింగ్ పూర్తయింది. అశ్విని, జీవిత,కోట శ్రీనివాసరావు, మదన్, అశోక్‌కుమార్, సుదర్శన్, పొట్టి ప్రసాద్, ప్రతీప్‌రాజ్ పాల్గొన్నారు. ఆకెళ్ళ మాటలు, ఆత్రేయ పాటలు, శివాజీరాజా సంగీతం, డి. ప్రసాద్‌బాబు ఛాయ, కుదరవల్లి నాగేశ్వరరావు శిల్పం, రమేష్ యాదవ్ సహకార దర్శకత్వం, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, నందమూరి బెనర్జీ కూర్పు నిర్వహించారు.

జూలైలో "మరణ మృదంగం"

"మే 6–20 షెడ్యూల్ పూర్తి చేశాక జూలై మొదటి వారంలో రిలీజ్", అన్నారు క్రియేటివ్ కమర్షియల్స్ అధినేత కె. ఎస్. రామారావు. ఈయన యండమూరి



నీ పని బాగుందయ్యా! తక్కువ బడ్జెట్‌తో సినిమా మొదలు పెట్టావు!

వీరేంద్రనాథ్ నవల ఆధారంగా నిర్మిస్తున్న పై చిత్రంలో చిరంజీవి, సుహాసిని, రాధ, నాగబాబు, సత్యనారాయణ, రంగనాథ్, గొల్లపూడి మారుతీరావు, సుధాకర్, ప్రసాద్‌బాబు, సాక్షి రంగారావు, ప్రదీప్‌శక్తి, బ్రహ్మానందం, కె. వి. లక్ష్మి, సురేష్ ఒబ్రాయ్, రంజిత్ పాత్రధారులు. టి. సాయినాథ్ మాటలు, వేటూరి పాటలు, ఇళయరాజా సంగీతం, లోక్‌సింగ్ ఛాయ, తరణి శిల్పం, తార నృత్యాలు, రాజు సాహసాలు, కె. అజయ్ కుమార్ సంయుక్త దర్శకత్వం, హరి – శ్రీనివాస్ సహకార దర్శకత్వం, కె. బెనర్జీ నిర్వహణ, వెల్లస్వామి కూర్పుతో వి. మోహన్ ప్రొడక్షన్ కంట్రోలర్. మోహనరావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ. కోదండరామిరెడ్డి డైరెక్టరు.

"కూలి"లో రమ్యకృష్ణ, అర్చన



బాలకృష్ణ, కోదండరామి రెడ్డి కాంబినేషన్‌లో రాజీవ ప్రొడక్షన్స్ చిత్రం

"బాలకృష్ణ సరసన రాధ నాయిక," అన్నారు కె. సి. రెడ్డి, ఈయన నిర్మిస్తున్న రాజీవ ప్రొడక్షన్స్ వారి ప్రథమ చిత్రంలో శరత్‌బాబు, జగ్గయ్య, సత్యనారాయణ, జె. వి. సోమయాజులు, బ్రహ్మానందం, సంయుక్త దర్శకత్వం, ఎం. రామారావు ప్రొడక్షన్, డి. వెంకటరత్నం కూర్పుతో కె. సుబ్బారెడ్డి సమర్పించే ఈ చిత్రానికి ఎ. కోదండరామి రెడ్డి దర్శకుడు.

చిరంజీవి, రాఘవేంద్రరావుల "యుద్ధ భూమి"


"యుద్ధభూమి నుంచి తిరిగొచ్చిన యువకునికి కృష్ణమోహనరావు, ఈయన నిర్మిస్తున్న ఆర్. కె. అసోసియేట్స్ వారి "యుద్ధభూమి" చిత్రంలో చిరంజీవి సరసన విజయశాంతి నాయిక. మురళీమోహన్, మోహన్‌బాబు, నూతన్ ప్రసాద్, ప్రసాద్‌బాబు, సుధాకర్, వేలు, చిట్టిబాబు, అరుణ,



బజారు రౌడీలో రమేష్, గౌతమి


"ఆహుతి" ప్రసాద్, సంగీత, శ్రీ లక్ష్మి పాత్రధారులు. యండమూరి వీరేంద్రనాథ్ కథకు జంధ్యాల సంభాషణల కర్త, ఇళయరాజా స్వరకల్పనతో వేటూరి గీతాలు రాశారు. ఎన్. సుధాకర రెడ్డి ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, సూపర్ సుబ్బరాయన్ సాహసాలు, తార నృత్యాలు, సదాశివరావు స్వప్నలం కూడా రణరంగంగా కనిపిస్తే? ఈ ప్రాతిపదికపై అల్లబడిన కథ. ఫిబ్రవరి నెలాఖరు వరకు తొమ్మిది రోజుల పాటు తొలి షెడ్యూల్ జరిపాం. జూన్ మూడో వారం వరకు జరిగే మరో మూడు షెడ్యూల్స్‌తో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు కె. సుమిత్ర ఇతర నటవర్గం. ఎం. వి. ఎస్. హరనాథరావు రచన, చక్రవర్తి సంగీతం, కె. యస్. ప్రకాష్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, తార నృత్యాలు, జి. ఆనంద్ కుమార్ సంయుక్త దర్శకత్వం. సునీల్ వర్మ- రఘు సహకార దర్శకత్వం, రామారావు-రామమోహనరావు ప్రొడక్షన్, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో కె. రాఘవేంద్రరావు దర్శకుడు.

(82 వ పేజీ చూడండి)


ఆదివారం
సుందర
సినీ జగత్తుకు
సాలిడైర్
విడుదల కానున్న హిందీ చిత్రం "గురు"లో శ్రీదేవి
శివశక్తి ఫిలింస్ (ప్రై) లిమిటెడ్ సౌజన్యంతో
Solidaire
CAT 1000
Computer Aided Technology
మిరుమిట్లుగొలిపే అందాల CAT 1000 SE తిరుగులేని బాక్సాఫీస్ హిట్!
హై–టీమ్ ఎలక్ట్రానిక్స్ (ప్రై) లిమిటెడ్ తయారీ
Insight DE-664

చిన్నారి బాలల దీన గాథలు

ప్రపంచంలోని మిగతా అన్ని దేశాలకన్నా మన దేశంలోనే బాల కార్మికుల సంఖ్య ఎక్కువ బాల కార్మికుల కష్ట గాథలు కూడా ఎక్కువే ఆనందంగా, నిర్విచారంగా తమ బాల్యాన్ని వినోదంగా, విలాసంగా గడప వలసిన ఎందరో పేద చిన్నారి బాలలు దీన వదనాలతో, వేదనా హృదయాలతో



కాయకష్టం చేసి కుటుంబానికి చేదోడుగా ఉంటున్నారు కర్మాగారాలలో, వృత్తి వ్యాపారాలలో కార్యాలయాలలో వేల, లక్షల బాలలు రోజుకి పది, పన్నెండు గంటల పాటు తక్కువ జీతభత్యాలకి చెమటోడ్చి పాటుపడు తున్నారు. లక్షల మంది బాల బాలికలు ఆర్థిక వెసులుబాటు కోసం కూలీలుగా చేరు తున్నారు దరిద్ర దామోదర ప్రతిరూపాలైన ఎందరో బాలలు విద్యకీ, సుఖానికీ నోచుకోక కూటికోసం, కడుపు కక్కుర్తి కోసం అపారమైన శరీర శ్రమకీ, శ్రమ దోపిడీకి గురౌతూ చాకిరీ చేస్తూ జీవితంలో బాల్య దశలో అనుభవించ వలసిన సరదాలు తెలియకుండానే గడిపేస్తారు ప్రపంచ తీరు తెన్నులు, ఆకలి, అవమానం, మానసిక వేదన, పడుతూ, మానసికంగా క్రుంగిపోతూ, యజమానుల చేత చిన్న చూపు చూడబడుతూ, ఎందుకు గడపాలి? సమాజంలో వెలుగు కొందరికీ, చీకటి కొందరికీ అందుకే బాలల్లో ఒక వర్గం వారు పాఠశాలల్లో చేరి, చక్కగా మంచి తిండికీ, బట్టకీ, సకల సౌకర్యాలకి బాధ్యత అంటే తెలియని, తెలియరాని "బాల్యదశ అనుభూతి, ఆనందం తెలియకుండా ఉండటమే కాదు, ఆ వయసులోనే వారి దరికి రానియ్యకూడని, రావడానికి అవకాశం ఉండని అవమానాలు ఆవేదన, ముక్క చీవాట్లు వారి చేతా, వీరి చేతా నోచుకుంటుంటే మరి ఒక వైపు లేమిలో పుట్టిన బాలబాలికలు పాలుకారే ప్రాయంలోనే, చెమట కారేలా, ఛాయ తరిగేలా, ఉత్సాహం లేని వదన సహితులై అందరిచేతా చిన్న చూపు చూడబడు తున్నారు సమాజంలో దారిద్ర్యం, జనాబామొదలైన కారణాల వల్ల నానాటికి బాల కార్మికులు పెరుగు తున్నారు ఐతే బాల కార్మికు లందరూ కేవలం ఆర్థికంగానే కాక, సామాజికంగా కూడా అధమ స్థాయిలోనే ఉంటున్నారు సంఘంలో పేదరికం, అధిక జనాభా, నిరక్ష రాస్యత, ద్రవ్యోల్బణం మొదలైన అనేక కారణాలు బాల కార్మికులని సృష్టిస్తున్నాయి, అధిక సంఖ్యాకం చేస్తున్నాయి తల్లి దండ్రు లందరికీ తమ పిల్లలు ఆడుతూ, పాడుతూ, చదివి వృద్ధిలోకి రావాలనే ఉంటుంది కాని అందుకు దోహదపడే పరిస్థితులు, అంటే– ఆ పిల్లలకి చదువు మీద, శ్రద్ధ ఉండాలి, ఆర్థికంగా కుటుంబం లోటులేనిదై ఉండాలి, ఇంకా క్రమశిక్షణ ఉండటం ముఖ్యం అప్పుడే సమాజంలో బాల కార్మికుల సంఖ్య తగ్గడం, బాలలుగా ఉన్నప్పుడే

కష్టాలూ – బాధలేనా?

నేరస్థులుగా రూపొందే బాలనేరస్థుల సంఖ్య తరగడం జరుగు తుంది బాలలు శ్రామికులుగా సంఘ నేరస్థులుగా, ఇంకా సంఘ విద్రోహులుగా తయారౌ తుండటానికి ఎన్నో కారణా లున్నాయి కాని బాలలని హింసించి, బాధించి, గొడ్డు చాకిరీ చేయించి, పెద్ద వారికన్నా ఎక్కువ శ్రమ చేయించి, పని గంటలు విధించి దోపిడీ చేస్తున్న యజమానులని ప్రభుత్వం తగిన విధంగా శిక్షించాలి ప్రభుత్వం పేద బాలలకి అన్ని విధాలుగా సౌకర్యాలు సమకూర్చి, తగిన విద్యా బుద్ధులు నేర్పడానికి సంస్కరణలు, చర్యలు చేపట్టాలి బాల నేరస్థులని సంస్కరించి ఉత్తమ పౌరులుగా మార్చడానికి కృషి చేయాలి తల్లిదండ్రులు కూడా కట్టుదిట్టమైన శిక్షణ పిల్లలకి అలవాటు చేయాలి తమ పిల్లలలోని లోటు పాట్లని, అలవాట్లని గమనించి వారిని మంచి దారిలో నడిచే జాగ్రత్తలు తీసుకోవాలి

– ఎస్. వెంకట రవి,
హైదరాబాద్ ◘

కూపన్


ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

పిన్‌కోడ



చీకటిని చీల్చిన చిరుకిరణం

"ఇంకా లేవలేదా వీడు? పొద్దెక్కిన తరువాత లేస్తే కొంపకి అరిష్టంకాదూ! అయినా వేరె అరిష్టం మరోటి ఏముందిలే? వీడే దాపురించాడుగా" ఖంగుమంటోంది జానకిరామయ్య గొంతు

అయిదునిముషాల క్రితమే తెలివివచ్చినా బద్ధకంగావుండి పక్కమీద పొర్లుతున్న విశ్వపతి దిగ్గున లేచాడు

అతనికి తెలుసు తండ్రి అంటున్న మాటలన్నీ తనను వుద్దేశించి అంటున్నవే అని తండ్రి అలా తిడుతున్న కొత్తలో కొరడాతో కొట్టినట్టుండేది ఆ తరువాత సూదులతో పొడిచినట్లుండేది

మరి యిప్పుడో?

నిస్సిగ్గుగా నవ్వుకొంటూ లేచాడతను

దున్నపోతుమీద వాన కురిసిన చందమై అలవాటయిపోయింది

ఆలోచనలతోనే పక్కబట్టలు దులిపి, మడతపెట్టి మూలను వుంచాడు

ఒక తుండుగుడ్డ భుజంమ్మీదవేసుకొని పెరట్లోకి వెళ్ళాడు

నీళ్ళకాగు పక్కనే పడివున్న కచ్చికతీసుకొని, అరచేతిలో వేసుకొని, నిదానంగా పళ్ళు తోముకోవడం ప్రారంభించాడు

అతని ప్రియనేస్తాలయిన ఆలోచనలు తిరిగి కమ్ముకున్నాయి

పక్వానికొచ్చిన తరువాత ఎవరూ కోయకపోతే తనకు తానై నేల రాలిపోతుంది కాయ అంతేకాని పుట్టింది చెట్టుకు బారమవ్వదు

రెక్కలువచ్చి, కాస్త జవసత్వాలు రాగానే ఆహారంకోసం వెదుక్కుంటూ వెళ్తుంది పక్షిపిల్ల అంతేకాని యింకా తిండిపెట్టమ్మా అని తల్లినే పట్టుకు పాకులాడదు

ఒక వయసువచ్చిన తరువాత ఎవరూ చెప్పకనే తమ స్వశక్తిపై ఆధారపడడం, తమతమ నెలవులు ఏర్పరచుకోవడం పశు పక్ష్యాదుల్లో వుంది

అవ్‌కోర్స్, వాటి లక్ష్యం చాలా చిన్నది

కేవలం పొట్టపోసుకోవడం మాత్రమే

కానీ ఒక్క తిండితోనే సరిపెట్టుకోగలడా మనిషి?

ఒళ్ళు కప్పుకోడానికి దుస్తులు కావాలి కాళ్ళక్రిందకి చెప్పులు కావాలి తలకి యింత నూనె కావాలి

ఇవేమీ లగ్జరీస్ కావు కనీస సామాన్య అవసరాలు

కానీ ఎంతమందికి తీరుతున్నాయని?

అరగంటయినా కూర్చున్నాడు ఏమిటో గుర్రుగుర్రానికి పళ్ళుతోముతున్నాడా నీ కొడుకు?

ఆ మాటలు వింటూనే చప్పున ముఖం కడుక్కోవడం పూర్తిచేసాడు విశ్వపతి ఇంటిలోకి వెళ్ళిక అక్కడే వున్న జామచెట్టుపై పిట్టలని చూడడం ప్రారంభించాడు.

తండ్రి వరండాలోకి వెళ్ళాడని నిర్ధారణ అయ్యాక మెల్లగా లోపలకిపోయాడు. కాస్సేపు వంటింటిదగ్గర తచ్చాడాడు

చూసినా చూడనట్లే పనిలో నిమగ్నమయ్యింది తల్లి

కలుక్కుమంది మనసు

అక్కడినుంచి వెళ్ళిపోదామా అనే అనుకున్నాడు

కానీ జిహ్వాచాపల్యం అతన్ని కదలనీయలేదు

జంకుతూనే అడిగాడు అమ్మా కాఫీ అని

తలెత్తి చూసింది తల్లి

కాఫీ గిన్నెని పొయ్యిమీద కాసేపు వుంచి, వెచ్చచేసి, గ్లాసులో పోసి అతనికందించింది గ్లాసు అందిస్తూ ఆమె చూసిన చూపుకి అతను బాణం దెబ్బతగిలినట్లు విలవిలలాడిపోయాడు

కాఫీ గ్లాసుతో జామచెట్టు క్రిందకు చేరుకున్నాడు

వెధవ అలవాటు రేపటినుంచైనా మానెయ్యాలి గత మూడేళ్ళుగా అనుకుంటున్నట్లే ఆరోజు కూడా అనుకున్నాడు

ఒక్కో కాఫీ చుక్కా వేడిగా గొంతులో దిగుతున్నకొద్దీ మనసులో ఒక్కో భావనా కెరటం

అవును అమ్మా, నాన్న అలా ప్రవర్తించడంలో తప్పేముంది?

అంత వయసువచ్చికూడా తను వాళ్ళపై ఆధారపడుతున్నాడు

వాళ్ళుమాత్రం ఎంతకని పోషించగలరు?

వాళ్ళకి తనొక్కడే కాదు

వెనక డిగ్రీ చదువుతున్న తమ్ముడు, పెళ్ళికెదిగిన చెల్లెలు

తండ్రి తాలూకు బాధ్యతలు పంచుకోవడం పోయి, తానే తండ్రికొక లయబిలిటీగా తయారయ్యాడు

టప్పున తలపైపడిందొక పక్షిరెట్ట

'పిచ్చిముండా! నీకూ చులకనైపోయానా?' అన్నాడు

కాఫీ తాగడం ముగించిన తర్వాత అలా బయట

నిలబడి చూస్తే హడావిడిగా వెళ్తూ కనిపించాడు వాసు చెయ్యి వూపి వెళ్ళిపోయాడు

అదృష్టవంతుడు భారంగా నిట్టూర్చి అనుకున్నాడు విశ్వపతి

ఇద్దరూ పదో క్లాసు నుంచి కలిసి చదివారు

తనలాగే ఉద్యోగాలవేటలో అలసిపోయాడు వాడు

తల్లి తండ్రులకు ఒక్కడే సంతానమయినా మహా ఆత్మాభిమానం వున్నవాడు

ఎంతకాలం వాళ్ళపై ఆధారపడ్డం అని బ్యాంకు లోను తీసుకొని బస్టాండు పక్కనే చిన్న హోటల్ తెరిచాడు ఏడాదిన్నర క్రితం

దాని ప్రారంభోత్సవం తన చేతులమీదుగా చేయించాడు

ఇడ్లీముక్క నోటిలో పెడుతూ వాడేమన్నాడు?

నా జీవితంలో ఈ రోజు ఎంతో ఆనందకరమయిన రోజురా విశ్వం' ఇన్నాళ్ళకి నా కాళ్ళమీద నేను నిలబడగలుగుతున్నానంటే ఎంత గర్వంగా వుందో తెల్సా? కొంతమందైనా వైట్‌కాలర్ ఉద్యోగాలకు ఎగబడకుండా స్వంతంగా ఉపాధి చూసుకొంటే పెట్టుకోవడమా?

గ్రహించినట్లు నవ్వి చెప్పాడు వాసు

ఆ చిన్నచూపే వద్దంటాను' చదువుకీ, వ్యాపారానికి ముడిపెట్టడం ఎందుకో నా కర్థంకాదు ఆమాటకొస్తే చదివిన చదువు ప్రకారమే అందరికీ ఉద్యోగాలు దొరుకుతున్నాయంటావా? ఎంతమంది బియ్యేలు కిరాణా దుకాణాల్లో పద్దులు రాసుకోవడంలేదు? ఎంతమంది బికామ్‌లు టైపిస్టులుగా స్థిరపడిపోలేదు? ఎంతమంది బిఎస్సీలు బ్యాంకుల్లో కాషియర్లుగా పనిచేయడలేదు? అలాగే బిజినెస్సు కూడానూ సైన్స్ చదువుకున్నాం కాబట్టి లాబరేటరీ సామానులు అమ్ముకుంటామంటే కుదురుతుందా?

కన్విన్స్ అయ్యాడు తను

రాత్రి భోజనాల దగ్గర ఉత్సాహంగా తండ్రికి చెప్పాడు

వింటూనే యింతెత్తున లేచాడాయన

మనమేమిటీ, మన వంశం ఏమిటీ? యింత బ్రతుకూ బ్రతికి యింటి వెనకాల చచ్చినట్లు యింత చదువూ చదివి, నువ్వు చేయబోయే నిర్వాకం యిదా? చి చి కిళ్ళీబడ్డీ పెట్టుకోడానికి బికామ్ వరకు చదవడం ఎందుకు నీ టిన్త్ కాగానే చెప్పాల్సింది నాకూ ఖర్చు మిగిలివుండును అప్రాచ్యం వెధవ అప్రాచ్యం బుద్ధులు

సపోర్టు కోసం తల్లివంక చూసాడు

ఏమైనా బుద్ధుందిరా విశ్వం నీకు? ఆర్వేటివాళ్ళ వంశం అంటే ఎంతపేరని? ఇప్పుడు నామర్దా తేవడానికి తయారయ్యావా? చక్కగా ఆఫీసులో కూచుని రాజాలా సంతకం చేయాల్సిన చేతులు ముష్టి కిళ్ళీ చుట్టడం నేను భరించలేను నా కంఠంలో ఊపిరుండగా మాత్రం అలాటిపని చెయ్యకు నాయనా గాద్గదికంగా అంది

కంచంలో చెయ్యి కడుక్కుంటూ చెప్పాడు తండ్రి

చూడూ, నువ్వు మా కేమీ బరువైపోలేదు ఉద్యోగం రాకపోతే యింట్లోనే పడివుందువుకాని దిక్కుమాలిన ఆలోచనలు పెట్టుకోకు వంశానికి అప్రతిష్టతేకు అంతగా ఖాళీగా కూర్చోలేకపోతే మన కోమటి సుబ్బయ్యకొట్లో పద్దులు రాద్దుగాని



దేశంలో, యింత నిరుద్యోగసమస్య వుంటుందంటావా?

చురకల్లాగే తగిలాయి ఆ మాటలు తనకి

తనూ వాడిలాగే స్వంతంగా ఏదో బిజినెస్సు చేసుకుంటేనో అనిపించింది కొంతకాలం బాగా ఆలోచించాడు

కానీ పెట్టుబడో?

అదే చెప్పాడు వాడితో

చిరునవ్వు నవ్వి చెప్పాడు వాడు

ఈ చైతన్యం నీలో రావడం సంతోషం కలిగిస్తోందిరా బ్రదర్ పెట్టుబడిదేముంది? ఏ బ్యాంకైనా యిస్తుంది హామీ అంటావా - నేనిస్తాను ఇంతకీ ఏ బిజినెస్ చేద్దామను కుంటున్నావు?

బిజినెస్సయితే చేద్దామని నిర్ణయించుకున్నాడు గాని ఏది చెయ్యాలో తోచలేదు తనకి అదీ వాడే చెప్పాడు

చక్కగా నా హోటలు పక్కనే పాన్‌షాపు పెట్టుకో గ్రాడ్యుయేట్ పాన్‌షాపంటే విరగబడివస్తారు జనం సైడుగా పేపర్లు మాగజైన్లు కూడా అమ్మడం ప్రారంభించు బ్యాంకువాళ్ళిచ్చే అయిదువేల లోన్ దీనికయితే బాగా సరిపోతుంది ఏమంటావు?

ఫస్ట్‌క్లాస్ డిగ్రీ తెచ్చుకొని చివరికి పాన్‌షాప్

చీకటిని చీల్చిన చిరుకిరణం

నెలకో రెండొందలైనా యివ్వకపోదు

అంతే! అంతటితో తన పదకం ఆగిపోయింది

ఆలోచిస్తే తనకూ అనిపించింది అంతంత మనాపాటిలు పుట్టిన వంశంలో పుట్టి అలాంటి పరువుతక్కువ పనిచేయడమా అని? ఇలాంటి చిన్న పనులు చేయి పూనుకుంటే యిక డిగ్రీలకు విలువేముంది?

ఏరోజైనా మంచి ఉద్యోగం రాకపోదు తన కష్టాలు తీరకపోవు

అంతేకాని యిప్పటికే తనగురించి ఎంతో కష్టపడిన తల్లితండ్రులను ఈ పనిచేసి మరింత కష్టపెట్టలేడు

ఎందుకురా ఎప్పుడూ నీ కా వెదవ ఆలోచనలు? కూడు పెట్టేనా? గుడ్డపెట్టేనా? తొందరగా స్నానం కానిచ్చి రేషన్‌షాపుకు పోయి సరుకులు పట్రా డబ్బు యిస్తూ చెప్పాడు తండ్రి

తలవూపి, మౌనంగా అందుకున్నాడు విశ్వపతి

బావినుండి నీళ్ళు చేదుకొని ఒంటిపై పోసుకోసాగాడు తండ్రి బోజనం ముగించి ఆఫీసుకి వెళ్ళినతరువాత

చల్లటి నీళ్ళు శరీరంపై జారుతుంటే ప్రాణానికి హాయిగావుంది

ఒట్టి చేతులతో నే రుద్దుకోసాగాడు

అతను సబ్బు, పేస్టు, పౌడరు వగైరా ఖరీదయిన వస్తువులు వాడడం మాని చాలాకాలమయ్యింది

ఆరకంగానయినా తండ్రికి ఖర్చు తగ్గిద్దామని అతని తాపత్రయం

కన్నవాళ్ళపై తన భారం ఎంత తక్కువయితే అంత మంచిదని విశ్వపతి ఉద్దేశ్యం గత రెండేళ్ళుగా అతనొక యోగిలాగే జీవితం గడుపుతున్నాడు

కౌపీనం దరించి, కమండలం చేబట్టనిదే యోగికి విలువలేనట్లు, ఉద్యోగంలేని అతనికీ విలువలే దా యింట్లో

మరో బకెటు చేది తలపై దిమ్మరించు కుంటుండగా హఠాత్తుగా అతనికి గుర్తుకొచ్చింది ఆరోజు ఏ తేదీయో

జూలై పది

ఎస్ ఈరోజు జూలై పదవ తారీఖు

ఇవాళ తన జీవితంలో ఒక ముఖ్యమయిన సంపటన జరుగుతుందని చెప్పాడు పేరేపు సిద్ధాంతి

అతను జాతక చక్రాలు చూడ్డంలో నేకాదు, సంఖ్యా శాస్త్రంలోనూ దిట్టే ఈ రెంటికీ సమన్వయంచేస్తూ, తన బవిష్యత్తు చెప్పాడతను

ముఖ్యమయిన సంపటన జరుగుతుందని చెప్పారుకానీ, అది ఎలాటిదో చూచాయగానయినా చెప్పలేదు ఎంత ఒత్తిడిచేసినా

ఆయన చెప్పినది యింతకుముందు ఎంతమంది జీవితాలలో నో నిజమయ్యింది మంచి పేరుంది ఆయనకి

చూడాలి ఈ రోజు ఆయన చెప్పినట్లు తన జీవితంలో జరగబోయే ఆ ముఖ్యమయిన మహత్తర సంపటన ఏమిటో ?

నిరుద్యోగికి, అందునా తనలాటివాడికి ఉద్యోగం రావడానికి మించిన గొప్ప సంఘటన ఏముంటుంది జీవితంలో మరొకటి?

తను రెండు యింటర్వ్యూలు యిచ్చివున్నాడు ఇచ్చి నాలుగయిదు నెలలపైనే కావస్తోంది తను బాగానే చేసాడు బహుశా యిన్నాళ్ళకు దేవుడు కనికరించి, అదృష్టం తగిలి ఉద్యోగలక్ష్మి వరిస్తుందేమో?

హుషారుగా స్నానం కానిచ్చాడు ఉతిన బట్టలు తొడుక్కొని, నున్నగా తల దువ్వుకొని ఈల వేసుకుంటూ తల్లి దగ్గరకి వచ్చాడు



రేషన్‌షాపుకెళ్ళొస్తా నూనెకి క్యారేజ్ యివ్వమ్మా అన్నాడు

చాలా కాలం తరువాత అతను ఉత్సాహంగా ఉండడం గమనించింది ఆవిడ వీడికేదో ఉద్యోగం వచ్చి ఇలాగే ఎపుడూ సంతోషంగా ఉండిపోతే ఎంత బాగుండును అనుకొంటూ నిట్టూరుస్తూ ఇచ్చింది

ఈల కంటిన్యూ చేస్తూనే రేషన్ దుకాణానికెళ్లాడు విశ్వపతి

ఎప్పటిలాగే అక్కడ కూడా పెద్ద క్యూ

రెండు గంటలు గడిచిన తరువాత అతని వంతు వచ్చింది

కావలసినవి తీసుకుని వెనుతిరిగాడు

ఆయనా? మన నిరుద్యోగులందరం కలిసి ఒక సంఘాన్ని స్థాపిస్తే దానికి సీనియర్ మోస్ట్ మెంబరు ఎప్పుడైనా అతగాడే అవుతాడు

వెనకనించి ఎవరో కామెంట్ చేస్తున్నారు

నవ్వుకున్నాడు విశ్వపతి

సారీ మిత్రమా, నువ్వేర్పాటు చేయబోయే సంఘంలో కనీసం మెంబర్‌గా కూడా ఉండలేను నా నిరుద్యోగానికి ఇదే చివరి రోజు అనుకున్నాడు

సరుకులు ఇంట్లో పడేసి పోస్ట్‌మాన్ రాక కోసం ఎదురురు చూడసాగాడు ఈలోగా తల్లి బోజనానికి పిలిస్తే, ఆదరాబాదరాగా నాలుగు మెతుకులు కతికి తిరిగి వరండాలోకి వచ్చాడు

అతని వాలకం విచిత్రంగా ఉంది తల్లికి

'వింతగా ప్రవర్తిస్తున్నాడు వీడీ రోజు ఏమిటో' అనుకుంటుందావిడ

గంటన్నర నిరీక్షించిన తరువాత వీది చివర కనిపించాడు పోస్ట్‌మాన్ ఎందుకో చెప్పరాని టెన్షన్ అనిపించింది

పోస్ట్‌మాన్ ఇంటికొచ్చి ఇచ్చేంతవరకు ఎందుకు, అతని దగ్గరకే వెళ్ళి కనుక్కుంటే పోలా అనుకున్నాడు

అంతలో నే సెంటిమెంట్ అడ్డొచ్చింది

తానెప్పుడు పోస్టుమాన్ దగ్గరకెళ్ళి అడిగినా ఉత్తరాలు లేకపోవడమో రిగ్రెట్ లెటర్స్ రావడమో జరుగుతోంది

ఈ రోజు ఈ రెండూ బరించలేడు తను

ఎందుకో ఇవేళ తనక అపాయింట్‌మెంట్ ఆర్డరు వస్తుందని తెగ నమ్మకంగా ఉంది పోస్ట్‌మాన్ వచ్చి ఇవ్వనీ

అతను నవ్వుతూ అందిస్తే తానూ నవ్వుతూ అందుకుంటాడు

బక్షీస్ ఇస్తాడు

ఇంట్లో వాళ్ళు సంతోషం పొందుతారు

తెలిసిన వాళ్ళందరికీ చాటింపు వేస్తాడు తను

నిరుద్యోగి రక్కసి కోరల నుండి విముక్తి పొందుతాడు

అతను ఊహల్లో ఉండగానే పోస్ట్‌మాన్ సమిపించాడు

విశ్వపతి చేతిలో రెండు కవర్లుంచి, ముందుకు వెళ్ళిపోయాడు

ప్రమ్ ఎడ్రస్సులు చూసాడతను ఆ రెండూ తను ఇంటర్వ్యూలిచ్చిన ఆఫీసుల నుంచి వచ్చాయి

భగవంతుడా కనీసం ఒక ఉద్యోగమయినా తగిలేట్లు చూడు

ప్రార్థిస్తూ జాగ్రత్తగా కవరు చింపాడు

అతని మొర భగవంతుడు విన్నట్లు లేదు

అతన్ని ఉద్యోగంలోకి తీసుకో లేకపోయినందుకు విచారిస్తూ ఆ ఆఫీసు వాళ్ళు పంపిన రిగ్రెట్ లెటర్ అది

వణుకుతున్న చేతులతో రెండో కవరు విప్పాడు

కొద్దిపాటి గ్రామరు తేడాతో అందులోనూ అదే మేటరు

అలాగే కుప్పకూలిపోయాడు విశ్వపతి

అయిపోయింది తన చివరి ఆశ కూడా తెల్లారిపోయింది

ఆ ఇంటర్వ్యూలే తన చివరివి వాటితో ఏజ్ లిమిట్ దాటిపోయింది

గవర్నమెంట్ ఉద్యోగాలకు తనిక పనికిరాడు

ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు రానేరావు

కోమటి సుబ్బయ్య కొట్లో దినమంతా కేవలం రెండొందల రూపాయల కోసం పద్దులు రాయడం తన వల్ల అయ్యే పని కాదు

తన బ్రిలియంట్ అకడమిక్ కెరీర్, అప్ టు డేట్ జనరల్ నాలెడ్జి, షార్ప్ బ్రెయిన్, అన్నీ బూడిదలో పోసిన పన్నీరేనా? అయ్యో!

ఇక ఇంట్లో ఎలా మెసలడం?

అమ్మా నాన్నలకి ముఖమెలా చూపడం?

తనిక నిరుద్యోగ సంఘంలో పర్మనెంట్ మెంబర్‌గా ఉండిపోవాల్సిందేనా?

నో నో అలా జరగడానికి వీల్లేదు

తను బ్రతికి ఏం సాధించేటట్లు?

తనలాంటి వాళ్ళు బ్రతికి భూమికి, కుటుంబానికి భారం కావడం కన్నా శాశ్వతంగా చావడమే మేలు

సిద్ధాంతిగారు చెప్పిన అతి ముఖ్యమయిన సంఘటన ఇదేనేమో!

క్షణాల్లో అతనో నిర్ణయానికొచ్చాడు

ఆత్మహత్య చేసుకోవడమే నయం క్షణం క్షణం చావడం కన్నా ఒకేసారి చావడం మంచిది కదూ!

జేబులో తండ్రి ఇచ్చిన డబ్బులో రేషన్‌కి పోగా కొన్ని చిల్లర నోట్లు మిగిలాయి వాటితో ఒక మంచి తాడు రాకపోదు

హైస్కూలు గ్రౌండుకి అనుకొని ఉన్న మామిడి తోపులో ఉరిపోసుకుంటే అడ్డేవారే లేరు లోకానికి తెలిసేటప్పటికి సమయం పడుతుంది

ఒక నిశ్చయానికొచ్చి మామిడి తోపు కేసి అడుగులేసాడు విశ్వపతి

గ్రౌండులో గాలిపటాలెగురవేస్తూ హుషారుగా ఆడుకొంటున్నారు పిల్లలు

ఈ వయసులోనే ఆనందించండి బాబులూ! డిగ్రీలు పుచ్చుకొన్నాక నిరుద్యోగ సమస్యే కద మళ్ళీ అనుకున్నాడు

తోపు దట్టంగా, చీకటిగా ఉంది ఎవరూ లేరు

ఆత్మహత్యకి అనువయిన చోటు ఎంచుకున్నాడు

ఆ ప్రదేశం నుంచి తను ఎవరికీ కనిపించడు తన ప్రయత్నానికి అడ్డు రారెవరు!

ఉరిపోసుకోవడానికి బలమయిన తాడు తీసుకొంటే సరి

ఆటస్థలం దాటి, అర ఫర్లాగు వెళ్తే దొరుకుతుంది

తోట నుంచి బయటపడి ఆటస్థలంలోకి వచ్చాడతను–

ఆ గ్రౌండ్ దాటబోతూండగా అతనికి ఎవరో పిల్లాడు ఏడుస్తున్న ధ్వని వినిపించింది

తల తిప్పి చూశాడు

అక్కడ చిన్న పిట్ట గోడకు చేరబడి ఏడుస్తున్నాడొక ఏడేళ్ళ బాబు పట్టించుకోకుండా తన మానాన తను వెళ్ళ బుద్ధికాలేదు విశ్వపతికి

ఎందుకు బాబూ ఏడుస్తున్నావు లాలనగా అడిగాడు

వాడు వెంటనే చెప్పలేదు అతి ప్రయత్నం మీద వెక్కిళ్ళ మధ్య చెప్పాడు రెండ్రూపాయలు పెట్టి కొత్త గాలిపటం కొని తెచ్చాడట ఎగరేసుకోడానికి వాడో పది నిముషాలయినా ఎగరేసుకోక ముందే, వాడి కంటే కాస్త పెద్దవాళ్ళు వాళ్ళ గాలిపటంతో వీడి గాలిపటం తెంచేసారట

గాలిపటాలు ఎగరవేయడంలోనూ, ఎగురుతున్న వాటిని పోటీపడి తెంచడంలోనూ ఎక్స్‌పర్ట్ ఒకప్పుడు విశ్వపతి

చనిపోతూ, చనిపోతూ ఆ ఆట ఆడాలనిపించింది మళ్ళీ అతనికి ఆ బాబు మాటలతో, చనిపోయే ముందు ఆ పసివాడి ఏడుపుని నవ్వుగా మార్చిన సంతృప్తి దక్కుతుంది

ప్రాణం తీసిన అచ్చు తప్పులు



తెలుగులో అచ్చు తప్పుల్ని ముద్దుగా ముద్రారాక్షసాలు అంటూంటాం రాక్షసంగా ప్రాణం తీసిన అచ్చుల తప్పు కనీసం ఒకటుంది

1650-1712 మధ్య కాలంలో జీవించిన కార్లో అలెస్సాన్డ్రోగుయిది ప్రఖ్యాతి వహించిన ఇటాలియన్ కవి, నాటకకర్త ఆయన ది బుక్ ఆఫ్ హెూమిలీస్ అనే 16వ శతాబ్దపు ఇంగ్లీషు పుస్తకాన్ని శుద్ధ లాటిన్ భాషలోకి అనువదించి అచ్చు ఇచ్చాడు మొదటి కాపీని తీసుకుని వాటికన్‌లో ఉన్న పోప్ క్లెమెంట్- 11కి ఇయ్యాలని ఆయన సత్సంకల్పం దారిలో ఆయన ఉన్నవాడు ఊర్కోక ఆ పుస్తకం పేజీలు తిరగవేయసాగాడు అందులో ఒక చోట సైన్ (లేకుండా) అని ఉండడానికి బదులు సిన్ (పాపం) అని అచ్చయి ఉంది దానిని చూడగానే ఆయన దిగ్భ్రమ చెందాడు అంతటి పవిత్ర గ్రంథంలో పాపం ప్రశంస ఉండేసరికి ఆ పాపాన్ని పరిశుద్ధ పోప్‌కు ఎలా అందియ్యాలా అన్న దిగులుతో షాక్ కలిగి, ఆ షాక్ నుంచి తేరుకోకుండానే కన్నుమూశాడు

-కె. ఆర్. కె. మోహన్


హెచ్చరిక

ఈ లోకం సంగతి
అప్పుడే కళ్ళిప్పిన
ఆ పసిగుడ్డుకీ
తెలిసి పోయిందా!!
అలా
కేర్ కేర్
అని
ఏడుస్తోంది

-ఆదిభట్ల రామప్రసాద్

ఇ'వేమన' పద్యాలు

ప్రజాసేవ



శుష్క బుద్ధి చేత శుశ్రూషలొల్లని
నిష్ఠ బట్టి యేమి నిజమెఱింగె
కష్టమైన విద్య ఘనులకు నబ్బురా
విశ్వదాభిరామ వినురవేమ·

అంతేనా? మనం కూడా ఆ గాలి పటాలని తెంచిపారేద్దామా? అడిగాడు అతను బాబు తల ఊపాడు

విశ్వపతి, బాబు కలిసి దుకాణానికి వెళ్ళి గాలిపటం కొనుక్కొచ్చారు

గ్రౌండుకి ఒక మూలగా నిలబడి గాలిపటం ఎగరవేయడం ప్రారంభించాడు అతను దారం వుండ పట్టుకొని వెనకనే బాబు కొంచెం సేపట్లోనే అతని గాలిపటం మిగిలినవాటితో సమానంగా పైకెళ్ళింది

అప్పుడు చెప్పు బాబూ మనదగ్గరున్న ఆ మూడు గాలిపటాల్లో నీ కేది కావాలో అన్నాడు

చీకటిని చీల్చిన చిరుకిరణం

పచ్చదాన్ని చూపెట్టాడు బాబు

అప్పటికే రెండు గాలిపటాలు ఒకదానినొకటి తెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి ఒకటి వీళ్ళ గాలిపటంవైపు వస్తోంది

ఒడుపుగా పచ్చగాలిపటం చుట్టూ దారం బిగించాడు విశ్వపతి ఒక నిముషంసేపు గాలిలో అంత ఎత్తున గాలిపటాల మధ్యన సంఘర్షణ

చివరికి జోహారు అంది అది బాబు ముఖం యింతయ్యింది

ఆ తర్వాత విశ్వపతి విజృంభించాడు

పలానా గాలిపటం అని బాబు చెప్పడం, విశ్వపతి దాని ఆట కట్టించడం నీలమూ, ఎరుపు, ఆకుపచ్చ, పింక్ ఎన్నో రంగులు గాలిపటాలు విశ్వపతి దాటికి ఆగలేక తెగిపోయాయి

బాబు చప్పట్లమధ్య, కేరింతలమధ్య సమయమే తెలియలేదు

ఇక యింటికిపోతా అంకల్ సాయంత్రం అయిపోయింది అన్నాడు బాబు

మళ్ళీ రేపొస్తావుకదూ వెళ్తూ వెళ్తూ అడిగాడు వాడు

అలసటగా అనిపించింది విశ్వపతికి పచ్చికపై వెల్లకితలా అలానే పడుకున్నాడు మనసంతా అనిర్వచనీయమయిన అనుభూతి

కొద్దిసేపు గడచిన తరువాత అనికి గుర్తొచ్చింది – తాను ఆత్మహత్య చేసుకుందామనుకున్న విషయం

అంతలోనే బాబు ఏడుపుముఖం, ఆ తర్వాత వాడికేరింతలు గుర్తొచ్చాయి

ఓ పసివాడి కన్నీళ్ళు తుడిచి, వాడికి ఆనందం అందించిన తను స్వంతంగా కన్నీళ్ళు తుడుచుకోడానికి అశక్తుడా?

గాలిపటాలను చాకచక్యంగా తెగ్గోసినట్లే తన చుట్టూ ఆవరించిన ఈ కష్టాలనూ పటాపంచలు చేయలేడూ?

ఉద్యోగం దొరకనంతమాత్రాన ఆత్మహత్యకి సిద్ధపడడమేనా?

ప్రభుత్వ ఉద్యోగమొక్కటే బతుకుతెరువా?

చ ఎంత పిరికగా ఆలోచించాడు తను

వాసుగాడు చెప్పినట్లు పాన్‌షాపైతే మాత్రమేం?

అయినా చదువుకీ, బిజినెస్‌కీ సంబంధం పెట్టడం యేమిటి?

చదివిన చదువునుపయోగించి, మెదడులోని గుజ్జు నుపయోగించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు వాసుగాడు చేస్తున్నదీ అదేగా!

తానూ పాన్‌షాపు పెట్టుకొని స్వయంకృషితో పైకివెళ్ళవచ్చు

అమ్మా, నాన్న లేమ్మైనా అననీ!

లోకం ఏమ్మైనా అనుకోనీ!

తా నేమీ కానిపని చేయడంలేదుగా! ఎవరింట్లోనో దోచుకోవడం లేదుగా! రెక్కల కష్టంపై ఆధార పడుతున్నాడు

ఎవరిపైనా ఆధారపడకుండా, స్వంత కాళ్ళపై నిలబడడం ఎంత గర్వకారణం

ఇప్పుడే వెళ్ళి అడుగుతాను వాసుని తగిన సహాయం చేయమని అనుకొంటూ నిలబడ్డాడు విశ్వపతి అడుగు ముందుకేసాడు

ఇప్పుడతని అడుగు బంగారు భవిష్యత్తులోకి

అతని ప్రస్థానం వెలుగుబాటలోకి □


షేర్ మార్కెట్‌లలో పెట్టుబడులు



–యన్. రామ్‌జీ, న్యూఢిల్లీ

అనుకోకుండా నేను హైదరాబాద్ ఒక అర్జంట్ పని మీద రావటం జరిగింది ఇక్కడ విషయాలు చూసే సరికి నాకు, మొన్న ఈ మధ్య జరిగిన ఒక సంఘటన జ్ఞాపకం వచ్చింది నేను నా శ్రీమతి కలిసి, ఒక డెంటిస్టు వద్దకు వెళ్లవలసి వచ్చింది నా శ్రీమతికి పళ్ళుటెస్ట్ చేసి డాక్టర్ ఇలా అన్నాడు 'మీకు ఒక శుబవార్త, ఒక చెడ్డ వార్త' అని ఏమిటా శుభవార్త అంటే రెండు సంవత్సరాల క్రితం, తనకు కట్టించిన రెండు బంగారపు పళ్ళు విలువ డబుల్ అయ్యిందిట! హమ్మయ్య అనుకొన్నాను ఇంక చెడ్డ వార్త ఏమిటంటే ఇంకొక రెండు పళ్ళు ఇప్పుడు పీకి వేయాలిట (ఇది నా పర్సుకు పని చెప్పే విషయమే) ఇదే విదంగా వుంది నేను హైదరాబాద్ స్టాక్ ఎక్స్‌చేంజ్‌ని చూస్తే మొదట శుభవార్త ఏమిటంటే, గత కొద్ది నెలలో ఇక్కడ లావా దేవీలు చాలా బాగా పెరిగాయి అంతే కాక, క్రొత్తగా అదికారిక బ్రోకర్లు యువకులు ప్రవేశించటం, మెంబర్‌షిప్ సంఖ్య కూడా పెరగటం ఇంక చెడ్డవార్త ఏమిటంటే ప్రీమియమ్ మార్కెట్ అనేది కాన్సర్ లాగా 95% మందికి నరనరాలలోకి ప్రవేశించటం

ఈ ప్రీమియం మార్కెట్ ఏమిటంటే 'బిడిమోకాన్' వంటి కంపెనీ తన వాటాలను ప్రజలకు విడుదల చేస్తున్నట్లు పత్రికలలో ప్రకటించిన వెంటనే, ఆ కంపెనీ యొక్క వాటాలను స్పెక్యులేషన్ మీద అమ్మటం, కొనటం అంటి ఇందులో అమ్మేవారి వద్ద షేర్లు వుండవు కొనేవారికి షేర్లు రావు ఆ కంపెనీ షేర్‌లను ప్రజలకు అందించేసరికి కనీసం 3–4 నెలలు పడుతుంది. ఇంతలో ఆకంపెనీ ఎధైన రెండు స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లలో లిస్టు చేయించిన నెలలోపు, పైన చెప్పిన ప్రీమియమ్ మార్కెట్‌లో వ్యాపారం చేయువారు, వారి ఎకౌంట్లను సెటిల్ చేసుకోవాలి. అదీ ఎలాగంటే షేర్లు లేకుండా అమ్మిన వారు మార్కెట్‌లో కొని, కొన్న వారికి షేర్ సర్టిఫికెట్ ఇవ్వాలి. అదే విధంగా కొన్నవారు సర్టిఫికెట్ తీసుకొని డబ్బు కట్టాలి. ఇట్టి లావా దేవీలకు స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌కి ఎట్టి సంబంధం వుండదు కావున ఇది 1000 శాతం వ్యక్తిగత పూచీ మీద జరుగుతుంది అంతేకాక, వీటి దరలు లిస్టు కాక పూర్వం ఏ పత్రికలో కూడా అధికార పూర్వకంగా వుండవు కాబట్టి, వ్యక్తులు తారుమారు చేయటానికి చాలా అవకాశం వుంది ప్రీమియం మార్కెట్‌లకు పుట్టినిల్లు రాజ్‌కోట్ అయితే, తరువాత స్థానాలు బరోడా, హైదరాబాద్‌లు రెండవ, మరియు మూడవ స్థానాలు ఆక్రమించాయి ఈ మార్కెట్‌లోకి ప్రజలు విపరీతంగా ఆకర్షింపబడటానికి గల కారణం, అసలు పెట్టుబడి పెట్ట వలసిన పనిలేదు కాబట్టి, ఎలాగంటే కొనేటప్పుడు, అమ్మేవారి వద్ద సర్టిఫికెట్లు వుండవు కాబట్టి ఒక్క రెండురూపాయిలు లాభం వస్తే అమ్మేయ వచ్చు కదా అని వెయ్యి షేర్లు కొనివేయటం అలాగే ఒక్క రెండు రూపాయిలు పడిపోక పోతుందా అన్న ధీమాతో వేలకు వేల షేర్‌లు అమ్మివేయటం జరుగుతున్నది వీరంతా వాళ్లకు అనుకూలంగా జరుగుతుంది అన్న ధీమాతో చేస్తున్నారు వాళ్లకి వ్యతిరేకంగా జరిగితే, వాళ్ళు ఎంత వరకు తట్టుకోగల స్థోమత వుందో అన్న ఆలోచన లేకుండా చేస్తున్న పనిది దీనిమూలంగా ఎందరో వేలకు వేలు, లక్షలకు లక్షలు పోగొట్టుకోవటమే కాక, ఇంట్లోని వారిచేత వెలివేయ బడుతున్నారు (పూర్వం జూదరులను, త్రాగుబోతులను వెలివేసినట్లు) కొందర్ని, వాళ్ళ పిల్లలు వదిలిపోతుంటే, కొందరు మతి భ్రమించి పిచ్చివాళ్ళు అయిపోతున్నారు ఈ పరిస్థితులు చూస్తుంటే ఒకప్పుడు కలకత్తాలో ఏర్పడిన సంక్షోభం జ్ఞాపకానికి వస్తుంది క్రొత్తగా ప్రవేశించిన మన తెలుగువారు, ఇటువంటి అనారోగ్యకరమైన బిజినెస్ లోకి దిగటం చాలా బాదాకరమైన విషయమే మీకు ఇంకొక ఉదాహరణ ఇస్తాను 'వో గనస్ అనే కంపెనీ షేర్లు బయటకు రాక పూర్వం అంటే ప్రీమియం మార్కెట్‌లో 60 రూపాయలకు మన తెలుగు వారు వేల సంఖ్యాలో కొన్నారు కనీసం ఒక పది రూపాయిలు పెరగక పోతుందా అని, ఆషేర్ లిస్ట్‌లో 33 రూపాయిలు దర పలికే సరికి వేల సంఖ్యలో కొన్న మన తెలుగు వారి గుండెల్లో రైళ్లు పరిగెట్టినాయి ప్రక్కన వున్న మార్వాడీ బ్రోకర్ ఈ పరిస్థితులను గమనించి, ఏమండోయ్, మీ సర్టిపికెట్‌లు వచ్చేసాయి డెలివరీ తీసుకోండి అనేటప్పటికి, డెలివరీ తీసుకోవటానికి ఆర్థికస్థోమత లేని చాలామంది స్పాట్‌లో (అంటి వెంటనే అమ్మివేయటం లేదా కొనటం, దీనికి సంబంధించిన సర్టిపికెట్‌లుగాని డబ్బు గాని 24 గంటలలో ఇచ్చి వేయాలి) అమ్మివేయటం మూలంగా ఇంకా 5% నష్టం సంబవిస్తుంది ఇటువంటి పరిస్థితులలో మార్వాడీలలో చాలా కట్టు వుంటుంది వారిలో వారు డబ్బుసర్దుబాటు చేసుకొంటారు ఇలాగాక దీనికి వ్యతిరేకంగా అంటే, మన తెలుగు వారు కొనుగోలుదారు అయ్యిండి, ఆ కంపెనీ ధర పెరిగింది అనుకోండి. ప్రక్కన మార్వాడి అమ్మేవాడు అనుకోండి వాళ్ళలో వాళ్ళు సహకరించుకొని షేర్ సర్టిఫికెట్‌లను అద్దెకు తీసుకొని అమ్మేవారికి ఇచ్చి వేస్తారు ఇటువంటి సహకారం



మన వారిలో ఏమాత్రం కానరాదని వేరే చెప్పవలసిన పనిలేదు ఉదాహరణ క్రిందటి సంచికలో వివరించిన పీతలే ఈ మార్వాడీల, తెలివి తేటలు వివరించే ఒక చిన్న సంఘటన మీకు వివరిస్తాను


ఆలూవాలియా అనే మార్వాడీ నాకు చాలా ఆత్మీయుడు అంతకు మించిన ప్రాణ మిత్రుడు అతను ఎప్పుడూ పెద్ద మొత్తాలలో డిపాజిట్ చేయటం, తిరిగి తీసుకోటం చేయటం గమనించిన బాంక్ మేనేజర్, మీరు ఏ వ్యాపారం చేస్తున్నారు అని అడిగితే ఏమీలేదు, నేను స్పెక్యులేషన్ చేస్తాను అని అన్నాడు ఇతని సమాధానం, నమ్మబుద్ధిగాలేదు బాంక్ మానేజర్‌కు, నేను నమ్మలేకుండా వున్నాను అన్నాడు అయితే ఒక పందెం కాద్దాము అన్నాడు నా మిత్రుడు ఏమిటంటే మీరు నా కాలిపాదం పట్టుకుంటే, ఆ పాదం 4 అంగుళాలు పెరుగుతుంది,అని ఇది ఎలాగైన జరగని విషయం అని బావించి బాంక్ మానేజర్ సరేనన్నాడు పందెం పది వేలు కాసారు సరేనని మేనేజర్ గది నుంచి వస్తున్న అతన్ని నేను చూడటం జరిగింది నేను పలకరించి, ఏమిటి చాలా సేపు మానేజర్‌తో మాట్లాడావు అని అడిగితే ఏమీలేదు ఈ మానేజర్‌ని వచ్చేవారం నా కాళ్ళు పట్టుకునేటట్లు చేస్తాను అన్నాడు చాలా సీరియస్‌గా మేనేజర్‌ని గూర్చి తెలిసిన నేను, అసంబవం అన్నాను అయితే పందెం కాయి అన్నాడు సరే అన్నాను నేను ఇద్దరం చెరొక ఇరవయి వేలు పందెం కాశాము వారం గడిచింది. ఇద్దరం కలిసి మానేజర్ వద్దకు వెళ్ళాము ఆయన ఇతన్ని గమనించి సరే చూద్దాము అన్నాడు మీదే ఆలస్యం అన్నాడు నా మిత్రుడు సరేనని మానేజర్ తన పందెం ప్రకారం అతని పాదం పట్టుకుని, అది 4 అంగుళాలు పెరగక పోవటం గమనించి గర్వంగా నా మిత్రుని వంక చూస్తే, నా మిత్రుడు నా వంక ఇంకా గర్వంగా చూస్తూ చూశావా మానేజర్ నా కాళ్ళు పట్టుకొన్నాడు అని నా వద్ద నుంచి ఇరవయి వేలు తీసుకొని, మానేజర్‌కి పదివేలు ఇచ్చి, మిగిలిన ఈ పదివేలు (మరల పెద్ద మొత్తంలో) బాంక్‌లో డిపాజిట్ చేసాడు– నేను మానేజర్ ఇద్దరం ఇంకా ఆశ్చర్యం నుంచి తేరుకోకమునుపే

ఈవిదంగా వుంటాయి మార్వాడీల తెలివి తేటలు నాకు మార్వాడీలు అంటే చాలా అభిమానం, ప్రేమ, ఆదరణ వున్నాయి ఎందుకంటే వారికి పుట్టుకతో వచ్చింది వ్యాపారం, (అభిమన్యునికి పద్మవ్యూహం చేదించినట్టుగా), అంతేగాక వారిలో వారికి చాలా సహకారం వుంటుంది అంతకు మించిన తెలివి తేటలు వుంటాయి వీరితో నిండిన ఈ స్టాక్ మార్కెట్‌లలో వ్యాపారం చేసి నాలుగు కాలాలు వుండాలి అంటే మనం చాలా మెళుకవగా వ్యవహరించాలి అంతేగాక ప్రజలు తమ షేర్ల యొక్క లావా దేవీలను గుర్తింపు పొందిన స్టాక్ బ్రోకర్ల ద్వారా చేస్తే, స్టాక్ ఎక్స్‌చేంజ్‌లు బాధ్యత వహిస్తాయి గాని ఇతరులతో చేస్తే, వారిమీద, అటువంటి సంస్థల మీద ప్రభుత్వానికి ఏమాత్రం అదుపు వుండదు కాబట్టి మన ఆంధ్రమాత ముద్దు బిడ్డలైన ఈ పాండవుల పేర్లు ఇన్‌వెస్టర్ల భద్రత కోసం ఇస్తున్నాను హైదరాబాద్‌లో శ్రీ ఎన్ రామారావు, శ్రీ వి వి రమణారావు, శ్రీ యు భానుమూర్తి గార్లు, మద్రాసులో శ్రీ గోడా ఏకాంబరం, శ్రీ ప్రేమ్ కుమార్‌ల ద్వారా మీ యొక్క వ్యాపార లావా దేవీలను చేసుకోండి ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న డిబెంచర్స్ గూర్చి వచ్చేవారం తెలుసుకుందాము □

మెదడుకి మేతకి సరైన సమాధానం 'ప్రాఫిట్ హంటర్స్'

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 29–1–88; 5–2–88 సంచికలోని 'షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు' వ్యాసంలో పాఠకులని మెదడుకి మేతగా ఒక ప్రశ్నని అడిగారు సకాలంలో దానికి జవాబులు రాసి పంపిన వారిలో నలుగురు మాత్రమే సరైన సమాధానం వ్రాసారు వారి పేర్లు శ్రీ ఎం రామకృష్ణ ప్రసాద్, ఏలూరు; శ్రీ పి మల్లికార్జునరెడ్డి, ప్రొద్దుటూరు, శ్రీ కె శ్రీరామ్, విజయవాడ, శ్రీమతి షంషాద్ బేగం, హైదరాబాద్. వీరికి మా అభినందనలు తెలియచేస్తున్నాము

సం



(గత సంచిక తరువాయి)

ఎద్దుల బళ్ళ గంటలు గణగణమంటుంటే సారదికి మెలకువ వచ్చింది చీకట్లు విచ్చుకుని తెల్లని వెలుగు లోకమంతా పరచుకుంటోంది కళ్ళు మంటలుగా ఉన్నాయి నిద్రలేమితో తలనొప్పిగా కూడా అనిపిస్తోంది చేయిఎత్తి వాచి చూసాడు ఐదు గంటల యాభై నిమిషాలు అవుతోంది రహదారి ఈ ఇంటి పక్కనే ఉంది అటుగా వెళ్లే ఎద్దుల బళ్ళు మోతగా ఉన్నాయి ఆ ఎద్దుల మెడకు కట్టిన మువ్వలు గలగలలాడుతున్నాయి

సారది లేచి పిట్టగోడ దగ్గరకువచ్చి కిందకు చూసాడు మగవాళ్ళ భుజాన కావిళ్ళు వేసుకుని నీళ్ళకు వెళుతున్నారు స్త్రీలు ఇళ్ళముందు ముగ్గులు పెడుతున్నారు ఆనంద్ తల్లీ తండ్రీ లేచిపోయారు. సుబ్బారావుగారు బుట్టకింద కోళ్ళను వదిలారు అవి రెక్కలు గలగలాడిస్తూ "కొక్కో" అంటూ అరుస్తూ నలుదిక్కులకూ పరుగులు పెడుతున్నాయి

చివరగా బైటుకు దూకబోతున్న తెల్లపెట్టను సుబ్బారావుగారు గట్టిగా పట్టుకున్నారు అది వదిలించుకోడానికి పెనుగులాడింది ఆయన దాన్ని వదల లేదు పక్కనే మందారచెట్టుపైన ఉన్న పురికోసను తీసి దాని కాలుకు బంధం వేసి ఆ మందారచెట్టుకు కట్టేసారు

అది పాపం మెడ అటూ ఇటూ తిప్పుతూ బంధవిముక్తురాలు అవాలని చూసింది కానీ సాధ్యం కాలేదు

ఆ కోడి ఈ పూట తమ అందరికీ ఫలహారం కాబోతోంది అని అర్థం అయింది సారదికి

తలతిప్పి ఆనంద్‌ను చూసాడు. అతను లేవలేదు తను కిందకు రాబోయాడు హఠాత్తుగా అతనికి గుర్తువచ్చింది. ఆనంద్ తలకింద విస్కీసీసా ఆనంద్‌కు అసలే శ్రద్ధలేదు నిద్రలేవగానే అలానే కిందకు వచ్చేస్తాడేమో పక్క తీయడానికి వచ్చిన పాలేరు ఆ సీసా చూసాడంటే సుబ్బారావుగారితో చెప్పేస్తాడు అని ఆలోచన వచ్చింది గబుక్కున వెనక్కి తిరిగి ఆనంద్ పడక దగ్గరగా వచ్చాడు ఒడుపుగా ఆనంద్ తల పక్కకు జరిపాడు అతని దిండు పక్కగా ఉన్న విస్కీ బాటిల్ తీసి జాగ్రత్తగా మెట్లు దిగి వచ్చాడు సుబ్బారావుగారి మాట ఎక్కడో వినిపిస్తోంది రాజేశ్వరమ్మ లోపల ఉన్నట్టు ఉంది వరండాలో ఎవరూలేరు చటుక్కున ఆనంద్ గదిలోకి వెళ్లాడు ఆనంద్ సూట్‌కేస్ అడుగున సీసా పెట్టేసి గప్‌చిప్‌గా బైటకు వచ్చాడు

'అప్పుడే లేచావేం బాబూ' వేపపుల్లతో పళ్ళు రుద్దుకుంటూ ఎదురు వచ్చారు సుబ్బారావుగారు

"చీకటితో లేవడం అలవాటండీ అదీకాక కొత్తచోటు నిద్ర పట్టలేదు" నిర్మలంగా నవ్వుతూ జవాబిచ్చాడు సారథి

"మావాడికి మాత్రం నిద్ర ఎక్కువ వాడు ఎలా మానతాడో!" అది గెట్టూర్చారు

"ఆనంద్ మనసు చాలా మంచిదండీ

"ఈ రోజుల్లో మనసు ఎవరికి కావాలి నాయనా! పైపై మెరుగులు కావాలి కానీ"

రాజేశ్వరి చిక్కని కాఫీ తెచ్చి ఇద్దరికీ ఇచ్చింది

"ఆనంద్ ఇంకా లేవలేదే?" రాజేశ్వరి స్వగతంగా

"పడుకోనివ్వే హాస్టల్‌లో సరిగా నిద్రే ఉండదు" సుబ్బారావుగారు కసిరారు

"బాగుంది ఇప్పుడు నేనేం అన్నాను?" రాజేశ్వరి విసుక్కుంది

ఇంత క్రితమే కొడుక్కి నిద్ర ఎక్కువని బాధపడిన పెద్ద మనిషి ఇప్పుడు కొడుకును వెనకేసుకువచ్చి భార్యతో వాదం ఆడుతుంటే నవ్వువచ్చింది సారథికి

ఆ అమాయకపు తల్లీ, తండ్రీ గారాబమే ఆనంద్‌ను పాడుచేస్తోంది అని అర్థం అయింది.

కాఫీ తరువాత ఒక చిన్న కత్తితెచ్చి సుబ్బారావుగారు కోడిని హత్య చేయటానికి పూనుకున్నారు. మొదట ఆ చిన్నారి జీవిని పట్టుకుని మెడ అరచేతిలోకి తీసుకుని మెలేసి పుటుక్కున తిప్పారు అది మెడ వాల్చేసి, కళ్లు తేలేసింది. తరువాత బొచ్చంతా తీసి తాటాకు మంటవేసి ఎర్రగా కాల్చారు కత్తితో దాని శరీరం ఖండాలుగా నరికారు

సారథికి ఎలానో అనిపించింది. అంతలో ఆనంద్ డాబా దిగివచ్చాడు

అందరూ నవ్వుతూ అతన్ని పలకరించారు బాత్‌రూంలోకి వెళ్లి మొహం కడుక్కొని వచ్చాడు తల్లి ఇచ్చిన కాఫీ తాగుతూ తండ్రి పక్కగా నిలబడ్డాడు

"నాన్నా! ఈ వేసవిలో జ్యోతి పెళ్లి చేస్తావా?" తండ్రిని ప్రశ్నించాడు

"చెయ్యాలిరా! కానీ మొన్న వచ్చిన అమలాపురం సంబంధంవాళ్ళు కట్నం ఎక్కువే అడిగారు అయితే మనదగ్గర అంత క్యాష్‌లేదు"

"పొలం రాసేయి తేలిగ్గా అన్నాడు ఆనంద్

"పొలం రాస్తే నీకేం ఉంటుంది?"

"నేను శుభ్రంగా ఉద్యోగం చెసుకుంటాను

"మరి మాకు ఆధారం ఏదిరా?"

"అవునూ! అలా అయితే ఏం చేద్దాం?" గట్టిగా అడిగాడు ఆనంద్

"ఏమో మరో సంబంధం చూడమని మీ బాబాయితో చెప్పాను ఇంకా నయం పిల్లను చూపించాంకాదు"

"మీ పెద్దవాళ్ల మాటలన్నీ కుదిరేవరకూ ఎవరికీ పిల్లను చూపించకండి '

పై సంభాషణంతా ఆనంద్ చెల్లెలు జ్యోతి గురించి అని సారదికి అర్థం

జరిగిన కథ –2 ఆనంద్, సారది స్నేహితులు ఆనంద్‌కు తాగడం వంటి అలవాట్లుంటాయి మధ్య తరగతి నుంచి వచ్చిన సారథి ఒబ్బిడిగా ఉంటాడు సారదికి ఆనంద్ ఒకరోజు తాగి మత్తుగా పడి ఉండగా [illegible]యమవుతాడు ఆ పరిచయం సాన్నిహిత్యంగా మారి, ఆనంద్ సారది [illegible] మనిషిలా మసలు తుంటాడు

అయింది

ఆనంద్ చెల్లెలు గురించి విని ఉన్నాడు కానీ అతను చూడలేదు ప్రస్తుతం జ్యోతి ఇక్కడలేదు

ఇంత కలిగిన కుటుంబంలోనే ఒక్కగా నొక్క ఆడపిల్ల పెళ్ళి సమస్య అయినప్పుడు తమ ఇంట్లో పైసా కట్నం ఇవ్వలేని తన చెల్లెలి పెళ్ళి తాము ఎలా చేయగలరు? అనిపించింది చెల్లెలు ప్రమీల చక్కని రూపం కళ్ళముందు కదిలింది

"ఏరా ఫూల్ ఆలోచనలో పడిపోయావు ఇక్కడ బోర్ కొట్టేస్తుందా?" ఆనంద్ సారథి భుజం మీద చరిచాడు సారథి ఈ లోకంలోకి వచ్చాడు

"ఏం లేదు" అంటూ తప్పించుకున్నాడు మరో గంట అక్కడే కూర్చుని కబుర్లలో పడ్డారు ఎండ చ్రుున వాకిలంతా పరచుకుంది దాంతో వరండా మీదకు వచ్చారు

ఆనంద్ తల్లి వేడి వేడి గారెలు తెచ్చి ముగ్గురికీ ఇచ్చింది ఘమఘమ లాడుతున్నాయి గారెలు ఆనంద్ మూడుతిన్నాడు ఇక ఎవరెంత బ్రతిమాలినా తినలేదు

"ఇందుకే వీడున్నంతకాలం ఏం చేయాలన్నా నాకు చిరాకు" రాజేశ్వరి విసుక్కుంది

"అది వాడికర్మే' సుబ్బారావుగారు అన్నారు

ఆ కార్యక్రమం పూర్తయింది ఆనంద్ లైబ్రరీ నుండి పుస్తకాలు తెప్పించాడు

చెరో నవల పట్టుకుని గ్రంథపటనంలో మునిగిపోయారు పన్నెండు గంటలకు భోజనానికి పిలిచింది రాజేశ్వరి

తెల్లని మల్లెపూవు అన్నం, మసాలా వాసన దంచి కొడుతున్న కోడిమాంసం కూర్మా, కొబ్బరిపచ్చడి, గడ్డపెరుగు

సారథికి వద్దన్న కొద్దీ బలవంతానా తినిపించారు ఆనంద్ అన్నం కొంచెం అయినా కూర ఎక్కువగా తిన్నాడు ఇద్దరూ గదిలోకి వచ్చేసారు

రాత్రంతా నిద్రలేమి, దానికితోడు భుక్తాయాసం సారదికి నిద్ర ముంచుకువచ్చింది ఆనంద్ ఏవో కబుర్లు చెప్తున్నాడు సారథి అలానే వింటూ నిద్రలోకి వరిగిపోతూడు

ఆనంద్ లేచి అమ్మా, నాన్న దగ్గరకు వచ్చాడు

అప్పటికి రాజేశ్వరి భోజనం కూడా అయింది కొడుకుతో మనసారా కబుర్లు చెప్తూ కూర్చుంది

వాకిట్లో బండి ఆగిన చప్పుడుకు బైటకు చూసారు

రాజేశ్వరి మరిది ఎడ్లను విప్పుతున్నాడు బండిలో నుండి ఆనంద్ చెల్లెలు జ్యోతి చెంగున దూకింది

అన్నను చూస్తూ సంబరంగా పలకరించింది పిన్ని ఆరోగ్యం బాగయిందనీ, ఇంటిమీద దిగులుతో తను వచ్చేసాననీ చెప్పింది

జ్యోతి అన్నగారిలా ఎరుపురంగే కానీ పొట్టిగా ఉంటుంది చెవులకు



మరో మలుపు

జూకాలు, మెడలో చెయినూ, పట్టులంగా, జాకెట్‌తో అచ్చం పల్లెటూరి పిల్లలా ఉంది పల్లెటూరి ఆడపిల్ల మొహంలో కనబడే అమాయకత్వం మొహం మీద ప్రస్ఫుటంగా కనబడుతోంది

రాజేశ్వరి మరిదికి, కూతురికీ భోజనం ఎట్టించి ఒక గంట ఉండి ఆవిడ మరిది వెళ్ళిపోయాడు వెళ్తూ ఆనంద్‌నూ అతని స్నేహితుడునీ తమ వూరికి రమ్మని ఆహ్వానించి వెళ్ళాడు

అనారోగ్యంగా ఉన్న పిన్నమ్మను చూడాలి కాబట్టి "తప్పక వస్తాం" అని మాట ఇచ్చాడు

జ్యోతి అన్నయ్య గగ్గరే కూర్చుంది


"అన్నయ్యా! నీ ఫ్రెండ్ ఎవరూ? అడిగింది

"పడుకున్నాడులే"

*　　*　　*　　*　　*　　*

సాయంత్రం సారథి లేచేసరికి చీకటిపడిపోయింది అంతసేపు నిద్రపోయినందుకు ఆ ఇంట్లో ఏమనుకున్నారో అని సిగ్గేసింది

రాజేశ్వరి నవ్వుతూ సారథికి కాఫీ తెచ్చి ఇచ్చింది అది తీసుకుని వరండాలోకి వచ్చాడు



అక్కడ జ్యోతి, ఆనంద్ కారమ్స్ ఆడుతూ గలగలా కబుర్లు చెప్పుకుంటున్నారు

"వెల్‌కమ్! సారథీ, ఈమె మా చెల్లెలు జ్యోతి సారథిని చూస్తూ జ్యోతిని పరిచయం చేసాడు ఆనంద్

ఎదురుగా చెట్టంత మగమనిషి నిలబడేసరికి జ్యోతికి సిగ్గు ముంచుకొచ్చింది చేతిలో కాయిన్స్ వదిలేసి లోపలకు పరిగెత్తింది సారథి, ఆనంద్ నవ్వుకున్నారు

చీకటి పడిపోవటంతో బైటకు వెళ్ళొద్దు అనుకుని ఇద్దరూ ఆటలో పడ్డారు

భోజనాల టైమ్‌లో జ్యోతి వడ్డించటానికి వచ్చింది అలా ఒకగంటలో జ్యోతికూడా సంకోచం పోగొట్టుకుని సారథితో మాటలు కలిపేసింది

ఆ రాత్రికూడా డాబా మీద ఆనంద్ నిన్న విస్కీబాటిల్ తెచ్చి అందులో మిగిలినది తాగేసాడు

"బాటిల్ పూర్తి అయిపోయిందిగా! రేపటి నుండి ఏం తాగుతావు?" అతన్నే చూస్తూ కూర్చున్న సారథి అడిగాడు.

"ఇక చేసేది ఏముంది మళ్ళీ మనం వైజాగ్ వెళ్ళేవరకూ మందుకు గుడ్‌బై! ఆనంద్ అలకపోకగా నవ్వాడు

"అమ్మయ్య!" అనుకున్నాడు సారథి

డాబా మీద నుండి ఖాళీ బాటిల్ దూరంగా విసిరేసాడు ఆనంద్

ఇద్దరూ పడకలపై వాలారు ఆనంద్‌ను క్షణంలో నిద్రాదేవత వశపరచుకుంది

*　　*　　*　　*　　*　　*

మర్నాడు ఆనంద్ పిన్నమ్మ ఊరు వెళ్ళారు అక్కడ అతని పిన్నీ, బాబాయి ప్రేమగా ఆహ్వానించారు పిన్ని పిల్లలు ఆనంద్‌ను అంటుకు పోయారు

రెండు రోజులు అక్కడ జాలీగా గడిచి పోయింది మూడో రోజు తిరిగి ఇంటికి వచ్చేసారు

సంక్రాంతి పండుగ వచ్చేసింది ఆనంద్, సారథి సుబ్బారావుగారు రాజమండ్రి బట్టల కోసం వెళ్ళారు సుబ్బారావుగారు తమ అందరితో పాటు సారథికి కూడా ఫాంటూ, షర్ట్ తీసారు సారథి సిగ్గుపడిపోయి వద్దని వారించాడు

ఆనంద్ నవ్వుతూ కసిరాడు

*　　*　　*　　*　　*　　*

పండుగ సందడిగా జరిగిపోయింది హాలీడేస్ పూర్తి అయ్యాయి ఆనంద్, సారథి తిరిగి వైజాగ్ వచ్చేసారు

వీళ్ళు వచ్చేముందు రాజేశ్వరమ్మ చాలా లగేజి ఇచ్చింది పిండివంటలు ఇద్దరికీ వేరు వేరుగా ఇచ్చింది

సుబ్బారావుగారు మర్చిపోకుండా రెండు పనసకాయలు, వేరుశనగకాయలు కట్టారు అంత లగేజి చూడగానే ఆనంద్ మొహం చిట్లించాడు కానీ అవన్నీ అమ్మా, నాన్న సారథి కుటుంబానికి ఇచ్చారు కాబట్టి ఏమీ అనలేక మౌనంగా కోపం దిగమింగాడు

ఆనంద్ స్వభావం తెలిసిన సారథి లగేజి విషయంలో ఆనంద్‌కు విసుగు కలగకుండా వాటి బాధ్యత తనే చూసుకున్నాడు

వైజాగ్ చేరారు కాలేజీలన్నీ తీసారు ఇద్దరూ కాలేజీకి వెళ్ళసాగారు కాలం యాంత్రికంగా గడిచిపోసాగింది

ఆనంద్ పార్టీలు ఎప్పటిలానే నిరాటంకంగా సాగిపోతున్నాయి

ఆ రోజు ఆనంద్ జీవితంలో మరపురాని రోజు అతని స్నేహితులు ముగ్గురు ఆ సన్‌డే భీమిలీలో పార్టీ ఏర్పాటు చేసుకోవాలని ప్రోగ్రాం వేసారు.

ఆనంద్ రెడీ అన్నాడు సారథిని ఆహ్వానించినా ఇటువంటి పార్టీలకు రాడు అని తెలుసు అయినా రమ్మని పిలిచాడు అతడు ఊహించినట్టే సారథి నవ్వుతూ తిరస్కరించాడు

దాంతో ఆనంద్ మరి మాట్లాడలేదు

ఆనంద్, అతని స్నేహితులు ముగ్గురూ బస్ ఎక్కారు ఆనంద్ పక్కసీట్లో ఒక ఫాదర్ కూర్చుని ఉన్నారు ఆయన చేతిలో బైబిల్ ఉంది దాంతో ఆయన చర్చిలో పాస్టర్ అని అర్థం అవుతూ ఉంది తెల్లని పొడుగాటి గౌనూ, కళ్ళకు జోడు, వదనంలో ఏదో తెలీని శాంతం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి

ఆనంద్ నోరు ఊరుకోదు. ఆయనతో మాటలు మొదలుపెట్టాడు అతని ప్రశ్నలకు ఆయన చిరునవ్వుతో సమాధానంగా ఇవ్వసాగారు

ఆనంద్ ఆయన్ని మతాల చర్చలోకి లాగాడు

దేవుని దృష్టిలో అన్ని మతాలు సమానమేననీ, మతం అనేది మనుష్యుల వ్యక్తిగత ఇష్టాన్నిబట్టి ఉంటుందనీ, మనసుకు నచ్చిన దేవుని ప్రార్థించడం తప్పుకాదనీ ఆయన వివరించారు

ఆనంద్ బుద్ధిగా విన్నాడు

భీమిలీ చేరుకున్నారు ఫాదర్‌కు నమస్కరించి సెలవు తీసుకున్నాడు ఆనంద్

ఆయన కోసం కారు వచ్చింది అందులో వెళ్ళిపోయారు.

స్నేహితులు నడుచుకుంటూ బీచ్ దగ్గరకు వచ్చారు సీతాకాలం ఎండ

చక్కలిగింతలు పెడ్తోంది చలిలో ఎంద చక్కలిగింతగా ఉంది అందరికీ.

నురగలు కక్కుతున్న సముద్రం అంచున కొండరాళ్ళ మీద కూర్చుని సీసాలు ఓపెన్ చేసారు

సాయంత్రం దాకా అక్కడే అలా జాలీగా ఎంజాయ్ చేసారు సాయంత్రం అవుతున్నకొద్దీ టూరిస్టులు రాసాగారు అందమైన ఆడవాళ్ళను మత్తుగా గమనిస్తున్నాడు ఆనంద్

అతడు ఇప్పటికీ పవిత్రంగా మాత్రం లేడు పగలు కాలేజీ లేనపుడు డబ్బు చెల్లించి కొంతమంది ఆడవాళ్ళ దగ్గర సుఖం పొందాడు ఈ విషయం మాత్రం సారథి దగ్గర దాచాడు తనకు స్త్రీ వ్యసనం ఉందని తెలిస్తే సారథి తనను అతని ఇంటికి రానివ్వడని ఆనంద్ బయం

ఆనంద్ ఫ్రెండ్స్ కూడా అప్పటికి బాగా డోస్‌లో ఉండిపోయారు తమ పక్క గా వెళుతున్న అమ్మాయిలను అసభ్య పదజాలంతో వర్ణించసాగారు

ఆ అమ్మాయిలు అసహ్యంగా చూస్తూ ముందుకు సాగిపోతున్నారు

మూసుకు పోతున్న ఆనంద్ కళ్ళకు దూరంగా తెల్లగౌనులో శాంతి పావురంలా వస్తున్న ఆమె కనబడింది

కళ్ళు విదిలించి చూసాడు తెల్లగౌనులో కూడా ఆమె జగదేకసుందరిలా ఉంది ఆమె వెనుకగా తెల్లగౌను వేసుకున్న ముసలి వ్యక్తి వస్తున్నాడు ఆనంద్‌కు ఆయన్ని అంత క్రితం చూసినట్టుగా గుర్తు వచ్చింది

కళ్ళు విప్పార్చి చూసాడు మెల్లగా గుర్తురాసాగింది ఆయన ఉదయం తనతో బస్‌లో ప్రయాణం చేసిన పాదర్ అని

ఆ ఇద్దరూ ఆనంద్ దగ్గరగా వచ్చారు

ఆమె మీద ఆనంద్ చూపు నిలబడిపోయింది అతనిలోని మగమృగం జూలు విదిలించి లేచి నిలబడింది కోరికతో నరాలు జివ్వుమన్నాయి

పాదర్ ఆనంద్‌ను గుర్తుపట్టారు ఆయన అతన్ని పలకరించే ప్రయత్నం చేయలేదు ఉదయం తనతో స్నేహపూర్వకంగా చర్చించిన సంస్కారం అతనిలో ఇప్పుడు లేదని అతని వాలకం చూస్తుంటేనే ఆయనకు అర్థం అయిపోయింది

"గుడ్ ఈవెనింగ్ పాదర్' ఆనంద్ తూలుతూ ఆయన దగ్గరగా వచ్చాడు

"స్తోత్రం' దేవుడు నీకు మేలు చేస్తాడు బిడ్డా!" ఆయన ఆనంద్‌ను దీవించాడు ఆయన పక్కగా దేవునికి అంకితం అయిన ఆమె ప్రశాంత వదనంతో నిలబడి ఉంది ఆనంద్ ఆమెవేపు సైగ చేస్తూ స్నేహితులకు కన్నుగీటాడు

అతని సైగ అర్థం అయింది వాళ్ళకు వాళ్ళు ఆడగాలికోసం తహతహ లాడిపోతున్నారు అందుకే ఒకతను వెళ్ళి ఆమె చేతులు గట్టిగా పట్టుకున్నాడు ఆతని ఆకస్మిక చర్యకు ఆమె తెల్లబోయింది

'పాదర్!" చిగురుటాకులా కంపించిపోతూ అరిచింది పాదర్ కూడా తెల్లబోయారు

"వదులు బాబూ!" ఆమె దేవుని స్త్రీ తాకితే పాపం చుట్టుకుంటుంది" ఆమెను వదిసి పట్టుకున్న జగన్‌ని తీక్షణంగా చూస్తూ అన్నారు

"తప్పు ఫాదర్! దేవుడు ఎక్కడో లేడు మనలో ఉన్నాడు మీలో ఉన్నాడు నాలో ఉన్నాడు అంటే ఆమె మాకు అంకితం అయినట్టే" ఆనంద్ అంటూ

ఆమెను జగన్ నుండి తను పుచ్చుకుని అవతలగా నిర్మానుష్యంగా ఉన్న వేపుకు తీసుకు పోసాగాడు

ఆమె బయంతో గింజాకుంటోంది బలిష్టమైన ఆనంద్ చేతులనుండి విడిపించుకోలేక పోతోంది

ఫాదర్ ఆనంద్ వేపుగా వస్తుంటే జగన్, ప్రబాకర్, చాణక్య ఆయన్ని గట్టిగా పట్టుకుని బందించారు

ఇక్కడ తాగుబోతులు ఉన్నారనీ, వాళ్ళ నోళ్ళు మంచివి కావనీ గ్రహించిన వాళ్ళు ఇటు ఎవరూ రావటం లేదు ఒక పావుగంట క్రితం నుండి ఇక్కడ జరిగే తతంగం దూరదూరంగా తిరుగుతున్న ఎవరూ గమనించటం లేదు ఎవరి ధ్యాసలో వాళ్ళున్నారు

ఆ ముగ్గురూ పాదర్‌ను దూరంగా నిర్మానుష్యంగా ఉన్న చోటుకు లాక్కువచ్చారు

ఆయన 'హెల్ప్'! అంటూ అరుస్తున్నారు దాంతో కర్చిప్ తీసి జగన్ ఆయన నోటికి అడ్డుపెట్టాడు

బండలచాటుకు ఆనంద్ ఆమెను లాక్కువెళ్ళాడు అతని రాకకోసం మిత్రులు చూస్తూ పాదర్ అరవకుండా జేబురుమాల నొక్కిపెట్టారు

కాసేపటికి పాదర్ నిశ్శబ్దంగా జగన్ చేతిలో నుండి కిందకు జారిపోయారు


జగన్ ఉలిక్కిపడి చూసాడు పాదర్‌కు కర్చిప్ నొక్కిపెట్టటం మూలంగా ఊపిరి అందలేదు ఆయన ప్రాణాలు దేవుని చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి


ముగ్గురూ ఆత్రుతగా వంగి చూసారు కొనప్రాణంతో ఉన్నారు పాదర్ వాళ్ళ గుండెలు ఝల్లుమన్నాయి బయంతో వణికి పోయారు ఇసకలో పడిపోయిన పాదర్‌ని భీతిగా చూస్తూ ఆదుర్దాగా సైగలు చేసుకుని అక్కడ నుండి పరిగెత్తుకుంటూ వెళ్ళిపోయారు

హృదయ నైర్మల్యాన్ని ప్రభువుకు అంకితం చేసుకున్న ఆ పవిత్రమూర్తి ఆనంద్ చేతుల్లో మలినం అయిపోయింది

ఆమె వంటిమీద గౌను చిరిగిపోయింది డ్రాయర్ బ్రాసరీ ఆనంద్ సముద్రంలోకి విసిరేసాడు ఆనంద్ శరీరంలో కామం చల్లారింది ఆమెను అక్కడే వదిలేసి ఇవతలకు వచ్చాడు కనుచూపుమేరలో తరువాత చాన్సుకోసం చూడాల్సిన స్నేహితులు కనబడలేదు ముందుకువచ్చి చూసాడు ఇసకలో పడిపోయిన పాదర్ కనబడ్డారు

(ఇంకా ఉంది)





వ్యక్తిగతం

సహగమనం చేయాలనుకున్న జయలలిత!

1972లో ఎం జి రామచంద్రన్ అఖిలబారత అన్నా డి ఎం కె పార్టీని ప్రకటించిన మదురైలోని తముక్కుం గ్రౌండ్స్ వేదిక మీది నుంచి పదహారు సంవత్సరాల తర్వాత ఆయన పట్ల అత్యున్నత విధేయత ప్రకటిత మయింది అ భా ఎ డి ఎం కె నాయకురాలు, ఒకప్పటి సినిమా నటి జయలలిత తాను ఎం జి ఆర్ మరణించగానే ఆయనతో పాటే సహగమనం చేయాలనుకున్నానని, కాని పార్టీకి సేవ చేస్తానని తాను చేసిన శపథం గుర్తుకు వచ్చి, జానకి, వీరప్పన్‌ల అవమానాలను భరిస్తూనే



జీవించి ఉన్నానని ఆమె చెప్పింది ఎం జి ఆర్ సంతాప సభగా ఏర్పాటు చేసిన ఆ సభలో కనీసం ఆయన ఆత్మశాంతికి మౌనం పాటించడమైనా చేయలేదు. జయలలితను జోన్ ఆఫ్ ఆర్క్‌తో, ఝాన్సీ లక్ష్మిబాయితో, స్థానిక వీరనారీమణి రాణి మంగమ్మతో పోలుస్తూ వక్తలు మాట్లాడారు

రాజ్యసభకి ఎన్నికైన రైతు నాయకుడు డా. యలమంచిలి శివాజీ



ఇటీవల రాజ్యసభకి జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో డాక్టర్ యలమంచిలి శివాజీ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా ఎన్నికైనారు డాక్టర్ శివాజీ విద్యార్థి నాయకుడిగా అప్పటి ఆంధ్రోద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు అనంతరం వైద్య పట్టభద్రుడై గుంటూరులో దనార్జన కోసం కాక మానవ సేవే లక్ష్యంగా పేదలకు వైద్య సేవలని అందిస్తూనే మరో వైపు రైతు నాయకుడిగా, కర్షక సమస్యలని కూలంకషంగా చర్చిస్తూ విశ్లేషణాత్మకమైన వ్యాసాలెన్నో రాసారు. రైతు సమస్యలపై, రాజకీయాలపై ఆయన రాసిన వ్యాసా లనేకం ఆంధ్రపత్రిక దినపత్రికలో ప్రచురిత మైనాయి డాక్టర్ శివాజీ రాసిన వ్యాసాలన్నీ కలిపి 'మన ప్రజలు– మన రాజకీయాలు అనే శీర్షికతో ఒక బృహద్గ్రంధంగా వెలువరించారు ఆ పుస్తకం ఎంతో మంది ప్రముఖుల ప్రశంసలని అందుకున్నది మంచి రచయిత, చక్కని వక్త, నిస్వార్థ సేవాభిలాషి, స్నేహశీలి అయిన డాక్టర్ యలమంచిలి శివాజీ రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్రాభివృద్ధికి ఇతోధికంగా సేవ చేస్తారని ఆశించ వచ్చు.

మొరార్జీ 23వ పుట్టిన రోజు!

ప్రస్తుతం జీవించి వున్న ప్రముఖ గాందేయవాదులలో అతి వృద్ధుడైన రాజకీయ నాయకుడు, మాజీ ప్రదానమంత్రి మొరార్జీ దేశాయికి మొన్న ఫిబ్రవరి 29న 92 ఏళ్ళు వచ్చాయి తేదీల ప్రకారం చూస్తే ఇది ఆయన 23 వ పుట్టిన రోజు అవుతుంది అలాగే ఆయన కూడా ఆరోగ్యంగా, హుషారుగా ఉన్నారు ఆయన 92 వ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ రామ్‌జఠమలానీ 'మీరింకా చాలా కాలం జీవించాలి. ముందుగా చెప్పకుండా మాత్రం వెళ్ళిపోకండి' అన్నారట దానికి సమాధానంగా శ్రీ మొరార్జీ 'చెప్పకుండా వెళ్ళిపోవటమే మంచిది' అన్నారట ప్రస్తుత దేశ పరిస్థితులే ఆయనలోని నిరాసక్తతకి, నిర్లిప్తతకి కారణం అయి ఉండవచ్చు. జన్మదినోత్సవ కానుకగా మునిమనుమడు వికాస్ నుంచి ముద్దు అందుకుంటున్న మొరార్జీని బొమ్మలో చూడవచ్చు




గోయంకా తెలుగు ఎం. పి. అవుతారా?!

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అధిపతి పారిశ్రామికవేత్త శ్రీ రామ్‌నాథ్ గోయెంకా తెలుగుదేశం ప్రభుత్వ ఐదవ వార్షికోత్సవాలలో పాల్గొనడం చాలామందికి ఆశ్చర్యాన్ని కలిగించింది గతంలో ఆయన రాజకీయ ఉద్యమాలకు, పార్టీలకు మద్దతు



ఇచ్చినప్పటికీ ఎప్పుడూ, బహిరంగంగా ఎవరితోనూ ఆయన వేదికలెక్కలేదు సంయుక్త విధాయకదళ్, భారతీయ జనసంఘ్, నవనిర్మాణ ఉద్యమం, జనతా పార్టీలు ఆయన ఆశీర్వచనాలతోనే ఆవిర్భవించినా ఆయన వాటితో బహిరంగంగా ఏకం కాలేదు ఇప్పుడు హఠాత్తుగా తెలుగుదేశం వేదిక మీద శ్రీ గోయెంకా కనబడడానికి కారణం ఆయన లోక్ సభలో ప్రవేశించదలచుకోవడమే నని అంటున్నారు ఆయన గతంలో రాజ్యాంగ నిర్ణయ సభలోను, లోక్‌సభలోను ఒక పర్యాయం సభ్యుడుగా పని చేశారు ఎప్పుడూ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వస్తున్న శ్రీ గోయంకా మళ్ళీ లోక్ సభ స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి పొందదలచు కుంటున్నారని రాజకీయ పరిశీలకుల ఊహ □



ఈకాలం పిల్లలు....

కె.నాగేశ్వరి

పాదరక్షలు లేక చెప్పులు, స్లిప్పర్స్, బూట్సు ఇవి ధరించటం ఫాషనా? అవసరమా? అనుకొనే రోజులే అంతరించి పోయాయి. పెద్దగా చదువు కున్నవారే ఇంట్లో చెప్పులతో తిరుగుతారు అని చెవులు కొరుక్కోడం పోయింది.

ఈ చెప్పుల ఖరీదు ప్రధానమా, వీటి అవసరం, మన్నిక నాణ్యత ప్రధానమా అని ఆలోచించేదెవరు. పిల్లలు ఆలోచించరు. వారికి స్కూలుబ్యాగు, టిఫెనుబాక్సుతోపాటు బూట్సు కూడా తల్లే వేసి పంపుతుంది గనుక. కొంచెం పెద్దయాక వారి బూట్లు వారే పాలిష్ చేసుకుంటారు. పాతయితే పెద్దవారికి చెప్పి కొనమంటారు. అంతవరకూ పాదరక్షల వాడకం ఓ క్రమ పద్ధతిలో నడుస్తుంది.

ఇంక టీనేజి వస్తుంది. పిల్లలు సిగరెట్లు మొదలైన రకరకాల చెడు అలవాట్ల బారిపడకుండా చూసుకోటమే ముఖ్యంకాదు. ఈ వయసులో వారికి పేస్టు దగ్గర్నుంచీ చెప్పుల వరకూ ఓ లగ్జరీ క్రిందే తోస్తాయి. మగపిల్లాడికి ఖరీదైన బూట్సు, ఆడపిల్లకి ఫాన్సీగా ఉన్న చెప్పులు కావాలి. మితిమీరిన అమ్మాయిలు దుస్తులకి మాచయ్యే చెప్పులు కూడా ధరించాలని ఉవ్విళ్లూరతారు. అది సాగడం కష్టం. అయినా వేధించి వేధించి నాలుగయిదు జతలయినా కొనిపించుకుంటారు. కాలేజీకి ఒక రకం, ఫంక్షనుకి ఒక రకం, వీధి చివర వరకూ దగ్గరగా ఒక రకం, ఇంట్లో హవాయి చెప్పులు, ఇలా ఇంటిని ఓ చెప్పుల షాపు క్రిందే చేస్తే విద్యాధికులైన అమ్మాయిలున్న ఇల్లనుకోవాలి. ఉండేది ఒకరూ లేక ఇద్దరమ్మాయిలైనా చెప్పుల జతలు అరడజనైనా ఉంటాయి. గట్టిగా నడిస్తే తెగిపోయేంత నాజూకైన చెప్పులెందుకు కొంటారో నని పొదుపరి అయినవారు ఆలోచిస్తారు. ఈ వయసు పిల్లలకు అది ఎక్కువే ఎక్కువ.

నడకలో నమ్రత ముఖ్యం !


స్వంత ఇళ్ళు ఉన్నవారైతే అలమారా క్రిందే వేరే చిన్న గూడు కట్టిస్తారు. అందులో చెప్పులను వరుసగా పేర్చి కావాలన్నప్పుడు తొడుక్కుంటే ఇల్లు గలీజుగా ఉండదు. అది చేసినవారే కరువయారు.

ఎత్తు మడమల జోడుతో తట్టుకుంటూ నడిస్తే ఒకప్పుడు వేళాకోళం చేసేవారు. ఇప్పుడంచరికీ పేరువాలో చీరలతోపాటు చెప్పుల జతలను పెంచడం ఫాషనుకదా!

అదరు రేటు పెరగడం, అన్నిటా నాణ్యత తగ్గటం దానాదీనా చెప్పుల రేటు వెరైటీ పెరిగినా నాణ్యత తగ్గింది. పిల్లలు చెప్పులేసుకొని వాటితో ఇబ్బందిగా నడుస్తూంటే ఒక్కోప్పుడు అదో వికారం కూడా పుడుతుంది.

ఆడపిల్లలు పాదం దభీ దభీమని వెయ్యకుండా, ఎడంగా పెట్టకుండా, సుతిమెత్తగా నడిస్తే అందం. రక రకాల చెప్పులు పాదం ఆకృతికి నప్పకపోయినా వేసుకొని ఈడుస్తూ లేకఎత్తి ఎత్తి పాదం మీద పాదం పడిపోతూ నడుస్తుంటే నడవడంలో కూడా అనాకారితనం ఉందని పిస్తుంది. అందులోనూ చిలకడదుంపలాగ పొట్టిగా ఉన్న పిల్లలు గళ్ళ గళ్ళ చుడీదార్ వేసుకుని, ఈ ఫాన్సీ చెప్పులు వేసుకొని దానికితోడు పిచ్చి హెయిర్‌స్టైయిల్ కూడా పెట్టుకొంటే, "నా సామిరంగా! చదువుకోటంవీళ్ళకి తప్పనిసరి అనిపెట్టారు గనక వీళ్ళనెవడో కట్టుకుంటాడు. ఆ తర్వాత వాడి అవస్థ చూడాల్సిందే అనిపిస్తుంది.

అందుకే ఈ బజారు పనియందు ఆడవారికే శ్రద్ధ ఉండాలి. తల్లి పిల్లపాదానికి తగిన షేపులో చెప్పుకొనిచ్చి, ముందు ఇంట్లో ఒద్దికగా అందంగా నడవడం చెప్పాలి. మగపిల్లలు కూడా బూట్లని నీటుగా పాలిష్ చేసుకోడం, చక్కగా ఓ వార పెట్టుకోడం, సాక్సు ఉతుక్కోడం అవన్నీ ఎవరికి వారే చేసుకోవాలి. చదువు పేరుతో ఇవన్నీ తల్లికి అంటగట్టి ఇంటిని ఏబ్రాసిగా చేయటం తగ్గించాలి. అసలు చెప్పులకింత గొడవెందుకు అనుకోకుండా, ఇంటికి వచ్చే వారికి అవెంత అసహ్యంగా దర్శనమిస్తున్నాయో ఆలోచించాలి. వారసరిగా పెడితేనే వాటికి విలువ, ఇంటికి అందం వస్తాయి. □



క్రొత్త

లిప్టన్ టాప్ స్టార్ టీ దీని యదార్థమైన శక్తి దీని రుచే




లిప్టన్ టాప్ స్టార్.
రుచే ఎప్పుడూ దాని గొప్ప బలిమి.
ఇప్పుడు అది మరింత మెరుగైంది.
ఎందుకంటే ఇప్పుడు క్రొత్త
లిప్టన్ టాప్ స్టార్ మెప్పించగల
దిగ్విజయమైన మిశ్రమాల
సమ్మిళితాన్ని అందిస్తున్నది. అవే ఎక్కువ రుచి, ఎక్కువ స్ట్రాంగ్.
ఆ కోవలోని ఏ టీతో పోల్చినా అది ఎక్కువ రుచిగాను ... స్ట్రాంగ్‌గాను
ఉంటుంది. ప్రయత్నించి చూడండి అందులోని వ్యత్యాసమేమిటో
మీకే తెలుస్తుంది. క్రొత్త లిప్టన్ టాప్ స్టార్ ఇప్పుడు ఆకర్షణీయమైన సరిక్రొత్త
ప్యాక్‌లో వస్తున్నది.



**జయప్రదమైన రుచి మరియు శక్తిల
మేళవింపు**

సేవకి ప్రతిరూపం ప్రజాసేవాశ్రమం



ఆశ్రమం లోపలి భాగం

పశ్చిమ గోదావరిజిల్లా కేంద్రం, ఏలూరుకు చివర అరుందతిపేట ఆపేట చుట్టూ వెనకబడిన తరగతుల ప్రజలు అత్యధిక సంఖ్యలో హరిజనులు కాపురం వుంటున్నారు

16 ఏండ్ల క్రిందట అంటే 1971 అక్టోబరు 2న గాంధీజయంతినాడు ఆ పేటలో ప్రజాసేవాశ్రమం స్థాపించబడింది

జాతిపిత పూజ్య బాపూజీ ఆత్మకథ చదివాక ప్రభావితులై ఆ మహాత్ముని సద్బోధనలను ఆచరణలో అమలుపర్చాలని, తమ 20వ ఏటనే సంకల్పించారు అరవింద బ్రహ్మచారిజీ 40 ఏండ్ల క్రిందటనే రాజస్థాన్‌లోని పాలీజిల్లా దేవిలి అనే ఓ చిన్న పల్లెటూరులో జన్మించిన వీరు 1968లో ఏలూరు చేరుకున్నారు మానవులకు ఏ విధంగా సేవ చేయాలని తరచుగా ఆలోచించేవారు ఇందుకుగాను ప్రజాసేవాశ్రమం ఏర్పాటుచేయుటకు నిశ్చయించుకొన్నారు 2000 గజాలలో రకరకాల చక్కని, మనస్సుకు ఆహ్లాదంకల్గించే వివిధ వృక్షాలతో చూడముచ్చటగా యుంటూ ఆగంతకులకు ఆనందాన్నేగాక ప్రశాంతతనుకూడా ప్రసాదిస్తుంది ప్రజాసేవాశ్రమం

వివిధవర్గాల ప్రజలకు అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు యిక్కడ నిర్వహింపబడుతూ తన పేరును సార్థకపర్చుకుంటుంది యీ ఆశ్రమం

ఆశ్రమంలో ప్రవేశించగానే ఎదురుగా దర్శనమిస్తుంది మహాత్మాగాంధీజీ విగ్రహం ఆ విగ్రహం పెద్దసైజులో లేకపోయినా చూపరులకు స్ఫూర్తినిచ్చే రీతిలో మల్చబడింది

ఉచిత వైద్యసేవ

ప్రతిరోజూ వైద్యశాలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గం వరకు, సాయంత్రం 6 నుండి రాత్రి 9 గం వరకు ఇచ్చట వచ్చే వివిధ రోగులకు చికిత్సచేయటం జరుగుతుంది ఈ చికిత్స అంతటికీ ఒక్కొక్క రోగి నుండి కేవలం అర్ధ రూపాయి మాత్రమే వసూలుచేస్తారు ఆ పైకం డాక్టరుకు ఫీజుగా యిస్తారు దానితోనే తృప్తిపడి సేవాభావంతో చికిత్స జరుపుతుంటారు డాక్టరు మందులు, ఇంజక్షన్‌లు రోగులకు ఉచితంగా ఆశ్రమమే అందజేస్తుంది కూలీనాలీ చేసుకొని అర్ధఆకలితోనే తృప్తిపడే అభాగ్యులు రోగాలపాలైనప్పుడు కోట్ల రూపాయిలు ఖర్చుతో

ఆశ్రమ వైద్యశాలలో డాక్టర్ ఓ రోగికి ఇంజెక్షన్ ఇస్తున్నప్పటి చిత్రం





ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయిని పాఠం చెబుతున్నప్పటి చిత్రం

నిర్మించి ఏటా లక్షల రూపాయిలు వెచ్చించే ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సకు నోచుకోలేరు ' ఆ నిర్భాగ్యులు ధనికులకే అచ్చట సకల సదుపాయాలు ఈ ఆశ్రమంలోని వైద్యశాల దానికి భిన్నం రోగులకు ఆప్యాయత, ఆత్మీయత లభిస్తుంది యిక్కడ మందులకు, యింజక్షన్‌లకు ప్రతినెలా యించుమించుగా 1000రూ లు వరకు ఖర్చు అవుతుంది అర్ధరూపాయి మాత్రమే వసూలు చేస్తున్నందువలన ఈ ఆసుపత్రి 'అర్ధరూపాయి ఆసుపత్రి'గా పేరొందింది వితరణశీలురైనవారి విరాళాలతో ఈ ఆసుపత్రి చక్కగా కొనసాగుతున్నది

పాఠశాల

ఆశ్రమంలో ఎల్ కె జి, యు కె జి, 1 నుండి 4 తరగతుల వరకూ విద్యాబోదన జరుగుతున్నది మొదట 50 మంది విద్యార్ధులతో, ఇద్దరు ఉపాద్యాయులతో ప్రారంబించబడిన ఈ పాఠశాల ప్రస్తుతం 160 మంది బాలబాలికలతో నలుగురు ఉపాద్యాయినులతో వర్ధిల్లుతున్నది విద్యార్ధులకు ప్రభుత్వ సిలబస్ ప్రకారమే పాఠాలు చెబుతుంటారు మహనీయుల జీవిత చరిత్రలను, వారి అమూల్యోపదేశాల గురించి విశేషంగా విద్యార్ధులకు బోదిస్తుంటారు యోగాసనాలు నేర్పుతుంటారు టి వి లోని చక్కని కార్యక్రమాలను విద్యార్ధులకు తరచుగా చూపిస్తుంటారు

కుట్టుపనుల శిక్షణా కేంద్రం

ఈ కేంద్రంలో ప్రతిరోజూ 30 మంది స్త్రీలు వచ్చి కుట్టు పనులు నేర్చుకుంటుంటారు ఒక టీచరు వారికి కుట్టుపనులు నేర్పుతుంది నెలకు 5 రూ లు మాత్రమే వారినుండి వసూలుచేస్తారు మిషన్ ఆయిలింగ్‌కు రిపేరింగ్‌కు ఆ ఫైకం సరిపోతుంది

అనాధ పోషణ

భర్తచే పరిత్యజింపబడిన అబాగినులు, భర్తను కోల్పోయి, దుర్భరవేదనను అనుభవిస్తున్న

ఆశ్రమ కుట్టు శిక్షణ కేంద్రంలో కుట్టు పని నేర్చుకుంటున్న మహిళలు



వితంతువులు, ఏవిదమైన ఆదారంలేక పరితపించే అబలలు ఎందరో ఉన్నారు మనదేశంలో వారికి ఆశ్రయమిచ్చి, వారి కన్నీటిని తుడిచి మోడువారిన వారి జీవితాల్లో సుఖ సంతోషాలను కల్గింపజేయటం ప్రభుత్వం యొక్క, సమాజం యొక్క నైతికబాద్యత కానీ అటు ప్రభుత్వంకానీ, యిటు సమాజంగానీ వారి విషయం పట్టించుకోదు భర్తచే పరిత్యజింపబడిన 45 సం ల ఒక అబాగ్యురాలు, తల్లి తండ్రులను కోల్పోయిన 10 సం ల బాలిక, ఒక పాపకు ఈ ఆశ్రమం ఆశ్రయమిచ్చింది


గ్రంథాలయము

ఆశ్రమంలో యించుమించు 1000 ఆద్యాత్మిక గ్రంథాలున్నాయి ఎవరైనా, ఎప్పుడైనా ఆశ్రమానికి వచ్చి, ఆ ఆద్యాత్మిక గ్రంథాలను చదివి అనేక ఆద్యాత్మిక విషయాలను తెల్సుకోవచ్చు


ఆశ్రమానికి ప్రతి ఏటా సుమారు 25,000 రూ లు విరాళాలు అందుతుంటాయి అదంతా వివిద సేవాకార్యక్రమాలకు సద్వినియోగం చేస్తారు

బ్యాంకులలో మూలదనాన్ని నిల్వచేసి ఫైకాన్ని వృద్ధిచేసుకోవాలన్నదానికి ఆశ్రమ స్థాపకులు వ్యతిరేకతను వ్యక్తంచేశారు వివాహం చేసుకోకుండా బ్రహ్మచర్యవ్రతాన్ని కొనసాగిస్తూ, ప్రజలకు అనేకవిదాలుగా సేవచేయుటకు తన జీవితాన్ని సంపూర్తిగా సమర్పించుకొన్న దన్యజీవి శ్రీ అరవింద్ సేవాదర్మాన్ని ఒక మహావ్రతంగా అవలంబించి, ఆ దీక్షలో దక్షతతో నిర్విరామంగా పాటుపడుతున్నారు ఆయన

వ్యాసం, ఫొటోలు పీలా రామకృష్ణ



Liril
THE FRESHNESS SOAP
Liril



స్థితప్రజ్ఞుడు

కొచ్చర్లకోట వెంకటసుబ్బారావు

నేనూ రాఘవయ్యా బాల్య మిత్రులం ప్రతి రోజూ సాయంకాలం నగరం నడిబొడ్డున వున్న పార్కులో చేరి పిచ్చాపాటీ మాట్లాడుకోవడం మాకు పరిపాటి అతని స్వబావం, నా స్వబావంలో వ్యత్యాసం వున్నా అది మా మైత్రికి అడ్డం కాలేదు శ్రీరామచంద్రునికి, లక్ష్మణునికి స్వభావాలలో ఎంతో వైరుధ్యం వుంది అయినా వారు మంచి మిత్రులు కారా? ఉద్యోగ రీత్యా, బాల్యమిత్రులు పెద్దయిన తర్వాత వేరవుతుంటారు మళ్ళీ పండక్కో పబ్బానికో కానీ కలవరు అదృష్టం కొద్ది మాకు ఉద్యోగాలు పుట్టిన వూళ్ళోనే వచ్చాయి అయినా జిల్లాలు, రాష్ట్రాలు మారటానికి మాదేమైనా కలక్టరు ఉద్యోగమా? ఏదో మాష్టరు గిరీ వెలగబెడుతూ కాలం వెళ్ళబుచ్చుతున్నాం అయినా మా రోజులువేరు చాలావరకు వున్న వూళ్ళోనే చిన్నచిన్న ఉద్యోగాలు సంపాయించే వారు కానీ యిప్పుడో! పుట్టిన మండలంలో పని చేయకూడదంటారు అదేమిటంటే రాజకీయాలంటారు పుట్టిన దగ్గర్నుంచి న్యూస్‌పేపరు మొహం చూడనివాడు కూడా రాజకీయాల గురించి మాట్లాడేవాడే!

రామవయ్యకు ప్రతి విషయంలోనూ కొన్ని నిశ్చితమైన అబిప్రాయాలు వున్నాయి ముక్కుకు సూటిగా పోతాడు జీవితంలో రాజీపడటం అంటే ఏమిటో తెలియదు అలాని ఎదుటివారిని పద్ధతి మనిషిని దిగేముందే లోతు తెలుసుకుంటాను ఇదీ రామవయ్య అబిప్రాయం

అతడు రెండు నాల్కల మనిషి కాదు చెప్పింది చేసేవాడు ఒకసారి మా అబ్బాయిని ఇంజనీరు చదివించాలని డబ్బు అడిగాను అప్పుడు వాడన్న మాటలు నా గుండెల్లో గుచ్చుకున్నాయి

లక్ష్మణా! దొ నేషన్లు కట్టి పై చదువులు చదివించే ఆర్థిక స్తోమత నీకు లేదు అలాంటప్పుడు అప్పులు చేసి చదివించడం దేనికి? వాడికి యోగ్యతవుంటే యివన్నీ లేకుండానే సంపాయిస్తాడు సీట్లు కొనడం నాకు యిష్టం లేదురా చదువుకునేందుకు సాయం చేయమంటే చేస్తానుగానీ, చదువు కొనేందుకు' కాదు అంటూ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పాడు

వాడు ముందు జాగ్రత్త గల మనిషి స్నేహం వున్న చోట ఆర్థిక సంబంధాలు వుంటే హార్థిక సంబంధాలు తెగిపోతాయంటాడు అవసరానికి మిత్రుడు సాయం చేయలేదే అని నేను బాధపడ్డాను కానీ మరు సంవత్సరం మా అబ్బాయి స్వశక్తితో ఇంజనీరింగు సీటు సంపాయించాడు దాంతో నా మనస్సు కుదుటపడింది రామవ సాయం చేయకపోవడం ఒకందుకు మంచిదే అనిపించింది ఎంతైనా అప్పు అప్పేగా, తీర్చకతప్పుతుందా?

రామవకున్న ముందు జాగ్రత్తే నాకు వుంటే ఈ ఆర్థిక దుస్థితి నాకు పట్టేది కాదుగదాని వాపోతుంటాను హెడ్మాష్టరు పోస్టు యిస్తామంటూ ఎంతో మంది ముందుకు వచ్చినా, వాడు వున్న వూరు వదల్లేదు 'అదేమిట్రా బవిష్యత్తు పాడుచేసుకుంటావా?' అంటూ వాణ్ణి కేకలేసాను

వాడు చిద్విలాసంగా నవ్వుతూ అన్నాడు పరుగెత్తి పాలు త్రాగటం కంటే నిలబడి నీళ్ళు తాగమన్నారు నేను వేరే వూరు వెళ్ళి ఏమిటి ఒరగబెట్టేది? నాలుగు డబ్బులు సంపాయించడమేగా? తెలివుంటే అది యిక్కడా సాదించవచ్చు

ఆదెలా? వ్యాపారాలు చేశా? చీటీ పాటలు నడిపి ఐ పి పెట్టా? వ్యంగంగా అన్నాను వాడు అలాంటివాడు కాదని తెలిసినా సరే వుడికించేందుకు

ఒరేయ్! బాగుపడాలంటే యివేవి చేయక్కర్లేదు ఇవన్నీ చేసినవాళ్ళు సుఖంగా వున్నారనుకుంటే అది నీ భ్రమ దేశ జనాబా రోజురోజుకి పెరుగుతూ వుంది అందరికీ తల దాచుకునేందుకు ఓ యిల్లంటూ కావాలిగా! అందుకే వూరుకు దూరంగా కాస్త జాగా

ఎంతమాత్రం యిబ్బందిపెట్టడు నచ్చచెప్పి ఒప్పిస్తాడు చివరకు తన పిల్లలతోనూ యిలానే ప్రవర్తిస్తాడు

నువ్వు ప్రతి విషయాన్ని చాలా 'సీరియస్‌గా తీసుకుంటావురా! ఇలా అయితే జీవితం నిస్సారంగా వుండదూ? మనిషన్న తర్వాత పట్టువిడుపులు వుండాలి' అని తరచు నచ్చచెప్పేవాణ్ణి

లక్ష్మణా! చాలా పొరబడుతున్నావు జీవితం సాఫీగా నడిచేందుకే ఈ రూల్సు, రెగ్యులేషన్సు తప్పులు చేస్తూండటం మళ్ళీ చేసినవాటిని సరిదిద్దుకోవడం ఒకతరహా అసలు పని చేసే ముందే పూర్వాపరాలు ఆలోచించడం, లాబనష్టాలు బేరీజు వేసుకోవడం రెండవ తరహా నేను రెండవ

కొనిపడేస్తే చాలు పది సంవత్సరాలు తర్వాత అదే లక్షలు పలుకుతుంది అన్నాడు రాఘవ

మన తాతలనాటి నుంచి స్థలాల రేటు యిలానే వుంది ఎదుగూ బొదుగూలేదు ఇప్పుడు అకస్మాత్తుగా నువ్వు మార్పు వస్తుందటే నమ్మే వెర్రి నాగన్నను కాదు అన్నాను

కాలం మారిందిరా! సైన్స్ అభివృద్ధి చెందటంతో పాటు కొత్తసమస్యలు పుట్టుకొచ్చాయి పూర్వం కరువులు, కాటకాలు, కలరా, ప్లేగు, మహమ్మారీ లాంటి భయంకరమైన జబ్బులు, వరదలు రావడం వల్ల విపరీతమైన జన నష్టం కలిగేది చాలా రోగాలకు మందులే వుండేవికావు కానీ యిప్పుడో? దాదాపు అన్ని రోగాలకు మందులు కనిపెట్టారు వానలు, వరదలు, ఖుంపులు గురించి ముందుగానే చెప్పగలుగుతున్నారు అందుకే మరణాల సంఖ్య బాగా తగ్గిపోయింది ఇది మంచిదే! దీనితోపాటు జననాల సంఖ్యకూడా తగ్గితే బేలన్స్ అయ్యేది దేశంలో నిరక్ష్యరాస్యులు ఎక్కువగా వుండటం వల్ల మనదేశంలో ఇది సాధ్యపడదు అందుకే ఇళ్ళ స్థలాలు కరువవుతాయి పొలాలను స్థలాలుగా మార్చాల్సివస్తుంది అందుకే ఓ ఎకరమో, అరఎకరమో వూరు చివర కొనిపారేయ్ కలక్టరు ఉద్యోగం కంటే బేషుగ్గా వుంటుంది

అతని మాటల్లో సారముందని నాకు ఆనాడు తెలియలేదు అందుకే బ్యాంకులో డబ్బు దాచుకుని ఎల్ ఐ సి కట్టి తృప్తిపడేవాణ్ణి అదే వాడు వూరు బయట అప్పుడు కాస్త, అప్పుడు కాస్త, అప్పో సప్పొచేసి స్థలాలు కొన్నాడు పట్టణ్ణంగావున్న మా వూరు క్రమంగా నగరంగా మారిపోయింది రాఘవ కొన్న పొలాలకు, స్థలాలకు మంచి రేటు పలికింది దాంతో వాడు లక్షాదికారి అయ్యాడు నేను మాత్రం యిలానే వున్నాను

అయినా మా సంబందాల్లో పెద్ద మార్పంటూ లేదు ఉన్న ఒక్క ఆడపిల్ల పెళ్ళిచేసేందుకు డబ్బు దొరక్క అటూ యిటూ కాలుగాలిన పిల్లిలా తిరుగుతూంటే రాఘవే మా యింటికి నేరుగా వచ్చాడు

లక్ష్మణా! నువ్వు నన్ను సరిగ్గా అర్థం చేసుకోలేదురా! నాకు స్నేహితులంటూ వుంటే నీ లాంటివారు యిద్దరో ముగ్గురో! ఏమీ తెలియని వయస్సులోనే స్నేహం కుదురుతుంది ముడిపడుతుంది ఆ తర్వాత ఏర్పడ్డ సంబందాలన్నీ డబ్బు, హోదాకు సంబంధించినవి మనస్ఫూర్తిగా వుండవు అవన్నీ వ్యాపార సంబందాలు లక్ష్మణా! అప్పుంటే యివ్వనేమోగానీ ఆపదలో ఆదుకోనని ఎలా అనుకున్నావు? ఒకరికొకరు సాయం చేయకపోతే మళ్ళీ ఈ మైత్రీ, సంబందాలు ఎందుకు? నాటకమా? అంటూ 20 వేల రూపాయలు చేతుల్లోవుంచి వెనక్కు తిరిగిచూడకుండా వెళ్ళిపోయాడు

రాఘవకు వున్న యిద్దరూ మగపిల్లలే 'ఒకడి కాళ్ళుపట్టుకోవాల్సిన అవసరం లేదురా' అని నేను అతనితో అంటూవుండేవాణ్ని ఎందులో వుంటె కష్టాలు అందులో వుంటాయిరా అంటూ వేదాంత దోరణిలో మాట్లాడేవాడు


రాఘవ పెద్దాడి పెళ్ళి అయ్యింది కోడలు చాలా సంపన్న కుటుంబం నుంచే వచ్చింది వచ్చీ రాగానె అత్తమామలతో స్పష్టంగా చెప్పేసింది మీతరాలు వేరు మా తరాలువేరు మీకు మాకు పొత్తు కుదరదు మేము వేరే కాపురం పెడతాం'

అందుకు రాఘవ ఆశ్చర్యపోలేదు పైగా ఎంతగానో సంతోషించాడు అదేమిట్రా అంటే అది అంతేరా అంటూ మళ్ళీ అదే చిరునవ్వు నవ్వాడు నాకుమాత్రం చాలా బాద కలిగింది కనిపెంచిన తల్లిదండ్రులను కాదని కొడుకులు అలా వెళ్ళిపోవడం ఎంత అన్యాయం అని విచారం వ్యక్తం చేశాను

అప్పుడు రాఘవ అన్న మాటలు నిజంగా వేదవాక్కులు మనం ఎదుటివారికి యిబ్బంది కలిగించం కదాని ఎదుటివారు మనల్ని గౌరవంగా, సుఖంగా చూడరు మనల్ని యిబ్బంది పెడదామని ప్రయత్నిస్తారు అందుకే మనం మన జాగ్రత్తలో వుండాలి కరవకపోయినా కనీసం బుసయినా

ధర్మపథం

స్వయంవర సంప్రదాయం



విద్య పూర్తి చేసిన తర్వాత పురుషుడు తన వివాహానికయి తగిన కన్యను వెదికి తెలియ జేయవలసినదని తన హితులని పలు చోట్లకు పంపుట, వారు కన్యను నిశ్చయించి, కన్య తండ్రికి తమ సమ్మతిని తెలుపగా, ఆయన వరునకు కన్యాదానము చేయుట భారతీయ సంప్రదాయం. రాజ్యాపాలకులైన క్షత్రియులు మాత్రం, తమ గౌరవానికి భంగమనే ఉద్దేశంచేత కన్యాన్వేషణకు ఎవరినీ పంపేదిలేదు. మరి రాజకన్యలకు వివాహం జరగడమెట్లా? అందుకోసమే స్వయంవర పద్ధతి ఏర్పడినది.

అది రెండు విధాలుగా ఉన్నట్లు కానవస్తున్నది.

మొదటిది– తగిన వీరుని ఎన్నుకొనుటకు సామాన్యులకు నెగ్గుటకు అవకాశం లేని కఠిన పరీక్ష పెట్టి అందులో నెగ్గిన వానికె తమ కన్యనిచ్చి వివాహము చేయుదమని ప్రకటన చేయుదురు.

శ్రీరాముడు జానకీదేవిని వివాహమాడుట ఈ పద్ధతిని అనుసరించియే! జనకుడు– గొప్ప బలశాలురకు తప్ప ఇతరులకు ఎక్కుపెట్టరాని శివధనుస్సు ఎక్కు పెట్టిన వానికే తనపుత్రిక నిత్తునని ప్రకటించెను. పెక్కుమందికి దానిని ఎత్తుటయే సాధ్యము కాలేదు. శ్రీరాముడు దానిని అవలీలగా ఎత్తి ఎక్కుపెట్టబోగా ఆ ధనుస్సే భగ్నమయినది. విజయమ్ము సాధించిన ఆతనికి జానకీదేవి భార్య అయినది.

ఈ విధముగనే పాంచాల దేశాధిపతి ద్రుపదుడు తన పుత్రికయగు కృష్ణ కుమారికి తగిన వరుని నిర్ణయించుటకు మత్స్య యంత్రమును వ్రేలగట్టి, దాని నీడను మాత్రము చూచి దానిని భేదించిన వానికి ఆమె నిత్తునని ప్రకటించెను. ఒక్క అర్జునునికి తప్ప మరి ఎవ్వరికిని దానిని కొట్టుట సాధ్యపడలేదు. ద్రుపద పుత్రి పాండవపత్ని అయినది.

రెండవది– "మా పుత్రిక స్వయముగా వరుని ఎన్నుకొనును. ఆమెను పరిగ్రహింపదలచిన రాజులు రావచ్చును." అని కన్యాదాత ప్రకటించుట. రాజులందరును వరుసగా కూరుచుండగా, కన్య తనకు నచ్చిన వాని మెడలో పూలమాల వేయగా, ఆతడామెను తోడుకొని తన యూరికేగి వివాహమాడుట! అతడు– తన్నెదిరించిన వారి నందరిని ఓడింప గలిగినవాడై యుండును.

కన్య తాను ప్రేమించిన యాతనినే పెండ్లాడ నిశ్చయించిన సంగతి తెలిసినను, తండ్రి స్వయంవరమునే చాటించును గాని "నా కుమార్తెను నీవు వివాహమాడవలెను" అని వరుని ప్రార్థించడు. ఇది సంప్రదాయ విరుద్ధమని అతని భావన.

నల, దమయంతులకు పరస్పరము అనురాగమున్నదని తెలిసినను విదర్భాధిపతి స్వయంవరమును చాటించుటయు, అందు దమయంతి నలుని వరించుటయు అందరు ఎరిగినదే

ఈ కాలములో మాత్రము పద్ధతి వ్యత్యస్తమయి కన్యాదాతయే వరాన్వేషణ చేయవలసి వచ్చుచున్నది.

–బులుసు వేంకట రమణయ్య

కొట్టాలి. లేకపోతే తోకపట్టుకు ఆడిస్తారు."

ఇలా అనటమే కాదు పెద్దకొడుకు వాటా పెద్దవాడికి రాసి యిచ్చేశాడు. వాడితో దాదాపు సంబంధాలు తెగతెంపులు చేసుకున్నాడు. అలాని కక్షకట్టలేదు.

ఆ రోజు సాయంత్రం యధాప్రకారం పార్కులో కూర్చుని మాట్లాడుకుంటున్నాం. మధ్యలో వాడు అన్నాడు "మా పెద్దబ్బాయి కోడలూ వచ్చారు రా! ఇక్కడే వుండిపోతారుట!"

నేను విని సంతోషించాను. ఎంత చల్లనివార్త. వాళ్ళు తమ తప్పు తెలుసుకుని కలిసివుండేందుకు వచ్చారంటే నిజంగా రాఘవ అదృష్టవంతుడని సంబరపడిపోయాను. కానీ రాఘవ అన్న మాటలతో నేను నీరుకారిపోయాను.

"నేను రెండు రోజులు వుండమన్నాను. అతిథులకు ఆ మాత్రం గౌరవం యివ్వాలిగా! శాశ్వతంగా మాతో కలిసి వుండటం కుదరదని చెప్పేశాను."

"అదేమిటి? పంతాలకు పోయి కన్న కొడుకును దూరం చేసుకుంటావా?" కొంచెం కోపంగానే అన్నాను.

"లక్ష్మణా! నీకు తెలియదురా యీ లోకం. అంతా స్వార్థపూరితం. ఎవరు ఎటువంటివారో తెలుసుకు మసలాలి. వాళ్ళు మామీద ప్రేమ వుండి రావడం కాదు. ఇద్దరుగా వున్నంతకాలం టింగురంగా అంటూ జల్సాగా తిరిగారు. ఇప్పుడు యిద్దరికి ముగ్గురయ్యారు. వాళ్ళు పూరంతా బలాదూరు తిరగాలంటే, పిల్లవాడు కంటకం అయ్యాడు. ఇంట్లో చూసే పెద్ద దిక్కు లేదు. పని వాళ్ళను పెట్టుకుంటే వాళ్ళు వున్న చెంబు తపాళాలతో సహా పుడాయిస్తున్నారు. అందుకే ఉచిత సేవలు చేయించుకునేందుకు మేం కావాల్సి వచ్చాం. అంతేగానీ అమ్మా నాన్నల మీద ప్రేమతో వాళ్ళు మా దగ్గరకు రాలేదు. రేపు ఈ పబ్బం గడవగానే మా గుడిసె మీద దెబ్బ కొట్టి పుడాయిస్తారు" అని రాఘవ ఆక్రోశంగా, బాధగా అంటుంటే నిజంగా నేను చలించిపోయాను.


ఎందుకు రాఘవ బాధ పడుతున్నాడని కాదు. రాఘవలాంటి వాళ్ళి కూడా లోకం ఎంత యిరకాటంలో పెడుతుందాని. □

ఈ కాలం పెళ్ళిళ్లు

కట్నాల కరాళ నృత్యం!!



వివాహమనేది స్త్రీ పురుషుల జీవితాలను మధురమైన మలుపు తిప్పి వారి జీవన నందనవనం ఆనందోత్సాహాలతో వెల్లి విరియటానికి అపూర్వ అవకాశం. కానీ ఈ కాలం పెళ్లిళ్ల మాట కొస్తే వివాహాల రహదారిలో కట్నపు కాలువల కుళ్ళు వాసనల ధుర్గంధం తప్ప ఆదర్శ పారిజాతాల పరిమళం లేదు. ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాలలో మహమ్మారిలా ఎంతో మంది అమాయకపు అమ్మాయిల



కలలను కల్లలు చేస్తున్నదీ వరకట్న దురాచారం. అన్ని దానాలలోకి కన్యాదానం గొప్పదని అనాదిగా మన పూర్వీకులు నిర్వచిస్తున్నారు. కానీ కట్నాల బెడద వల్ల అమ్మాయి పుట్టక పోవడమే అదృష్టమని భావిస్తున్నారు నేటి తరంవారు. అమ్మాయిలున్న వారిని మాత్రం ఈ కట్నపు విష సర్పం బుసలు కొడ్తూ ఆడపిల్లల తల రాతలు మార్చి వేస్తూ భయ భ్రాంతులను చేస్తున్నది. చాలామంది ఈ తరం యువకులు కట్నం కావాలనే కోరికల నిషాలలో మత్తుగా జోగుతున్నారు. వారు కళ్ళు తెరవాలి! వాస్తవ మేమిటో తెలుసుకోవాలి కట్న రహిత వివాహాలను, ఆదర్శ వివాహాలను చేసుకొని తమ విలువను పెంచుకోవాలే గాని 'అమ్మాయికి మొగుడి'లా అమ్ముడు పోకూడదు.

యువతులు కూడా తమ కంటూ ఒక లక్ష్యాన్ని, ధ్యేయాన్ని ఏర్పరచుకోవాలి. ఈ కాలం పెళ్లిళ్లలో సమస్యలను సృష్టిస్తున్న కట్నాన్ని కోరని వ్యక్తికే తాను జీవిత భాగస్వామి కాగలనను కోవాలి.

ఆ ధైర్యం తెగువ ఈ తరం స్త్రీకి ఉండాలి. కానీ అమ్మాయిల ఆశలకు, ఆదర్శాలకు, ఆశయాలకు అవకాశాలు రావడం లేదు. ఒక కుటుంబంలో అమ్మాయిలకు కట్నం యిచ్చి ఉంటే అబ్బాయిలకు కూడా పుచ్చుకోవాలను కొంటారే తప్ప ఆదర్శాన్ని ఆచరించరు. మేము యిచ్చాము కాబట్టి పుచ్చుకోవాలి అన్నది వాళ్ల ధోరణి–లేకుంటే మా అమ్మాయికి తీసుకోని వాళ్ళు వస్తే మా అబ్బాయికి తీసుకోమని, యిలాంటి వితండ వాదాలతో అభ్యుదయం వస్తుందను కో వడం అవివేకం.

వేలకు వేలు సంపాదిస్తూ, సంఘంలో గౌరవమైన వృత్తులలో ఉన్న వారు కూడా కట్నాలకు బానిసలు కావడం శోచనీయం. వారికి ఆదర్శాలుండవా?? లేక సంప్రదాయాలను నిలబెడుతున్నామనుకొంటారా ఈ కాలం పెళ్లిళ్లలో ముఖ్యమైన ఈ అనాచారాన్ని కూకటి వేళ్లతో పెకిలించగల సమర్థులు లేరా? ఈ ప్రశ్నకు సమాధానం చేతలలో చేసి చూపే చావ ఉంటే యువతరంలోనే ఉంది. భార్యంటే సంపదను తెచ్చే బానిసను కొనే మగవాడున్నంత కాలం ఆడదానికి సమాజంలో విలువలేదు. జీవితంలో సుఖం లేదు.

"యత్ర నార్యస్తు పూజ్యంతే
రమంతే తత్ర దేవతాః"

అన్న ఆర్యోక్తి చదివే వరకే కాని ఆచరణలో అతికష్టమనిపిస్తుంది. స్త్రీలు పూజింపబడే చోట దేవతలుంటారని అంటారు. కానీ స్త్రీలు అనుక్షణం మానసిక చిత్రవధ ననుభవిస్తూ కాలాన్ని కన్నీళ్ల కంకితం చేస్తుంటే ఎక్కడుంటారు దేవతలు. కట్నాల చితిమీద ఆహుతై పోయిన అమ్మాయిల ఆత్మకు శాంతి కలిగించమని, మునుముందు ఈ దుస్థితిని దిగజారి పోకుండా కట్న రహిత వివాహాలు జరిగాయన్న శుభ వార్తలను వినాలని దేవుని ప్రార్థించాలి. మనిషి మనసులో మార్పు రావాలి. ఆ నాడే "ఈ కాలం పెళ్లిళ్ల"కు సార్థకత; కట్నం తీసుకోని జీవిత భాగస్వామి లభించిన మగువల మనసులలో పన్నీటి జల్లు. ఆ రోజు కోసమే అభ్యుదయ వాదులు ఎదురు చూస్తారు.

కుమారి ధరణి వాణి, కర్నూల్

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ఈ కాలం పెళ్ళిళ్లు

పంపిన వారి పేరు ....

పూర్తి చిరునామా ....

....

....

పిన్ కోడ్ : ....



దూరదర్శనం

లత

రామాయణ్

వారధి నిర్మాణం అయింది. శివుడు రాముడికీ రాముడు శివుడుకీ నమస్కరించుకున్నారు. రామేశ్వర లింగ ప్రతిష్ఠ అయింది. అందరూ వారధి దాటి లంకలో ప్రవేశించారు. ఇక్కడనుంచీ విభీషణుడు నిర్దేశిస్తాడు.

సరే సీతకు రాముడి మాయా శిరస్సుని చూపించి ఆ కొబ్బరినూనెపిల్లనీ మననీ కూడా ఏడిపించి విసిగిస్తాడు. అంతమటుకయింది. ఎందుకనో ఒక్క శ్రీరాముడి ముఖం తప్ప ఎవరిదీ బాగుండలేదు. రావణుడు ధీరోదాత్తుడుకాదు. ఇందులో ఇక అవన్నీ వద్దనుకుంటే రామాయణం బాగుంది.. రామచరితకదా శరత్ వెన్నెలలా ఉంటుంది.

పద్మభూషణ పాతూరి తిరుమలరావు గారితో పరిచయం

తిరుమలరావుగారు రాజకీయ బాధితుడా? చాలా మంది ఉన్నారు. గొప్ప డాక్టరా? అయి ఉండచ్చు– గొప్ప రచయితా? బొత్తిగా కాదు– కనక రాజకీయపు పలుకుబడీ అధ్యక్షుల ఆశీర్వచనం ఇది– ఏదయినా సంతోషం.

పద్మభూషణ అక్కినేని నాగేశ్వరరావు గారితో పరిచయం చేశారు.

ప్రభాకరరావు గారికి విశిష్ట పతకం వచ్చింది– కనక వారినీ శ్రీరామ్ గారు అనే గూఢచారి గారినీ టి. వి. ఇంటర్వ్యూ చేసింది. శ్రీ రామ్‌గారు అవినీతి శాఖలో పని చేస్తున్నారట. ఈ రెండు ఇంటర్వ్యూలూ అయిన తరువాత నాగేశ్వరరావు గారితో పరిచయం చేశారు– అయినా ఆయన పద్మశ్రీ వచ్చినప్పుడే మహానటుడు. చిత్రానికి పాతిక వేలు తీసుకున్నా మరో పది లక్షలు తీసుకున్నా పెద్ద భేదం లేదు. అలాగే పద్మశ్రీకీ పద్మభూషణకీ రెండక్షరాలే భేదం– నాగేశ్వరరావు గారు రాజకీయాల్లోకి వస్తారనే ఆశతో ఉన్నట్టుంది. కాని ఆయన రాదు– కమిట్ కాడు– కాంగ్రెసుకు రాని నాగేశ్వరరావు గారికి నటుడుగా ఇవ్వచ్చును గాని ఇది ఆయనకు తక్కువ. తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారిని కాంగ్రెసు గుర్తించకపోవడం భాస్కరరావు నాదెళ్ళ గారు ఆయనకు గుంటూరులో సన్మానం చేయడం కాంగ్రెసు పెద్దల ఆలోచనా రాహిత్యానికి నిదర్శనం కాదా?

మీరూ ఆలోచించండి– నాటిక

ఇందులో కథా– సంభాషణలూ– పాత సినిమాల్లోని చెత్త. కనకారావు కొడుకు మంచివాడయ్యేడు. కారణం తను దొంగని తెలిసీ ఆ దొంగతనం తన మీద వేసుకుంటాడు సాంబయ్య. ఏం త్యాగాలు? ఎంత బోరు? పద్మభూషణ్ వచ్చిం తరువాతయినా నాగేశ్వరరావు గారు ఇలాటి చెత్త నాటకాలకి వ్యాఖ్యానం చేయకుండా ఉంటే బాగుండును.

ఇసీ బహానే

ఇది జిగట మిఠాయిలా సాగుతోంది. ఈ జిగట మిఠాయిని బందరులో అమ్మేవాళ్ళు. బహుశా ఇప్పుడిది తెలిసిన వాళ్ళు చాలా తక్కువ. భారతదేశంలో ఇంకెక్కడయినా అమ్ముతారేమో– నాకు తెలియదు– ఇది ఓడ్ హవుస్ రచించిన "లీవ్ ఇట్ టు స్మిత్" ఆధారంగా ననికొందరంటున్నారు, అయినా తెలుగు హిందీ టి. వి. లకు ఆ పూర్వ హాస్య రచయిత గతి కాబోలు. నాకు ఓడ్ హవుస్ రచనలూ పిక్ విక్ పేపర్సు లాటిని నచ్చవు. అది నా ఖర్మ. ఆ నవలకీ ఈ నాటకానికీ సంబంధం ఉందా? అయన్ని కాపీ కొట్టిన రచయితల్ని తరువాత అడుగుదాం– దీని దర్శకుడు ఆనంద మహేంద్ర ఓడ్ అభిమాని కనక ఈ వారం సుస్మితా కూడా బాగా చేయలేదు. టోటల్‌గా ఏడిచినట్టుంది

స్త్రీ

భూమిక-నటాషా. పార్వతీ గోపాల్ డాక్టరు. కావాలని చిన్నప్పటి నుంచి ప్రయత్నించింది. పెళ్ళి అయినాక చదువుకుంది – చిన్నప్పుడు కళాకారిణి మెడికల్ కాలేజిలో కో ఎడ్యుకేషన్ కనక వద్దు అని తండ్రి అంటాడు– మద్రాసులో చదువుకోమని మళ్ళీ ఒప్పుకుంటాడు. పార్వతి కెప్టెన్ గోపాల్‌ని ప్రేమించి పెళ్ళి చేసుకుంది.

ప్రేక్షకులకు ఈ అవకతవక సీరియల్ నచ్చదు. కాని ఇవి కొందరు భారతీయ స్త్రీల నిజ కథలు.

హోనీ– అన్‌హోనీ

రవీంద్ర పీపట్– రచన– మాటలు. కొన్ని కథలు ఆధారంగా ఈ సీరియల్ ప్రారంభమయింది– ఈ వారం పునర్జన్మ గురించిన కథలాగుంది.


ఒకపిల్ల పూర్వ జన్మస్మృతుల్ని జ్ఞాపకం చేసుకుంటుంది. డెహ్రాడూన్‌లో తన ఇల్లు ఉందంటుంది. అక్కడికి తీసుకెళతారు– రూప అనే అమ్మాయి గొంతులో కాన్సర్‌తో గత జన్మనీ శరీరాన్ని వదిలి మళ్ళీ పుట్టి తల్లి తండ్రులీ ఇంటినీ గజ్జెల పట్టాలీ గుర్తు పడుతుంది. ఇప్పుడామ్మాయి బెంగుళూరులో ఉంది. పునర్జన్మని నమ్మవచ్చునని –సైంటిఫిక్‌గా కూడా నిజమేనని టి. వి. వారు చెపుతున్నారు. వినదగు నెవ్వరు చెప్పిన–

తమస్


దర్శకత్వం గోవింద నిహలానీ. ఓంపురి భార్యతో – తల్లితో పారిపోతాడు. అనంతరం సిక్కు దంపతులు పారిపోతారు– చివరకి గురుద్వారాలో గ్రంథ సాహెబ్‌కి పూజ చేస్తారు– రెండు పాటలున్నాయ్ ఈ భాగంలో – ఏమీ అద్భుతంగా లేవు– పాపం ముసలాడు పెట్టె తీసుకొస్తాడు [illegible] పెట్టెలో ఏముందో చూడాలని ఆరాటం.

* * *

ఆదివారం ఉదయం నుంచీ ఒక 45 నిముషాల సేపు తెలుగు కార్యక్రమాలు వస్తాయి.



నిత్య నూతన సీరియల్



(గత సంచిక తరువాయి)

ధర్మారావు నాటి సాయంకాలమున కోటవీధికి వచ్చెను. నాలుగైదు మోటారులు హడావిడిగా పోవుచున్నవి. అన్నింటినిండ సామాను, కాసావాండ్రు, వీధి యంతయు బెళ బెళగా ఉన్నది. ధర్మారావెవరినో కారణమేమని అడిగెను. వాడు "దొరసాని గారు మఱల ఇంగ్లండు పోవుచున్నది. ఆమె సామానంతయును తీసుకొని పోవుచున్నది" అని చెప్పిరి. ధర్మారావు "ఉద్యోగము చేసిననే కాబోలు, సామాను లమ్ముకొని పోవునది" అనుకొనెను. మఱల అతడు "దొరసాని వచ్చి చాలనాళ్ళినదట. ఆమె ముసలి తల్లి చనిపోయినదట. తండ్రి ఒకడు బాధపడు చున్నాడు. ఆమె వెళ్ళుచున్నది అని చెప్పెను. ధర్మారావు "మరల ఎప్పుడు వచ్చును? అనెను. సామాను సర్దుచున్న కాసావాడు జవాబు చెప్పెను. "నాలుగైదు నెలలలో వచ్చునండి! ఈ సారి వచ్చునప్పుడు తండ్రిని కూడ తీసికొని వచ్చునట!"

ధర్మారావు "దొరగారు కూడ వెళ్ళుచున్నారా!" అని అడిగెను.

కాసా: కొలంబోదాక పంపించి వత్తురట. ధర్మారావు తన దారిని తనుపోయెను. పోవుచుండగా దారిలో గోపన్న మాట జ్ఞాపకము వచ్చెను. అతనికి నవ్వు వచ్చెను.- "గోపన్న పోయి ఎన్నాళ్ళినది? నాకిప్పు డీస్మృతి యేమి? ఆహా! పన్నెండేండ్లయినదో కాలేదో? కృష్ణమనాయుడు, గోపన్న, రుక్మిణమ్మారావుగారు- రంగాజమ్మగారు- వారందఱును పూర్వయుగ పురుషులవలె కనిపించుచున్నారు. నేను దుఃఖభాగినై యేల బ్రతుకవలె? ఈ కాలమున నా కవిత్వము బూడిదలో పోసిన పన్నీటివలె ఎందుకును పనికిరాక పోవుచున్నది. తిక్కనకు మనుమసిద్ధి వలెకృష్ణమనాయడే బ్రతికియుండిన నేనెంతవాడనై ఉందును? నేను పద్యము చదువుటకే ఆయన పొంగి పోవుచుండెడివాడు. ఇంతకును ఈ దౌర్భాగ్య దశ నా కొక్కనికే పట్టలేదు కదా! ఒక మంచి ఉద్యోగము సంపాదించుకొందమన్న చూచు దిక్కు లేకుండనున్నది. శబార్థములు చెప్పువాడే ఉపాధ్యాయుడుగా ఉండుటకు తగును. విషయ బోధ చేయరాదు. విషయ విమర్శ చేయువరకు బంగారపు గుండని ఆడించుచున్న గాలిబుట్ట, లోపల వట్టి డొల్ల అని తెలియును గదా! విషయ విమర్శ చేయరాదు, పొమ్ము! మహార్థవంతమైనది నశించి పోవుటయు, అల్ప ప్రయోజనము లైనవి విజృంభించుటయు ఈనాటి సృష్టి పరిణామము లోని ఒక భాగము.

మహాణువులు నిరంతర సమాఘట్టితములై తిరుగుళ్ళు పడుచున్నవి. ఎప్పుడే విచిత్ర కృతి పరిణమించునో! మహావాయు ధూతములై ఆకాశమున మొగిళ్ళు తరుమబడి ప్రతి నిమేషమునకు ఆకృతిలో మార్పు నొందు చుండును. ఒక నిమేషమాత్ర మున్న మార్పు నిమేష జీవితులకు దీర్ఘముగానే కనిపించును. అనంతమైన కాలమున దీర్ఘహ్రస్వత లెక్కడ? శబ్దముల యొక్క అర్థ నిర్ణయమే విచిత్రముగా జరుగు చున్నది. నేడు మరియు కొన్ని శబ్దముల అర్థ మిదమిత్థమని నిర్ణయింప రాకున్నది. ఏదియో గాలివలె కొట్టుకొని పోవును. దాని అర్థ మిది అని చెప్పవలసి వచ్చినచో దాని యందు భావసాంకర్యమేర్పడు చున్నది. అని అనుకొను చుండగా మోటారులు ప్రక్క నుండి దూసికొని పోయెను. నాల్గు మోటారులును చతుస్సముద్రముల కొఱకు పరుగెత్తు చున్నట్లుండెను. కోటకు దక్షిణ దిక్కు కుడ్యము మలుపు తిరిగిన చోట ఒక మామిడి చెట్టుండెడిది. అది కృష్ణమనాయని దినములలో నిండుగా ఆకులు విడిచి మన్మథుని గొడుగువలె కనపడు చుండెడిది. గ్రామము పట్టణమైన తరువాత పనియు పాటయు లేని కుఱ్ఱవాండ్రు ప్రబలి దానిని పిందె పట్టక మునుపె ప్రతి సంవత్సరమును దులుప సాగిరి. అది క్రమముగా చివుళ్ళు, రెమ్మలు, కొమ్మలు సర్వముచేత దరిద్రమై కోట గోడ మీది కొరిగి యున్న శాఖ తప్ప తక్కిన వన్నియు బోడిగా నుండును. అచ్చటనే బీడీల దుకాణ మొకటి పెట్టబడెను. మిగిలిన కొమ్మ దుకాణముపై ఉండెను. కొమ్మ అంతయు బోడిగానే ఉన్నది. చిట్ట చివర పది ఆకు లున్నవి. ధర్మారావు దానివంక చూచెను. అందులో పరపుష్టకుపిత నేత్ర జ్యోతి వలె ఎఱ్ఱని రెండు చివురు జొంపములు కానవచ్చెను. ఒహో! వసంత కాలము వచ్చెను. ఎంత బక్క చిక్కి వచ్చెను. అంత బక్క చిక్కుటలో కూడ పొంగారిన తన వసంత శోభ నదుముకొనలేక పోయినది; ఎచ్చటనో కోకిల కూసెను. అహో, వసంతము వచ్చెను.

చీకటిపడి ధర్మారా వింటికి పోయెను. పోవుచునే "వంట యైనదా? అని అడిగెను. అరుంధతి "భోజనము చేసి ఎచ్చటికైన పోవుదురా?" అనెను.

ధర్మా: ఎచటికి పోదును? వసంత కాలము వచ్చినది. వర్షా కాలము, వసంత కాలము ఇల్లు వదలిపెట్టి పోవు కాలములు కావు.

అరుం: అవును. వర్షర్తువులలో కాళ్ళు బురద అగును. వసంతర్తువులో తల పాడును.

ధర్మా: "అనధిగత రామాయణ ఇవ" అన్నట్లు, "అనధిగతాలంకార శాస్త్రేవ" మాట్లాడు చున్నావు.

అరుం: ఇంక పోయి మడి కట్టుకొన వలయును. మీరీ నాడింత పెందలకడ వత్తురని నా కేమి తెలియును?

జరిగిన కథ– 46: రంగారావుగారు దొరసానిని వివాహం చేసుకుంటాడు. గవర్నరుగారు సుబ్బన్న పేటలో పురపాలక సంఘ భవనాన్ని ప్రారంభిస్తాడు. దేవదాసి గిరిక ప్రతి రోజూ దేవాలయానికి పోయి స్వామిని సేవిస్తూ ఉంటుంది. రామేశ్వరము జైలుకి పోయిన తరువాత ఆస్తి అంతా మంగమ్మకు దక్కుతుంది. ధర్మారావుకు కొడుకు పుడతాడు. గణాచారి ఎప్పటిలాగానే ఊరిలో తిరుగుతూ ఉంటుంది. వేంకటరత్నము సప్తాహము చేయిస్తాడు. ఊళ్ళకు ఊళ్ళు తరలి వచ్చి సప్తాహములో పాల్గొంటాయి. తనకు, పెళ్ళి విషయములో సహాయము చేయమని ధర్మారావుని కుమారస్వామి అడుగుతాడు. మంగమ్మ పూర్తిగా నవనాగరికురాలు అయిపోతుంది. పంకజమ్మగారి ఇంటిలో అప్పుడప్పుడు జరుగు చర్చలలో ధర్మారావు పాల్గొంటూ ఉంటాడు. మతాలను గురించి ధర్మారావు తూర్పారబడతాడు.

ధర్మా: వసంత ఋతువు మిక్కిలి శోభాకరముగా ఉన్నది. మామిడి చిగుళ్ళు ప్రియా హస్తముల వలె ముద్దు వచ్చినవి. రామచంద్రుడు సీతాదేవి పెండ్లి నాటి పసి చేతులను వర్ణించినాడు. "మూర్తి మా నివమహోత్సవః కరః" అట. తల్లి చేయి పాణి గ్రహణ సమయము నందలిది– ఆ గ్రహీత కమనీయ కంకణమై, ఉత్సవ మంతయు మూర్తి దాల్చి నట్లున్నదట. ప్రభువు సిగ్గుపడి సీతాదేవి ముఖము వంక చూడలేదు. చేయియే చూచినాడు. ఆయనకు పెండ్లి అంతయు, పెండ్లి యొక్క ఉత్సాహ మంతయు, నావేళ స్వామి అనుభవించిన ఆనంద మంతయు మూర్తి కట్టి తల్లి యొక్క చేయిగా కనిపించినది కాబోలు!

అరుం: ఆ ఎఱ్ఱని సన్నని చిన్న చేతులకు గోరింటాకు పెట్టుకొన్నది కాబోలు! చేతికి నీలపు టుంగరములు కూడ పెట్టుకొన్నది కాబోలు.

ధర్మా: నీవు నీ చేతిని వర్ణించుకొను చున్నావు కాబోలు!

అరుం: నా చేయి అట్లుండదని నాకు తెలియును. నే నేమి అంతఃపుర స్త్రీనా! ఇంటిలో ప్రతి దినమును పని చేసి చేసి నా చేతులు కాయలు కాచి యున్నవి.

ధర్మా: మెత్తని చేతులు కాయలు కాచుట వేఱు, మోటు చేతులు కాయలు కాచుట వేరు. అబ్బాయి నెదుర చూవు చుండెనా? మొన్న గోరంటాకు పెట్టుకొన్న తరువాత నీ చేతులకన్న బాబుగారి చేతులు బాగుగా ఉన్నవి.

అరుం: వా డింటిలో పనిచేయు చుండుట లేదుకదా!

ధర్మా: చుప్పనాతి తన మెంత దూరము పోయినది.

అరుం: ఇదీ చుప్పనాతి తనమేనా?

ధర్మా: పైకి పరిహాసమే! మనము మాటాడు చుండగా నోట వచ్చిన మాటకు హృదయములో నెచ్చటనో తదనుగుణమైన భావ ప్రవృత్తి ఉండునని ఒక సిద్ధాంతము. మనిసిలో జ్ఞానపు పొర లుండును. జాగ్రదవస్థలో మన మొకటి మాట్లాడు చుందుము. ఈ మాటల వెనుక ఒక మానసిక ప్రవృత్తి జరుగు చుండును. దాని వెనుక హృదయ ప్రవృత్తి ఉండును. వెనుక ఆధ్యాత్మిక ప్రవృత్తి ఉంతును. మనకు వాఙ్మయ ప్రవృత్తి తెలియుచునే ఉండును. హృదయ ప్రవృత్తి అప్పుడప్పుడు తెలియు చుండును. ఆత్మ ప్రవృత్తి ఎప్పుడును తెలియదు. ఆత్మలో పుట్టిన భావము వాగ్రూపముగా పరిణ మించువఱకు అనేకము లయిన మార్పులు పొందును. ఆత్మలో కొడుకు కన్న తన యందే ప్రేమ ఎక్కువ. కుమారుడు హృదయ ప్రవృత్తికి వచ్చువరకును, ప్రేమాస్పదు డగుచున్నాడు. మనః ప్రవృత్తి చేత వానికి సుఖము వాంఛింతుము.

అరుం: నేను పోయి మడికట్టు కొందునా? వసంతర్తువులో ఆకలి కాదు కాబోలు.

ధర్మా: ఆకలి లేనిచో మడిగట్టుకొన నక్కర లేదు.

అరుం: అట్లు వీలు లేదు. మడిగట్టుకొన బోవుచున్నాను.

మూన్నాళ్ళైన తరువాత కుమారస్వామి వచ్చెను.


ధర్మా: కథ ఎంత దూరము వచ్చినది?

కుమార: (నవ్వి) మీ రీ నాడు వచ్చినచో చక్రవర్తి మీతో మాటాడడు.

ధర్మా: నే నేమి చేసితిని?

కుమా: నాకు తెలియదు. ఈ మూన్నాళ్ళ నుండియు నేనును శ్యామలయు మిమ్ము మెచ్చుకొనుటయు, అత డుడికిలుటయు. మేము మిమ్ము గొప్ప కవు లందుము, అతడు "మీ రితరదేశ గ్రంథములు చదువలేదు. కనుక తెలుగులో ప్రతి చిన్న కవియు 'మీకు గొప్పగా కనిపించునను. మీరు చెప్పగా మేము కొన్ని విన్నాము కదా? ఆ మాటలన్నియు మే మతని ముందు వాగితిమి. అతడు మరియు నుడికిలెను. ఏదో యేదో చెప్పెను. చివరకు శ్యామల అన్నది కదా, మీకు కోప మెందుకు? వారు రేపో, యెల్లుండియో వత్తురు. వారితో వాదించ రాదా" అని, నే నన్నాను. ఆయన వట్టి చాదస్తుడు. ఆయనతో వాదించుట ఏమిటి" అని. చక్రవర్తి నా వంక చుఱచుఱ చూచెను. కథ అట్లున్నది. మీరు వచ్చినచో ఇద్దఱికి పడునేమో!

ధర్మా: మా యిద్దరికిని పడదని యిదివరకే తెలిసినది.



కుమా నాలు గైనది, పోదామా?

దర్మా ఉన్నది ఉండగా ఇది ఒకటియా? నీవు నన్ను పిలుచుకొని వచ్చితి వనుకొనును నీవు పద, నేను వత్తును

కుమా మీ రిద్దరు పోట్లాడు కొనెదరు సుమండీ

దర్మా నా కతనితో నెందుకు పోట్లాట? నీ కతనితో పోట్లాట లేకుండ చేయవలయునని నా ప్రయత్నము

కుమా అమ్మో! మాస్టరు గారో! ఇటువంటి దెబ్బలు వానికి తగిలెనా, వాడు చచ్చి పోవును కుమారస్వామి వెళ్ళి పోయెను ధర్మారావు భార్యతో మధ్యాహ్నపు పూట కొంచెము పలహార మైనను పెట్టవు గదా! అనెను

అరుం నేడు ప్రొద్దుపోయిన గాని రారా యేమిటి?

దర్మా ఈ నాటి కవులకు ఈ మాత్రమైనను ధ్వని తెలియదు

అరుం చెప్పి పొందు, ప్రొద్దుపోయి మది కట్టు కొందును

దర్మా నిజమే! ప్రొద్దు పోయిన గాని రాను

అరుం ఎచ్చటికి పోవుచున్నారు?

దర్మా వెళ్ళెడివారి నట్టడుగరాదు

అరుం అక్కడ ఏమి పాసి పోవును?

దర్మా: తొండ ముదిరి ఊసరవెల్లి అగుచున్నది

అరుం: ఆ భయము లేదు వలసినచో బల్లి కూడ అగును ఖాళీను తక్కువ కూడ అగును

ధర్మా తెలుగు వైదికుల కొంపలో పుట్టిన తరువాత కొంచె మనబ్యపు మాట రాకపోదు నేనే మన్నానని అప్పుడే కన్నీళ్ళు పెట్టుకొను చుంటివి?

ధర్మా లేదులే, ఇదిగో చూచితివా? నా ఉత్తరీయము కూడ తడిసినది, పిల్లవాడు లోపల ఏదో పగుల గొట్టుచున్నాడు, ఛో

అరుం పెందలకడ వత్తురా?

ధర్మా ఇంకను గొంతుకలో గద్గదిక మిగిలియే ఉన్నది అరుంధతి నవ్వెను దర్మారావు నవ్వెను దూరమున కోకిల కూసెను

ధర్మా అదిగో వసంత కోకిల

అరుం నా కొంటరిగా ప్రొద్దు పోదు దయచేసి చప్పున రావలయును

ధర్మా ఎగదీసిన బ్రహ్మహత్య, దిగదీసిన గోహత్య

మఖల అందరును కూర్చుండిరి పంకజమ్మగారు ధర్మారావును 'రండ ని గౌరవము చేసి కూర్చుండ బెట్టిను

పంక ప్రతి రోజును సాయంకాలమున మీరు వత్తురని, చివరకు మీరు రాకపోవుట

కుమా వారి రాక పిండివంట వంటిది, అది పండుగల నాడే కావలయును ప్రతి రోజును అయినచో తినలేము అరిగించు కొనలేము.

చక్ర ధనవంతుల యిండ్లలో రోజును పిండివంటలు చేసి కొందురు

మంగమ్మ అది అచారముగా చేయుదురు గాని, తిని అరిగించు కొనునది కాదు

రాదా మీరు లేకున్నచో మొత్తానికి ఎదో తక్కువగనే ఉన్నట్లున్నది మే మెవ్వరము మాట్లాడినను పైపైని మాట్లాడెదము కాని మీవలె హృదయము నుండి మాట్లాడము

ధర్మా మైత్రి అట్లనిపించు చున్నది

రాధా మీరనినచో నాకంత మైత్రి లేదు

దర్మా నేను దురుసుగా మాట్లాడెదను మీరు పెటుకుగా మాట్లాడెదరు కుమారస్వామి పకాలున నవ్వెను చక్రవర్తి అతని వంక తీక్షణముగా చూచెను

కుమా మీరు దురుసుగా మాట్లాడెదరని ఎవరందురండీ?

శ్యామల మీరు నాలుగైదు సార్లు మా యింటికి వచ్చి తప్పించు కొన్నారు నేడు కొన్ని మీ పద్యములు చదువక తప్పదు

కుమా ఆ! ఏమి పద్యములు లెద్దూ? ఎటులైనను స్విట్జర్లండులో, బెల్జియములో గొప్ప కవులున్నారు

చక్ర నిజముగనే ఉన్నారు నీ కేమి తెలియును? ప్రతి దానికి నట్లు మాట్లాడెద వేమి, కవిత్వమనగా మన దేశములో ఏమున్నది ఇబ్సెను, బెర్నార్డుషా మొదలైన వారి నాటకముల వంటి నాటకములు చూపించుము యూగో, డ్యూమాస్, హార్డీ ఇటువంటి నవల కర్తలను చూపించుము వారి



బొంబాయి మపత్‌లాల్ సబా గృహంలో ఇటీవల తెలుగు అద్యాపకుల సమావేశము అయినది సాంస్కృతిక కార్య కమమునలో వైస్ చాన్సలర్ ప్రొపెసర్ టి దోణప్పగారి నుండి బరతనాట్య కళాకారిణి కుమారి శ్రీలత కొంటూరి (17) తెలుగు విశ్వ విద్యాలయం జ్ఞాపికను బహుమతి పొందింది తల్లి దండ్రులు శ్రీమతి సుబద్ర, డా సూర్యనారాయణమూర్తి గార్లు ఈమె ప్రముఖ నర్తకీమణి శ్రీమతి రాజేనారాయణ్ శిష్యురాలు

కీర్తులు జగద్విదితములు మనము నవ్వినంతలో గొప్పవారము కాము

కుమా ఇంక నా కెందుకు? మీరున్నారు వారున్నారు ఎవరు గొప్పవారో నాకేమి తెలియును?

మంగమ్మ వారి యిద్దరిలో ననా?

దర్మారావునకు మాటల మద్య మంగమ్మ కలిపించు కొనుట కొంచెము మనస్సునకు కష్టముగా ఉన్నది కాని ఆమె తన పక్షముగా ఉన్నట్లే ఉన్నది అందుచే అతని హృదయములోని స్వాబిమాన మామె ఎడల తనకు గల వైమనస్యమును కొంత తగ్గించినది కాని దర్మారావటు చూడడు ఆమె పలికిన పలుకునకు ప్రోద్బలముగాని, అంగీకృతి గాని, సమాదానము గాని యీయడు

పంకజమ్మ మన దేశపు కవులు నిజముగా అంత తీసిపోదురా?

దర్మా నాకు నమ్మకము లేదు కాని యింగ్లీషు చదివిన జగత్తంతయు అట్లే అను చున్నది నా ఉద్దేశ్యములో మన సారస్వత మనగా ఒక్క తెలుగు సారస్వతము గాదు– సంస్కృతము కూడ మనదే– అట్లు చూచినచో మన సారస్వతము పర దేశముల సారస్వతమునకు తీసి పోదు

చక్ర అట్లయినచో ఆంగిలేయుల సారస్వతమును మనదే'

దర్మా అట్లెందుకు అగును సారస్వత మనగా ఏదియో నిర్ణయించినచో సంస్కృతము మనదే అని తెలుసు హూణ బాషకు మనకు సంబంధము లేదనియు తేలును

చక్ర బాషలన్నియు ఒకటియే ఎచ్చట నైనను సరే, గొప్ప బావ మున్నచో స్వీకార్యము

దర్మా బాష లన్నియు ఒకటి కాదు ఏ బాషకా బాషయే బాష యనగా నేమి? చెంబు, తలుపు కుక్క, కన్ను– ఇట్టి శబ్దములు దైనందిన మైన చర్య కుపయోగపడు వస్తువులు మొదలయిన వానినే చెప్పును అది పెద్ద బాష కాదు సంఘము, మతము, రాజకీయ విషయములు మొదలైన మానవ జీవితము యొక్క లోతును తెలియజేయు, మనోబావములు చెప్పినది నిజమైన బాష కొన్ని శబ్దములు, కొన్ని వాక్యములు విస్పష్టముగా జాతుల బిన్న స్వరూపమును గోచరింప జేయును అది జాతి యొక్క ఆయువు పట్టు ఒక ఉదాహరణ చెప్పెదను దసరా పండుగకు వీదిబడి ఉపాద్యాయులు మహర్నవమి గడలు పట్టించి విద్యార్థులను బంధువుల యిండ్లకు దీసికొని పోయి, అచట కానుక లడిగి తెచ్చుకొందురు

నెల్లూరు వద్ద ఒకఒజ్జ పది పన్నెండేండ్ల యీడుగల పిల్లలను వెంట తీసికొని పోయి మఱల పెన్న దాటి వచ్చు చుండెనట దక్షిణదేశ నదులే తొందర కత్తెలు పెన్న మఱీ తొందరకత్తె చూచుచు చూచుచుండగనే ప్రవాహమై ఉబుకును అట్లయి ఒజ్జయు, పిల్లలును కొంత దగ్గఱలో నున్న ఒడ్డునకై పరువెత్తిరి చాల మంది ఒడ్డు చేరిరి ఈడు తక్కువ పసివారు ప్రవాహ వేగమున పడిపోయిరి ఒజ్జ దుఃఖితుడై ఈ పిల్లలను తల్లిదండ్రుల వద్ద నుండి నేను తెచ్చితిని వీరి కొఱకు తల్లిదండ్రు లడిగిన నేనేమి చెప్పుదును? నేను పోయి వారికి నా మొగమెట్లు చూపింతును? అని దుఃఖించి తాను కూడ ప్రవాహము నందు దూకి చనిపోయెనట ఈ కథ యొక హూణ భాషా విశారదుడు మరియొక హూణబాషా విశారదునితో చెప్పగా ఆయన బ్యూటిఫుల్ అని మూడుసారులు అన్నాడట మొదటి ఆయన వ్యాఖ్యానము చేసెను

ఎందుకు సుందర మనినాడు? సౌందర్యమే యాదార్థ్యము యాదార్థ్యమే సౌందర్యము, అని కీట్సు కవి చెప్పినాడు ఈ కథ ఎందుచేత సుందర మనగా ఇతడు ఋజువుగా ప్రవర్తించి నందువలన నని వ్యాఖ్యానము ఈ కథ హూణ బాష రానివారికి చెప్పుడు అతడే మనును, అందముగా నున్నదనునా! అనినచో చనిపోయి వాడేడ్చు చుండగా నీ కంద మేమిటిరా అని నల్వురును చీవాట్లు పెట్టెదరు అచ్చమైన తెలుగు వాడేమనును? అయ్యో, పాపము అనును ఎవరి పాపము చనిపోయిన పిల్లవాండ్ర పాపము, ఒజ్జ పాపము, తల్లిదండ్రుల పాపము, చూచితిరా? రెండు బాష లొక విషయము నెట్లు చూచు చున్నవో? ఈ బేద మెచ్చట నున్నది? జన్మను గురించి, సృష్టిని గురించి ప్రపంచ సిద్ధాంతమును గురించి యీ రెండు జాతులకు, కల బిన్న బావముల మీద ఆదారపడి ఉన్నది ఆ బాషకు మన బాషకు ఇట్టి ప్రదాన విషయముల సంబందము లేదు కర్మ,



ఆటలు- అద్భుతాలు

శరీర ఉష్ణోగ్రత



మరాథన్ పరుగు పందెంలో పాల్గొనే క్రీడాకారుడి శరీర ఉష్ణోగ్రత పందెం ముగిసే సరికి 41 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు పెరిగిపోతుంది.

డ్రెస్సేజ్



డ్రెస్సేజ్ క్రీడలో నియమాల్ని ఫెడరేషన్ ఈక్వెస్ట్రె ఇంటర్నేషనల్ నిర్ణయించింది. అవి వియన్నాలోని స్పానిష్ గుర్రపుస్వారీ శిక్షణాలయం, సెమ్యుర్‌లోని ఫ్రెంచి అశ్వికదళ శిక్షణాలయం, హనోవర్‌లోని జర్మన్ అశ్విక దళ శిక్షణాలయం, స్వీడన్, స్విట్జర్లాండ్‌ల అశ్విక దళ శిక్షణాలయాల సాంప్రదాయాల మీద ఆధారపడి ఉంటాయి.

ప్రారబ్ధము, పునర్జన్మ, త్రిశంత్కోటి దేవతలు, పశు పక్ష్యాదుల యందు, క్రిమి కీటకాల యందు ఆత్మ ఉన్నదను విశ్వాసము- ఇవి అన్నియు లేవు. వారి ఋషులు సృష్టిని, సృష్టి హేతువును విచారించిన మార్గము వేఱు. ఈ ఋషులు విచారించిన మార్గము వేరు. అందుచేత భాషా స్రోతస్సులు రెండును రెండు భిన్న మార్గములే పట్టెను. ప్రతిశబ్దమునకు వారి అర్థము వేరు: నీ అర్థము వేరు, దేవుడు అన్న శబ్దము చూడుడు, బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముువ్వురును సృష్టి హేతువులు. వారికన్న ఉన్నతాధికారి కలడు. అది బ్రహ్మము. వీరు వైభవములు కలవారు. గుణ సహితులు, కూటస్థులు కారు. ఇది అంతయు మతమంతయు అర్థము దేవుడన్న మాటలో ఉన్నది. ఈ వేదాంత మంతయు నా శబ్దమున కొక వ్యాఖ్యానము చేయును. దీనికి పర్యాయ పదమైన వారి "గాడ్" అను శబ్దము తీయుము. వారి అర్థము వేరు. వానిని మించిన వాడు లేడు. సృష్టి వాడే చేయును. లోకమంతయు అతని లీల. సుఖ దుఃఖము లన్నిటికి అతడే హేతువు. మన దేవు డట్లు కాదు. మనము చేసిన కర్మల ననుసరించి సుఖదుఃఖములను పంచి పెట్టువాడు. ఇట్లు ప్రధాన మైన భాషయందు అర్థము నందు భేదమున్నది. ఇంక వాఙ్మయ మనగా నేమి? మతమును, సంఘమును, ఆచారమును మనోహరముగా చెప్పునదియే వాఙ్మయము. సంఘ మతాచారములు, తజ్జాతి యొక్క అంతర జీవితమును తద్భావములును ఆచరణకు వచ్చిన స్వరూపము. ఈ సంఘ మతా చారములను నీవు కాదనుటకు ముందా మహర్షుల సిద్ధాంతములను తర్కరీతిగా నీవు నిరాకరించ వలయును. ఆ సంగతి

వేయిపడగలు

అట్లుంచి యిప్పుడు వాఙ్మయ మనగా ఏమి? సంఘ మతాచారముల మనోహర మైన శబ్దమయ ప్రకటనము. ఇంతియే కాక, శీల పోషణము, ఒకానొక ప్రత్యేక వ్యక్తి యొక్క ప్రత్యేక మానసిక పరిణామము. కావ్యము పాఠకునికి హృదయ రంజకముగా ఉండుటకు కవి చేయు కొన్ని చమత్కారములు. ఇవియు, వాఙ్మయము నందు స్థితి కలవియే. ప్రధాన మైన వాఙ్మయ రూపము సంఘ మతాచారములను చెప్పుట. అందుకనియే "మిల్టను కవి" వ్రాసిన "పారడైజు లాస్టు" ఇంగ్లీషు భాషలో అంత శిరోభూషణ మైన గ్రంథము. "వర్జిల్ కవి" వ్రాసిన "యీనీడ్" గాని, "గెయిటీ" వ్రాసిన "ఫాస్టు" గాని మహా గ్రంథము లగుటకు పర లోకములను గూర్చిన వారి సిద్ధాంతములు వాని యందు ప్రతిపా దింప బడుటయే హేతువు. కర్మ సిద్ధాంత మెప్పు కొనుము. సంఘ మిట్లే ఉండును. కావ్యాత్మయే కాక కావ్య శరీరము కూడ, కావ్య స్వరూపము కూడ ఈ జాతి సిద్ధాంతముల మీద ఆధారపడి ఉండును. మనకు ప్రబంధ మున్న దనగా ప్రబంధాదిని బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణనలు వ్రాయబడి ఉన్నవనగా కవి చాతుర్యమును. మన శిల్పము కూడ మన మతాభి ప్రాయము వలెనే ఒక దాని కొకటి హేతువులుగా గలది. భారతా రంభమున చూడుడు. సర్ప యాగము చెప్పబడి యున్నది. సర్పయాగ మేల చెప్పబడ వలయును. భారతము ప్రధానముగా కర్మ సిద్ధాంతమును ప్రతిపాదించు చున్నది.

గీతలలో భగవంతుడు ప్రతిపాదించినది కర్మ సిద్ధాంతమే! నేటి కాలపు పండితులు కొందరు దుర్యోధనునిది తప్పా? ధర్మ రాజుది తప్పా అని విచారింతురు. కర్ణుని అన్యాయము చేసెనందురు. అశ్వత్థామ- బ్రాహ్మణుడు కుయుక్తి పన్నె నందురు. భారతము వ్రాసిన ఆతనికి ఈ గోల తెలియదు. వారు వారు చేసిన పురాకృత కర్మ అట్లు ఫలించినది. కర్మ పరంపరా పరిణామము భారతములోని ప్రధాన విషయము. సనాతన మతమునకు మొదటి సిద్ధాంతము. దీనినే సర్ప యాగముచేత కవి సమర్థించినాడు. సర్ప యాగము కలియుగాదిని జరిగినది. దీనికి హేతువైన సముద్ర మథనము కృతయుగము నందు జరిగెను. ప్రపంచ మంతయు నొక్కటియే యను మహా విషయము. ఈ ప్రపంచ మంతయునైన మహాణువు లన్నియు ఒకదానితో ఒకటి సంబంధము కలవి. ఖగోళ మండలి నానాగ్రహములు భూగోళ మండలి సర్వ జంతువుల సృష్టి స్థితి లయములకు హేతు భూతము లగుచున్నవి. జ్యోతిష మీ సిద్ధాంతము మీదనే ఆధారపడి ఉన్నది. పాశ్చాత్యుల దయవలన దానికి శాస్త్రత్వము సిద్ధించినది. సాముద్రికమూ, వారు క్రొత్తగా నేర్చిన విద్య. ఇప్పు డాధునిక నాగరకులకు "బెన్‌హము", "కీరో"లు ఋషి కల్పులు కదా! మనిషి జీవితమునకు వాని చేతిలోని గీతకు, అంత సంబంధము. ముఖ రేఖలను చూచియు, దస్తూరి చూచియు శీలము తెలిసి కొనెడివా రున్నారట. నీవు పుట్టి జరుపు చర్య లన్నియు నిన్నే ధ్వనించు చున్నవనగా ఏమి ఋజువగు చున్నది? ఇది అంతయు ఒక మహా స్వరూపము. దీనియం దెల్లెడ నొక మహాత్మమే

ఒక సంవత్సరంలో నాలుగు ఛాంపియన్ షిప్‌లు




ఇప్పటి వరకు ఒకే సంవత్సరంలో బ్రిటిష్ ఓపెన్, యుఎస్ ఓపెన్, బ్రిటిష్ అమెచ్యూర్, యుఎస్ అమెచ్యూర్ పోటీలలో ఒకేసారి విజయం సాధించిన గోల్ఫ్ క్రీడాకారుడు అమెరికాకు చెందిన బాబీ జోన్స్. ఆయన 1930లో ఈ విజయాలు సాధించాడు.

ప్రకాశించు చున్నది ఏదో వెనుక నొకడుండి దీని నిట్లుగా చేసినది ఇందొక దాని కొకడు హేతువు దీని బిన్నాంగములను విడదీయ రాదు బెర్నార్డుషా వ్రాసిన నాటకములు మహా నాటకములని మీ యభిప్రాయమ అసలు మొదట నాటకమునకు రసమా ప్రధానము, భావమా? పాశ్చాత్య లోకము, తన సంపము, యొక్క ప్రతి నిమేష పరివర్తనముల చేత గగ్గోలు పడుచున్నది. అనియత బావములు జలపాతము వలె నిలిచి ప్రవహించలేక ఊర్ధ్వ తిర్య గధో ముహుస్సాడనముల చేత మూర్ఛిల్లి పోవుచున్నది సిద్ధాంత మేదో తెలియదు ఆదర్శ మేదో తెలియదు ఒక నిలుకడకు రాని- వచ్చుటకు వీలు లేకుండ తానే చేసికొనిన- పరిస్థితుల నుండి బహుళ సమస్యలు పెంచుకొని తత్సమస్యా పరిష్కారము కొరకు వేవిదముల వాఙ్మయము వినియోగించు చున్నది అది అంతయు సారస్వతమేనా? షా వ్రాసిన గ్రంథములు రసహేతువులా? ఆయన లోకమునకు చెప్పదలచినవి ప్రవక్తృవచనములా? గొప్ప ప్రవక్తయే మహాకవి, మహాకవి గొప్ప ప్రవక్తగా కూడ నుండవలయు నన్నొ సిద్ధాంతము కలదు శంకరాచార్యులు గొప్ప ప్రవక్త వారు వ్రాసిన స్తోత్రములు విడిగా తీసినచో కాళిదాసు వ్రాసిన మూడు నాటకములు, మూడు కావ్యములు కలిపినచో వీనికి పది రెట్లుండును ఆచార్యుల వారి కవిత్వమున శబ్దార్థా లంకారములు, శయ్యలు, పాకములు, మహా కావ్య గుణములు అమోఘముగా కలవు శ్రీ శంకరులను కాళిదాసుకన్న గొప్ప కవి అనలేదు కాళిదాసు ప్రవక్త కాదు మహాకవి యగుటకు రసమే ప్రధానము రసము నెవడు సమృద్ధిగా పండించునో వాడు మహాకవి బావము చిన్న పడియ వంటిది రసము సముద్రము వంటిది పాశ్చాత్య నాటకము లన్నియు బావాశ్రయములు రసాశ్రయములు కావు అందొక అనుబవమో ఆలంబనముగా చేసికొని కథా సృష్టి ఉండును ఒక్కొక్కపు డేదో ఒక మత సిద్ధాంతమును చెప్పుటకు నాటకము వ్రాసి ఉండవచ్చును ఆస్కారు వైల్డ్ వ్రాసిన సెలోమి వంటిది, యేదో భావమునే చెప్పును రచన మహోత్కృష్టముగా ఉండవచ్చును వస్తుధ్వని, పాఠకుని ఉన్మఖుని జేయుటకు కథ ఒక చోట పట్టుట, ఒక చోట నాపుట, పాత్ర పోషణము, మానసికోద్వేగమును ప్రకటించుట, ఒక ప్రత్యేక మానసిక పరిణామ రహస్యమును నిర్ణయించుట, ప్రసంగ చాతుర్యము- ఇవి అన్నియును మహాకవులైనచో ఏ జాతిలో నైనను చేయుదురు అసలు ప్రధాన వస్తువునందే బేదము రచనా పద్ధతి చూచి మహా కవులను నిర్ణయింతురా' అచ్చట నిచ్చట ఎచ్చటను నున్నారు తక్కిన విషయము లట్టివి హర విలాసము మొదట, దుర్వాస ఋషి తాను దూర్వాంకురములతో పోషించు చున్న ఆశ్రమ హరిణమును చిట్టకముతో బెదరించెనని కోపించి ఒక గంధర్వుని శపించెను వాడు వచ్చి పాదముల మీద పడెను దుర్వాసుడు అయ్యో' నాయనా' నేడు లేచి ఎవని మొగము చూచితివిరా' నా నోటి వెంట అట్టి మాట వచ్చినది తండ్రీ' నీవు శాపమును తీర్చికొని రమ్ము నీవు వచ్చువఱకు నీ బార్యను నా కూతు వోలె నా యింట రక్షించు చుందును అని పరామర్శించెను ఈ కోప మేమిటి? ఈ పరామర్శ ఏమిటి? ఇది హిందూ మతమును, మతమునకు హేతు భూతమైన మహా సిద్ధాంతమును ధ్వనించు చున్నది ఇది కవిత్వమగునా, కాదా?-

మహాకవులు తెలుగులో ఉన్నారా, లేదా? రచనా పాటవము చూచినచో ఎందరేని కలరు మనము మన చదువునే విస్మరించితిమి ఇందేమున్నదో చదువము బోలెడన్ని విమర్శలతో పాశ్చాత్యుల గ్రంథములను చదువుదుము అవి తెలియును, ఇవి తెలియవు వీని మీద విమర్శనములు వ్రాసి లేవు నేటి కాలమున మన దేశమున మహాకవు లున్నారా అని ప్రశ్న రావచ్చును చదివిన వారేరి? పోషించిన వారేరి? కవి తన బ్రతుకు తాను బ్రతుకుటయే కష్టమయ్యెను ఉద్యోగములకు పరిశోధన కావలయును, తెలుగు పుస్తక మొక్క డమ్మదు ఇది స్థితి –

అప్పటికి రాత్రి ప్రొద్దు పోయినది ధర్మారావు అందఱి వద్దను సెలవు తీసికొని యింటికి పోయెను తరువాత ఎవ్వరును మాటాడ లేదు రాత్రి యంతయు నిశ్శబ్దముగా గడచెను నిన్న చలి వేసినది నే డప్పుడే ప్రాణము బయట పరుండుట వాంచించినది వసంతము వచ్చె నాయెను'

(ఇంకాఉంది)



వారఫలం

22-4-88 శుక్రవారం నుండి 28-4-88 గురువారం వరకు

★ **మేషం** గ్రహమందిలి మార్పులు, వారమంతా మీకు మేలు వృత్తియందు సదవకాశాలు లభ్యమవుతాయి ఏకాదశరాశి, స్థితరాహువు అప్రయత్న ధనాదాయానికి అనుకూలుడు స్త్రీలకు నాట్య నాటక కోవిదులకు చక్కని అవకాశాలుంటాయి

★ **వృషభం** ఆదాయానికి ఎలాంటి లోటులేదు అప్పులు కూడా వసూలగుటకు ఆక్షేపణ లేదు ఇంట జరుగవలసిన ఒకానొక శుభ వ్యవహారం ఈవారంలో సానుకూలం పరులకు చిక్కియున్న మీ సంబంధమైన డబ్బు రాబట్టుకొనే మార్గం తెలిసికోండి స్త్రీలకు రచనా వ్యాసాంగం ఫలిస్తుంది చిత్రరంగావకాశాలు అనుకూలిస్తాయి గ్రహించండి

★ **మిధునం** . మీకు రాబడిరీత్యా ఏలోపం లేదు విద్యారంగాన చక్కని అవకాశాలుంటాయి రాజకీయాన ఏమాత్రం మేలుగాదు ఎందుకు ఆడియాస? ఆరోగ్య రీత్యా జాగ్రత్త పడకతప్పదు ఉద్యోగ 'ప్రమోషన్' ఆశింపవచ్చు స్త్రీలకు దన, దాన్య, వస్తు వాహన సేకరణ కొందరకు, వృత్తి పెంపునకు కొందరకు అనుకూలం

★ **కర్కాటకం** మీకు గల ప్రతిబాసంపత్తులు అనేక రీతుల లాబదాయకాలు సమయానికి ఏదో రీతిని డబ్బు అందటం గమనించ వగిన వారఫలముఖ్యాంశం విదిగా కాలవిలంబనం గావించక చేసిన వ్యవహారం లాభదాయకమవుతుంది వృత్తి వికాసం చెప్పదగిన ముఖ్య వారపలాంశం స్త్రీలకు ఒకానొక రంగాన సదవకాశాలు లభ్యమవుతాయి గ్రహిస్తారుగా!

★ **సింహం** . మీకు రాజకీయాలు ఎప్పుడు అనుకూలం గాదు ఈవారం కూడా అలాగే అనవసర ప్రయత్నాలతో సతమతం కావటం న్యాయంకాదు కళారంగాన మీకు గల చాకచక్యం వికసిస్తుంది ఉద్యోగరీత్యా కొందరకు 'ప్రమోషన్'లు అందవచ్చు స్త్రీలకు పత్రికా రంగాన గౌరవ ప్రతిపత్తి ఉద్యోగాన సదవకాశాలుంటాయి గ్రహించండి

★ **కన్య** ధనధాన్య వసతికి ఆస్కారం వ్యాపార రంగాన అనుకూలమే స్థిత ప్రజ్ఞతో ప్రతి పనియందు దిగటం ఎంతైనా మేలు వృత్తి యందు వికాసమున్నది కళారంగానుకూలత గలవారం అయితేనేం, 'అర్ధాష్టమ శని' బాధ తప్పనే తప్పదు స్త్రీలకు ధనలబ్ధి, కుటుంబానందం, ఉద్యోగయత్నానుకూలం, గమనించండి

★ **తుల** రాజకీయాలందు మీకు చెప్పదగిన పెంపుగలదు ఎలాగైనా విరోది వర్గాన్ని గమనించి మెలగ వలసిన పరిస్థితి వస్తుంది వృత్తి యందు వికాసమున్నది చిత్రరంగానుకూలురకు అవకాశం స్త్రీలకు శుబం, కార్యానుకూలం, రాజకీయవాదుల సహాయం

★ **వృశ్చికం** శుబదినాలు ఎప్పుడు లభ్యమా?' అని యోచన ఎంతో కాలం పట్టదు ఇక మంచి రోజులకు ఆస్కారమున్నది రాజకీయాలందు జోక్యం చేసికొనుట ఏమంత మేలుగాదు అనుకూల మిత్రులున్నారు ఏదైనా మేలుపొందుటకు ఆస్కారమే స్త్రీలకు సుఖ శాంతులు, వృత్తి యందు పెంపు


★ **ధనుస్సు** గౌరవ బాజకమైన వారం శుబకార్యాను కూలత, ఒక వేళ బందువుల సంబంధం నిశ్చయం కావచ్చు రాజకీయాలందు అనుకూలత ఏర్పడుతుంది రాశి స్థితుడైన 'శని' ఆరోగ్య సంబందంగా బాధాకరుడే స్త్రీలకు రాజకీయాలు ఏ మాత్రం అనుకూలంగావు ఆరోగ్య లోపమున్నది

★ **మకరం** 'శని' బగవానుడు వ్యయమందున్నాడని, బెంగ అనవసరం ఆయన మూర్తి మత్వం మీకు లాభదాయకమే శుబదాయక వారం కళారంగానుకూలత గలవారికి లాభదాయకం చలనచిత్ర రంగాన అనుకూలత గలవారికి సర్వానుకూలం స్త్రీలకు ప్రబుత్వ పరంగా అందవలసిన పైకం అందుట వారవిశేషం

★ **కుంభం** . వివిధ రంగాల వారికి లాభదాయకం ఆర్ధిక రంగాన మేలున్నది స్థితియందు అనుకూలమున్నది రాజకీయాలందు మేలున్నది కళారంగాను కూలం గల వారికి అనుకూలం విద్యార్ధులకు లాబదాయకం 'ప్రమోషన్' ఆస్కార మున్నది స్త్రీలకు విద్యావేత్తల సహాయం లభ్యమవుట వలన మేలు చేకూరుతుంది, గ్రహించాలి

★ **మీనం** దూరప్రాంతాలకు మీరు వెళ్ళాలని సంకల్పించి యున్నారా? అలాగైతే సాగించండి లాబదాయకమే వృత్తి యందు అనుకూలం అధికారుల వలన మీరు ఆశించిన విదాన మేలు జరుగుతుంది కృషికి రాణింపు గుర్తింపు ఏర్పడుతుంది స్త్రీలకు దనలబ్ధి వృత్తియందు వృద్ధి, కళారంగాబివృద్ధి, యత్న లోపం లేకుంటే అంతామేలే

-విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి


విశేష సుగంధం
మైమరపించే తాజాదనం
క్రొత్త
ప్రేమ్
మీకోసమే
NEW
PREM
ఇప్పుడు అనువైన ఆకారంలో క్రొత్త పరిమళంతో వస్తోంది.
Imageads 2429 Tel

హైదరాబాద్ నోట్‌బుక్

ముఖ్యమంత్రిహామీ



పురుష సూక్తం యజ్ఞ పురుషుని స్తుతించే సూక్తం బారతీయ ప్రాచీన సంస్కృతి సర్వస్వానికి మూలబందం యజ్ఞం, దాని చుట్టూ ప్రాచీన సంఘం, తదాశ్రితమైనదంతా అల్లుకుపోయింది ఆ యజ్ఞం విశ్వాత్మకమైంది విశ్వస్రష్ట రూపమైంది, మానవ సమాజ రూపమైంది కనుక దానిని దానిని దాని పతిని స్తుతించడానికి ముందు స్తవన శక్తిని కోరుతూ ఇలా ప్రార్థించారు

"తచ్ఛం యో రావృణీమహే
గాతుం యజ్ఞాయ గాతుం యజ్ఞపతయే
దైవీ స్వస్తి రస్తు నః'

యజ్ఞాన్ని, యజ్ఞపతిని గానం చేయడానికి, స్తోత్రం చేయడానికి శ్రేయోరూపమయిన సంపదను కోరుకుంటున్నాము మాకు దైవికమయిన శుబం కలుగుగాక దేవతలు మమ్ము ఆశీర్వదింతురు గాక– అని వారు శక్తిని కూడగట్టుకుని యజ్ఞాన్ని, యజ్ఞపతిని స్తుతించారు ఆ యజ్ఞపతి– యజ్ఞపురుషుడు వేయి తలలు, వేయి కన్నులు, వేయి పాదాలు గలవాడు అతడు విశ్వమంతా వ్యాపించి విశ్వం చుట్టూ దిక్కులంతటా వ్యాపించాడు అంతా ఈ యజ్ఞ పురుషుడే అతనికి మూలం యజ్ఞం యజ్ఞం నుండే అంతా పుట్టింది ఈ యజ్ఞ పురుషుని మనస్సు చంద్రుడు కన్నులు సూర్యుడు ముఖం ఇంద్రుడు అగ్ని ఊపిరి వాయువు నాబి అంతరిక్షం తల ఆకాశం కాళ్ళు బూమి– అని ఋషులు వర్ణించారు ఈ యజ్ఞమే ఈ యజ్ఞాచరణమే సంఘంగా పరిణమించింది గనుక అప్పటికి సంఘం బుద్ధిజీవులు, బాహుబల జీవులు పరిశ్రమ జీవులు శరీర శ్రమ జీవులతో స్థూలంగా ఏర్పడి మనుగడ సాగుతున్నది గనుక అది– ఆ సంఘం– యజ్ఞాచరణలో రూపొందింది గనుక దానినీ యజ్ఞంతో యజ్ఞపతితో పోల్చారు ఆ పోలికలో బుద్ధి జీవులు– బ్రాహ్మణులు ఆ సంఘం ముఖమని బాహువులు రాజన్యులని ఊరువులు– సంఘ స్థితికి బలం చేకూర్చే పరిశ్రమ జీవులు– వైశ్యులని పాదాలు– స్థితికారకమైనవి– శూద్రులు శ్రమజీవులని స్తుతించారు ఈ నాలుగు విబాగాలలో ఏ విబాగం లేకపోయినా సంఘం నడవదు అంతేకాని కొందరు ముఖం నుంచి పుట్టడం మరి కొందరు కాళ్ళ నుంచి పుట్టడం అనేదేదీ లేదు చీమలు దోమలు వంటి ప్రతి జీవరాశిలోను పరమాత్మను దర్శించే వైదిక సంఘానికి, వైదిక సంస్కృతికి మానవులలో తారతమ్యమనేది దబ్బర కాని కొన్ని తరాలుగా కొన్ని పనులు చేస్తున్న జనం ఒక గుంపు కావడం, క్రమంగా తమ తమ బలాన్ని బట్టి హెచ్చుతగ్గులు ఏర్పడడం, అదికారం కోసం ప్రాకులాడడం, మరొక శక్తిమంతమయిన గుంపును కూడగట్టుకొని తక్కిన వారిపై పెత్తనం చెలాయించడం జరిగింది ఇలా ఏర్పడిన వర్ణబేదాలను కృష్ణుడు నిర్ద్వంద్వంగా ఖండించాడు చాతుర్వర్ణ్యం మాయా సృష్టం గుణ కర్మ విబాగశః– అని అప్పటికి గుణకర్మ ప్రాదాన్యంతో కాక వర్గబలంతో అనువంశికంగా వర్ణం బలపడిందనడం స్పష్టం ఉపనిషత్తులు బుద్ధుడు ప్రతి తత్త్వాచార్యుడు, బక్తపుంగవులు కులం ప్రదానం కాదు జ్ఞాన బక్తి వైరాగ్యాలు ప్రదానమని ఘోషిస్తూనే వున్నారు అయినా ఎక్కడి లోపమోగాని వర్గభేదం అడుగంటడం లేదు ఆర్థికంగా వెనుకబడినా కాని, ఎప్పుడో సహస్రాబ్దాల కింద ఏమో చేశారు అదికార మదంతో అని ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిన ఒక వర్గాన్ని దూషించడం గొర్రెపిల్ల తోడేలు కథ వంటిది సంఘంలో ఏ వర్గం బలహీనంగా వున్నా సంఘం బలహీనమయినట్లే సర్వాంగీణాబివృద్ధికి అన్ని వర్గాలు ఆర్థికాది సౌకర్యాలతో అబివృద్ధి చెందాలి ఈ దృష్టితో ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు జనవరి మొదటి వారంలో హైదరాబాదులో రాఘవేంద్రస్వామి కల్యాణ మండపంలో జరిగిన అఖిలబారత బ్రాహ్మణ మహాసబలో ప్రసంగిస్తూ, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు తమ పరిస్థితిని మెరుగుపరచుకోడానికి రాష్ట్ర ప్రబుత్వం అన్ని విదాలా తోడ్పడుతుంది అని ఉద్ఘాటించడం సముచితంగా వుంది దేశం స్వతంత్రమై నాలుగు దశాబ్దాలు గడిచినా, ప్రజలలో అత్యదిక సంఖ్యాకులు ఆర్థికంగా వెనుకబడి వుండడం విచారకరమని ముఖ్యమంత్రి అంటూ ఈ ప్రజలు ఆర్థికపు వెనుకబాటు పోగొట్టుకోడానికి మనం అవకాశం కలిగించాలని నొక్కి చెప్పారు బారత స్వాతంత్ర్య సాదనకు అన్ని వర్గాల మతాలవారు పోరాడినా, కొందరు మాత్రమే దాని పలం అనుబవిస్తున్నారని, స్వాతంత్ర్య పలాలను అందరూ పంచుకోక తప్పదని ముఖ్యమంత్రి అన్నారు ఆర్థికంగా వెనుకబడిన వారికి తోడ్పడడం అవసరమని ఆయన అన్నారు మత, కుల బేద బావం లేని సర్వమానవ సమానత్వం గల సంఘం ఏర్పడడం తన ప్రబుత్వం ఆశయమని, ప్రతి వ్యక్తి తన దర్మం అనుసరించాలని తన విశ్వాసమని బ్రహ్మ జ్ఞానం కలవాడే బ్రాహ్మణుడని క్షత్రియుడైన విశ్వామిత్రుడే గాయత్రీ మంత్రాన్ని ప్రసాదించాడని కుల వర్ణ బేదాలు మానవ కల్పితాలని, ప్రజలు అలాటి బేద బావాలు మాని సంకుచిత వర్గాల శ్రేయస్సుకు కాక యావత్సంఘ శ్రేయస్సుకు పాటుపడాలని ముఖ్యమంత్రి అన్నారు ఆయన శ్రోతలలో ఒకరి ప్రశ్నకు సమాదానం చెబుతూ, అర్చకులు తమ విదులు నిర్వహించడానికి తగిన సౌకర్యం కలిగించి గౌరవించాలని ఆయన అన్నారు కాని సమర్పణ బావం బక్తి కలవారు ఎవరైనా అర్చకులు కాగలరని తాను బావిస్తున్నానని ఆయన అన్నారు రెండు రోజులపాటు (జనవరి 2, 3) జరిగిన ఈ మహాసబను రాజస్థాన్ విదాన సబను రాజస్థాన్ విదాన సబ స్పీకర్ శ్రీ గిరిరాజ్‌ప్రసాద్ తివారీ ప్రారంబిస్తూ, బ్రాహ్మణులు కాలానుగుణంగా ప్రవర్తించాలని లేకపోతే వెనుకబడి వుంటారని అన్నారు ఆల్‌బ్రామిన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ కార్యదర్శి శ్రీ కె కామేశ్వరరావు ప్రారంబంలో స్వాగతం చెబుతూ బ్రాహ్మణుల పట్ల విచక్షణ చూపడం లేదనే విశ్వాసం బ్రాహ్మణులకు కలిగించడానికి తమ సబకు రావలసిందిగా ముఖ్యమంత్రిని కోరానని అన్నారు రిజర్వేషన్ల వల్ల కొత్త కులం ఏర్పడుతున్నదని ఆయన విమర్శ వైదిక సంస్కృతి మూల్యాల పరిరక్షణకై పాఠశాలలలో దర్మ శిక్షణ అనివార్యం చేయాలని ఆయన కోరారు సమాచార చిత్రాలలో బ్రాహ్మణులను అవమానించే ప్రసంగాలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి, అలాటి దోరణులను ఆపడానికి తీవ్ర చర్యలు తీసుకోవాలని కోరారు అఖిలబారత బ్రాహ్మణ సమాఖ్య అద్యక్షులు శ్రీ పి ఎస్ ఆర్ ఆంజనేయులు వివిద రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిదులను పరిచయం చేశారు ప్రారంబ సమావేశానికి మంత్రి కరణం రామచంద్రరావు, రాష్ట్ర హస్త కళాబివృద్ధి కార్పొరేషన్ అద్యక్షులు శ్రీ టి వి ఆర్ ఆంజనేయులు, సిక్కిం అడ్వకేట్ జనరల్ శ్రీ వేదుల జగన్నాదరావు మున్నగువారు పాల్గొన్నారు బ్రాహ్మణులను అవమానపరిచే ప్రయత్నాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలని, వరకట్నాల వంటి సాంఘిక దురభ్యాసాలను రూపుమాపాలని పరశురామ జయంతికి, ఆదిశంకర జయంతికి ప్రబుత్వం సెలవు ప్రకటించాలని బ్రాహ్మణులు గృహనిర్మాణ సంఘాలు స్థాపించాలని ఉన్నత స్థానాలకు రిజర్వేషన్లు ఉండరాదని ప్రబుత్వం ఆదిశంకరాచార్యుల జన్మస్థానమయిన కాలడిలో సంస్కృత విశ్వవిద్యాలయం స్థాపించాలని కోరుతూ తీర్మానించారు

ఉపశ్రుతి:–

కొందరు కళాశాలో పన్యాసకులను కలుసుకోడం తటస్థించింది ఏం, సార్! ఇప్పుడు ఎవరు మీకు హెడ్డు?– అని అడిగాను ప్రస్తుతం ఆయన మీద ఎవరి హెడ్డూ లేదు ఆయన తన హెడ్డుతోనే పని చేస్తున్నారు– అన్నారు సహజ హాస్య వచశ్చతురుడైన డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తిగారు

– తిరుమల రామచంద్ర

అట్టమీద దిగంబరంగా దర్శనం ఇచ్చిన అంతర్జాతీయ క్రీడాకారిణి!

"ఎదింగ్ అవ్ బ్యూటీ ఈజ్ జామ్ అన్నది ఆంగ్లసామెత అందుకే పాశ్చాత్యులు అందాన్ని ఆరాదిస్తారు విలువనిస్తారు ప్రకృతి ప్రసాదించిన అందమైన వాటితో బాటు ఆడదాని అందాన్ని కూడా మెచ్చుకుంటారు ఆడదాని అందానికి ఎంతో విలువ నిస్తారు కాని మనం దానిని తప్పుగా బావిస్తాము ఇప్పుడిప్పుడు కొన్ని ఆంగ్ల పత్రికలు అందమైన బామల నగ్న చిత్రాలు, అద్భుత పోటోగ్రఫీగా ప్రచురిస్తున్నాయి

కొద్ది రోజుల క్రితం పాశ్చాత్య దేశ అగ్రగామి బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి దిగంబర చిత్రం ఒక ప్రముఖ పత్రిక ముఖ చిత్రంగా ప్రచురించబడి కొంత ఆశ్చర్యం మరెంతో సంచలనం సృష్టించింది ఆ క్రీడాకారిణి పేరు హోర్టెన్సియా – డి –పాతిమా– మర్కురి బ్రెజిల్ దేశపు అంతర్జాతీయ మహిళా బాస్కెట్ బాల్ ఆటగత్తె ఇక ప్రచురించిన ఆ పత్రిక బ్రెజిల్ ఎడిషన్ 'ప్లేబాయ్'

'ప్లేబాయ్' సంచిక ముఖచిత్ర సుందరిగా బొమ్మ వలన హోర్టెన్సియాకు 3, 4 సంవత్సరములు అంతర్జాతీయ బాస్కెట్ పోటీలలో పాల్గొనుట వలన లభించే ఆదాయం కన్నా ఎక్కువ పారితోషికం లభించింది

28 ఏళ్ళ యీ బామ 1 74 మీటర్ల ఎత్తు, 59 కిలోల బరువు కలిగి, అందమైన ముఖము, ఆకర్షణీయంగా ఉంటుంది హోర్టెన్సియా తన దిగంబర చిత్రం ప్రముఖ 'సెక్స్' పత్రికలో ప్రచురణ కావటం పట్ల ఎటువంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు అంతేగాక అడిగిన వారికి బాస్కెట్ బాల్ అనేక పోటీలలో ఆడి, ఎన్నో విజయాలు సాదించినా ఆర్థికంగా స్థిరత్వం లేదు క్రీడాకారులు అగ్రస్థానంలో ఎంతో కాలం కొనసాగలేరు నా అందము, అవయవ నిర్మాణము చూసి, మెచ్చిన ప్లేబాయ్ ప్రచురణకర్తలు అత్యదిక మొత్తాన్నివ్వటానికి అంగికరించారు దీని వలన నా భవిష్యత్



హోర్టెన్సియా- డి-ఫాతిమా- మర్కురి

పదిలంగా ఉంటుంది అని సమాదానం చెప్పిందా అమ్మడు

క్రీడాకారిణిగా అమె ప్రతిభను గుర్తించిన కొన్ని దేశాలు అమెను 'కిరాయి' ఆటగత్తెగా తమ జట్టులో ఆడవలసినదిగా కోరారు కాని ఆమె తన మాతృదేశం వదలి డబ్బుకోసం యితర దేశ జట్టులో ఆడుటకు యిష్ట పడలేదు అంతకన్నా తన అందాన్ని ప్రదర్శించి డబ్బు సంపాదించటం మంచిదని అంటున్నది ఆటల్లో పాల్గొనే అమ్మాయిలు మొగరాయుళ్ళు కాదని వారిలో కూడా ముతర ఆడవారివలే అందం ఉన్నదని లోకానికి చాటటానికి యీ అవకాశము ఉపయోగపడిందని ఆమె అబిప్రాయం

దక్షిణ అమెరికాలో గల అతి పెద్ద నగరము సావో పాలోకే 275 మైళ్ల దూరాన ఉన్న 'పాటిరన్ డబా' అనే పట్టణంలో 1960లో జన్మించినదీమె ప్రస్తుతం సారో కబాలో ఉంటూ స్థానిక బాస్కెట్‌బాల్ క్లబ్ 'మినర్కల్'కి 1985 నుండి ఆడుతున్నది చిన్న పట్టణాలలో ఉండటం ఆమెకు యిష్టం

ప్రతిరోజు తన శిక్షణ కార్యక్రమంతో బాటు జిమ్నాస్టిక్స్, జాజ్ డాన్సింగ్ ఈతలో కూడా పాల్గొంటుంది

ఏటా ఆరు నెలల పాటు బ్రెజిల్ జాతీయ మహిళా బాస్కెట్ బాల్ జట్టు సభ్యురాలుగా పోటీలలో పాల్గొంటుంది గత ఆగస్టులో హర్బన్సియాలో జరిగిన పాన్ అమెరికన్ గేమ్స్‌లో బ్రెజిల్ జట్టు రజిత పతకం గెల్చినప్పుడు యీమె ప్రతిబను అమెరికా క్రీడా విమర్శకులు ప్రశంసించారు

ఈమె పోటీలలో పాల్గొనే సమయంలో 'బాయ్‌ఫ్రెండ్స్'తో తిరగటం నిషేధించటం కష్టముగా యున్నదట మరి యిప్పుడు ఈమె నగ్నచిత్రం ప్రచురింప బడినందుకు బ్రెజిల్ క్రీడా సమాఖ్యలు ఏమంటాయో మరి!

–ముకరమ్



పై చిత్రంలో ఈయనతో పాటు అర్జున్ రంగనాధ్, గిరిబాబు, ప్రదీప్ శక్తి, వేలు, పి ఎల్ నారాయణ, గౌతమి, అంబిక, బేబీ శాలిని, వై విజయ పాత్ర దారులు రాబిన్ కదకు డి ప్రబాకర్ సంబాషణల కర్త సత్యం స్వరకల్పనలో వేటూరి సీతారామ శాస్త్రి, జాలాది గీతాలు రాశారు కబీర్‌లాల్ చాయ, రంగారావు శిల్పం, శివశంకర్ నృత్యాలు సాహుల్ సాహసాలు లెనిన్ కూర్పుతో జి రెడ్డి శేఖర్, గోపా రెడ్డి, డి పార్థ సారధి రెడ్డి నిర్మించే ఈ చిత్రానికి ఎన్ రామచంద్రరావు దర్శకుడు

రమేష్‌బాబు, టి. రాజేందర్ కాంబినేషన్‌లో డేరింగ్ లవ్ స్టోరీ "ప్రేమ చరిత్ర"

యువతీ యువకులు తమకు తాము తెలియకుండా ప్రేమలో పడటమూ కద్దు అలాంటి వారికి ధైర్య సాహసా లున్నప్పుడే ఆ ప్రేమకు పరమార్థ ముంటుంది ఇదొక స్వచ్ఛందమైన ప్రేమ కధ, అన్నారు టి రాజేందర్ ఈయన కథ, స్క్రీన్‌ప్లే, సంగీతం, చాయ, దర్శకత్వంలో సుదాలయా పిక్చర్స్ అధినేతలు శాఖమూరి రాంబాబు శాఖమూరి సూరిబాబు నిర్మిస్తున్న ప్రేమ చరిత్ర చిత్రంలో రమేష్ సరసన నవ నటి శ్రీ భారతి నాయిక తులసీరామ్ వినోద్, సత్యనారాయణ, పూర్ణిమ, వై విజయ, అన్నపూర్ణ వెంకట్రావు, మహారది, ప్రసాద్ రెడ్డితో పాటు గెస్ట్‌గా టి రాజేందర్, ఈయన నాలుగేళ్ళ తనయుడు సింబు కూడా నటిస్తున్నారు మహారది మాటలు, సీతారామశాస్త్రి గీతాలు, నాగరాజన్ శిల్పం, షణ్ముగం కూర్పుతో ఎ రాంబాబు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ మార్చి 14 నుంచి 22 వరకు ఒక షెడ్యూల్ జరిపాం తదుపరి షెడ్యూల్స్ ఏప్రిల్ 11–23, మే 1–10 జూన్ 1–10 వరకు, అని టి రాజేందర్ తెలిపారు □

రాజేంద్రప్రసాద్, శరత్‌లతో "బంధువులొస్తున్నారు జాగ్రత్త!"

'వినోదాత్మక చిత్రం మె నుంచి మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ ముగిస్తాం అన్నారు శరత్ ఈయన దర్శకత్వంలో సేనా క్రియేషన్స్ అదినేత చలసాని శరత్ (బాబు) నిర్మించే పై చిత్రంలో సత్య నారాయణ, శుబలేఖ సుదాకర్, కోట శ్రీనివాసరావు, వేలు, వీరబద్రరావు, బ్రహ్మానందం, వై విజయ, శ్రీ లక్ష్మి, అన్నపూర్ణ, ఆలి వగైరా నటవర్గం గిరిజశ్రీ బగవాన్ కధ, సత్యానంద్ సంబాషణలు, చక్రవర్తి సంగీతం, సుదాకర్ రెడ్డి చాయ, శ్రీనివాసరాజు శిల్పం తెర వెనుక హంగులు

(45 వ పేజీ తరువాయి)

"ఆగస్ట్ 15 రాత్రి"


ఆగస్ట్ 15 రాత్రి ఈ చిత్ర కదానాయకుడి జీవితం విచిత్రమైన మలుపు తిరుగుతుంది అతని కళ్ళు ఎరుపుగా మెరుస్తుంది అతనితో పాటు మరో నాయకుని ఆవేశం, ఆక్రోశమే ఈ చిత్ర ఇతివృత్తం సామాజిక స్పృహతో కూడిన చిత్రమే గాని రాజకీయ చిత్రంకాదు మొదటి షెడ్యూల్ ఏప్రిల్ 11 నుంచి 21 వరకు మే, జూన్ షెడ్యూల్స్‌ను మన రాష్ట్రంలోనే ముగించి, జూలైలో విడుదల చేస్తాం, అన్నారు శరత్‌బాబు ఈయన సమర్పించే సుశీలా ఆర్ట్స్ వారి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor M. Madhava Rao, Chief Editor S. Radhakrishna.
Phones . Business : 61247, 61248, 75569 Editorial 75667

బాల్యంలో బొంబాయిలో ప్రముఖ కమ్యూనిస్టులు బహిరంగంగాను, వ్యక్తిగతంగాను ముస్లింలకు మాత్రమే కాక అన్ని మతాలకు, ఆ మాట కొస్తే అన్ని రాష్ట్రాలకు ప్రత్యేక రాజ్యాలు ఉండాలని వాదిస్తూ ఉపన్యసించడం నాకు గుర్తుంది భారత దేశం ఎప్పుడూ ఒక జాతిగా లేదని, ప్రజలకు పునస్సంఘటితం కావడానికి, ఎన్ని రాష్ట్రాలు, సంస్థానాలు ఉన్నాయో అన్ని స్వతంత్ర దేశాలుగా రూపొందడానికి హక్కుందని డాంగే అండ్ కంపెనీ అంటూ ఉండేవారు కమ్యూనిస్టులు అనుకున్న ప్రకారం జరిగి ఉంటే, భారతదేశం అనేక స్వతంత్ర దేశాలుగా విడిపోయి ఉండేది ప్రతి దేశానికీ స్వతంత్ర ప్రభుత్వం, స్వంత జెండా ఉండేవి అవిభక్త భారత దేశం వంటి సువిశాల, శక్తివంత మైన దేశంతో వ్యవహరించడం కన్నా అటువంటి చిన్న దేశాలతో వ్యవహరించడం కమ్యూనిస్టులకు సులభంగా ఉండేది కమ్యూనిస్టులు అప్పుడు తీరిగ్గా కూచుని, బ్రిటిష్ వాళ్ళు ఇక్కడికి వచ్చినప్పుడు చేసినటువంటి పద్ధతిలోనే ఒక దాని తర్వాత ఒకటిగా అన్ని రాజ్యాలనూ లోబరచుకునే వారు

విభజనలో తాము అనుసరించిన దుర్మార్గ మైన పాత్ర గురించి ఈ నేర భావన వల్లనే తమస్‌లో మాత్రమే కాక, మార్క్సిస్టు చరిత్ర అనబడే, వారి మేధావులు రాసే ప్రతి రచనలోనూ దారుణ మైన వక్రీకరణ జరుగు తున్నది తమస్‌లో కమ్యూనిస్టులకు ఇచ్చిన పాత్ర అవాస్తవిక మైనదే కాక, ఆ కాలపు రాజకీయ బలాబలాల దృష్టిలో చూసినప్పుడు అతిశయోక్తి కూడా వాళ్ళు చాలా మంచి వాళ్ళు సరే, సిందువులు ఎట్లాగు చెడ్డవాళ్ళే ననుకోండి అంతేకాదు, కమ్యూనిస్టు శాంతి సమావేశాలకు అధ్యక్షత వహించి, సంఘర్షించే పక్షాల మధ్య ఒప్పందాలు కుదిర్చే ప్రధానమైన వ్యక్తులట పంజాబ్‌లో వారి పాత్ర ఏమిటో నాకు తెలియదు నేను 1945 అక్టోబర్ నుంచి దేశంలో లేను, 1952లోనే తిరిగి వచ్చాను కాని కమ్యూనిస్టుల పాత్ర అతి స్వల్పం అని గుర్తించడానికి నాకు ఆశ్చర్యం లేదు మొత్తం జాతీయోద్యమంలోనే కమ్యూనిస్టుల పాత్ర స్వల్ప మైనది 1942లో గాని, 1947లో జిన్నాకు సహకరించడం ద్వారా. ఆ తర్వాత 1975, శ్రీమతి ఇందిరాగాంధీకి సహకరించడం ద్వారా వాళ్ళు మనం సంక్లిష్ట స్థితిలో ఉన్నప్పుడల్లా ద్రోహం చేస్తూ వచ్చారు భావ ప్రకటనా స్వేచ్ఛ గురించి ఇల్లెక్కి అరిచే ఈ నేరస్తుల రాజకీయ బంధు మిత్రులే సోవియట్ రష్యాలో, హంగరీలో, చెకొస్లవేకియాలో కోట్లాది మంది స్వదేశీయులను నిర్బంధ శిబిరాలకు పంపడానికి వెనుదీయడం లేదు అక్కడ అనేక మంది హింసలతో, ఆకలితో చచ్చిపోయారు వాళ్ళు చేసిన నేరమల్లా స్టాలిన్ గురించో, మరో సోవియట్ వలసలోని కీలుబొమ్మ నియంత గురించో ప్రశంసా గీతాలు పాడక పోవడమే

కమ్యూనిస్టు చిత్ర నిర్మాతలు తాము మనకు వాస్తవాన్ని అంద జేశా మంటారు మళ్ళీ వీళ్ళే వాస్తవం అనే భావమే బూర్జువా భావం అంటారు సంపూర్ణ వాస్తవం ఏదీ లేదంటారు క్రెమ్లిన్‌లోకి కొత్త అధిపతి వచ్చినప్పుడల్లా కమ్యూనిస్టులు తమ చరిత్రను తిరగ రాయడానికి కారణం అదే మాస్కోలో స్టాలిన్ రాజ్యం చేసినప్పుడు ట్రాట్‌స్కీ బూర్జువా నేరస్తుడు ఎక్కడో సుదూరాన మెక్సికోలో కిరాయి హంతకుడిచేత హత్య చేయించ బడ్డాడు ఎందుకంటే ఆయనకు వాస్తవం గురించి స్వంత నిర్వచనం ఏదో ఉంది ఇప్పుడు గోర్బచేవ్ వచ్చి స్టాలిన్ పిచ్చివాడని అన్నాడు చరిత్ర పుస్తకాలన్నీ మళ్ళీ రచించబడు తున్నాయి రేపు మరెవరో గోర్బచేవ్‌ను కూలదోసి తన స్వంత చరిత్రను తిరగ రాయవచ్చు తన స్వంత చిత్రం నిర్మించ వచ్చు బహుశా సహానీ, నిహలానీ వంటి వారి సహాయంతో □



మీ కెయో-కార్పిన్ కేశాలతో ఈ స్టయిల్‌లో ఆకర్షణీయంగా కనిపించండి.

మి కేశాలతో ఈ స్టయిల్ ఎలా వేసుకోవాలో గమనించండి.



ను మధ్యలో
గాలుగా
ండి. రంగు
రెండిటిని
పోనిటేల్‌గా

ప్రతి పోనిటేల్‌ని రెండు రెండు భాగాలుగా చేయండి —ఒక భాగం రెండవ దానికన్న వత్తుగా వుండాలి.

తలకి రెండువైపులా గల పోనిటేల్‌లోని వత్తుగల భాగాలను గుండ్రంగా ముడిచుట్టండి. తరువాత పిన్నులు పెట్టండి.

పోనిటేల్‌లోని పల్చటి భాగాలను రిబ్బనుతో చుట్టండి. ఇప్పుడు వీటితో ముడికి అన్ని వైపులా చుట్టండి. పిన్నులతో కదలకుండా వుండునట్లు అమర్చండి. అదేవిధంగా రెండవ వైపు కూడా చేయండి.





జిడ్డులేని సున్నితమైన పరిమళముగల కెయో-కార్పిన్ హెయిర్ ఆయిల్‌ను ప్రతిరోజు ఉపయోగించి మీ శిరోజాలకు సంపూర్ణ రక్షణ నివ్వండి.

ఇది మీ కేశాలను ఆరోగ్యవంతంగా, వత్తుగా ఆకర్షణీయంగా వుంచుతుంది.

అప్పుడు మళ్ళీ మీరు కావాలనుకున్న హెయిర్ స్టయిల్ వేసుకొనే ప్రయత్నం చేయవచ్చు — అన్ని విధాలా మీరు మనోహరంగా కనిపిస్తారు!

కెయో-కార్పిన్

మైల్డ్‌లీ పెర్ఫ్యూమ్‌డ్
జిడ్డులేని హెయిర్ ఆయిల్

ఆరోగ్యవంతమైన కేశాలు.
అందమైన కేశాలు.
కెయో-కార్పిన్ కేశాలు.

DMHO